2-5Pg1exHMNWJQE.qxd:2-5Pg1exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-5-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 91 పేజీలు: 16 వెల: 6.50

ఒడిలో నాలుగేళ్ల కొడుకుతో తల్లిమృతి
జబల్పూర్ పడవ ప్రమాదం

5లో

మండుతున్న పిడుగురాళ్ల



46°కు చేరిన ఉష్ణోగ్రత
252 మండలాల్లో 41° పైగా నమోదు
రాష్ట్రంలో కొన్ని చోట్ల వర్షాలు

విజయవాడ,మే1, ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో శుక్రవారం పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. రాష్ట్రంలోని 20 జిల్లాల పరిధిలో ఎండ తీవ్రత పెరిగింది. 252 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదయింది. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో అత్యధికంగా 45.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. మరో వైపు ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలోని పలుచోట్ల వర్షాలు కురిశాయి. ఒడిశా నుంచి ఏపీ మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. విజయనగరం జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. కొన్ని రోజులుగా ఉక్కపోత, అధిక ఉష్ణోగ్రతలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వాన ఊరటనిచ్చింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలోని పలు చోట్ల వడగళ్ల వర్షం కురిసింది. పలు చోట్ల వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అనంతపురం నగరంలో తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నిన్న సాయంత్రం నుంచే తీవ్ర గాలులు వీచాయి. తీవ్ర ఎండలతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలకు >>2

కార్మిక సంక్షేమమే లక్ష్యం

శుక్రవారం పమిడిముక్కలలో శ్రమశక్తి పురస్కారాలను అందచేస్తున్న సిఎం చంద్రబాబు

నైపుణ్యం పోర్టల్‌తో వివిధ శాఖల సమన్వయం
మచిలీపట్నం బైపాస్ ఆరు లేన్లుగా అభివృద్ధి
35మంది భవన నిర్మాణ కార్మికులకు రూ.5లక్షల ఆర్థిక సాయం
ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలు
పమిడి ముక్కల మేడే 'పేదలసేవ'లో సిఎం చంద్రబాబు

విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి: కార్మిక సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శ్రామికుల కోసం ప్రత్యేక కార్యచరణరు చేపడతామన్నారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన మేడే, పేదల సేవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. మేడేను పురస్కరించుకుని కార్మికులు, యాజమాన్యాలకు ప్రభుత్వం పురస్కరాలను అందజేసారు. ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు మేడే పురస్కారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమ శక్తి పురస్కారాలను అందించి సత్కరించిన సీఎం చంద్రబాబు అంతకు ముందు కార్మికుల సంక్షేమం, నైపుణ్యం పెంపు అంశాలను తెలియ జేస్తూ ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. వివిధ శాఖలను నైపుణ్యం పోర్టల్‌తో ఇంటిగ్రేట్ చేసినట్లు సీఎంకు అధికారులు తెలిపారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్, మెప్మా, హెల్త్, సివిల్ సప్లైను నైపుణ్యం పోర్టల్‌తో ఇంటిగ్రేషన్ చేశామని సీఎంకు అధికారులు వివరించారు. 35 మంది భవన నిర్మాణ కార్మికులకు పీ4లో భాగంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును సీఎం అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అమరావతిలో నూతన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించే యోచనలో ఉన్నట్లు చెప్పారు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలు, శ్రీసిటీ, తిరుపతి, ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తామని తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యమని అన్నారు. ఆడబిడ్డలకు 33 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని తేల్చిచెప్పారు. చట్టసభల్లో 33 శాతం మంది మహిళలు ఉంటే సభకే శోభ వస్తుందని అన్నారు. కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా జిల్లాలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. బందర్ >>2

మహానాడుకు స్థలాన్వేషణ

శుక్రవారం మహానాడు నిర్వహణపై నేతలతో చర్చిస్తున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

27 నుంచి నిర్వహించే సభల కోసం కోవూరు, రాజుపాలెం, నెల్లూరులో స్థల పరిశీలన
5లక్షల మందితో వైభవంగా నిర్వహణకు సిద్ధం:మంత్రి ఆనం

కొడవలూరు (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మే 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న మహానాడు కోసం జిల్లా వ్యాప్తంగా అనువైన స్థలాల పరిశీలన కొనసాగుతోందన్నారు. మహానాడు నిర్వహణకు సంబంధించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ రవిచంద్ర, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరులు కోవూరు జాతీయ రహదారి సమీపంలోని రేగడి చెలిక వద్ద సుమారు 110 ఎకరాల ఏపీఐఐసీ స్థలాన్ని పరిశీలించారు. అలాగే రాజుపాలెం సమీపంలోని ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంతాన్ని కూడా సందర్శించారు. ఇదే సమయంలో నెల్లూరు రూరల్ పరిధిలో జాతీయ రహదారి పక్కన ఉన్న సాక్షి కార్యాలయం సమీప ప్రాంతాలను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి పరిశీలించారు. మహానాడు నిర్వహణకు అనువైన అన్ని ప్రాంతాలపై సమగ్ర నివేదికను పార్టీ కేంద్ర కమిటీకి పంపిస్తామని మంత్రి ఆనం వెల్లడించారు. అనంతరం పార్టీ అధిష్టానం తుది వేదికను ఖరారు చేస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత తొలి సారిగా నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించడం జిల్లా నేతలు, కార్యకర్తల అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త గర్వపడేలా మహానాడును పసుపు పండుగలా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని తెలిపారు. మే 28న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా లక్షలాది మంది కార్యకర్తల సమక్షంలో మహానాడు నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఐదు లక్షల మందికి పైగా కార్యకర్తలు, నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమం కోసం భారీ బహిరంగ సభ వేదిక, వేలాది వాహనాలకు పార్కింగ్, మూడు రోజులపాటు భోజన వసతి, అతిథులకు నివాస సదుపాయాలు వంటి అన్ని అంశాల్లో సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు, కొడవలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ రావు, స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి మరియు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుకపై లోకాయుక్త కొరడా

సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు
సంస్థ నుంచి రూ.3 కోట్లు వసూలు

కర్నూలు, మే 1, ప్రభాతవార్త : ప్రకాశం జిల్లాలో అనుమతించిన పరిమితులకు మించి జరిగిన ఇసుక త్రవ్వకాలు, అక్రమ రవాణా, మరియు సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై నమోదైన ఫిర్యాదులు (1238/2021/బి1, 1301/2021/బి1)పై ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త పి. రజని స్వయంగా విచారణ పూర్తి చేశారు. విచారణలో లైసెన్సుదారు సంస్థ బీఎస్‌సీపీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అనుమతించిన పరిమాణాన్ని మించి ఇసుక త్రవ్వకాలు నిర్వహించినట్లు తేలడంతో సంస్థపై భారీ జరిమానా విధించబడింది. ఉపలోకాయుక్త సిఫార్సుల మేరకు సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు అమలు చేయబడ్డాయి. గనులు మరియు భూగర్భ శాఖ ఉప సంచాలకుడు నరసింహారెడ్డికి రెండువార్షిక వేతన వృద్ధులు సమీ >>2

శుక్రవారం గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

గ్రామీణులకూ నేత్ర వైద్యం అందుబాటులోకి

గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐకేర్ సెంటర్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు
వైద్య, ఆరోగ్యానికి రూ.19,305 కోట్లు కేటాయింపు

విజయవాడ మే1, ప్రభాతవార్తప్రతినిధి: ప్రజలకు సంక్షేమం అభివృద్ధితో పాటు ఆరోగ్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత బడ్జెట్ కంటే ఈసారి వైద్యారోగ్యానికి రూ.19,305 కోట్లను కేటాయించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి ఆస్పత్రులు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని వ్యాఖ్యానించారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ జీఎన్ రావులతో కలిసి ఈ ఐ కేర్ సెంటర్ ను సీఎం ప్రారంభించారు.. ఈ ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు సహకారం అందించిన సువెన్ లైఫ్ సైన్సెస్ సంస్థ చైర్మన్ జాస్తి వెంకట్ ను సీఎం అభినందించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్న లక్ష్యంతో జాస్తి వెంకట్ ఈ ఐ కేర్ సెంటర్ కు ఆర్థిక సహకారాన్ని అందించారన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు సైతం ఉత్తమ నేత్ర వైద్యం >>2

శుక్రవారం ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో భారీ వర్ష దృశ్యం

అటు ఉడుకు.. ఇటు వణుకు

ఉత్తరాంధ్రలో మారిన వాతావరణం
పలుచోట్ల ఈదురుగాలులతో భారీ వర్షం
మామిడి, జీడి, అరటి రైతులకు అపార నష్టం

శ్రీకాకుళం/వీరఘట్టం, మే 1 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉపరితల ద్రోణి ప్రభావంతో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గత కొన్ని రోజులుగా పెరిగిన ఉష్ణోగ్రతలకు కొంత ఉపశమనం లభించగా, పలు ప్రాంతాల్లో మేఘావృతం ఏర్పడింది. ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో మధ్యాహ్నం తర్వాత మేఘాలు కమ్ముకోవడంతో ఒక్కసారిగా వాతావరణమే మారిపోయింది. ఫలితంగా శుక్రవారం మధ్యాహ్నం నుండి బీభత్సమైన ఈదురు గాలులతో హుదూద్ తుఫాన్ గుర్తుకొచ్చేలా ఉరుములు, పిడుగులతో ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసింది. భారీగా వర్షం కురవడంతో ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందోనని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ బీభత్సం వల్ల ఎక్కువగా మామిడి, జీడి, అరటి రైతులకు అపార నష్టం చేకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పండించిన పంటలు ఒక్కసారిగా నేల కొరగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పంట చేతికొస్తున్న టైంలో ఇటువంటి ప్రకృతి సృష్టించిన బీభత్సంతో కుదలైపోతున్నామని రైతులు దిగాలు పడుతున్నారు. అలాగే ఈ భారీ వర్షానికి పలు రహదారులు కూడా పాడైన దాఖలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అతివేగంగా >>2

భగ్గుమన్న వాణిజ్య సిలిండర్

న్యూఢిల్లీ, మే 1: దేశవ్యాప్తంగా వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను ఏకంగా రూ.993కు పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ పెంపు నేటి నుంచే అమల్లోకి వచ్చింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071.50కి చేరింది. అదే హైదరాబాద్‌లో అయితే 19 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరలు రూ.1000 పెరిగి రూ.3315వరకూ చేరింది. ఈ ధరలు శుక్రవారంనుంచే అమలులోకి వచ్చాయి. అయితే గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. అమెరికా ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో విడతల వారీగా కమర్షియల్ సిలిండర్ ధరలను చమురు సంస్థలు పెంచాయి. ఫిబ్రవరి 28 తర్వాత కమర్షియల్ సిలిండర్ ధరలు పెరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం. మార్చి ప్రారంభంలో సుమారు రూ.115 పెరిగిన ధరలు, ఏప్రిల్ 1న 200 వరకు పెరిగాయి. ఇప్పుడు ఒకేసారి రూ.993 పెంచారు. దీంతో ఒక్క వాణిజ్య సిలిండర్ ధర రూ.3వేలు దాటింది. తాజా పెంపుతో హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపారాలపై అదనపు భారం పడనుంది. ఇంధన ధరల విషయంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వివరాల ప్రకారం పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరిగినప్పటికీ ఆయిల్ కంపెనీలు వాటిని భరిస్తున్నాయని తెలిపింది. దీంతో ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్ ధరల్లో మార్పులేదు. ఇక దేశీయ >>2

రూ.993 మేర భారీగా పెంపు
ఢిల్లీలో ధర రూ.3071.50

ఓట్ల లెక్కింపు సిబ్బందిపై 'సుప్రీం'కు మమత

ఇసి వైఖరిపై సిఎం ధ్వజం

న్యూఢిల్లీ, మే 1: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓట్లలెక్కింపు సిబ్బందిగా కేవలం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులను నియమించడంపై మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలుచేసి అత్యవసరమని కోరింది.

గంజాయి మత్తుకు క్షణాల్లో చెక్!

మూత్ర పరీక్ష ద్వారా నిర్ధారణ
రాష్ట్రంలో తొలిసారి తిరుపతిలో అమలు
గంజాయి నిర్మూలనకు నాలుగంచెల విధానం

తిరుపతి,మే 1 ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి పుణ్యక్షేత్రంగానే గాక యాత్రాస్థలంగా కూడా ప్రసిద్ధి చెందడం, పుణ్యక్షేత్రాల జిల్లాగా అలరారుతుండటంతో మత్తుపదార్థాల నిషేధమే లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలో గంజాయి నిర్మూలనకు నాలుగు అంచెల విధానాన్ని అవలంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా తిరుపతి జిల్లాలో పోలీసుశాఖ తరపున నూతన పరికరాలను తెప్పించారు. ఈ పరికరం ద్వారా గంజాయి సేవించినా, మత్తులో ఉన్నా వెంటనే మూత్రం పరీక్షద్వారా క్షణాల్లో పాజిటివ్ గా నిర్ధారణ అవుతుంది. ఈ పరికరంలో మూత్రం రెండు చుక్కలతో ఆ వ్యక్తి యొక్క మత్తు ఎరుపురంగులో మారితే పాజిటివ్‌గా నిర్ధారణ చేస్తారు. >>2

2-5pg2ExHMNWJQE.qxd:2-5pg2ExHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1

అకాల వర్షానికి అపార నష్టం

శ్రీకాకుళం జిల్లాలో నేలకూలిన బొప్పాయితోటలు

కరిగిపోయిన ఉప్పు మడులు

సంతబొమ్మాళి/బూర్జ (శ్రీకాకుళం జిల్లా), మే 1 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి, బూర్జ మండలాల్లో అకాల వర్షం ధాటికి భారీ నష్టం వాటిల్లింది. సంతబొమ్మాళి మండలంలో గత రెండు రోజులుగా ఉరుములు మెరుపులతో కూడిన గాలివానతో ఉప్పుకుప్పలు నీటమునిగాయి. దీంతో ఉప్పు రైతులకు అపార నష్టం వాటిల్లి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. మండలంలో నౌపడ, సీతానగరం, శెలగపేట, మర్రిపాడు గ్రామాల్లో పలువురు ఉప్పు రైతులు ఉప్పు పంట సాగు చేస్తున్నారు. చేతికి అందవచ్చిన పంట మడులలోనే గంగపాలు అవటంతో 50శాతం పైగా ఉప్పు పంటకు నష్టం వాటిల్లిందని లబోదిబోమంటున్నారు. వర్షానికి పూర్తిగా ఉప్పు మడుల్లో వర్షపు నీరు చేరడంతో మరో పది రోజుల వరకు ఎటువంటి పని ఉండదని, ఉప్పునిల్వ చేసేందుకు ప్లాట్ పామ్ లేకపోవడం పండిన పంటకు రక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఆరుగాలం కష్టపడి పండించుకున్న మామిడి, బొప్పాయి చేతికి అంది వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యంలో చెట్లు నేలకొరిగి కాయలన్నీ రాలిపోయి తీవ్ర నష్టం ఏర్పడింది.

ఈదురుగాలులకు నేలకూలిన బొప్పాయి పంట

భవన నిర్మాణ కార్మికులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు

విజయవాడ. మే 1, ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణాజిల్లా వీరంకిలాకు గ్రామంలో మేడే సందర్భంగా సిఎం చంద్రబాబు కొత్తగా నిర్మిస్తున్న ఓ భవనం వద్దకు వెళ్లిన సీఎం అక్కడ పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులను పలకరించారు. తాపీ మేస్త్రీ అల్లా భక్షు, అక్కడ కూలీగా పనిచేస్తున్న మహిళ సుమలతతో మాట్లాడి వారి రోజు వారీ ఉపాధి, కుటుంబ నేపథ్యం, ఇబ్బందులను గురించి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. అనంతరం వారికి మన మిత్ర వాట్సప్ యాప్‌ను ద్వారా కార్మికులను అందుబాటులో ఉన్న సేవలు, వాటిని ఉపయోగించుకునే తీరును స్వయంగా తెలియజేశారు. అదే భవనంలోని మొదటి అంతస్తులో పని చేస్తున్న రాడ్ బెండింగ్ కార్మికుడు కొండేటి సీమయ్య, సెంట్రింగ్ కార్మికుడు బోలెం శ్రీనివాసరావుతో మాట్లాడి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శ్రీహరిరావు అనే భవన నిర్మాణ కార్మికుడి కుమార్తె మణికొండ అఖిల ఇటీవలే ఓ బిడ్డకు జన్మనివ్వటంతో కార్మికుల సంక్షేమంలో భాగంగా రూ.20 వేల చెక్కును ఆమెకు ఆర్థికసాయంగా ముఖ్యమంత్రి అందించారు.

పూడి శ్రీహరికి ఏపీ హైకోర్టులో ఊరట!

విజయవాడ, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ సీఎం జగన్ సీపీఆర్‌వో పూడి శ్రీహరికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది..సోషల్ మీడియా పోస్టుల కేసులో అరెస్టు చేయొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. 41ఏ నోటీసులు ఇచ్చి విచారణకు పిలవాలని ఏపీ హైకోర్టు సూచించింది..వైసీపీ హయాంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు సీపీఆర్‌వో పూడి శ్రీహరి పని చేసారు. సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుత సీఎం చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు పెట్టినందుకు పోలీసులు కేసులు నమోదు చేసింది.

జలజీవన్ ద్వారా సురక్షిత నీటి సరఫరా

మిషన్ అదనపు కార్యదర్శి కమల్‌కిషోర్

పోలవరం జిల్లా ప్రతినిధి మే 1 ప్రభాతవార్త

దేశంలోని వివిధ రాష్ట్రాల్లోఉన్న మారుమూల గ్రామాల ప్రజలకు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందని కేంద్ర ప్రభుత్వ అడిషనల్ జల జీవన్ మిషన్ కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ అన్నారు. శుక్రవారం పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం వేటుకూరు పంచాయతీలోని పందిరి మామిడి కోట గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు కులాయిలు ప్రారంభోత్సవానికి కేంద్ర ప్రభుత్వ జల జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ షోన్, పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్‌కుమార్, గ్రామీణ నీటిపారుదల ఇంజనీరింగ్ చీఫ్ గాయత్రి ముఖ్య అతిథులుగా హాజరై తాగినీటి కులాయిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమల్ కిషోర్ సోన్ మాట్లాడుతూ దేశంలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనులు తాగునీటి ద్వారా అనారోగ్య సమస్యలు రాకుండా జలజీవన్ మిషన్ ద్వారా మారుమూల గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు, ఆసుపత్రులకు, పంచాయితీ కార్యాలయాలకు, గ్రామీణ గృహాలకు,తాగునీరు అందించే విధంగా ఎక్కడికి అక్కడ చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.ప్రతిరోజు జల జీవన్ మిషన్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి సుమారు 55 లీటర్ల సురక్షితమైన త్రాగు నీటిని అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ కె.దినేష్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో తరతరాలుగా కాలువలు, చలమనీరు తాగేవరని,గతంలో అనారోగ్య సమస్యల బారినపడేవారని అదేవిధంగా గిరిజన ప్రాంతంలోని ప్రజలు తాగునీటి ద్వారా ఎటువంటి వ్యాధులు రాకుండా జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పందిరి మామిడి కోట గ్రామంలో జల జీవన్ మిషన్ నిధులతో రూ.15.7 లక్షల రూపాయల వ్యయంతో 20వేల లీటర్ల సామర్థం ట్యాంక్ ధ్వారా 98 కుటుంబాలకు ఇంటింటికి త్రాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.జల జీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన కుళాయిలు ప్రతి ఇంటిలో త్రాగు నీటిని వృథా చేయకుండా త్రాగునీటి కుళాయిలు చెడిపోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తగా నీటిని వాడుకోవాలని ఆయన అన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఎప్పటికప్పుడు త్రాగు నీటిని పరీక్ష చేసే విధంగా ఐదుగురు సభ్యులను గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతిగ్రామంలో రానున్న తరాల వారికి భూగర్భ జలాలు సుమారు 6 మీటర్లు పెంచాలని, ప్రతి వర్షపు నీటి బొట్టును వృధాకాకుండా ఎక్కడికి అక్కడ నీటిని కట్టడ చేసి భూగర్భ జలాన్ని పెంచే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పూర్వ నుండి కాలువల నీరు తాగడం వల్ల బాగుందా? అదేవిధంగా జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు పథకం ద్వారా ఇంటింటికి కుళాయిలు వేయడం ఈ పథకం బాగున్నదా? అని గ్రామస్తులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పూర్వం నుండి పందిరి మామిడి కోటలోని గిరిజనులు కాలువలోని చలమలు నీటిని ఏ విధంగా గతంలో ఏర్పాటు చేసుకున్నది ముఖ్య అతిథులు పరిశీలించారు. చలమ నీటిని వృధా కాకుండా జలదార ప్రోగ్రాం ద్వారా నీటిని గ్రామాల్లోని ప్రజలకు వివిధ రకాలైన పంటలు ఏర్పాటు చేసుకునే విధంగా జలదార ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామీణ నీటిపారు దల శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ మితిన్, ఈఈలు నాగేశ్వరరావు, గిరి, శివాజీ, డిఈ సుబ్బారావు, గ్రేస్ రాజ్, తాసిల్దార్ అమ్మాజీ, ఎంపీ డీవో చంద్రశేఖర్, ఏవో కుమారి, ఏఈలు నారాయణ రావు, ఎస్.శ్రీనివాస్, సీతారాం నాయక్, సురేష్ బాబు,డాక్టర్ నితిన్‌రెడ్డి పాల్గొన్నారు.

భగ్గుమన్న వాణిజ్య సిలిండర్

>> ఎయిర్‌లైన్స్‌కు విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలను కూడా కేంద్రం యథాతథంగా ఉంచింది. అంతర్జాతీయ విమానసర్వీసుల సంస్థలకు మాత్రం ఐదుశాతం ధరలను పెంచారు. నెలవారీ పెరుగుదలల్లో రెండోసారి పెంచినట్లయింది. కిలోలీటరుకు 76.55 డాలర్లు పెంచారు. ప్రస్తుతం ఢిల్లీలో కిలో లీటరుకు 1511.86 డాలర్లుగా నమోదయింది. ఇదిలా ఉంటే పెట్రోలు డీజిల్‌పై లీటరుకు రూ.4-5 వరకూ పెంచే అవకాశం ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. అలాగే గృహావసరాల సిలిండర్లపైనా కూడా రూ.40నుంచి 50 వరకూ పెంచుతారన్న వార్తలు వెలవడుతుండటంతో వంటగ్యాస్ కూడా ఇకపై మరింత ప్రియం కానున్నది.

గంజాయి మత్తుకు క్షణాల్లో చెక్!

>> ఇందుకు తిరుపతి రుయా ఆస్పత్రి వైద్యవర్గాలు అందుబాటులో ఉంటారు. శుక్రవారం ఉదయం తిరుపతి పోలీస్ జిల్లాలో ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పోలీస్ అధికారులతో కలసి వివరించారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా విద్యాలయాలు, కళాశాలతో బాటు అన్ని గ్రామాలలో గంజాయి సేవనం వల్ల కలిగే అనర్థాలు, మత్తుపదార్థాలకు బానిసలు గాకుండా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. పదే పదే గంజాయి కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న 16 మంది గుర్తించి వారిపై పిడిచట్టంక్రింద కేసులు నమోదు చేయగా, వారిలో 12 మందికి ఆమోదం లభించడంతో వారిని జైలుకు పంపడమైనది, మిగతా నలుగురు పరిశీలనలో ఉన్నారు. నూతన ఒరవడితో గంజాయి సేవించే వారిని నిర్ధారించడానికి ప్రత్యేకంగా తయారు చేయబడిన మెడికల్ కిట్‌ల ద్వారా టెస్టింగుకి శ్రీకారం చుట్టామన్నారు. ఈ పరీక్ష కిట్ లను జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్‌లకు అందజేశారు. టెస్టులలో పాజిటివ్‌గా వచ్చిన వారి ద్వారా గంజాయి లభ్యతకి సంబంధించిన సమాచారం సేకరించడంతో పాటు గంజాయి సేవించే వారిలో పరివర్తన తీసుకుని రావడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. గంజాయిపై సమాచారాన్ని 1972, 112కి తెలిపితే వివరాలు గోప్యం గా ఉంచబడుతుందన్నారు. తిరుపతి జిల్లాలో గంజాయి రహిత సమాజం నిర్మాణం కోసం పోలీస్ శాఖ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. పదే పదే టెస్టుల్లో పాజిటివ్‌గా వస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు ,రవి మనోహరచారి, ఐ.రామకృష్ణ, శ్రీనివాస్, ఎస్‌బి డిఎస్ పి.గీతాకుమారి, సిఐ విక్రమ్, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, శ్రీలత పాల్గొన్నారు.

మండుతున్న పిడుగురాళ్ల

>> రాత్రి పడిన వర్షం కాస్త ఉపశమనాన్ని కలిగించింది. తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో అరగంట పాటు భారీ వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అయితే ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగలేదు. వర్షం నీరు ఒక్కసారిగా పెద్ద ఎత్తున రావటంతో కాలువల్లో చెత్తాచెదారం మురుగు రోడ్డు పైకి చేరింది. విద్యుత్ సమస్య ఏర్పడిన ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు మరమ్మత్తులు చేపడుతున్నారు. శ్రీకాకుళం జిల్లా అంతటా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జిల్లాలో తెల్లవారుజాము నుంచే పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట, సారవకోట, మెళియాపుట్టి, కొత్తూరు మండలాల్లో వాన కురిసింది. అలాగే ఆమదాలవలస, సరుబుజ్జిలి, పొందూరు, టెక్కలి, జలుమూరు ,కోటబొమ్మాళి, సారవకోట, నందిగాం, ఎల్.ఎన్ పేట, హిరమండలంతో పాటు మరికొన్ని మండలాల్లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురియడంతో ప్రయాణికులు ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ సాయంత్రం ఒక్కసారి మేఘావృతంలో వాతావరణం మారి ఈదురుగాలతో కూడిన భారీ వర్షం కురిసింది. రోడ్లపై ఉన్న చిన్న చిన్న దుకాణాలు, తోపుడి బళ్ల గొడుగులు గాలికి ఎగిరిపోయాయి. భారీ వర్షానికి చెట్లు కొమ్మలు వీరిగి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది.: కడప జిల్లా లింగాల మండల పరిధిలోని గుణకనపల్లి, రామట్లపల్లి, చిన్నకుడాల, మురారిచింతలతో పాటు పలు గ్రామాల్లో గురువారం రాత్రి వీచిన వాన గాలులకు వందల ఎకరాల్లో అరటి పంట నేలమట్టమైంది. కాపు దశలో ఉన్న పంట నాశనం కావడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందే విధంగా అధికారులు కృషి చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. విశాఖలో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. తగరపువలస, ఆనందపురం ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. ఒడిశా నుంచి తెలంగాణ, ఏపీ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఆవర్తనం ప్రభావంతో కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉంది అధికారులు తెలిపారు.ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ నగర పరిధిలోను, పలు గ్రామాల్లో కొద్ది సేపు ఈదురుగాలులు వీచాయి.కొద్దిపాటి వాన చినుకులు పడ్డాయి.గుంటూరు, కృష్ణా.ఉమ్మడి గోదావరి జిల్లాల్లోను పరిస్థితి నెలకుంది.

ఇక రానున్న రెండు రోజులు రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 64 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా పల్నాడులో 19, పార్వతీపురం మన్యంలో 10, ప్రకాశంలో 10 మండలాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం, పోలవరం జిల్లాల్లోని 9 మండలాల్లో తీవ్ర వడగాల్పులు నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు.

కార్మిక సంక్షేమమే లక్ష్యం

>> శాతం పూర్తయ్యాయని డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేసి కృష్ణా జిల్లా అభివృద్ధిని నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్తామని వెల్లడించారు. భారత్ మాలా ప్రాజెక్టులో భాగంగా మచిలీపట్నం బైపాస్ 6 లైన్లుగా అభివృద్ధి చెందనుందని తెలిపారు. హైదరాబాద్ మచిలీపట్నం హైవే ఎక్స్ ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్‌కు పునర్వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చాం.

ప్రజల సంతోషాన్ని చూసి కష్టాన్ని మర్చిపోతున్నా: ప్రజా ప్రభుత్వం పాలనలో ప్రజల సంతోషాన్ని చూసి కష్టాన్ని మర్చిపోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పెన్షన్ల పంపిణీని భారంగా చూడటం లేదని బాధ్యతగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 62.47 లక్షల మందికి ప్రతీ నెలా అందిస్తున్నామని గడచిన 22 నెలల్లో రూ.63వేల కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. ప్రతీ నెలా రూ.2,721 కోట్ల చొప్పున ఏడాదికి రూ.33 వేల కోట్లు మేర వ్యయం చేస్తున్నామని దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దమొత్తంలో సంక్షేమం కోసం ఖర్చు చేయటం లేదన్నారు

శరవేగంగా పోలవరం పనులు: సీఎం చంద్రబాబు సభలో తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు. 13 ఏళ్లక్రితం నిర్మించిన పట్టిసీమ ఎత్తిపోతలతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి లేకుండా పంటలు వస్తున్నాయి 2019 తర్వాత కూడా టీడీపీ ప్రభుత్వమే వచ్చి ఉంటే పోలవరం పూర్తయ్యేది. గత పాలకుల నిరక్ష్యంతో డయాఫ్రాంవాల్ కొట్టుకుపోయింది. మళ్లీ పనులు వేగంగా చేస్తున్నాం పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం.బందరు పోర్టుకు 2014లో భూసేకరణ చేశాం. 2019లో టెండర్లు రద్దు చేసి గందరగోళం చేశారు.బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, ఆఫ్ షోర్ పనులు శరవేగంగా జరగుతున్నాయి. డిసెంబర్ కు బందరు పోర్టు పూర్తి చేయాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. మచిలీపట్నం బైపాస్ రోడ్డు 2 లేన్ల నుంచి 6 లేన్లు చేస్తున్నారు. బీచ్ రోడ్డును విస్తరిస్తున్నారు.విజయవాడ నుంచి మచిలీపట్నంకు 6 లేన్ల రోడ్డుగా విస్తరణ జరుగుతోంది. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు ఎక్స్ ప్రెస్ హైవే వస్తోంది. అభివృద్ధి జరగాలంటే భూములు ఉండాలి. అమరావతి రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా 29 వేల మంది 33 వేల ఎకరాలు అందించారు. రాజధాని రావడంతో వారి దశాదిశ మారింది.

దేశంలోనే అతిపెద్ద పెట్టుబడి" గూగుల్ ది ": దేశంలోనే అతిపెద్ద పెట్టుబడిగూగుల్ ది రూ.1.35 లక్షల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొంటూ రియలన్స్ కూడా 17 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో 15 చోట్ల లేబర్ అడ్డాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాణ్నే..నాకూ కష్టాలు తెలుసు. ఆధునీకరణలో ముందుకెళ్తున్నాం. కార్మికుడు కొడుకు ఎందుకు ఒక పరిశ్రమ స్థాపించకూడద అన్న ఆలోచనా విధానంతో మార్పు తెచ్చుకుని నైపుణ్యం ఇచ్చి పనిముట్లు అందించే రెట్టింపుగా పని చేయవచ్చు. లేబర్ అడ్డా స్కిల్ డెవలెప్మెంట్ కేంద్రంగా మారుతుంది.

శుక్రవారం ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం దృశ్యం

అటు ఉడుకు.. ఇటు వణుకు

>> వీచిన ఈదురు గాలులకు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూడా నేల కొరిగాయి. విద్యుత్ వైర్లు తెగి ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విద్యుత్ శాఖకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందోనని ప్రజలు ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా గ్రామాలలో భారీ వర్షానికి వర్షపు నీటితో కాలువల్లో ఉన్న చెత్తాచెదారం రోడ్డుపైకి వచ్చి అపారశుద్ధం కారణంగా అంటురోగాలకు ఆహ్వానిస్తున్నాయి. పలుచోట్ల భారీ వృక్షాలు కూడా నేలకొరిగి ట్రాఫిక్ కు అడ్డంకిగా మారాయి. ఏది ఏమైనా ఈ వర్షం ప్రజలకు కొంతవరకు ఉపశమనం కలిగించినప్పటికీ, నష్టం మాత్రం ఆపారంగా లేకపోలేదు. మరో ఐదు రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగవచ్చుని, అనంతరం వాతావరణం స్థిరపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అనంతరం వాతావరణం స్థిరపడే అవకాశం ఉందని చెబుతుంది. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున చెట్లు కింద నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సిఎం చంద్రబాబు

విజయవాడ, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా పమిడిముక్కలలో శుక్రవారం పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పమిడిముక్కలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ముగించుకుని వేరే కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో గ్రామంలో అంగన్‌దీడీ సెంటర్ కన్పించడంతో ముఖ్యమంత్రి అక్కడ ఆగారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలతో కాసేపు ముచ్చటించారు. అక్కడ చిన్నారులు పాడిన రైమ్స్ విన్నారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారంపై టీచర్లు, ఆయాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మంచి శిక్షణతో పాటు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు.

ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు రూ.501 కోట్లు చెల్లింపు

విజయవాడ, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు కూటమి ప్రభుత్వం బకాయిల్లో ఇప్పటివరకు రూ.501 కోట్లు వరకు చెల్లించింది. పెండింగులో ఉన్న మొత్తంలో ట్రై పార్టీ బిల్ డిస్కోంటింగ్ అగ్రిమెంట్ విధానంలో రూ.1000 కోట్లు చెల్లించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎన్టీఆర్ వైద్యా సేవా ట్రస్టు, ఆసుపత్రుల యాజమాన్యాల మధ్య కుదిరిన ఒప్పందాలు అనుసరించి గత సోమవారం నుంచి చెల్లింపులు జరుగుతున్నాయి. మొత్తం 278 ఆసుపత్రుల యాజమాన్యాలకు కలిపి రూ.501 కోట్ల వరకు చెల్లింపులు జరిగినట్లు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఇంఛార్జి సీఈఓ, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. బిల్ డిస్కోంటింగ్ విధానంలో బకాయిలు పొందేందుకు 873 కు గాను 531 ఆసుపత్రుల యాజమాన్యాల దరఖాస్తు చేశాయి. వీటిలో 336 దరఖాస్తుల పరిశీలన పూర్తయింది. బకాయిలపై ఆసుపత్రుల యాజమాన్యాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చెల్లింపులు జరుగుతున్నాయి.

కడప మాజీ మేయర్ పెద దస్తగిరి కేసులో విచారణ వాయిదా వేసిన ఏపీ హైకోర్టు

విజయవాడ, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:

పెద్ద దస్తగిరి హత్యఘటనలో పోలీసులు తన పై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కడప మాజీ డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటీషన్‌పై హైకోర్టు విచా రణ జరిపింది.తదుపరి విచారణ వేసవి సెలవుల తరువాతకి వాయిదా వేసింది. ఈ కేసుదర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, చార్జ్ షీట్ దాఖలు చేయకపోవడంతో కేసును క్వాష్‌చేసే ప్రశ్నే ఉత్ప న్నం కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. బండి నిత్యానందరెడ్డి కీలక పాత్ర అని ప్రభుత్వ తరపు న్యాయవాది పీపీ మెండా లక్ష్మీ నారాయణ వాదించారు. హత్య తరువాత నిందితులు పిటి షనర్‌నే ఆశ్రయించారన్నారు. నిందితులు పారి పోయేందుకు నిత్యానందరెడ్డి డబ్బు ఏర్పాటు చేశారని కోర్టుకు తెలిపారు. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని నిత్యానందరెడ్డికి హైకోర్టు ఆదేశించింది. బీఎన్‌ఎస్‌ఎస్‌లోని చట్టనిబంధన లను అనుసరించాలని దర్యాప్తు అధికారికి ఉత్తర్వు లిచ్చింది.పిటిషనర్‌పై హత్య కేసు నమోదు అయిందని హైకోర్టు గుర్తుచేసింది. అరెస్టు చేస్తారనే ఆందోళన ఉంటే ముందస్తు బెయిల్ వేసుకోవా లని న్యాయస్థానం సూచించింది.ఏడేళ్లకు పైబడి శిక్షకు వీలున్న సెక్షన్లు అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది.

అక్రమ ఇసుకపై లోకాయుక్త కొరడా

>>కృత ప్రభావంతో నిలిపివేయగా, ప్రత్యేక అమలు విభాగం పోలీసు ఇన్స్పెక్టర్ బొమ్మిశెట్టి లతకు రెండు సంవత్సరాల పాటు వార్షిక వేతన వృద్ధి వాయిదా వేయబడింది. అలాగే ఉప పోలీసు ఇన్స్పెక్టర్ షేక్ రజియా సుల్తానా బేగమ్‌కు కూడా రెండు సంవత్సరాల పాటు వార్షిక వేతన వృద్ధి వాయిదా విధించారు. అక్రమ ఇసుక త్రవ్వకాల నేపథ్యంలో హైకోర్టు వ్యాజ్య పిటిషన్ నెం.35899/2015 ఆదేశాల ప్రకారం బీఎస్‌సీపీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ నుంచి ఇప్పటికే రూ.3 కోట్లు వసూలు చేయబడినట్లు వెల్లడైంది. అధికారులపై చర్యలు, జరిమానా వసూళ్ల ప్రారంభమైన నేపథ్యంలో ఈ అంశంపై మరింత జోక్యం అవసరం లేదని ఉపలోకాయుక్త అభిప్రాయపడి రెండు ఫిర్యాదులను మూసివేశారు. అయితే హైకోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ కేసును పునః పరిశీలించి చట్టప్రకారం సంబంధిత సంస్థపై తగిన జరిమానా పూర్తిస్థాయిలో విధించాలని ఉపలోకాయుక్త ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు.

నేత్ర వైద్యం అందుబాటులోకి

>> అందుతుందని సీఎం అన్నారు. ఈ ఐ కేర్ సెంటర్‌కు ఏడాదికి 50 వేలమంది అవుట్ పేషెంట్లను పరీక్షించే అవకాశం ఉందని 5 వేల వరకూ శస్త్రచికిత్సలు నిర్వహించే సామర్థంతో ఏర్పాటు చేయటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీ తెలంగాణా, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో సేవలంది స్తున్న ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లాభాపేక్ష లేకుండా సేవలంది స్తోందని సీఎం కొనియాడారు. కంటి చికిత్సల విషయంలో శ్రద్ధ తీసుకుంటూ ఈ ఏడాది 4 లక్షల కేటరాక్ట్ సర్జరీలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పాఠశాల విద్యార్థులకు కూడా ఐ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులతో మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సీఎం తెలియ చేశారు. అంతకుముందు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు ఐకేర్ సెంటర్‌లోని వివిధ విభాగాలను ముఖ్యమంత్రికి వివ రించారు. ఆస్పత్రిలోని ఆధునాతన కంటి పరీక్షా యంత్రం వద్ద సీఎం కంటిని వైద్యులు పరీక్షించారు.

వారం - వర్జ్యం

02-05-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, కృత్తిక కార్తె
పాడ్యమి రా.12.51
విశాఖ పూర్తి
వర్జ్యం : ఉ.10.47-మ.12.33
దు.తె.5.42-ఉ.7.21
రాహుకాలం - ఉ.9.00-10.30

వార్తాఫలం

మేషం : విదేశాలలోని మీ వారి నుండి ఆర్థిక సహాయాన్ని అందుకోగలుగుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

వృషభం : ఆధ్యాత్మిక విషయాలకు, ప్రయాణములకు ఇది అనుకూల సమయము. కనుమరుగైన వస్తువులు దొరుకుతాయి.

మిథునం: మీరు తెలుసుకున్న సమాచారములో పొరపాటు జరిగి, అవతలవారిని అపార్థం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

కర్కాటకం: తొందరపడవద్దు. ఎంతో కాలముగా వాయిదా వడుతున్న విషయములు పరిష్కారమవుతాయి.

సింహం: దైవదర్శనాలు చేసుకుంటారు. కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా కాలం గడుపుతారు.వ్యాపారాలు లాభిస్తాయి.

కన్య : సంతాన విద్యా విషయములలో ప్రోత్సాహాన్ని చూపుతారు. నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు.

తుల : బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. నూతన వస్తువులు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

వృశ్చికం: పైరవీలు, రాజకీయాలు, సినీ రంగంలో సరికొత్త అవకాశాలు మీకు మేలు చేకూరుస్తాయి. స్థిర చరాస్తులు కొనుగోలు.

ధనుస్సు: చిన్న చిన్న సినిమాలు తీయాలనుకునే ఔత్సాహికులకు సరికొత్త అవకాశాలు ముందుకు వస్తాయి.వస్తులాభం.

మకరం: సంతానం విద్యాపరంగా మంచి పురోభివృద్ధిని సాధిస్తారు. పలుకుబడి నామమాత్రంగా పెరుగుతుంది.

కుంభం: ఋణాలు చేయవలసి రావచ్చు. కొత్త వ్యాపార ప్రయత్నాలు వాయిదా వేయండి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త.

మీనం : స్థిరమైన నిర్ణయాలు సరిగ్గా తీసుకోలేరు. కుటుంబ సలహాలు మీ ప్రశాంతతకు భంగం కలిగించే సూచనలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

సింఘాల్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

అప్పటి ఇఒ అనిల్ కుమారే నిందితుడని స్పష్టం చేసిన దినేష్ ఏకసభ్య కమిషన్

ప్రభుత్వానికి చేరిన నివేదిక, సింఘాల్, ఆయన సహోద్యోగులపై చర్యకు సిఫారసు

టిటిడి కల్తీ నెయ్యి కేసు కొత్త మలుపు

విజయవాడ.మే1,ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి తిరుమల దేవస్థానం కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పటి ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు ఉచ్చుబిగుస్తుంది.ఈ కేసులో ఆయన ప్రమేయం స్పష్టంగా ఉన్నట్లు మాజీ సీఎస్ దినేస్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఏకసభ్య కమిషన్ ధృవీకరించింది.ఆయననే కీలక నిందితునిగా నిర్ధారిస్తూ నివే దికను సిద్ధం చేసి, ప్రభుత్వానికి అప్పగించినట్లు కీలక సమా చారం. అంతేకాకుండా అనిల్ కుమార్ సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ కమిషన్ నివేదిక ఇచ్చింది. నెయ్యి నిబంధనలను సడలించడం ద్వారా కల్తీ నెయ్యి దందాకు వైసీపీ ప్రభుత్వ హయాంలో బీజం పడింది.ఇది బహిరంగ సత్యమైన నిబంధనలకు విరుద్ధమని తెలిసినా అప్పటి ఈవో సింఘాల్ అడ్డు చెప్పలేదని స్పష్టం చేసింది. అంతేకాకుండా అవకతవకలపై స్పష్టమై అవగాహన ఉన్నా సింఘాల్ స్పందించలేదని దినేశ్‌కుమార్ నివేదిక స్పష్టంచేసింది. సింఘాల్‌పై అభియోగాలు,ఆయనను కుంభకోణంలో కీలకగా దోషిగా పేర్కోడానికి కారణాలను ఏక సభ్యకమిషన్ నివేదిక పకడ్బంది ఆధారాలతో వివరించింది.ఇప్పటికే ఈ నివేదికను ముఖ్య మంత్రి చంద్రబాబును, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్ర సాద్‌ను కలిసి దినేష్‌కుమార్ స్వయంగా అందజేసారు.

నివేదికను పరిశీలించిన తరువాత క్రిమినల్ చర్యలకు ఆదేశించే దిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. తిరుమల కల్తీనెయ్యి సరఫరా విష యంలో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ జరిపింది. అధికారుల వైఫల్యాలను ఎత్తిచూపుతూ, వారిపై చర్యలుతీసుకోవాలని ప్రభుత్వానికి నివేది కలు ఇచ్చింది. వీటి ఆధారంగా అసలు కల్తీనెయ్యి కేసులో అధికా రుల పాత్ర ఏంటి? ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వా లంటూ దినేశ్‌కుమార్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమిస్తూ ప్రభు త్వం ఈ ఏడాది ఫిబ్రవరి 20న జీవో 458 జారీ చేసింది. 45 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ వ్యవహారంలో పలు లోతైన అంశాలు ఇమిడి ఉండటంతో అనంతర కాలంలో కమిషన్ విచారణ గడువును పొడిగించారు.

ఈ క్రమంలో అనేక అంశాలపై సమగ్ర పరిశీలన చేసి దినేష్‌కుమార్ నివేదిక రూపొందించారు. నిబంధనల సడలింపు వల్లే కల్తీనెయ్యి సరఫరాకు అవకాశం చిక్కిందని నివేదికలో వివరించారు. అప్పటి టీటీడీ ఈవో, ఐఏఎస్ అధికారి అనిల్‌కుమార్ సింఘాల్ పాత్ర ఇందులో ఉందని విచారణ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిసింది.



2-5Pg3exHMNWJQE.qxd:2-5Pg3exHMNWJQE.qxd 1/1/02 6:17 AM Page 1

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మళ్లీ భారీ సాయం

విజయవాడ, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన రూ.11వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీతో గాడిలో పడిన విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ కార్యకలాపాలను సుస్థిరంగా మార్చేందుకు మరో రూ.8,097 కోట్ల ఆర్థికసాయం చేయడానికి కేంద్రం సిద్ధమైంది. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి క్లియర్‌చేసి ఇందుకు సంబంధించిన ఫైల్‌ను ఆర్థికశాఖ ఆమోదం కోసం పంపినట్లు కీలక సమాచారం. ఆర్థికశాఖ వ్యయవిభాగం పచ్చజెండా ఊపిన వెంటనే ఈ అంశం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం మూడు బ్లాస్ట్‌ఫర్నేస్‌ల ప్రారంభంతో ప్లాంట్ కార్యకలాపాలు స్థిరంగా సాగుతున్నాయి. ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు కూడా పెరిగాయి. ఇది ఇలాగే దీర్ఘకాలం కొనసాగేందుకు అవసరమైన చేయూతనందించేందుకే కేంద్ర ప్రభుత్వం రెండోదశ ప్యాకేజీలో భాగంగా రూ.8,097 కోట్లు అందించడానికి సిద్ధమైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రాగానే కేంద్రాన్ని సంప్రదింపులు జరపడంతో తొలిదశలో రూ.11,440 కోట్ల ప్యాకేజీ అందింది. అందులో రూ.10,300 కోట్లు ఈక్విటీ రూపంలో, మరో రూ.1,140 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణాలను 7 నాన్ క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్ల రూపంలో సమకూర్చింది. ఇప్పుడు కూడా ఈ రూ.8,097 కోట్లను ఈక్విటీ రూపంలో సమకూర్చాలని కేంద్ర ఉక్కుశాఖ నిర్ణయించింది.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం.	13(2) నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది
(లోన్ ఎ/సి నెం.) 23630000084630, కంచిపోగు తిరుపతిరావు (రుణగ్రహీత), కంచిపోగు రాములమ్మ (సహ-రుణగ్రహీత)	05-జనవరి-26 రూ. 6,72,364/- రూపాయలు ఆరు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల అరవై నాలుగు మాత్రమే 03-జనవరి-26 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: NTR జిల్లా, తిరువూరు సబ్-డివిజన్, తిరువూరు మండలం, అక్కపాలెం రెవెన్యూ గ్రామం, అక్కపాలెం పంచాయతీ పరిధిలోని R.S. సంఖ్య 97/1F లో గల 193-6 చదరపు గజాల స్థలం. దీని సరిహద్దులు మరియు కొలతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: కంచిపోగు కృష్ణ స్థలం, పడమర: రహదారి, ఉత్తరం: కంచిపోగు వెంకటేశ్వర్లు స్థలం, దక్షిణం: R & B రహదారి.		
(లోన్ ఎ/సి నెం.) 23660001874146, షేక్ అబ్దుల్ ఖయ్యూం జానీ (రుణగ్రహీత), షేక్ పర్వానా బేగం (సహ-రుణగ్రహీత)	27-మార్చి-25 రూ. 10,53,035/- రూపాయలు పది లక్షల యాభై మూడు వేల ముప్పై ఐదు మాత్రమే 26-మార్చి-25 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: NTR జిల్లా, తిరువూరు సబ్-డివిజన్, తిరువూరు మండలం, తిరువూరు నగర పంచాయతీ, నడిమ్ తిరువూరు, ఇంటి నెం. 16-3/1 పరిధిలోని R.S. నం. 167/4 లో గల 145-2 చదరపు గజాల స్థలం. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, అన్ని అనుబంధ హక్కులతో కూడిన ఈ 145-2 చదరపు గజాల స్థలం యొక్క సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: భీమిరెడ్డి గోపాల్ ఇంటి స్థలం, పడమర: షేక్ అరిఫా ఇంటి స్థలం, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: ఐదుగు సుబ్బారావు ఇంటి స్థలం.		
(లోన్ ఎ/సి నెం.) 23660001875724, గుర్రం రాంబాబు (రుణగ్రహీత), గుర్రం ధనలక్ష్మి (సహ-రుణగ్రహీత)	18-ఆగస్టు-25 రూ. 10,37,965/- రూ. పది లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల అరవై ఐదు మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: డోర్ నెం 4-164/1 వీరపనేనిగూడెం గ్రామం వీరపనేనిగూడెం పంచాయతీ గన్నవరం మండలం గన్నవరం సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా తూర్పు: పంచాయితీ రోడ్డు, పశ్చిమం: కటారి కోటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: గుర్రం సాంబయ్య ఆస్తి, దక్షిణం : గుర్రం సత్తెమ్మ ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం.) 23660002406762, గూడపాటి నవరత్నం (రుణగ్రహీత), గూడపాటి కోటేశ్వరరావు (సహ రుణగ్రహీత)	05-జనవరి-26 రూ. 10,31,940/- రూ. పది లక్షల ముప్పై ఒక్క వేల తొమ్మిది వందల నలభై మాత్రమే 01-జనవరి-26 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: R.S. నం. 248/7లో, 121.65చ.గజాలు ఇం.నం.3-187గల చిక్కవరం గ్రామం, చిక్కవరం పంచాయతీ, గన్నవరం మండలం, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఐటమ్ నెం.2: అవిభక్త 7-0 చ.గ. 14.0చ.గజాలలోపల పై సరిహద్దులలో మొత్తం 128.65చ.గజాలు అన్ని అపీమెంట్ హక్కులతో. తూర్పు: 1) తంగెళ్ళమూడి కోటేశ్వరరావు ఆస్తి 2) తంగెళ్లమూడి కోటేశ్వరరావు ఆస్తి, పడమర : 1) తాడేపల్లి రాంబాబు ఆస్తి, 2) నుప్పుల శ్రీరాములు ఆస్తి ఉత్తరం : 1) 2వ ఐటమ్: కొంత విస్తీర్ణం మరియు తాడేపల్లి రాంబాబు ఆస్తి కొంత విస్తీర్ణం. 2) పంచాయతీ ఖజార్. దక్షిణం : 1) నిమ్మగడ్డ ఆరోగ్యం ఆస్తి. 2) ఐటమ్ నం.1 ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం.) 24660000414079, అక్కీరా కొండలరావు (రుణగ్రహీత), అక్కీరా జ్యోతి (సహ-రుణగ్రహీత)	17-అక్టోబర్-25 రూ. 10,44,073/- రూ. పది లక్షల నలభై నాలుగు వేల డెబ్బై మూడు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి బేరింగ్ 358-0 చ.గజాలు, R.S. నం.48/1Bలో మరియు RCC దాబా. ప్రస్తుత డోర్ నెం. 3-28 వద్ద ఉంది, (పాత డోర్ నెం. 3-25), కనిమెర్ల గ్రామం, కనిమెర్ల తండా పంచాయతీ, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ, N.T.R జిల్లా తూర్పు: R మరియు B రోడ్డు, పడమర : ముడు చిట్టెమ్మ ఖాళీ స్థలం. ఉత్తరం : అక్కీరా సోములు ఇల్లు. దక్షిణం : అక్కీరా జమలయ్య ఇల్లు		
(లోన్ ఎ/సి నెం.) 24630000061552, ప్రత్తిపాటి నాగరాజు (రుణగ్రహీత), సగ్గుర్తి శ్రీలత (సహ రుణగ్రహీత)	31-అక్టోబర్-25 రూ. 10,40,240/- రూ. పది లక్షల నలభై వేల రెండు వందల నలభై మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: NTR జిల్లా, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని వెల్వదం గ్రామం, వెల్వదం గ్రామ పంచాయతీకి చెందిన R.S. నం. 494/8 గల, 108.9 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులోని నిర్మాణం. దీనికి సరిహద్దులు: తూర్పు: కొడవటి అచ్చియ్య గారి ఆస్తి, పడమర: కటారి కుమారి గారి ఆస్తి, ఉత్తరం: రహదారి, దక్షిణం: అల్లూరి కిషోర్ గారి ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం.) 23630000033127, బానావత్ శివ నాయక్ (రుణగ్రహీత), బానావత్ కుమారి బాయి (సహ-రుణగ్రహీత)	01-సెప్టెంబర్-25 రూ. 9,72,166/- రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల నూట అరవై ఆరు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ పరిధిలోని వెరపనేని గూడెం పంచాయతీ, వెరపనేని గూడెం గ్రామం, ఇంటి నెం. 6-71 సమీపంలో, R.S. నెం. 186/2 లో గల 107-0 చదరపు గజాల స్థలం. పైన పేర్కొన్న సరిహద్దులు మరియు 107-0 చదరపు గజాల విస్తీర్ణంతో పాటు, అన్ని అనుభంధ హక్కులతో కూడిన ఆస్తి ఇది. తూర్పు: పంచాయతీ రహదారి, పడమర: రహదారి, ఉత్తరం: సెట్లర్స్ వారి మిగిలిన స్థలం కొంత భాగం మరియు ధారావత్ భోజ్యా వారి స్థలం కొంత భాగం, దక్షిణం: ధారావత్ శివాల వారి స్థలం.		
(లోన్ ఎ/సి నెం.) 25660000390020, అక్కీరా కొండలరావు (రుణగ్రహీత), అక్కీరా జ్యోతి (సహ-రుణగ్రహీత)	17-అక్టోబర్-25 రూ. 5,18,421/- రూపాయలు ఐదు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల ఇరవై ఒకటి మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: R.S. నెం. 48/1Bలో గల, 358-0 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థిరాస్తి మరియు అందులో నిర్మించిన RCC దాబా. ప్రస్తుత డోర్ నెం. 3-28 వద్ద ఉంది, (పాత డోర్ నెం. 3-25), కనిమెర్ల గ్రామం, కనిమెర్ల తండా పంచాయతీ, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ, N.T.R జిల్లా తూర్పు: R మరియు B రోడ్డు, పడమర : ముడు చిట్టెమ్మ ఖాళీ స్థలం. ఉత్తరం : అక్కీరా సోములు ఇల్లు. దక్షిణం : అక్కీరా జమలయ్య ఇల్లు.		
(లోన్ ఎ/సి నెం.) 24630000008834, లంకపల్లి పార్వతి (రుణగ్రహీత), లంకపల్లి రాధాకృష్ణ (సహ-రుణగ్రహీత)	06-ఆగస్టు-25 రూ. 6,84,324/- రూ. ఆరు లక్షల ఎనభై నాలుగు వేల మూడు వందల ఇరవై నాలుగు మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి	26-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 145-2 చదరపు గజాలు విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి ఆర్.ఎస్. నం. 379/2లో, డోర్ నెం. 5-112 వద్ద ఉంది. గోపవరం గ్రామం, గోపవరం పంచాయతీ, ముసునూరు మండలం, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, ఏలూరు జిల్లా, - తూర్పు: గోధుమ యేసు ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ఒగ్గు చార్లెస్ ఆస్తి		
(లోన్ ఎ/సి నెం.) 22630000062893, కడిమి ముత్తయ్య (రుణగ్రహీత), కడిమి రాణి (సహ-రుణగ్రహీత)	23-డిసెంబర్-25 రూ. 9,35,561/- రూ. తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల ఐదు వందల అరవై ఒక్కటి మాత్రమే 22-డిసెంబర్-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, భీమోలు గ్రామం మరియు పంచాయతీ R.S. నం. 313/1లో 121 చదరపు గజాలు విస్తీర్ణం. 338.8 చదరపు గజాల స్థలంలో భాగంగా ఉన్న 242 చదరపు గజాల స్థలం; ఈ స్థలంలో సరిహద్దుల లోపల ఇ.నం. 3-222 కలిగిన RCC భవనం ఉంది. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల, D.No. 3-222 మరియు Assessment No. 394 కలిగిన RCC భవనంతో కూడిన 121 చదరపు గజాల స్థలం, రాకపోకల మార్గం, మురుగునీటి మార్గం మరియు అన్ని సాధారణ హక్కులు, సులభతర హక్కులతో సహా ఈ ఆస్తి వర్తిస్తుంది. తూర్పు: ఇదే సర్వే నంబరులో ఎగ్రికల్చర్‌కు చెందిన మిగిలిన 121 చదరపు గజాల స్థలం మరియు పంచాయతీ రహదారి; పడమర: కడిమి యేసేపు గారి ఇల్లు మరియు స్థలం; ఉత్తరం: కడిమి వెంకటరావు గారి ఇల్లు మరియు స్థలం; దక్షిణం: కొండెల్లి గారి ఇల్లు మరియు స్థలం.		
(లోన్ ఎ/సి నెం.) 24630000016328, వింజమూరి సాయి కిరణ్ (రుణగ్రహీత), వింజమూరి అలేఖ్య (సహ-రుణగ్రహీత)	04-డిసెంబర్-25 రూ. 4,87,097/- నాలుగు లక్షల ఎనభై ఏడు వేల తొంభై ఏడు రూపాయలు మాత్రమే 02-డిసెంబర్-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, శ్రీ జంగారెడ్డిగూడెం ఉప-విభాగ పరిధిలోని అక్కంపేట గ్రామ పంచాయతీ, అక్కంపేట రెవెన్యూ గ్రామం, తాలూకా గ్రామ కంఠం, R.S. నం. 83-1 నందు గల స్థలం. మొత్తం 242 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఈ స్థలం, క్రింది సరిహద్దులు, కొలతలు మరియు వివరాల ప్రకారం ఉంది. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 242 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు అందులో గల డోర్ నెం. 2-8, 400 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన RCC భవనం; దీనితో పాటు తలుపులు, ద్వారాలు, కిటికీలు, సీలింగ్, విద్యుత్ సేవలు, అసెస్మెంట్ సంఖ్య 107, సాధారణ దారులు, నీటి వనరులు, సాధారణ రాకపోకల మార్గాలు మరియు అన్ని సాధారణ సౌలభ్య హక్కులు కూడా దీనికి వర్తిస్తాయి. Tan Ahmf01283C. తూర్పు: 48.5 అడుగులు - వింజమూరి యేసు రత్నం గారి ఇల్లు; పడమర: 48.5 అడుగులు - వింజమూరి శ్రీను గారి ఇల్లు; ఉత్తరం: 45 అడుగులు - పంచాయతీ రోడ్డు; దక్షిణం: 45 అడుగులు - వింజమూరి లక్ష్మి గారి ఇల్లు.		
(లోన్ ఎ/సి నెం.) 22630000063362, మద్దాల విజయ (రుణగ్రహీత), మద్దాల వెంకటలక్ష్మి (సహ-రుణగ్రహీత), మద్దాల అర్జున రావు (సహ-రుణగ్రహీత).	28-జనవరి-26 రూ. 6,87,666/- (ఆరు లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే 27-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో గల భీమోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీకి చెందిన, R.S. నం. 313/1 నందు, 137 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఇం.నం. 3-10 కలిగిన RCC భవనం. దీనికి సంబంధించిన సరిహద్దుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 137 చదరపు గజాల స్థలం మరియు ఇం.నం. 3-10 కలిగిన RCC భవనం అసెస్మెంట్ సంఖ్య 346, దీనికి రాకపోకల మార్గం, మురుగునీటి మార్గం మరియు ఇతర సాధారణ హక్కులు, సౌలభ్య హక్కులు వర్తిస్తాయి. తూర్పు: 18-0 అడుగుల పంచాయతీ రహదారి; పడమర: 17-0 అడుగుల ఇతరుల స్థలం; ఉత్తరం: 70-0 అడుగుల మద్దాల యేసయ్య మరియు మద్దాల అర్జునరావుల స్థలం; దక్షిణం: 71-0 అడుగుల మద్దాల యేసయ్య ఇల్లు మరియు స్థలం.		
(లోన్ ఎ/సి నెం.) 22630000009455, పాండి చిన బ్రహ్మయ్య (రుణగ్రహీత), పాండి మహాలక్ష్మి (సహ-రుణగ్రహీత)	28-జనవరి-26 రూ. 7,25,613/- ఏడు లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల పదమూడు రూపాయలు మాత్రమే 27-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, పోలవరం SRO పరిధిలోని కరగపాడు గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన ఖచ్చయ్య పాలెం గ్రామంలో ఆర్.ఎస్. నం.318/1 క్రింద, ఇంటి నెం. 4-42 కలిగియుండి: 384 చదరపు గజాల స్థలంలో, 840 చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన ఆర్‌సిసి భవనం: ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతల పరిధిలో ఉంది: తూర్పు: చిక్కాల వీరయ్య గారి ఇల్లు 72, పడమర ; పాండి సూర్యారావు గారి ఇల్లు 72, ఉత్తరం : పంచాయతీరోడ్డు 48, దక్షిణం : బొమ్మిన చంద్రయ్య గారి ఇల్లు 48.		
(లోన్ ఎ/సి నెం.) 23630000084310, తల్లూరి యువరాజు (రుణగ్రహీత), తల్లూరి విజయ భారతి (సహ-రుణగ్రహీత)	24-అక్టోబర్-25 రూ. 10,07,885/- రూ. పది లక్షల ఏడు వేల ఎనిమిది వందల ఎనభై ఐదు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వేదాంతపురం పంచాయతీ, వేదాంతపురం రెవెన్యూ గ్రామం, ఆర్.ఎస్.నెం. 141-4 పరిధిలో, దాని సరిహద్దుల లోపల డి.నెం. 1-68 గల ఆర్.సి.సి. భవనంతో కూడిన 145-2 చదరపు గజాల స్థలం, పైన పేర్కొన్న సరిహద్దుల లోపల డి.నెం.1-68 గల ఆర్.సి.సి. భవనం, అసెస్మెంట్ నెం.67, నడవా, మురుగునీటి పారుదల మార్గం మరియు అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో కూడిన 145-2 చదరపు గజాల స్థలం. తూర్పున: కునపాము వెంకటేష్ గారి స్థలం, పశ్చిమాన: మదాసు జయరాజు గారి దాబా ఇల్లు, ఉత్తరాన: పంచాయతీ గారి స్థలం, దక్షిణాన: రోడ్డు.		
(లోన్ ఎ/సి నెం.) 23660001187909, చుక్కల ఆనందరాజు (రుణగ్రహీత), చుక్కల మౌనిక (సహ-రుణగ్రహీత)	04-ఫిబ్రవరి-26 రూ. 7,34,134/- ఏడు లక్షల ముప్పై నాలుగు వేల నూట ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే 03-ఫిబ్రవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: "ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో గల ఆరా అరైన్ గ్రామం మరియు పంచాయతీలో, R.S. నం. 41-1 నందు, మొత్తం 517.5 చదరపు గజాల స్థలంలో ఉత్తర వైపున ఉన్న 158.6 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో D.No. 1-142 గల R.C.C. దాబా భవనం ఉత్తర భాగం ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల, 317.5 చదరపు గజాల స్థలంలో 158.6 చదరపు గజాల స్థలం, ఉత్తర భాగంలో D.No. 1-142 గల R.C.C. దాబా భవనం అసెస్మెంట్ నం. 142, రాకపోకల మార్గం, మురుగునీటి కాలువ మరియు ఇతర సాధారణ హక్కులు, సౌలభ్య హక్కులతో సహా. తూర్పు: 22.4 అడుగులు - సిద్రా వెంకటేష్ గారి ఇల్లు; పడమర: 22.4 అడుగులు - పంచాయతీ రోడ్డు; ఉత్తరం: 64.0 అడుగులు - ముల్లపూడి సూరిబాబు గారి ఇల్లు; దక్షిణం: 63.5 అడుగులు - చుక్కల శోభన్‌బాబు గారి ఇంటి వాటా / వాగు."		
(లోన్ ఎ/సి నెం.) 23630000065056, కటారి దుర్గారావు (రుణగ్రహీత), కటారి సర్వాణి (సహ-రుణగ్రహీత)	12-సెప్టెంబర్-25 రూ. 10,04,716/- పది లక్షల నాలుగు వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే 10-సెప్టెంబర్-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో గల బయ్యన్నగూడెం గ్రామం మరియు పంచాయతీలో, R.S. నం. 141 నందు, 169.4 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం. దిగువ పేర్కొన్న హద్దుల లోపల, D.No. 3-122 కలిగిన RCC భవనంతో కూడిన స్థలం; పైన పేర్కొన్న హద్దుల లోపల, పైన తెలిపిన రెండు అంశాలు కలిపి మొత్తం 169.4 చదరపు గజాల స్థలం, దీనిపై D.No. 3-122 మరియు అసెస్మెంట్ నం. 419 కలిగిన RCC భవనం ఉంది; దీనికి రాకపోకల దారి, మురుగునీటి కాలువ మరియు అన్ని సాధారణ సౌలభ్య హక్కులు ఉన్నాయి. తూర్పు: విక్రేతకు చెందిన కొంత స్థలం, కొరుకొండ విఘ్నేశ్వర రావుకు చెందిన కొంత స్థలం; పడమర: రహదారి; ఉత్తరం: కటారి వెంకటేశ్వర రావు స్థలం; దక్షిణం: కనకరాజు బంగారమ్మ ఇల్లు.		
(లోన్ ఎ/సి నెం.) 22630000068992, సయ్యద్ కరీముల్లా బాబా (రుణగ్రహీత), సయ్యద్ తయ్యబ్ రోషిణి (సహ-రుణగ్రహీత)	06-ఆగస్టు-25 రూ. 8,17,079/- రూపాయలు ఎనిమిది లక్షల పదిహేడు వేల డెబ్బై తొమ్మిది మాత్రమే - 05-ఆగస్టు-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం ఉప-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో, గోపాలపురం గ్రామం మరియు పంచాయతీలో, R.S. నం. 218/7 నందు; దిగువ పేర్కొన్న హద్దుల లోపల, D.No. 11-69 సమీపంలో, RCC భవనం గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన 77.91 చదరపు గజాల స్థలం ఉంది. పైన పేర్కొన్న హద్దుల లోపల, ఇం.నం. 11-69 సమీపంలో RCC భవనం గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన 77.91 చదరపు గజాల స్థలం; దీనికి రాకపోకల దారి, మురుగునీటి కాలువ మరియు అన్ని సాధారణ, సౌలభ్య హక్కులు ఉన్నాయి. తూర్పు: 25 అడుగుల 06 అంగుళాలు - షేక్ రఫీ గారి ఇల్లు మరియు స్థలం, పడమర: 25 అడుగుల 6 అంగుళాలు - పంచాయతీ రహదారి, ఉత్తరం: 27 అడుగుల 6 అంగుళాలు - షేక్ రషీదా గారి ఇల్లు మరియు స్థలం, దక్షిణం: 27 అడుగుల 6 అంగుళాలు - పంచాయతీ రహదారి		
(లోన్ ఎ/సి నెం.) 23630000095889, మల్లిపూడి రాజశేఖర్ (రుణగ్రహీత), మల్లిపూడి పూర్ణిమ (సహ-రుణగ్రహీత)	04-డిసెంబర్-25 రూ. 7,04,609/- రూపాయలు ఏడు లక్షల నాలుగు వేల ఆరు వందల తొమ్మిది మాత్రమే 02-డిసెంబర్-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, జనగారెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో, పారింపుడి గ్రామం మరియు పంచాయతీ, R.S. నం. 380లో, D.No. 2-137 సమీపంలో RCC భవన నిర్మాణం చేపట్టడానికి ఉద్దేశించిన 96.8 చదరపు గజాల స్థలం; పైన పేర్కొన్న సరిహద్దులతో కూడిన ఈ 96.8 చదరపు గజాల స్థలంలో, D.No. 2-137 సమీపంలో RCC భవన నిర్మాణం ప్రతిపాదించబడింది. దీనికి రాకపోకల మార్గం మరియు అన్ని సాధారణ, సౌలభ్య హక్కులు వర్తిస్తాయి. తూర్పు: పంచాయతీ రహదారి, పడమర: మల్లిపూడి అనిల్ కుమార్ గారి స్థలం, ఉత్తరం: చెప్పుల కృపమ్మ గారి ఇల్లు, దక్షిణం: బొబ్బర మరియమ్మ గారి ఇల్లు.		
(లోన్ ఎ/సి నెం.) 24660001276530, సత్తి దశరథ రెడ్డి (రుణగ్రహీత), సత్తి హరిత (సహ-రుణగ్రహీత)	05-జనవరి-26 రూ. 6,33,850/- రూపాయలు ఆరు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల యాభై మాత్రమే 01-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: R.S. నం. 74-1Aలో, ACC పైకప్పుతో కూడిన నివాస భవన నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదించబడిన స్థలం, D.No. 2-272, ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, అక్కంపేట గ్రామంలో నెలకొని ఉన్న ఈ స్థలం యొక్క సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల, సాధారణ మరియు సౌలభ్య హక్కులన్నింటితో కూడిన 193.6 చదరపు గజాల స్థలం ఉంది. తూర్పు: 37.0 అడుగుల రహదారి; పడమర: 36.0 అడుగుల పింగుల రవి స్థలం; ఉత్తరం: 48.0 అడుగుల మనేల్లి దుర్గయ్య స్థలం; దక్షిణం: 47.6 అడుగుల ఉంద్రాజవరపు భద్రమ్మ స్థలం.		

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం.	13(2) నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది
(లోన్ ఎ/సి నెం) 22660001284488 & 24660000243310, మంగేన సత్య దుర్గాచంద్ర రావు (రుణగ్రహీత), మంగేన కృష్ణ జ్యోతి (సహ-రుణగ్రహీత)	12-సెప్టెంబర్-25 రూ. 15,06,543/- పదిహేను లక్షల ఆరు వేల ఐదు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే & రూ. 4,86,701/- నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఏడు వందల ఒక్క రూపాయి మాత్రమే 10-సెప్టెంబర్-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి వివరాలు A షెడ్యూల్: ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో, జంగారెడ్డిగూడెం రెవెన్యూ గ్రామం మరియు మున్సిపాలిటీ పరిధిలో గల R.S. నం. 459/1 నందు, మొత్తం 971 చదరపు గజాల స్థలంలో నుండి 66 చదరపు గజాల స్థలం. B షెడ్యూల్: మొదటి అంతస్తులో గల ఫ్లాట్ నం. F-2, దీని ప్లింత్ విస్తీర్ణం 1455 చదరపు అడుగులు; D. నం. 9-1-170/5 కొత్త D. నం. 11-6-309/5, అసెస్మెంట్ నం. 1142016609, "బాలాజీ టవర్స్"లో భాగంగా; జంగారెడ్డిగూడెం పట్టణం, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు గల R.S. నం. 459/1లో ఉన్న మొత్తం 971 చదరపు గజాల స్థలంలో, 66 చదరపు గజాల అవిభాజ్య భూ వాటాతో సహా. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య మొత్తం 971-0 చదరపు గజాల విస్తీర్ణం ఉంది; అందులో 66-0 చదరపు గజాల అవిభాజ్య వాటా, అన్ని సౌలభ్య హక్కులతోసహా. తూర్పు: 1) 72.9 అడుగుల పంచాయతీ రహదారి 2) కారిడార్: పడమర: 1) 72.9 అడుగుల రహదారి 6 గజాల వెడల్పు 2) బహిరంగ ప్రదేశం. ఉత్తరం: 1) 116.6 అడుగుల మేర కావూరి రాజశ్రీ మరియు వంకదారి రామకృష్ణల స్థలం 2) బహిరంగ ప్రదేశం. దక్షిణం: 1) 123.9 అడుగుల రహదారి 6 గజాల వెడల్పు 2) ఉమ్మడి కారిడార్ మరియు మెట్ల మార్గం.		
(లోన్ ఎ/సి నెం) 23630000082083, గారపాటి నాగరాజు (రుణగ్రహీత), గారపాటి మేరీ (సహ-రుణగ్రహీత), గారపాటి శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత).	05-జనవరి-26 రూ. 9,88,955/- రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై-ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై-ఐదు మాత్రమే 01-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, తడువాయి పంచాయతీ మరియు గ్రామం నందు; R.S. నం. 383-1Eలో, 435 చదరపు గజాల స్థలంలో, D. No. 1-2 కలిగిన RCC భవనంతో సహా. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, D. No. 1-2 సమీపంలో గల 435 చదరపు గజాల స్థలం మరియు RCC భవనం; రాకపోకల మార్గం, మురుగునీటి మార్గం మరియు అన్ని సాధారణ, సౌలభ్య హక్కులతో సహా. తూర్పు: పంచాయతీ రహదారి. పడమర: నంబూరి రాంబాబు గారి ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: RCM స్థలం, దక్షిణం: బొంతు గంగమ్మ గారి ఇల్లు మరియు స్థలం		
(లోన్ ఎ/సి నెం) 24660000642439, మల్ల గోవిందు (రుణగ్రహీత), మల్ల పార్వతి (సహ-రుణగ్రహీత)	21-జనవరి-26 రూ. 5,55,098/- ఐదు లక్షల యాభై ఐదు వేల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే 21-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా గతంలో పశ్చిమ గోదావరి జిల్లాగా పిలువబడేది, చింతలపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, టి. నరసాపురం మండలం, మక్కినవారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మక్కినవారిగూడెం గ్రామంలో; R.S. నం. 31లో 96.8 చదరపు గజాల విస్తీర్ణంలో గల, D. నం. 7-152 మరియు అసెస్మెంట్ నం. 1154 కలిగిన, RCC పైకప్పుతో నిర్మించిన నివాస భవనం. దీనికి గల సరిహద్దులు: తూర్పు: మల్ల గోవిందు గారి స్థలం, పడమర: పంచాయతీ సిమెంట్ రోడ్డు, ఉత్తరం: ఎల్లపు జ్యోతి గారి స్థలం, దక్షిణం: పొలిమేర జ్యోతి గారి స్థలం.		
(లోన్ ఎ/సి నెం) 23630000047451, కొండ్రు శ్రీను (రుణగ్రహీత), కొండ్రు అనిత (సహ-రుణగ్రహీత)	03-ఫిబ్రవరి-26 రూ. 4,80,219/- నాలుగు లక్షల ఎనభై వేల రెండు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే 02-ఫిబ్రవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం, కామవరపుకోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని బొర్రంపాలెం రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయతీలో; R.S. నం. 448-1లో 170 చదరపు గజాల విస్తీర్ణంలో గల స్థలం, మరియు ఆ స్థల సరిహద్దుల లోపల D. నం. 1-143 కలిగిన RCC భవనం. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల ఉన్న 170 చదరపు గజాల స్థలం మరియు D. నం. 1-143 కలిగిన RCC భవనంతో పాటు, రాకపోకల మార్గం, మురుగునీటి కాలువ మార్గం మరియు ఇతర సాధారణ హక్కులతో సహా... సౌలభ్య హక్కులు - తూర్పు: మసుకొండ లక్ష్మయ్య గారి ఇల్లు, పడమర: బైగాని వెంకటరావు గారి ఇల్లు, ఉత్తరం: దస్తావేజుదారుని మిగిలిన స్థలం, దక్షిణం: పంచాయతీ రహదారి.		
(లోన్ ఎ/సి నెం) 23660002102533, మసుకొండ సూరయ్య (రుణగ్రహీత), మసుకొండ ధనలక్ష్మి (సహ-రుణగ్రహీత)	15-జూలై-25 రూ. 5,35,894/- ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూలై-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, ద్వారకా తిరుమల మండలం, భీమడోలు ఉప-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో, కొమ్మర దక్షిణ రెవెన్యూ గ్రామం మరియు కొమ్మర గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న స్థిరాస్తికి సంబంధించిన పూర్తి వివరాలు: R.S. నం. 70-4 లో, 193.6 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలంలో, D.No. 2-145 సమీపంలో నిర్మించిన RCC భవనంతో కూడిన ఆస్తి. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల, 193.6 చదరపు గజాల స్థలంలో, ఇం.నం. 2-145 మరియు అసెస్మెంట్ సంఖ్య 220 కలిగిన RCC భవనం ఉంది. దీనికి రాకపోకల మార్గం, మురుగునీటి పారుదల మార్గం మరియు అన్ని సాధారణ సౌలభ్య హక్కులు వర్తిస్తాయి. తూర్పు: రహదారి, పడమర: నారాయణ పాపారావు గారి భూమి, ఉత్తరం: గంజి వెంకటేసు గారి స్థలం, దక్షిణం: దస్తావేజుదారుని మిగిలిన స్థలం.		
(లోన్ ఎ/సి నెం) 23630000106251, కంకిపాటి వంశీ (రుణగ్రహీత), కంకిపాటి బుల్లమ్మ (సహ-రుణగ్రహీత)	05-జనవరి-26 రూ. 6,92,403/- ఆరు లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల మూడు రూపాయలు మాత్రమే 1-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల మండలం, భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మహాదేవపురం గ్రామం, గుణంపల్లి రెవెన్యూ మరియు పంచాయతీ వారి, ఆర్.ఎస్.నెం. 58-1బి-2ఎ పరిధిలో, దాని సరిహద్దుల లోపల డి.నెం. 4-2-29 గల ఆర్.సి.సి. భవనంతో కూడిన 209.5 చదరపు గజాల స్థలం, పైన పేర్కొన్న సరిహద్దుల లోపల డి.నెం. 4-2-29 గల ఆర్.సి.సి. భవనం, నడవా మార్గం, మురుగునీటి పారుదల మార్గం మరియు అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో కూడిన 209.5 చదరపు గజాల స్థలం. తూర్పున: మనేల్లి వెంకటేష్ గారి స్థలం, పశ్చిమాన: పంచాయతీ రోడ్డు, ఉత్తరాన: పంచాయతీ రోడ్డు, దక్షిణాన: కంకిపాటి రాజు గారి ఇల్లు మరియు స్థలం.		
(లోన్ ఎ/సి నెం) 23660002405683 & 22660001427221, రేణుమడుగు వెంకటేశ్వరరావు (రుణగ్రహీత), రెపల్లె కీర్తిశ్రీ (సహ-రుణగ్రహీత)	15-జూలై-25 రూ. 1,73,967/- రూపాయలు ఒక లక్ష డెబ్బై మూడు వేల తొమ్మిది వందల అరవై ఏడు మాత్రమే & రూ. 5,56,420/- రూపాయలు ఐదు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల ఇరవై మాత్రమే 15-జూలై-25నాటికి	28-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా - గుడివాడ SRO - నందివాడ మండలం - నందివాడ గ్రామం నందు, R.S. నం. 457/1 లో, 290 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తితో పాటు, ACC షీట్ల పైకప్పు కలిగిన గృహం మరియు అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఆస్తి. దీనికి సరిహద్దులు: తూర్పు - పంట బోదె, పడమర - 3 గజాల వెడల్పు గల దారి మరో వైపు రావూరి రమణమ్మ ఆస్తి, ఉత్తరం - పంచాయతీ రోడ్డు, దక్షిణం - తోట నాగరాజు చెరువు.		
(లోన్ ఎ/సి నెం) 23630000026441, బొడ్డు ప్రభుదేవ (రుణగ్రహీత), బొడ్డు నాగమణి (సహ-రుణగ్రహీత)	18-ఆగస్టు-25 నాటికి రూ. 8,01,731/- రూపాయలు ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఏడు వందల ముప్పై ఒకటి మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి	28-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా - ముదినేపల్లి SRO - ముదినేపల్లి మండలం - రావికుంట పంచాయతీ పరిధి - రావికుంట నందు, R.S. నం. 228 లో, ఇంటి నం. 1-35 గా కలిగిన, 234 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి. నిర్మాణంలో ఉన్న RCC భవనంతో కూడిన స్థలం అన్ని రకాల సౌలభ్య హక్కులతోసహా: దీని సరిహద్దులు: తూర్పు - పంచాయతీ రహదారి, పడమర - మధుర మహాలక్ష్మి గారి స్థలం, ఉత్తరం - అర్ద రామజోగేశ్వరరావు గారి ఆస్తి. దక్షిణం - 3 అడుగుల వెడల్పు గల రహదారి.		
(లోన్ ఎ/సి నెం) 23660002013141, గురివిందపల్లి యేసురత్నం (రుణగ్రహీత), గురివిందపల్లి మార్తమ్మ (సహ-రుణగ్రహీత), గురివిందపల్లి ఉదయ కుమార్ (సహ-రుణగ్రహీత).	08-మే-25 రూ. 5,85,108/- అక్షరాలా ఐదు లక్షల ఎనభై ఐదు వేల నూట ఎనిమిది రూపాయలు మాత్రమే 08-మే-25 నాటికి	28-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: (కలిదిండి గ్రామం, పడమటిపాలెం గ్రామ పంచాయతీ పరిధి, కలిదిండి మండలం, కైకలూరు SRO, కృష్ణా జిల్లా) R.S. నం. 728/11 లోని మొత్తం 1 ఎకరం 30 సెంట్ల స్థలంలో నుండి, పడమర వైపున ఉన్న 0 ఎకరాల 22 సెంట్ల స్థలంలో నుండి, అందులో పడమర వైపున ఉన్న 0 ఎకరాల 11 సెంట్ల స్థలంలో నుండి, అందులో దక్షిణ వైపున ఉన్న 0 ఎకరాల 06 సెంట్ల స్థలంలో నుండి, దక్షిణ వైపున ఉన్న 0 ఎకరాల 04 సెంట్ల (అంటే 193.6 చదరపు గజాల) విస్తీర్ణం గల స్థలం; దీని సరిహద్దులు: తూర్పు - 3 చదరపు గజాల వెడల్పు గల ఉమ్మడి దారి, పడమర - ఎడ భాగ్యం గారి స్థలం, ఉత్తరం - గురివిందపల్లి ఉదయ కుమార్ గారి స్థలం, దక్షిణం - పంచాయతీ రహదారి.		
(లోన్ ఎ/సి నెం) 23660000362837, పెచ్చేటి వెంకటేష్ (రుణగ్రహీత), పెచ్చేటి పద్మ (సహ-రుణగ్రహీత).	15-జూలై-25 రూ. 9,73,629/- తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 15-జూలై-25 నాటికి:	28-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తికి సంబంధించిన ఆస్తి మొత్తం 102.92 చ. గ అనగా 86.06 చ.మీ సైట్ మరియు R.C.C. బిల్డింగ్ కల్గిన D.No. 2-52, R.S No.లో 812 ఎల్.వి.ఎన్. పురం భీమవరం సబ్ డివిజన్, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా. 534208. ప్రస్తుతం శ్రీమతి పెచ్చెట్టి పద్మ W/O వెంకటేష్ D.No. 2-52, R.S.నం. 812 L.V.N. పురం భీమవరం సబ్ డివిజన్, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా. 534208.. కింది సరిహద్దులు: తూర్పు: సిమెంట్ రోడ్., పశ్చిమం: పెచ్చెట్టి శ్రీనివాసరావు స్థలం., ఉత్తరం: R & B రోడ్., దక్షిణం: వీరవల్లి సాయిబాబు స్థలం		
(లోన్ ఎ/సి నెం) 22660000756088, గన్నాబత్తుల వెంకటలక్ష్మి (రుణగ్రహీత), గన్నాబత్తుల అంజిబాబు (సహ రుణగ్రహీత)	23-డిసెంబర్-25 రూ. 6,05,041/- రూ. ఆరు లక్షల ఐదు వేల నలభై ఒకటి మాత్రమే 22-డిసెంబర్-25 నాటికి	28-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 90.25 చదరపు గజాల స్థలము మరియు దాని ఉత్తర భాగంలో ఉన్న RCC భవనము. దీనికి ఇం.నం. 3-52 మరియు RS నం. 133/1 కలదు. ఇది శివదేవుచిక్కల గ్రామము, పాలకొల్లు మండలము, వీరవాసరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, పశ్చిమ గోదావరి జిల్లా - 534245 లో ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతల మధ్యన నెలకొని ఉంది: 90.25 చదరపు గజాల స్థలము మరియు దాని ఉత్తర భాగంలో ఉన్న RCC భవనము ఇం.నం.3-52, RS నం. 133/1. సరిహద్దులు: తూర్పు - పరుచూరి శ్రీలక్ష్మి గారి స్థలము 28'6", పడమర - సందు మార్గము, ఉత్తరం - F షెడ్యూల్ భాగము, దక్షిణం - D షెడ్యూల్ గృహ స్థలము 28'6".		
(లోన్ ఎ/సి నెం) 23630000067463, గెరా జోజమ్మ (రుణగ్రహీత), గెరా చిన్ను (సహ-రుణగ్రహీత)	21-జనవరి-26 ; రూ. 10,08,843/- పది లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై మూడు మాత్రమే - తేది: 21-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 242 చదరపు గజాలు (లేదా 202.34 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల స్థలము మరియు దానిపై 676 చదరపు అడుగుల ప్లింత్ విస్తీర్ణంతో నిర్మించిన RCC భవనము. దీనికి RS నం. 6/4, తలుపు సంఖ్య 5-86 మరియు అసెస్మెంట్ నం. 483 కలవు. ఇది ఈలప్రోలు గ్రామము మరియు గ్రామ పంచాయతీ పరిధి, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, NTR జిల్లాలో ఈ క్రింది సరిహద్దుల మధ్యన నెలకొని ఉంది. సరిహద్దులు: తూర్పు - పంచాయతీ రహదారి, పడమర - గెరా జ్ఞానానందం గారి ఆస్తి, ఉత్తరం - మేలం ఫకీరయ్య గారి ఆస్తి, దక్షిణం - పిల్లి లక్ష్మయ్య గారి ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం) 24660000114124, కొమేర లక్ష్మీనారాయణ (రుణగ్రహీత), కొమేర భవాని (సహ-రుణగ్రహీత)	18-ఆగస్టు-25 రూ. 7,37,685/- ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే 16-ఆగస్టు-2025 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: N.T.R. జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, కొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొండపల్లి గ్రామంలో, R.S. నం. 293/1 నందు గల 55.0 చదరపు గజాల స్థలంలో ఉన్న ఆస్తి దీనికి సరిహద్దులు: తూర్పు: దేరంగుల గోవిందు ఆస్తి; పడమర: వెల్లేపు నాగమణి ఆస్తి; ఉత్తరం: రహదారి; దక్షిణం: లక్ష్మి ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం) 23660000576244, రసాని భూషయ్య (రుణగ్రహీత), రసాని అంజనికుమారి (సహ-రుణగ్రహీత), రసాని రామారావు (సహ-రుణగ్రహీత)	21-జనవరి-26 రూ. 9,34,794/- రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై నాలుగు వేల ఏడు వందల తొంభై నాలుగు మాత్రమే 21-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఇబ్రహీంపట్నం మండలం, దాములూరు గ్రామం దాములూరు గ్రామ పంచాయతీ పరిధి, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా పరిధిలో; R.S. నం. 6/1, అసెస్మెంట్ నం. 196, ఇంటి నం. 3-27 కలిగిన; 484.0 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలంలో నిర్మించిన RCC భవనం. దీని సరిహద్దులు: తూర్పు - రసాని భూషయ్య ఆస్తి; పడమర - కొంతమేర మెకల రాజరత్నం ఆస్తి, కొంతమేర 4 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి 22.4 అడుగుల మేర; ఉత్తరం - S. గిద్యన్ ఆస్తి 40.0 అడుగులు; దక్షిణం - కృష్ణా నది.		
(లోన్ ఎ/సి నెం) 24660000277075, షేక్ మహబూబ్ జాని (రుణగ్రహీత), హామీరా షేక్ (సహ-రుణగ్రహీత)	21-జనవరి-26 రూ. 5,08,717/- రూపాయలు ఐదు లక్షల ఎనిమిది వేల ఏడు వందల పదిహేడు మాత్రమే 21-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఇబ్రహీంపట్నం మండలం, దాములూరు గ్రామం దాములూరు గ్రామ పంచాయతీ పరిధి ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో, ఆర్‌ఎస్ నం. 6/1, అసెస్మెంట్ నం. 99, ఇ. నం 1-99 కలిగిన; 83.3 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం స్థిరాస్తి. దీని సరిహద్దులు: తూర్పు: షేక్ సబీసాబుడే ఆస్తి 15.0 అడుగులు, పడమర: పంచాయతీ రహదారి 15.0 అడుగులు, ఉత్తరం: షేక్ బాబు ఆస్తి 50.0 అడుగులు, దక్షిణం: షేక్ మహబూబ్ సుభాని ఆస్తి 50.0 అడుగులు		
(లోన్ ఎ/సి నెం) 23660000765479, షేక్ సర్దాన్ (రుణగ్రహీత), షేక్ షరీఫ్ (సహ-రుణగ్రహీత)	17-అక్టోబర్-25 రూ. 7,01,160/- రూపాయలు ఏడు లక్షల ఒక వెయ్యి నూట అరవై మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: సర్వే నం. 8-6B1 లో, ఇంటి నం. 4-13 కలిగిన 96.9792 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలంలో ఉన్న ఆస్తి. ఇది కచవరం గ్రామం, కచవరం గ్రామ పంచాయతీ పరిధి, ఇబ్రహీంపట్నం మండలం, కచవరం గ్రామ సచివాలయం ఉప-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, కృష్ణా జిల్లాలో నెలకొని ఉంది. దీనికి సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, పడమర: షేక్ కరీముల్లా ఆస్తి, ఉత్తరం: షేక్ షాహిరా బేగం ఆస్తి, దక్షిణం: షేక్ కాసింబీ ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం) 24660000773362, దివి వెంకటేశ్వర రావు (రుణగ్రహీత), దివి అనురాధ (సహ-రుణగ్రహీత)	21-జనవరి-26 రూ. 17,55,583/- రూపాయలు పదిహేడు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల ఎనభై మూడు మాత్రమే 21-జనవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: సర్వే నం. 91/1B లో, ఇం. నం. 11-284 కలిగిన 43.69 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలంలో ఉన్న ఆస్తి. మంగళగిరి గ్రామం, మంగళగిరి మున్సిపల్ ప్రాంతం, మంగళగిరి ఉప-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, గుంటూరు జిల్లాలో నెలకొని ఉంది. దీని సరిహద్దులు RCC భవనం - గ్రౌండ్ ఫ్లోర్ 250 చ.అడుగులు + మొదటి అంతస్తు 250 చ.అడుగులు; తూర్పు: దోనేపూడి అంజమ్మ మరియు ఇతరుల మిగిలిన ఆస్తి 26.0 అడుగులు, పడమర: కొక్కుల రామకృష్ణ ఆస్తి 26.0 అడుగులు, ఉత్తరం: తాడిపర్తి నాగేశ్వరరావు ఆస్తి 15.3 అడుగులు. దక్షిణం: మున్సిపల్ బజార్ 15.0 అడుగులు.		
(లోన్ ఎ/సి నెం) 22660001040178, బోలుసుపాటి మస్తాన్ (రుణగ్రహీత), బోలుసుపాటి బసవ నాగేంద్రం (సహ-రుణగ్రహీత)	27-ఆగస్టు-25 రూ. 10,68,319/- పది లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: పెదవడ్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధి, మంగళగిరి ఉప-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, గుంటూరు జిల్లాలో గల D.No. 238/C నందు, 96.8 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలంలో నిర్మించిన RCC భవన ఆస్తి. దీని సరిహద్దులు: తూర్పు: 1) పంచాయతీ బజార్ 2) సుంకర బాపయ్య ఆస్తి, పడమర: శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆస్తి, ఉత్తరం: తోకల ముత్తయ్య ఆస్తి, దక్షిణం: 1) సుంకర బాపయ్య ఆస్తి 2) బొలుసుపాటి పుల్లారావు మిగిలిన ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం) 24630000029614, గంట కిషోర్ (రుణగ్రహీత), గంట పాప (సహ-రుణగ్రహీత).	18-ఆగస్టు-25 రూ. 12,44,076/- పన్నెండు లక్షల నలభై నాలుగు వేల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: దుగ్గిరాల మండలం, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, గుంటూరు జిల్లా, గోదావర్రు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ప్రాంతంలో గల; D.No. 54-3, Block No. 3, పాత Door No. 3-18, కొత్త Door No. 3-56, Assessment No. 303 కలిగిన; 145.2 చదరపు గజాలు లేదా 121.402 చదరపు మీటర్ల విస్తీర్ణం గల నివాస స్థలం, దానితో పాటు ఆర్‌సిసి పైకప్పు కలిగిన నివాస భవనం మరియు అన్ని రకాల సౌలభ్య హక్కులతో కూడిన ఆస్తి. దీనికి సరిహద్దులు: తూర్పు: గోదావర్తి సుబ్బారావు ఆస్తి, పడమర: పసుపులేటి అప్పారావు ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రహదారి, దక్షిణం: జంగా ప్రసాద్ ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం) 25660000199070, నల్లమోతు రాణి (రుణగ్రహీత), నల్లమోతు సురేష్ (సహ-రుణగ్రహీత)	04-ఫిబ్రవరి-26 రూ. 7,38,950/- ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే 03-ఫిబ్రవరి-26 నాటికి	27-ఏప్రిల్ -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా; ఏలూరు జిల్లా కార్యాలయ పరిధి, అగిరిపల్లి మండలం, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, అడవి నెక్కలం గ్రామం, నెక్కలం గొల్లగూడెం గ్రామ పంచాయతీ ప్రాంతంలో గల; R.S. No. 174/2A లో ఉన్న; Door No. 6-19, Assessment No. 1512 కలిగిన; 121 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో ఉన్న నిర్మాణాలతో కూడిన ఆస్తి. దీనికి సరిహద్దులు: తూర్పు: నల్లమోతు కిరణ్ ఆస్తి, పడమర: నల్లమోతు రాంబాబు ఆస్తి, ఉత్తరం: నల్లమోతు దిలీప్ ఆస్తి, దక్షిణం: పంచాయతీ రహదారి.		

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002) సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 01.05.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

అభిప్రాయాలు ఎప్పుడూ మార్చుకోని వ్యక్తి నిల్వ నీటితో సమానం. నిల్వ నీటిలో ఎన్నో జీవులు పెరుగుతాయి.

న- ఆస్కార్‌వైల్డ్

మాటలతో ధరలు తగ్గవు!

'పదాల కన్న గొప్పది వాక్‌శక్తి, వాక్ శక్తి కన్న గొప్పది మనస్సు, మనస్సు కన్న గొప్పది సంకల్పం. మన పాలకుల్లో ఈ సంకల్పలోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చి పడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాటలెలా ఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్నది. తాజాగా వాణిజ్య సిలిండర్ ధర రూ.993 పెరిగి మూడువేల మూడువందల పదిహేను రూపాయలకు చేరుకుంది. దీని ప్రభావం ఇతర వస్తువులపైన ముఖ్యంగా హోటళ్లల్లో అమ్మే తినుబండారాలపై తీవ్రంగా ఉంటుంది.మరోకపక్క పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరిగే అవకాశాలున్నట్లు చెప్తున్నారు. కేంద్రం ప్రస్తుతానికి లేదని చెప్తున్నా పరిస్థితులు అలా కన్పించడం లేదు.ఇక నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణ శుద్ధిగా జరగడం లేదు. ధరల నియంత్రణకు, సమీక్షలకు సమావేశాలకు కొరత లేదు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరం అయితే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ, అటు కేంద్ర ప్రభుత్వం కానీ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. కానీ ఇవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు. ప్రస్తుత పాలకులే కాదు,ఏపార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదరించడం ఒక రివాజుగా మారిపోయింది. అయితే ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు.రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రాను రాను తగ్గిపోతున్నాయి. అధికారులను వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనీయడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం తమ సిఫారసులకు, రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థులైన అధికారులను బదలీ వేటుతోనో, ఇతర కుంటిసాకులతో శంకరగిరి మాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైనా ఇటీవల పెరిగిపోతున్నది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారు ఎక్కువైపోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకం అవుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత ఉందని చెప్పక తప్పదు. కొందరు బడావ్యాపారులు, మరికొందరు రాజకీయ నాయకులతో అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు.దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు జారీ చేసినా తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమా అక్రమ వ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్య కారణాల్లో ఇదొకటి.ద్రవ్యోల్బణంతోపాటుమార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. పప్పుదినుసుల సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. ప్రకృతి సహకరించకపోవడం,అకాల వర్షాలతోపాటు చీడపీడలతో ఈసాగుపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ పరిస్థితులను ముందుగానే ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారులు, దళారులుపావులు కదపడం సహజమే. ఈ విష యంలో పాలకులకు నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం దురదృష్టకరం. రైతుల దగ్గర సరుకులున్నప్పుడు ధరలు పాతాళాలోకానికి పడిపోతున్నాయి. వారి దగ్గర నుండి వ్యాపారుల గోదాముల్లోకి చేరిన తర్వాత ఒక్కసారిగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం ఉల్లిగడ్డల ధరలు చూసినా కిలో పది రూపాయలలోపే రైతుల వద్ద కొంటున్నారు. సాగు ఖర్చుల మాట దేవుడెరుగు. కనీసం రవాణా ఖర్చులు కూడా వస్తాయా లేదా అన్నట్లుగాఉంది పరిస్థితి.మొన్న పూల రైతులు చిత్తూరు జిల్లాల్లో రోడ్లపై పోసిపోయారు. రైతుల పరిస్థితి ఇలా ఉంటే వినియోగ దారుడికి మాత్రం ఏనిత్యావసర వస్తువులధరలు చూసినా మండిపోతున్నాయి.ఉత్పత్తులన్నీ ఎక్కడ ఏమోవుతున్నాయి? ఎక్కడెక్కడ గోదా ముల్లో ఉన్నాయి? అవి ఎవరివి? నిబంధనలు అతిక్ర మించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు అధికారులకు తెలియకుండాపోయాయి. అవకాశాలు ఏమాత్రం లేవు. వాటిని బయటపెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేరకైనా ధరలు తగ్గే అవకాశాలుంటాయి.ఇక రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతు బజార్ల విధానాన్ని ప్రవేశపెట్టారు. కానీ అది కూడా ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి.దళారులే పట్టాదారు పాసుపుస్తకాలు సంపాదించి రైతుల అవతారమెత్తి ఈ రైతు బజార్లలో ఏకకాలంలో అన్నిరకాల కూరగాయలు పండించినట్లు రైతు బజార్లలో పెట్టి అమ్ముకుంటున్నారు.ఇప్పటికైనా పాలకులు మనసు పెట్టి ఆలోచించాలి.సమీక్షలు,సమావేశాలతో కాలం గడపకుండాఅక్రమ నిల్వలను బయటకు తేవాలి.నల్లబజారులో అమ్మేవారిపై ఉక్కుపాదం మోపి ధరలను అదుపులోకి తేవాలి. ఇందు లో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం ఈ నాలుగు వెనక్కి రావు.

ప్లినీ

సలహా ఇచ్చేటప్పుడు విచక్షణ పాటించాలి. స్వీకరించేటప్పుడు వినమ్రంగా ఉండాలి.

స్వామి వివేకానంద

ప్రజావాక్కు

ప్రాణాలు తీస్తున్న పేలుళ్లు

భారతదేశంలోని బాణసంచా తయారీ కేంద్రాలలో తరచుగా జరుగుతున్న పేలుళ్లు సామాన్యుల ప్రాణాలను గాలిలోదీపంగా మారుస్తున్నాయి.గతఐదు సంవత్సరాలలో సుమారు 180 ప్రమాదాలు సంభవించగా, 480 మందికిపైగా ప్రాణాలుకోల్పోవడం అత్యంత విచారకరం. ముఖ్యంగా తమిళనాడులోని విరుదునగర్ జిల్లా ఇటువంటి మరణకాండలకు కేంద్రబిందువుగా మారింది. భద్రతా ప్రమాణాలను విస్మరించడం, నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో కూడా పనులు కొనసాగించడం యాజమాన్యాల లాభాపేక్షకు నిదర్శనం. పరిమితికి మించి కార్మికులనుగుమిగూడించడం,నిషేధిత రసాయనాల వినియోగం, ముడి సరుకుల అక్రమ నిల్వలు ఈ విపత్తులకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.అనుమతి పొందిన సంస్థలు కూడా భద్రతా చర్యలను గాలికి వదిలేయడం వల్లఅమాయక కార్మికులు బలిఅవుతున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎగ్జిట్ పోల్స్‌పై నమ్మకం పోతోంది

గతంలో పోలింగ్ పూర్తయిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదలయ్యేవి. అవి దాదాపు వాస్తవానికి దగ్గరగా ఖచ్చితంగాఉండేవి.కానీ, నేడుఎగ్జిట్ పోల్స్ నిర్వహించేవారు.ఆయారాజకీయపార్టీలకు అనుకూలంగా సర్వే చేస్తున్నారు.దాంతో అసలు ఫలితాలను ప్రజలకు అందించలేకపోతున్నారు. గతంలో వేర్వేరు సంస్థలు నిర్వహించిన ఫలితాలు వేర్వేరుగా ఉండేవి.ఇప్పుడు అన్నిసంస్థల సర్వేలు ఒకేలా ఉండటంతో,ఎగ్జిట్ పోల్స్‌పై ప్రజలలో నమ్మకంపోయింది. అందుకే ఈ ఎగ్జిట్ పోల్స్ వివాదాస్పదం అవుతున్నాయి.ఎగ్జిట్ పోల్స్ పైనిర్వహించే సంస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి.అంతేకాని రాజకీయ పార్టీలకుకాదనిగ్రహించాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఏపిలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో ప్రజల ఫిర్యాదులు వివిధ శాఖలకుసంబంధించి ప్రత్యక్షంగా జిల్లా మేజిస్ట్రేట్ ,కలెక్టర్ వారు స్వీకరణ చేస్తూ వారికి రసీదు ఇవ్వడం ఎంతో తృప్తికరం. వారు సమస్య స్థితిని వ్యక్తంచేయడం కూడా కొంత ఉపశమనం ఉంటుంది. ఐతే ఫిర్యాదుల సంఖ్యశాఖలవారీ ప్రకటనతోపాటు, దీర్ఘకాల సమస్యలకు పరిష్కారానికి హెచ్చు ప్రాధాన్యత ఉంటుంది. వాటి స్థితిని బట్టి వ్యవధి అవసరం.

-బి. మేఘనాదం, విశాఖపట్నం

ఏడు రోజులు ఏడు సబ్జెక్టులు

విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు చాలా కీలకమైనవి. సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ మొదటి సర్టిఫికేట్. కొంత కాలం పూర్వం సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ అని ఉండేది. ఆ సర్టిఫికెట్ ఆధారంగానే విద్యార్థిని విద్యార్థుల పుట్టిన తేదీ ధ్రువపరచడం జరుగుతూ ఉన్నది.ఇంటర్మీడియట్ బోర్డు ఒక దోపిడీ వ్యవస్థగా కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఇంటర్మీడియట్ బోర్డును రద్దుచేసి ప్రస్తుతం ఉన్న హై స్కూల్స్, హై స్కూల్ ప్లస్‌గా మార్చాలి. అదేవిధంగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు జనరల్ సైన్స్ ను విడదీసి విడివిడిగా భౌతిక శాస్త్రం జీవశాస్త్రం సబ్జెక్టులుగా పెట్టి ఏడు సబ్జెక్టులు పదవ తరగతి వరకు బోధించి బోర్డ్ ఎగ్జామ్స్ పెట్టాలి. ఒక ఎగ్జామినేషన్‌కు ఇంకొక ఎగ్జామినేషన్ మధ్య మధ్యలో సెలవులు ఇవ్వకుండా పరీక్షలను వరుసగా ఆదివారం కూడా మినహాయింపు లేకుండా ఏడు రోజులు ఏడు సబ్జెక్టులు పెట్టాలి.

- వీరగంట రూపవతి, బొబ్బిలి

ఆవేదన

విదేశాలకు వెళ్లిన పిల్లలు తమ భవిష్యత్తు కోసం కష్టపడుతుంటారు, కానీ ఇక్కడ వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులు ఒంటరితనంతో జీవిస్తున్నారు. డబ్బులు పంపించడం బాధ్యతలో ఒకభాగమే గానీ, అదిప్రేమను, తోడును భర్తీ చేయదు. ఫోన్‌కాల్స్ మాత్రమేకాదు,వీడియో కాల్స్ లో చూసినంత మాత్రాన కూడా ఆ ప్రేమను అనుభవించలేరు. పిల్లల నవ్వుల్లో జీవించిన తల్లిదండ్రులు, ఇప్పుడు స్క్రీన్‌లో కనిపించే ముఖాలకే పరిమితమవ్వడం బాధాకరం. పెంచితే ఇలానా?" అన్న ప్రశ్నవారి మనసులో నిశ్శబ్దంగా మార్మోగుతుంది.వాళ్లు ఆశించేది డబ్బు కాదు, తమ పిల్లల సమీపం, స్నేహం, మమత. వృద్ధాప్యంలో ఒక దగ్గరగా ఉండటం, ఒక ఆప్యాయమైన మాట. ఇవే వారికి నిజమైన ఆనందం.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

సాంకేతిక లోపం

మీసేవ మొబైల్ యాప్‌లోని టెంపుల్ ఆన్‌లైన్ సర్వీసెస్ విభాగంలో ఆన్‌లైన్ సేవలు ఓపెన్ కావడం లేదు. తరుచూ సాంకేతిక లోపాలు ఎదురవుతున్నాయి. ఈ ట్యాబ్ ద్వారా దేవాలయాలకు సంబంధించిన పూజా వివరాలు, సేవల సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉంది.కానీ ప్రస్తుతం ఈలోపం కారణంగా అనేకమంది భక్తులు, వినియోగదారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.

- పి. రాజశేఖర్, నల్గొండ జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

అటవీ సంస్కృతిని అణచలేమా?

ఈ రాక్షస క్రీడ ఇంత వికృతరూపం దాలుస్తున్నా నిందితులను సాక్ష్యాలతో న్యాయస్థానం ముందు నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారంటే ఏమనుకోవాలి. అక్కడక్కడ కేసులు నమోదు చేసినా కొద్దిపాటి శిక్షలతో బయటపడుతున్నారు. ప్రాణ సమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు, సంస్కారం ఉందనుకున్న వింత పశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా, నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించే వారికి ఒక తిరుగులేని హెచ్చరికను అందించగలుగుతాం. దేశం నుంచి ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతారు. చట్టాన్ని అమలు చేసే చిత్త శుద్ధిలేనప్పుడు, త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయలేనప్పుడు ఈ చట్టాలు, శిక్షలు, హెచ్చరికలు అన్నీ నిష్ప్రయోజనమే.

దామెర్ల సాయిబాబ

ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా వెనుకాడడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ ఆటవిక సంస్కృతి కొనసాగుతూనే ఉంది. చాలా సందర్భాల్లో ఈ దురదృష్టకర సంఘటనలు వెలుగు చూడడం లేదు. అయితే వైద్య కళాశాలల్లో ర్యాగింగ్‌ను నిరోధించేందుకు జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పోర్టల్ బాధిత విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా మారుతున్నది. ఇందుకు తాజాగా వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో(కెఎంసి) జరిగిన ర్యాగింగ్‌ను ఉదహరించవచ్చు. కేవలం యాప్ ద్వారానే ఈ ర్యాగింగ్ వెలుగు చూసింది. సీనియర్లు, జూనియర్ల మధ్య గొడవ జరిగింది. అయితే ఆ ఘర్షణకు సంబంధించి రెండువర్గాలు రాజీ కుదుర్చుకున్నాయి. కానీ ఆ పక్క రోజు జూనియర్స్ తమ వాట్సాప్ గ్రూపులో సీనియర్లపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. ఈ విషయం సీనియర్లకు తెలియడంతో వసతి గృహంలోని భవనంపైకి జూనియర్లను పిలిపించి వాట్సాప్ పోస్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడమేకాక మోకాళ్లపై కూర్చోబెట్టి తప్పయిందని, మరొకసారి ఇలా చేయమని క్షమాపణలు చెప్పించుకున్నారు. ఈ దృశ్యాలను కూడా జూనియర్లు సెల్‌ఫోన్‌లో రహస్యంగా రికార్డు చేశారు. దాన్ని జాతీయ వైద్య మండలి ఫిర్యాదుల పోర్టల్‌కు పంపించారు. దీంతో ఎన్ఎంసి అధికారులు వెంటనే రంగంలోకి దిగి డిఎంఇకి లేఖరాశారు. దీంతో డిఎంఇ సంబంధిత ప్రిన్సిపల్‌కు సమాచారం ఇచ్చి విచారణకు ఆదేశించారు. అప్పటివరకు కెఎంసి అధికారులకు ర్యాగింగ్ విషయం తెలియలేదంటే ఏమనుకోవాలి?. దీంతో ఆఘమేఘాలపై రెండు రోజుల్లో విచారణ పూర్తి చేసి ర్యాగింగ్ జరిగిందని నిర్ధారించారు. ఏడుగురు సీనియర్లను ఆరు నెలలపాటు సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపల్ ఆదేశాలు ఇచ్చారు. అలాగే కోర్సు పూర్తయ్యేవరకు వసతి గృహంలో ఉండడానికి వీల్లేదని నిర్దేశించారు. ఇక హైదరాబాద్‌లోనిఉస్మానియా వైద్యకళాశాలలో పిజి ప్రథమ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థి ఆత్మహత్యకు సీనియర్ల ర్యాగింగే కారణమంటూ కుటుంబ సభ్యులు గత నెల పదిహేనో తేదీన ఉస్మానియ ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాడని, కళాశాలలో కొందరు ర్యాగింగ్ చేస్తున్నారని ఇటీవల తమకు ఫోన్‌లో చెప్పినట్లు వారంటున్నారు. అయితే అక్కడికి వచ్చి మాట్లాడుతామని చెబితే ఫిర్యాదులు చేస్తే వేధింపులు మరింత ఎక్కువ అవుతాయని, రావొద్దని చెప్పినట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు. పిజిలో తను అనుకున్న విభాగంలో సీటు రాకపోవడం వల్ల ఒత్తిడితో బాధపడుతూ ఒక మానసిక వైద్యుడి సూచనతో మాత్రలు కూడా వాడుతున్నాడని,గదిలో ఎవరూ లేని సమయంలో నిద్రమాత్రలు,మత్తు ఇంజక్షన్ తీసుకొని ప్రాణాలు తీసుకున్నాడనేది మరొక వాదన. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతయేడాది గుజరాత్‌లోని పాఠక్ జిల్లాలోని వైద్యకళాశాలలో సీనియర్లు ఒక

ఒక్క మాట

జూనియర్ విద్యార్థిని మూడుగంటలపాటు నిలబెట్టి పైశాచిక ఆనందం పొందారు. దాంతో ఆ విద్యార్థి అపస్మారక స్థితిలోకి వెళ్లి ఆతర్వాత అటునుండి అటే పరలోకానికిపయనం కట్టాడు. తెలంగాణలో ఖమ్మం జిల్లాలో కొత్తగా చేరిన ఒక విద్యార్థి హేయిర్‌స్టయిల్ బాగాలేదంటూ సీనియర్లు ర్యాగింగ్ చేశారు. ఈ విషయం ఆ కాలేజీ ర్యాగింగ్ నిరోధక కమిటీ ఇన్‌ఛార్జ్ దృష్టికి పోవడంతో జూనియర్‌పై ఆగ్రహం చేసిన సీనియర్లు తమ మీదనే ఫిర్యాదు చేస్తారా అంటూ ఆ విద్యార్థికి గుండుకొట్టించారు. ఇలా దేశవ్యాప్తంగా ప్రొఫెషనల్ కాలేజీల్లోనే కాదు ఇప్పుడు డిగ్రీకాలేజీలు, చివరకు ఇంటర్మీడియేట్ స్థాయికి కూడా ఈర్యాగింగ్ భూతం విస్తరిస్తున్నది. దీనిని నిరోధించేందుకు చట్టాలు చేస్తున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యుజిసి) కఠిన మార్గదర్శకాలను రూపొందించింది. అయినా ఫలితం లేకుండాపోతున్నది. యేడాది యేడాదికి పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు.కాలేజీల్లో జూనియర్లకు రక్షణ కవచంగా ఉండాల్సిన కొందరు అధ్యాపకులు ర్యాగింగ్ చేసేవారికి కాపలాదారు లుగా మారిపోవడం దురదృష్టకరం. 'నేను చదువుతున్న కాలేజీలో లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. ఫ్యాకల్టీకి చెప్పొచ్చు కదా అని మీరు అనొచ్చు. కానీ వారే నీచంగా ప్రవర్తిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి? నాలాగే ఇక్కడ చాలామంది అమ్మాయిలు బాధపడుతున్నారు,మాలో ఎవరో ఒకరు చనిపోతేనే ఈ విషయం బయటి ప్రపంచానికి తెలుస్తుంది. అందుకే నేను ఈ పనిచేస్తున్నా' అంటూ గత యేడాది ఆంధ్రప్రదేశ్‌లో ఒక విద్యార్థిని ప్రాణం తీసుకుంది. ఇలాంటి సంఘటనలు బయటపడినప్పుడు ప్రభుత్వాలు, భద్రతా వ్యవస్థలు, ర్యాగింగ్ నిరోధక కమిటీలు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ర్యాగింగ్ నిరోధక నిబంధనలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ యుజిసి కళాశాల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేస్తూనేఉంది. అయినా ఎలాంటి మార్పులు రావడం లేదు.కొందరు విద్యార్థులు ఈ ర్యాగింగ్ పేరుతో సాగిస్తున్న కార్య క్రమాలు వినడానికి జుగుప్సాకరంగా ఉంటున్నాయి. ఈ వికృత చేష్టలను వీడియో టేప్‌చేసి దాంతోజూనియర్లను బ్లాక్‌మేయిల్ చేసి మళ్లీ మళ్లీ ఉపయోగించుకునే తలంపు సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నది. కొన్నిసార్లు పోలీసులు రంగప్రవేశం చేసి, నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేసిన తర్వాత కూడా యాజమాన్యాలు స్పందించడం లేదు.అసలు ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్‌లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వశతాబ్దం ఆరంభంలో మొదలైందని చెప్తారు. ఇది రానురాను కాలేజీలన్నింటికి విస్తరించింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలోనికి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు,భయం పోగొట్టి నలుగురు కలిసిమెలిసి ఉండేలా చేసేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైంది. కానీ రాను రాను శృతిమించడంతో కొందరు విద్యార్థులకు ప్రాణాంతక, వికృత కేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విష వలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. దీనికి అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తోడు కావడంతో పరాకాష్టకు చేరిందని చెప్పొచ్చు. ఇప్పటికే దేశంలో ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థులు దీనికి బలైపోయారు.అకారణంగా మెరికల్లాంటి పిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాల గర్భశోకాన్ని ఏమిచ్చి తీర్చగలరు?ఈ రాక్షస క్రీడ ఇంత వికృతరూపం దాలుస్తున్నా నిందితులను సాక్ష్యాలతో న్యాయస్థానం ముందు నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారు. అక్కడక్కడ కేసులు నమోదు చేసినా కొద్దిపాటి శిక్షలతో బయటపడుతున్నారు. ప్రాణసమానంగాపెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు, సంస్కారం ఉందనుకున్న వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా, నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించేవారికి ఒక తిరుగులేని హెచ్చరికను అందించగలుగుతాం. దేశం నుంచి ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతారు. చట్టాన్ని అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయలేనప్పుడు ఈ చట్టాలు, హెచ్చరికలు అన్నీ నిష్ప్రయోజనమే.

యుద్ధాలతో ప్రపంచం అతలాకుతలం

కనుమ ఎల్లారెడ్డి

నేడు విశ్వం యుద్ధాలతో చాలా భయానక వాతావరణం తలపిస్తోంది. రష్యా, ఉక్రెన్ యుద్ధం ఒక ప్రక్క సాగుతుండగా, మరోప్రక్క ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై దాడులతో భయకంపితుల్ని చేస్తోంది. ఇరాన్‌లో అంతా మరుభూమిని తలపిస్తోంది.అమెరికాకుతోడుగా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ తోడుగా నిలిచాయి. ఇరాన్ ప్రక్క హెజ్‌బొల్లా, ఇరాకీ మిలిషియా అండగా నిలిచాయి. ఇవి లెబనాన్‌లోని తీవ్రవాద సంస్థలు.ఇందులో హెజ్‌బొల్లా భయంకరమైన సంస్థ. ఆకస్మాతుగా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఈ దాడులను ఇజ్రాయెల్ తిప్పి కొటిడితే భారీ నష్టమే జరిగిపోయింది. ఇలా దాడులు, ప్రతి దాడులతో విశ్వం అతలాకుతలమవుతోంది. ఆయా దేశాలలోని పౌరులు ఏ క్షణనా ఏమి జరుగుతుందో అని బిక్కు బిక్కుమంటున్నారు. ఇప్పుడు రష్యా, ఉక్రెన్ యుద్ధం కంటే ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల గురించే ఎక్కువగా చర్చించుకుంటున్నారు. అటు ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. ఈ పరస్పర దాడులతో మధ్యలో కువైట్, సౌది, ఖతర్ తీవ్రంగా నష్టపోతున్నాయి. ఫలితంగానే సౌదిలోని ఆరామ్ కొ చమురు కేంద్రంపై ఇరాన్ దాడి చేసి తీవ్ర నష్టం కలిగించింది. ఇలా పరస్పర దాడులతో ఏం సాధిస్తాయో అర్థం కావడం లేదు. అసలు తప్పంతా అమెరికా, ఇజ్రాయెల్ దాడులతోనే వచ్చింది. ముందు నుంచి ఇరాన్‌ను మెత్తగా మచ్చిక చేసుకుని అణుస్థావరాలు వాటిలోని నిల్వలను ధ్వసం చేసివుంటే ఏ తగాదా ఉండేది కాదు. దీనికితోడు ఇరాన్ భద్రతా మండలి సెక్రటరీ అలీ లరీ జని మేము చర్చలకోసం ప్రయత్నం చేయడం లేదు అనడం గమనార్హం. ఒక విధంగా చుస్తే ఖమేని లక్ష్యంగా ఇది కొనసాగింది. ఇజ్రాయెల్ అత్యంత సాంకేతికతతో 'మోసద్' అనే క్షి పణితో ఇరాన్ అధినేతను మట్టు పెట్టింది. రంగంలోకి హెజ్బుల్లా రాకపోయి ఉంటే బాగుండేది. ఎందుకంటే ఏడాదిక్రితమే ఇజ్రాయెల్, హెజ్బు ల్లా మధ్య కాల్పుల ఒప్పందం జరిగింది. ఇదే విషయం లెబనాన్ చెప్పినా కూడా హెజ్బుల్లా వెనక్కి తగ్గలేదు. కాని ఖమేని మృతితో ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఇప్పుడు యుద్ధం భీకర రూపం దాల్చుతోంది. ఇరాన్ దాడిలో ఇజ్రా యెల్, అమెరికాకు కూడా నష్టం వాటిల్లుతోంది. అయితే ఇవి ఆ దేశాలు లెక్క చేయవు. మొత్తం ఇరాన్ పూర్తిగా మరుభూమిగా మారాలని అమెరికా, ఇరాన్ పై అత్యాధు నిక ఆయుధాలు వినియోగిస్తోంది. ఇది ఇలా ఉండగా ఇజ్రాయెల్ ప్రకటన మా దాడిలో ఇరాన్ పగ్గాలు చేపట్టిన ఆయా తుల్లా ఆలీ రెజా కూడా మరణించారన్న వార్త హల్‌చల్ చేసింది. అయితే ఇరాన్ దీన్ని ధ్రువీకరించలేదు. ఇలా దేశ నాయకులను చంపుకుంటూపోతే ప్రగతి ఏ దేశమైన ఏమి సాధించలేదు. ఇలా మధ్య ప్రాచ్యం అట్టుడికిపోతోంది. ఈ యుద్ధాలతోనే వేగలేకపోతుంటే పాక్,ఆఫ్ఘనిస్థాన్ యుద్ధం మరో కోణంలో జరుగుతోంది. పాక్‌లోని బెలూచిస్థాన్ కూడా పాక్ పై గుర్రుగా ఉంది. ఇప్పుడు దేశాల మధ్య శాంతి కావాలి, అంతర్జాతీయ చట్టాలను అన్ని దేశాలు పాటించాలి. శాంతి సంస్థ ఐక్యరాజ్య సమితి మధ్యవర్తిత్వంతో దేశాలు యుద్ధం ముగించి శాంతి పరిమళాలు కురిపించాలి. ఇది ఏ స్థాయికి పోతుందో చెప్పలేం. యుద్ధం ఆపడమా, చర్చలు చేపట్టడమా అనేది నాయకులే తేల్చుకోవాలి. చర్చలకు సిద్ధం అని ఇరాన్ చెబుతున్నప్పుడు అమెరికా అంగీకరించాలి. చర్చలుతోనే పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొంటుంది అనే అభిప్రాయం వ్యక్తమావుతోంది. లేకపోతే అమాయక, ఏమి తెలియని పౌరులు మరణిస్తారు. ఇది ఎంత మాత్రం సహింపరానిది. విశ్వం యుద్దాల మయం అయితే అభివృద్ధి కుంటు పడుతుంది. ఇప్పటికైనా నాయకులు కళ్లు తెరవాలి. హింసతో ఏదీ సాధ్యం కాదు. కనుక చర్యల

ప్రైవేటు ప్రయాణం నుంచి ప్రభుత్వ సారథ్యం వైపు..

రామ కిష్టయ్య సంగన భట్ల

హైదరాబాద్ మహానగర చరిత్రలో మెట్రో రైలు కేవలం ఒక రవాణా సౌకర్యం మాత్రమే కాదు, అది ఒక సామాజిక, ఆర్థిక విప్లవం. భాగ్యనగర జీవన రేఖగామారిన ఈ ప్రాజెక్టు,ఇప్పుడు ఒక కీలకమైన పరివర్తన దశలోఉంది. దశాబ్ద కాలంపాటు ప్రైవేటు భాగస్వామ్యంతో నడిచిన ఈ ప్రయాణం, ఇప్పుడు ప్రభుత్వ సారథ్యం వైపు మళ్లుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఎల్అండ్‌టి మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్‌లో ఈక్విటీ వాటాను కొనుగోలు చేయాలని భావించడం వెనుక కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే లేదు, దాని వెనుక నగర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకున్న ఒక వ్యూహాత్మక దార్శనికత ఉంది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు బీజాలు 2008లోనే పడ్డాయి. అప్పట్లో ప్రపంచంలోనే అతిపెద్ద పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) మెట్రో ప్రాజెక్టుగా ఇది ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. మొదట మేటాస్ సంస్థకు అప్పగించినా, ఆ తర్వాత తలెత్తిన సంక్షోభాలవల్ల 2010లో ఎల్అండ్‌టి సంస్థ ఈ బృహత్తర బాధ్యతను స్వీకరించింది. సుమారు 22 వేల కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మితమైన ఈ వ్యవస్థ, మూడు ప్రధాన కారిడార్ల ద్వారా 69 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. 2017 నవంబర్ 28న అప్పటి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా మియాపూర్ నుండి నాగోల్ వరకు ప్రారంభమైన ఈ ప్రయాణం, అనతి కాలంలోనే నగరవాసుల దైనందిన జీవితంలో అంతర్భాగమైంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం, నిత్యం ఐదు లక్షల నుండి ఆరు లక్షల మంది ప్రయాణికులు మెట్రో సేవలను వినియోగించుకుంటున్నారు. ఐటీ హబ్‌లకు ప్రయాణించే ఉద్యోగులు,వాణిజ్య ప్రాంతాలకు వెళ్లే వ్యాపారులు, విద్యార్థులు ఇలా ప్రతి ఒక్కరికీ మెట్రో ఒక సురక్షి తమైన, వేగవంతమైన మార్గంగా నిలిచింది. అయితే, ఈ వెలుగుల వెనుక ఆర్థికపరమైన సవాళ్లు కూడా ఉన్నాయి. మెట్రో ప్రాజెక్టు ఆశించిన స్థాయి లో ఆదాయాన్ని సమకూర్చుకోలేకపోయింది. ముఖ్యంగా కోవిడ్19 మహమ్మారి విధించిన లాక్‌డౌన్ సమయం ఈ సంస్థపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రయాణికుల సంఖ్య తగ్గడం, నిర్వహణ ఖర్చులు పెరగడం, బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించాల్సి రావడం వంటి కారణాలతో ఎల్ అండ్ టి సంస్థ ఆర్థిక ఒత్తిడికి గురైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ ప్రాజెక్టులో భాగస్వామి కావాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ప్రభుత్వం ఈక్విటీని కొనుగోలు చేయడం వల్ల మెట్రో కేవలం ఒక వ్యాపార వస్తువుగా కాకుండా, ప్రజా సేవా దృక్పథంతో నడిచే అవకాశం ఉంటుంది. దీనివల్ల చార్జీల నియంత్రణ, భద్రత, విస్తరణ నిర్ణయాల్లో ప్రభుత్వానికి పూర్తిస్వేచ్ఛ లభిస్తుంది. మరోవైపు, హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్న కొద్దీ పాత మెట్రో మార్గాలు సరిపోవడం లేదు.నగరంలోని నలుమూలలను అనుసంధానం చేయడానికి 'మెట్రో ఫేజ్2' విస్తరణ అనివార్యమైంది. ప్రభుత్వం సుమారు 76 కిలోమీటర్ల మేర కొత్త మార్గాలను ప్రతిపాదించింది. ఇందులో అత్యంత

కీలకమైనది రాయదుర్గం నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు సాగే 31కిలోమీటర్ల ఎయిర్‌పోర్టు కారిడార్.సుమారు 6,000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే ఈ మార్గంవల్ల అంతర్జాతీయ ప్రయాణికులకు ట్రాఫిక్ చిక్కులు తప్పుతాయి. అలాగే నాగోల్ నుండి ఎల్బీనగర్ వరకు అనుసంధానం చేయడం,మియాపూర్ నుండి పటాన్‌చెరు వరకు పొడిగించడం వంటి ప్రణాళికలు నగర పరిధిని మరింతగా పెంచుతాయి. వీటన్నిటికంటే ముఖ్యంగా, దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న పాతబస్తీ మెట్రో అంశం ఇప్పుడు ఒకకొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.ఎంజీబీఎస్ నుండి చాంద్రాయణ గుట్ట వరకు పాతబస్తీ గుండా మెట్రోను నిర్మించడం సామాజికంగా, రాజకీయంగా సవాలుతో కూడుకున్నది.భూసేకరణ సమస్యలు, చారిత్రక కట్టడాల పరిరక్షణ, ఇరుకైన రహదారులు అడ్డంకులుగా నిలిచినప్పటికీ, పాతనగర ప్రజలకు కూడా ఆధునిక రవాణాఫలాలను అందించాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. ఇది నగరంలోని రెండు విభాగాల మధ్య ఉన్న రవాణా అంతరాన్ని తొలగించి, సమగ్ర నగర అభివృద్ధికి బాటలు వేస్తుంది. మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం వల్ల లభించే మరోగొప్ప ప్రయోజనం 'ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్'.అంటే మెట్రో రైలును టీజీఎస్ఆర్‌టీసీ బస్సులు, ఎంఎంటీఎస్ రైళ్లు త్వరలో రానున్న రీజినల్ రింగ్ రోడ్‌తో అనుసంధానించడం. దీనివల్ల ప్రయాణికులు ఒకే టికెట్ లేదా కార్డ్ ద్వారా వివిధ రకాల రవాణా మార్గాల్లో ప్రయాణించవచ్చు. ఇది నగరంలో వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించి, కాలుష్య నివారణకు తోడ్పడుతుంది. అలాగే 'ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్' పద్ధతిలో మెట్రో స్టేషన్ల చుట్టూ వాణిజ్య సముదాయాలను నిర్మించడం ద్వారా ప్రభుత్వం అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. కానీ ఈ ప్రస్థానంలో ఆర్థిక సవాళ్లు ప్రధానమైనవి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వివిధ సంక్షేమ పథకాలు,ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. ఈ క్రమంలో మెట్రో ఈక్విటీని కొనుగోలు చేయడం,కొత్త ఫేజ్ నిర్మాణానికి వేలకోట్ల రూపాయలను సమీకరించడం ప్రభుత్వానికి ఒక కత్తిమీద సాము వంటిదే. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన వాటా, రుణాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుండి సహాయం పొందే విషయంలో రాజకీయ చతురత అవసరం. ప్రభుత్వం నియంత్రణలోకి వెళ్ళినప్పుడు ప్రైవేటు రంగంలోని చురుకుదనం, నాణ్యత తగ్గకుండా చూసుకోవడం కూడా ఒక పెద్ద బాధ్యత. బ్యూరోక్రసీ వల్ల నిర్ణయాల్లో జాప్యం జరగకుండా ఒక స్వయంప్రతిపత్తి కలిగిన వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా మాత్రమే ఈ లక్ష్యాలను సాధించవచ్చు. హైదరాబాద్‌ను కేవలం ఒక ప్రాంతీయ నగరంగా కాకుండా,గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ ఆలోచనలో మెట్రో విస్తరణ ఒక ముఖ్యమైన పిల్లర్. ఐటీ,ఫార్మా రంగాలు ఇప్పటికే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాయి. ఈరంగాల్లో పెట్టుబడులు పెరగాలంటే మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి. ఒక సమర్థవంతమైన మెట్రోవ్యవస్థ కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను తగ్గించి, నగరాన్ని పర్యావరణహితంగా మారుస్తుంది. అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమర్థవంతమైన ప్రజా రవాణా వ్యవస్థే ఆ నగర ఆర్థిక శక్తిని నిర్ణయిస్తుంది. హైదరాబాద్ మెట్రో పరిణామ క్రమం ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ నుండి ప్రభుత్వ భాగస్వామ్యం వైపు సాగుతున్న ఈప్రయాణం కేవలం యాజమాన్యమార్పు మా

2-5Pg5.qxd:2-5Pg5.qxd 1/1/02 6:20 AM Page 1

కోల్‌కతాలో తగ్గని ఉద్రిక్తత

- స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రత లేదంటూ రోడ్డెక్కిన టిఎంసి
- ఇవిఎంలు ట్యాంపరింగ్ చేస్తే సహించబోమన్న సిఎం మమత
- కోలకతాలోని ఇండోర్ స్టేడియం వద్ద భారీ ధర్నా

కోల్‌కతా, మే 1: ఓటింగ్ ప్రక్రియ ముగిసి మే 4న ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో కొత్త వివాదం ఏర్పడింది. ఎన్నికల సంఘంపై అధికార టీఎంసీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని, ఈ విషయంలో బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కయ్యాయని పేర్కొంది. కొందరు వ్యక్తులు ఏ పార్టీ నేతలు అక్కడ లేకుండా స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపర్చిన ఈవీఎంలను తెరుస్తున్న వీడియో ఫుటేజ్‌ను టీఎంసీ ఎక్స్‌లో విడుదల చేస్తూ బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కుతో భారీ ఎన్నికల మోసం జరిగిందని ఆరోపించింది. పేర్ల తొలగింపు, ఓటర్లను బెదిరించడం నుంచి ఈవీఎంలను తారుమారు చేయడం వరకు ఎన్నికలను ప్రభావితం చేసే ప్రయత్నాలు పెచ్చుమీరాయని, ఇది ఒక నిస్సహాయక చర్య అని టీఎంసీ విమర్శించింది. టీఎంసీ ఆరోపణతో పార్టీ వర్గాలు ఎన్నికల సంఘం చర్యపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. టీఎంసీ నేతలు శశిపంజా, కునాల్ ఘోష్‌లు బ్యాలెట్‌బాక్స్‌లు భద్రపర్చిన కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియం బయట ధర్నా ప్రారంభించారు. బెనర్జీ భవానీపూర్, దక్షిణ కోల్‌కతాలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల బ్యాలెట్ బాక్స్‌లు భద్రపర్చిన షెకావత్ మెమోరియల్ గర్ల్స్ హైస్కూల్‌కు చేరుకున్నారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసేందుకు ప్రయత్నిస్తే ప్రాణాలకు తెగించి పోరాడతామని ఆమె స్పష్టం చేశారు. ఈవీఎంల భద్రతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆమె స్వయంగా కోల్‌కతాలోని ఓ స్ట్రాంగ్‌రూమ్ వద్ద మూడు గంటలకుపైగా ఉన్నారు. దక్షిణ కోల్‌కతాలోని సాఖావత్ మెమోరియల్ స్కూల్‌లో భవానీపూర్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచారు. ఈ స్ట్రాంగ్‌రూమ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, బ్యాలెట్ బాక్సులను తెరుస్తున్నారని టీఎంసీ ఆరోపించింది. దీనికి సంబంధించిన వీడియోలు టీవీలో చూసిన తర్వాత మమతా బెనర్జీ గురువారం రాత్రి నేరుగా అక్కడికి చేరుకున్నారు. భవానీపూర్ అభ్యర్థిగా తనకున్న హక్కుతో స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవీఎం యంత్రాన్ని దొంగిలించడానికి లేదా కౌంటింగ్‌ను తారుమారు చేయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే మేం ప్రాణాలకు తెగించి పోరాడతామని హెచ్చరించారు. తనను మొదట సెంట్రల్ ఫోర్సెస్ సిబ్బంది అడ్డుకున్నారని, కానీ ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థిగా తనకు ఉన్న హక్కును వినియోగించుకుని లోపలికి వెళ్లానని తెలిపారు. తాజా ఆరోపణలతో పశ్చిమ బెంగాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. రూల్స్‌కు వ్యతిరేకంగా ఏం చేసినా సహించేది లేదన్నారు. కౌంటింగ్ జరిగే మే 4వ తేదీ వరకు పార్టీ వర్గాలు నిరంతరం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద గస్తీ నిర్వహించాలని పార్టీ వర్గాలకు మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో విజయం పట్ల మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో 226 సీట్లలో విజయంసాధిస్తామని ఆమె ప్రకటించారు. ఈ క్రమంలో నాయకులు, పార్టీ వర్గాలు బ్యాలెట్ బాక్స్‌లు ఉంచిన ప్రాంతంపై నిఘా ఉంచి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కౌంటింగ్‌కు ముందే స్ట్రాంగ్ రూముల్లో భద్రపర్చిన బ్యాలెట్ బాక్స్‌లను బీజేపీ తెరుస్తున్నదంటూ టీఎంసీ చేసిన ఆరోపణలను ఎన్నికల సంఘం గురువారం ఖండించింది. స్ట్రాంగ్‌రూమ్‌ల్లో భద్రపర్చిన ఈవీఎంలన్నీ సురక్షితంగా, భద్రంగా ఉన్నాయని స్పష్టం చేసింది. టీఎంసీ వీడియోలో చూపింది పోస్టల్ బ్యాలెట్ల కోసం ఉద్దేశించిన మరో స్ట్రాంగ్ రూమని వివరణ ఇచ్చింది. స్ట్రాంగ్‌రూమ్‌లో కూర్చుకున్న మమతా బెనర్జీ వీడియోపై బీజేపీ నేత సువేందు అధికారి స్పందించారు. స్ట్రాంగ్‌రూమ్‌లో దీదీ ఉన్నంత వరకు తమ ఎలక్షన్ ఏజెంట్ అడ్వకేట్ సుర్యానిల్ దాస్ ఉంటారన్నారు. ఎటువంటి తప్పుడు విధానాలను ఆమె అవలంబించబోదన్న ఆశిస్తున్నట్లు తెలిపారు.

భారత్‌గడ్డపై పాకిస్థాన్ మరోసారి ఉగ్రదాడికి కుట్ర

నిఘా వర్గాలు హెచ్చరిక

ఆసిమ్ మునీర్

ఇస్లామాబాద్, మే 1 : భారత గడ్డపై మరో భారీ ఉగ్రదాడికి పాకిస్థాన్ కుట్ర పన్నుతోందని, ఈసారి జమ్మూకశ్మీర్‌ను లక్ష్యంగాచేసుకుని విధ్వంసం సృష్టించేందుకు సిద్ధమవుతోందని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. భారత్‌ను ప్రతీకార దాడులకు పురిగొల్పి, ఆ తర్వాత అమెరికా వంటి దేశాల జోక్యాన్ని కోరడం ద్వారా కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లాలనేది పాక్ పన్నాగంగా కనిపిస్తోంది. ఈ మొత్తం వ్యూహం వెనుక పాక్ సైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ వ్యక్తిగత, రాజకీయ ఆకాంక్షలు ఉన్నాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. దేశీయంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న అసిమ్ మునీర్, తన ప్రతిష్ఠను పెంచుకోవడానికి భారత్‌పై ఒక పెద్ద దాడిని ఉపయోగించుకోవాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. అమెరికా ఇరాన్ మధ్య శాంతి చర్చల్లో మధ్యవర్తిగా నిలిచి అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలన్న ఆయన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో ఆయన దృష్టి మళ్లీ భారత్‌పైకి మళ్లింది. కశ్మీర్ అంశాన్ని రగిలించడం ద్వారా పాకిస్థాన్‌లో తన ఇమేజ్‌ను పెంచుకుని, భవిష్యత్తులో అధ్యక్ష పీఠాన్ని అధిరోహించాలనేది ఆయన దీర్ఘకాలిక ప్రణాళిక అని ఓ అధికారి తెలిపారు. ఇందుకోసం మునీర్ రెండంచెల వ్యూహంతో ముందుకెళుతున్నారు. మొదటి దశలో, కశ్మీర్‌లోని స్థానిక యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహించి, చిన్నచిన్న దాడులు చేయించడం ద్వారా లోయలో అశాంతిని సృష్టించడం. దీని వల్ల పర్యాటక రంగం దెబ్బతినడంతో పాటు సరిహద్దుల్లో మోహరించిన భారత భద్రతా బలగాల దృష్టిని అంతర్గత భద్రత వైపు మళ్లించవచ్చు. రెండో దశలో, ఈ అదను చూసి సరిహద్దుల్లోని లాంచ్‌ప్యాడ్‌లలో సిద్ధంగా ఉన్న పెద్ద సంఖ్యలోని పాక్ ఉగ్రవాదులను భారత్‌లోకి పంపించి, ఒక భారీ దాడికిపాల్పడటం వారి వ్యూహంలో భాగం. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడానికి పాక్‌చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అది తమ అంతర్గత వ్యవహారమని భారత్ గట్టిగా స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో భారత్ చేత సైనిక చర్యకు ఆస్కారం కల్పించి, దానిని సాకుగా చూపి అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకునేలా చేయాలన్నదే మునీర్ అసలు లక్ష్యమని నిపుణులు అంచనా వేస్తున్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడి చేసినా ఫర్వాలేదన్న తెగింపుతో మునీర్ ఉన్నారని, కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడమే ముఖ్యమని మునీర్ సన్నిహితుల చెబుతున్నారు.

రోదిస్తున్న బంధువులు

ఒడిలో నాలుగేళ్ల కుమారుడితో తల్లి మృతి

జబల్‌పూర్‌పడవప్రమాదంలో కన్నీరు పెట్టిస్తున్న దృశ్యం

9కి పెరిగిన మృతులు

జబల్‌పూర్, మే 1: మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లోజరిగిన పడవ ప్రమాదంలో హృదయ విదారక దృశ్యం ఆవిష్కృతమైంది. గురువారం జరిగిన ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 9కి చేరగా, శుక్రవారం సహాయక బృందాలు వెలికితీసిన ఒక తల్లి, ఆమె నాలుగేళ్ల కుమారుడి మృతదేహాలు అందరినీ కంట తడి పెట్టించాయి. తుదిశ్వాస విడిచే సమయంలోనూ ఆ తల్లిబిడ్డలు ఒకరినొకరు గట్టిగా కౌగిలించుకునే ఉన్నారు. వారిద్దరికీ కలిపి ఒకే లైఫ్ జాకెట్ ఉండటాన్ని బృందాలు గుర్తించాయి. నాలుగేళ్ల తన కొడుకుని తల్లి హత్తుకుని మరణించింది. ఆ చిన్నారి తల్లిని పట్టుకుని ప్రాణాలు కోల్పోయాడు. మరణంలోనూ తల్లీకొడుకు ఒకరినొకరు విడిచిపెట్టకుండా, చివరి క్షణం వరకు హత్తుకుని ఉండిపోయారు. ఒకరినొకరు పట్టుకుని ఉండిపోయిన తల్లీకొడుకు మృతదేహాలు నీటిలో తేలడం చూసిన సహాయక బృంద సభ్యులు సైతం కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రతి ఒక్కరినీ ఈ దృశ్యం కదిలిస్తోంది. గుండె బరువెక్కేలా చేస్తోంది. ఈ ఇద్దరితోపాటు వీరి కుటుంబానికి చెందిన మరో ఇద్దరు ఢిల్లీ నుంచి ఇక్కడికి విహారయాత్రకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఇద్దరి మృతదేహాల్ని రెస్క్యూ బృందాలు ఒడ్డుకు చేర్చాయి. జబల్‌పూర్‌లోని బార్గీ డ్యామ్ రిజర్వాయర్‌లో ముందురోజు సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. సుమారు 30 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఒక క్రూయిజ్ బోటు ఆకస్మికంగా చెలరేగిన తుపాను కారణంగా నీటిలో బోల్తా పడింది. ఇప్పటివరకు 22 మందిని సురక్షితంగా కాపాడగా, పలువురు గల్లంతయ్యారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం, స్థానిక పోలీసులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి రాకేశ్ సింగ్ తల్లి, బిడ్డ మృతదేహాలను చూసి తీవ్రంగా చలించిపోయి, కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. బలమైన గాలులు వీస్తున్నప్పుడు ఒడ్డుకు తిరిగి వెళ్దామని సిబ్బందిని కోరినా వారు వినలేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అందరు ప్రయాణికులకు లైఫ్ జాకెట్లు ఇవ్వలేదని ప్రమాదం నుంచి బయటపడిన ఒకరు ఆరోపించారు. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ హామీ ఇచ్చారు. సహాయక చర్యలు పూర్తయిన తర్వాత ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి ధర్మేంద్ర భవ్ సింగ్ లోధి స్పష్టం చేశారు.

ఆస్తికోసం తల్లి, సోదరుడి హత్య

తిరువనంతపురం, మే 1: కేరళలో ఆస్తి కోసం కన్నతల్లిని, సోదరుడిని ఓ వ్యక్తి అత్యంత కిరాతకంగా హత్య చేసి, వారి మృతదేహాలను ఇంట్లోనే పూడ్చిపెట్టాడు. నెలరోజుల క్రితం ఇడుక్కి జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. పొన్నూట్టిల్ కుటుంబానికి చెందిన సజీ (45) తమ్ముడు రెజీ (40), తల్లి మేరీకుట్టి(65)తో కలిసి నివసిస్తున్నాడు. ఆ కుటుంబానికి చెందిన సుమారు ఎకరం భూమిని పంచుకోవడంపై సోదరుల మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో నెలరోజుల క్రితం ఓ రాత్రి రెజీ మద్యం సేవించి ఇంటికి వచ్చిన క్రమంలో అన్నదమ్ములు ఇద్దరికీ గొడవ జరిగింది. మాటా మాటా పెరగడంతో రెజీ ముఖంపై సజీ తీవ్రంగా దాడి చేశాడు. అతను స్పృహ కోల్పోయిన తర్వాత టవల్‌తో గొంతు నులిమి హత్య చేశాడు. ఈ హత్యను చూసిన తల్లి మేరీకుట్టిని కూడా ముఖంపై కొట్టి, ఊపిరాడకుండా చేసి చంపేశాడు. రెండు రోజుల పాటు మృతదేహాలను ఇంట్లోనే దాచిపెట్టి, ఆ తర్వాత ఇంటి ఆవరణలోనే గొయ్యి తీసి పూడ్చిపెట్టాడు. ఈ హత్యలు చేయడంలో తనకు ఎవరూ సహాయం చేయలేదని, ఒక్కడినే ఈ ఘాతుకానికి పాల్పడ్డానని సాజీ పోలీసుల ఎదుట అంగీకరించాడు. నెలరోజుల నుంచి మేరీ కుట్టి, రెజీ కనిపించకపోవడంతో సజీని ఆరాతీశారు. సజీ వారికి పొంతనలేని సమాధానాలు చెప్పాడు. దాంతో అనుమానించి ఇరుగుపొరుగు అనక్కరలో ఉండే వారి సోదరి సనీకి సమాచారం ఇచ్చారు. ఆమె వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సజీ ఇంటికి వెళ్లాడు. పోలీసులను చూడగానే సజీ పారిపోయాడు. దాంతో అనుమానించిన పోలీసులు ఇంటి ఆవరణను పరిశీలించారు. తవ్వి పూడ్చిన ఆనవాళ్లు కనిపించడంతో తిరగతోడించగా రెజీ, మేరీకుట్టి మృతదేహాలు బయటపడ్డాయి. నిందితుడి కోసం తీవ్రంగా గాలించి గత నెల 28న అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కాగా 2018లో సజీ తండ్రి మాథ్యూ కూడా అదృశ్యమయ్యాడు. దాంతో ఆ ఘటనతో ఈ హత్యలకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుడు పట్టుకునన దృశ్యం

మరణానికి ముందు ఎప్‌స్టీన్ ఆత్మహత్యలేఖ!



వాషింగ్టన్, మే 1: అమెరికాలో సంచలనం సృష్టించిన లైంగిక నేరగాడు, వివాదాస్పద ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ జైలులో ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసినట్లుగా భావి స్తున్న ఒక సూసైడ్ నోట్‌ను గత ఏడేళ్లుగా అత్యంత రహస్యం గా ఉంచారన్న సమాచారం బయటకు పొక్కింది. ఈ నోట్‌ను బహిర్గతం చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో ఈ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఎప్‌స్టీన్ మృతిపై దర్యాప్తులో ఈ లేఖ కీలకం కానుందని నిపుణులు భావిస్తున్నారు. ఎప్‌స్టీన్ 2019 ఆగస్టులో మాన్‌హాటన్ కరెక్షనల్ సెంటర్‌లోని తన గదిలో మరణించిన విషయం తెలిసిందే. ఆ ఘటనకు కొన్ని వారాల ముందు జులై నెలలో అతను మొదటిసారి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ సమయంలో అతని సెల్‌మేట్, పలు హత్య కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న మాజీ పోలీస్ అధికారి నికోలస్ టార్టాగ్లియోన్‌కు ఈ నోట్ దొరికింది. వారిద్దరి గదిలోని ఒక పుస్తకంలో, పసుపు రంగు కాగితంపై ఇక వీడ్కోలు చెప్పే సమయం వచ్చిందని రాసి ఉన్నట్లు టార్టాగ్లియోన్ గుర్తించాడు. తనపై దాడి చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడని ఎప్‌స్టీన్ ఆరోపిస్తాడేమోనన్న భయంతో, టార్టాగ్లియోన్ ఆ నోట్‌ను జైలు అధికారులకు కాకుండా నేరుగా తన న్యాయవాదులకు అప్పగించాడు. వారు దాని ప్రామాణికతను నిర్ధారించుకున్నారని చెబుతున్నప్పటికీ, ఆ తర్వాత టార్టాగ్లియోన్ కేసును విచారిస్తున్న ఫెడరల్ జడ్జి ఆ నోట్‌ను సీల్‌చేసి, గోప్యంగా ఉంచాలని ఆదేశించారు. అయితే ఇప్పటివరకు ఎప్‌స్టీన్ మృతిపై దర్యాప్తు చేస్తున్న అధికారులు గానీ, న్యాయ శాఖ గానీ ఈ నోట్‌ను పరిశీలించలేదు. ఈ నోట్‌కు టార్టాగ్లియోన్ కేసుతో సంబంధం లేదని, ఎప్‌స్టీన్ చివరి రోజుల్లోని మానసిక పరిస్థితిని అర్థం చేసుకోవడానికి, అతని మృతిపై దర్యాప్తులో ఇది కీలకమైన ఆధారమని అమె రికా మీడియావాదిస్తోంది. అందుకే దానిని బహిర్గతం చేయా లని కోర్టులో ఒక పత్రిక పిటిషన్ దాఖలు చేసింది. ప్రపం చంలోని అత్యంత శక్తిమంతులతో ఎప్‌స్టీన్ నెరిపిన లైంగిక నేరాల నెట్‌వర్క్‌కు సంబంధించిన వేలాది పత్రాలు ఇటీవల బయటకు వస్తున్న నేపథ్యంలో ఈ సూసైడ్ నోట్ ఉదంతం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఫెడరల్ సెక్స్ ట్రాఫికింగ్ ఆరోపణలపై విచారణ ఖైదీగా ఉండగానే ఎప్‌స్టీన్ మరణించడం అప్పట్లో జైలు భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది.

బర్త్‌డేకేక్ మృతుల కేసు నిందితుడి ఎన్‌కౌంటర్

బులంద్‌షహర్, మే 1: ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో సంచలనం సృష్టించిన ట్రిపుల్ మర్డర్ కేసులో ప్రధాన నిందితుడు జీతూ సైనీ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. అతడిపై రూ.50వేల రివార్డు ఉంది. కొన్ని రోజులుగా పరారీలో ఉన్న అతడిని గురువారం తెల్లవారుజామున పోలీసులు కాల్చి చంపారు. ధరౌ పోలీస్ అవుట్‌పోస్ట్ సమీపంలో స్కూటర్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు ఆపమని కోరారు. వారు ఆగకుండా పోలీసులపై కాల్పులు జరుపుతూ పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని ఝూజర్ రోడ్డులో చుట్టుముట్టగా, నిందితులు కాల్పులు కొనసాగించారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో ఒక నిందితుడు గాయపడగా, మరొకరు చీకటిని ఆసరాగా చేసుకుని తప్పించుకున్నాడు. గాయపడిన జీతూ సైనీని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ కాల్పుల్లో ఇద్దరు పోలీసు సిబ్బంది కూడా గాయపడ్డారు. ఘటనా స్థలం నుంచి ఒక పిస్టల్, బుల్లెట్లు, నంబర్ ప్లేట్ లేని స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఏప్రిల్ 25న ఖుర్జాలో జరిగిన పుట్టినరోజు వేడుకలో అమర్‌దీప్ (30), మనీశ్(28), ఆకాశ్(18) అనే ముగ్గురు కుటుంబ సభ్యులను కాల్చి చంపిన కేసులో జీతూ సైనీ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. పుట్టినరోజు జరుపుకుంటున్న జీతూసైనీ ముఖానికి మృతులు సరదాగా కేక్ పూయడమే ఈ ఘర్షణకు కారణమైంది. ఈ చిన్న విషయంపై మాటామాటా పెరిగి, నిందితులు ఆయుధాలతో తిరిగి వచ్చి కాల్పులకు తెగబడ్డారు. పోలీసుల చర్యపై మృతుల కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. నిందితుల ఆస్తులను కూల్చివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా సైనీ నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

ట్రంప్‌పై హత్యాయత్నం వీడియో విడుదల

హిల్టన్ ఫైర్ వీడియో

వాషింగ్టన్, మే 1: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం ఘటనకు సంబంధించిన వీడియోను యూఎస్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు విడుదల చేశారు. గతనెల 25న వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ కార్యక్రమంలో ఈ దాడి జరిగిన విషయం తెలిసిందే. నిందితుడు కోల్ థామస్ అలెన్ సెన్సార్ గేట్ల గుండా వేగంగా పరిగెత్తుకెళ్తూ ఒక పోలీస్ అధికారిపై కాల్పులు జరిపిన దృశ్యాలు ఈ వీడియోలో ఉన్నాయి. ఈ ఘటనలో ఒక సీక్రెట్ సర్వీస్ అధికారికి తూటా తగలగా, అది ఎవరి కాల్పుల వల్ల జరిగిందనే దానిపై సందేహాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో వాషింగ్టన్ యూఎస్ అటార్నీ జీనైన్ పిర్రో ఈ వీడియోను విడుదల చేశారు. అధ్యక్షుడిపై హత్యాయత్నం చేసే క్రమంలో కోల్ అలెన్ సీక్రెట్ సర్వీస్ అధికారిపై కాల్పులు జరిపినట్లు వీడియోలో స్పష్టంగా ఉంది. ఇది ఫ్రెండ్లీ ఫైర్ అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని ఆమె స్పష్టం చేశారు. కాలిఫోర్నియాకు చెందిన 31 ఏళ్ల కోల్ అలెన్, ఒక పార్ట్‌టైమ్ ట్యూటర్‌గా పనిచేస్తున్నాడు. విచారణ పూర్తయ్యే వరకు జైల్లోనే ఉండేందుకు అతడు అంగీకరించాడు. అతడిపై అధ్యక్షుడిపై హత్యాయత్నంతో పాటు ఆయుధాల చట్టం కింద కేసులు నమోదు చేశారు. నేరం రుజువైతే జీవిత ఖైదు పడే అవకాశం ఉంది. దాడికి ముందు తనను తాను ఫ్రెండ్లీ ఫెడరల్ అసాసిన్ అని చెప్పుకున్న అలెన్ ట్రంప్ పరిపాలనపై తనకున్న వ్యతిరేకతను పరోక్షంగా వెల్లడించాడు. ఈ ఘటనపై స్పందించిన సీక్రెట్ సర్వీస్ డైరెక్టర్ సీన్ కరన్ భద్రతా ఏర్పాట్లను సమర్థించారు. దాడిని కేవలం కొన్ని సెకన్లలోనే భద్రతా వలయం బయటి పరిధిలోనే అడ్డుకున్నామని తెలిపారు. దాడి జరిగిన ప్రదేశానికి, ట్రంప్ ఉన్న వేదికకు మధ్య 355 అడుగుల దూరం ఉందని, మధ్యలో అనేక సాయుధ అధికారులు, పటిష్ఠమైన భద్రత ఉందని ఆయన వివరించారు.

ఇంధన సంక్షోభంలో పాకిస్థాన్

పాకిస్థాన్‌లో పెట్రోలు కోసం బారులుతీరిన వాహనదారులు

కరాచి, మే 1: తీవ్ర ఇంధన సంక్షోభంతో పాకిస్థాన్ అల్లాడుతోంది. సహజ వాయువు (సీఎన్‌జీ) కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ప్రభుత్వం మరో భారం పడింది. తాజాగా పెట్రోల్, హైస్పీడ్ డీజిల్ (హెచ్‌ఎస్‌డీ) ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇరాన్ అమెరికా ఉద్రిక్తతల నేపథ్యంలో హార్మూజ్ జల సంధిలో రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో ఈ పెంపు తప్పలేదని ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త ధరలు వారం రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది. పాకిస్థాన్ పెట్రోలియం డివిజన్ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం హైస్పీడ్ డీజిల్ ధర లీటర్‌కు 19.39 పాకిస్థానీ రూపాయలు పెరిగి, 380.19 నుంచి 399.58కి చేరింది. పెట్రోల్ ధర లీటర్‌కు 6.51 పెరగడంతో, పాత ధర 393.35 నుంచి 399.86కి ఎగబాకింది. పాకిస్థాన్‌లో హైస్పీడ్ డీజిల్‌ను ప్రధానంగా రవాణా, వ్యవసాయ రంగాల్లో ఉపయోగిస్తారు. ప్రస్తుతం దేశంలో పంటల సాగు సీజన్ నడుస్తున్నందున, ఈ ధరల పెంపు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. రవాణా ఖర్చులు పెరగడంతో ఇప్పటికే ఎరువుల ధరలు పెరిగాయని సర్కారు చెపుతోంది. తాజా ధరల పెంపునకు ముందే పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ప్రజలు తీవ్ర గ్యాస్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రావిన్స్ వ్యాప్తంగా సీఎన్‌జీ ఫిల్లింగ్ స్టేషన్లు మూతపడటంతో చాలా ప్రాంతాల్లో గృహ, వాణిజ్య వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో కోతలు విధించారు. సీఎన్‌జీ అందుబాటులో లేకపోవడంతో స్కూల్ వ్యాన్లు, బస్సుల ఆపరేటర్లు చాలావరకు తమ సర్వీసులను నిలిపివేశారు. ఇది విద్యార్థుల చదువులు, దినచర్యపై ప్రభావం చూపుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక ప్రజా రవాణా వాహనాలు పెట్రోల్‌తో నడపాల్సి రావడంతో నిర్వాహకులు ఛార్జీలను విపరీతంగా పెంచారు. ఒకవైపు సీఎన్‌జీ కొరత, మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం రెట్టింపు అయింది. సీఎన్‌జీ సరఫరాను పునరుద్ధరించకపోతే సర్వీసులను పూర్తిగా నిలిపివేస్తామని రవాణా నిర్వాహకులు హెచ్చరిస్తున్నారు



మాట్లాడుతున్న సోఫియా ఖురేషి

మరోసారి మీడియా ముందుకు వ్యోమికా, సోఫియాలు..!

న్యూఢిల్లీ, మే 1: కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మరోసారి మీడియా ముందుకు వస్తున్నారనిప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గత సంవత్సరం పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో, భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ వివరాలను వెల్లడించేందుకు ఈ ఇద్దరు అధికారిణులు మీడియా ముందుకు వచ్చారు. వీరిద్దరు మరోసారి మీడియా ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వీరితో పాటు నేవీ కమాండర్ ప్రేరణా దేవస్థలి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఈ బ్రీఫింగ్‌లో వారు ఆపరేషన్ సిందూర్ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలు, ప్రాముఖ్యత, దాని వెనుక జరిగిన ప్రణాళిక వంటి విషయాల గురించి మాట్లాడే అవకాశముంది. సోఫియా ఖురేషీ గుజరాత్‌కు చెందినవారు. బయోకెమిస్ట్రీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1990లలో సైన్యంలో చేరారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, భారత వైమానిక దళంలోని హెలికాప్టర్ పైలట్‌గా పని చేశారు. 2019లో ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదాను పొందారు. మే 7తో ఆపరేషన్ నిర్వహించి ఏడాది పూర్తవుతుండడంతో వీరు మీడియా ముందుకు వస్తున్నట్టు తెలుస్తోంది.

హార్భజన్ సింగ్‌కు భద్రత కల్పించండి

- పంజాబ్ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ, మే 1: రాజ్యసభ సభ్యుడు హార్భజన్ సింగ్ వ్యక్తిగత భద్రతను పునః సమీక్షించాలంటూ పంజాబ్ ప్రభుత్వానికి పంజాబ్–హర్యానా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అతడికి ఎలాంటి హానీ జరగకుండా చూడాలని ఆదేశించింది. హార్భజన్‌సింగ్ ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామాచేసి, బిజెపిలో చేరారు. దీంతో పంజాబ్ ప్రభుత్వం హార్భజన్ సింగ్‌కు వ్యక్తిగత భద్రతను ఉపసంహరించింది. ఈ ఉపసంహరణ అనంతరం, ఆప్ కార్యకర్తలు ఆయన నివాసం వెలుపల నిరసన చేపట్టారు. ప్రహరీ గోడలపై "గద్దర్"(ద్రోహి) అని స్ప్రే పెయింట్‌తో రాశారు. ఈ నేపథ్యంలో వ్యక్తిగత భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ రాజ్యసభ ఎంపీ హార్భజన్ సింగ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పిటిషన్‌లో, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సెక్యూరిటీ) ఎటువంటి కొత్త ముప్పు అంచనా లేదా ముందస్తు నోటీసు లేకుండా, ఏకపక్షంగా మరియు కక్షపూరితంగా తన భద్రతను ఉపసంహరించుకున్నారని హార్భజన్ సింగ్ వాదించారు. భద్రతను ఉపసంహరించుకున్న వెంటనే, ఏప్రిల్ 25 మరియు 26 తేదీలలో ఒక గుంపు తన నివాసంపై దాడి చేసిందని, అయితే స్థానిక పోలీసులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ, భద్రతను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపి, హార్భజన్ సింగ్‌కు ఎలాంటి శారీరక హాని జరగకుండా చూడాలని ఆప్ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వానికి పంజాబ్, హర్యానా హైకోర్టు నోటీసు జారీ చేసింది.

రాహుల్‌గాంధీకి ఊరట

-ఇండియన్ స్టేట్ వ్యాఖ్యలపై ఎఫ్‌ఐఆర్ నమోదుకు నిరాకరణ

- పిటిషన్ కొట్టివేసిన అలహాబాద్ హైకోర్టు

న్యూఢిల్లీ, మే 1: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వివాదాస్పద "భారత రాజ్యంతో పోరాటం" వ్యాఖ్యపై ఆయనపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించడానికి నిరాకరిస్తూ సంభాల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు శుక్రవారం, మే 1న కొట్టివేసింది. హిందూ శక్తి దళ్‌కు చెందిన సిమ్రాన్ గుప్తా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్ డి. చౌహాన్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం దీనిని తిరస్కరించింది. గత ఏడాది జనవరిలో కాంగ్రెస్ నాయకుడు చేసిన ఈ ప్రకటన దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది "రాజద్రోహ, దేశ వ్యతిరేక" ప్రకటనకు సమానమని గుప్తా తన పిటిషన్‌లో వాదించినట్లు ఐఏఎన్ఎస్ నివేదించింది. జనవరి 2025లో న్యూఢిల్లీలో నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవంలో గాంధీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. "తాము ఇప్పుడు బిజెపి, ఆర్ఎస్ఎస్, భారత రాజ్యంతోనే పోరాడుతున్నాము," అని ఆయన అన్నారు. ఆయన వ్యాఖ్యలు కేవలం రాజకీయ విమర్శలు మాత్రమే కాదని, దేశాన్ని అస్థిరపరిచే ఉద్దేశపూర్వక ప్రయత్నమని, అవి భారత రాజ్యాన్ని ఒక శత్రుశక్తిగా చిత్రీకరించాయని గుప్తా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనికి ముందు, రాహుల్ గాంధీపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తును సంభాల్‌లోని స్థానిక కోర్టు కొట్టివేసింది. ఆ తర్వాత, ఈ విషయం అలహాబాద్ హైకోర్టుకు చేరింది. అంతేకాకుండా, ఆ తర్వాత దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను కూడా కొట్టివేయడంతో, పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా హైకోర్టు తీర్పునిస్తూ, రాహుల్‌గాంధీపై ఎఫ్‌ఐఆర్ నమోదుకు నిరాకరిస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది.

2-5Pg6exHMNWJQE.qxd:2-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1

తిరుమల సమాచారం

వెంకన్న దర్శనానికి 20గంటలు

● అఖిలాండం వద్ద కొబ్బరికాయలుకొట్టి వెనుదిరుగుతున్న సామాన్యభక్తులు

తిరుమల, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: దేశవ్యాప్తంగా వేసవి సెలవులు మొదలవడం, వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో కలియుగ వైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. శుక్రవారం వేకువజామునకే తిరుమలలో వైకుంఠమ్ 1,2, క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయి బాటగంగమ్మ ఆలయం వరకు నాలుగుకిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. దీంతో సాధారణ సర్వదర్శనానికి 20గంటలు సమయంపైగానే భక్తులు దర్శనానికి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారీగా పెరిగిన భక్తులతో కొండంతా గందరగోళంగా మారింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు క్యూలైన్లలో నిలబడే ఓపికలేక ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుని వెనుదిరుగు తున్నారు. లడ్డూ వితరణశాలలో భక్తులు బారులుతీరి నిలబడినా ఒక్కో భక్తునికి 4లడ్డూలు విక్రయిస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు 18గంటలు దర్శనానికి పడుతుండగా వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులు కంపార్టుమెంట్లకు చేరుకునేందుకు మరో 10గంటలు సమయంపైగానే పట్టే సూచనలున్నాయి. భక్తులు క్యూలైన్లలో గోవిందా... గోవింద నామస్మరణ చేస్తున్నారు. రద్దీని ఊహించిన టిటిడి అధికారులు భక్తులకు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, కాఫీ,మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. భక్తులు కూడా సంయమనం పాటించాలని, తమ దర్శన సమయం వచ్చేవరకు ఓపికతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు అందుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, పర్యవేక్షిస్తున్నారు.

పత్ర పుష్పాలతో శివార్చన

● పౌర్ణమివేళ భక్తులకు దివ్యానుభూతి

తిరుమల, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని వైష్ణవాలయలం కపిలేశ్వరాలయంలో శుక్రవారం పత్రపుష్ప యాగం వైభవంగా జరిగింది. ఉదయం 7గంటల నుండి 9 గంటల వరకు కపిలేశ్వర స్వామి, కామక్షి అమ్మవారి ఉత్సవర్లకు నవ కలశ స్నపన తిరుమం జనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పంచామృతాభిషేకం, చెరుకు రసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పత్ర పుష్పయాగ మహోత్సవం జరిగింది. ఇందులో చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, వృక్షి , కనకాంబరంలతో పాటు బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి, అమ్మవార్లకు పత్ర పుష్ప యాగం నిర్వహించారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి దాతలు 3 టన్నులు పుష్పాలు, పత్రాలు విరాళంగా అందించారు. ఇందులో 12 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలు ఉన్నాయి. ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్ర పుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, గార్డెన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

తిరుపతిలో ఘంటసాలకు అభిషేకాలు

తిరుపతి, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: తమ అభిమాన గాయకున్ని స్మరించు కుంటూ ఆయన అభిమానులు ప్రతినెల ఒకటవ తారీఖున తిరుపతిలో ఆయన విగ్రహానికి మంచినీటితో శుద్ధి చేసి పుష్పాంజలతో నివాళి అర్పిస్తున్నారు. తిరుపతిలో రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘంటసాల అభిమానులు ఆయన స్మరించుకుంటూ శుక్రవారం ఉదయం వివి మహల్ రోడ్‌లోని ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఘంటసాల అభిమాని సురేందర్‌ని ఘనంగా సత్కరించారు. తన గానామృతంతో తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఘంటసాలను స్మరించుకోవడం ప్రతి తెలుగువారి బాధ్యత అని గుర్తు చేశారు. రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, పోలే జనార్దన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, గోవిందు, ప్రముఖ గాయకుడు ఆదిగురుస్వామి, పురోహితుడు సురేష్ స్వామి ఆది గురుస్వామి ఎల్ కృష్ణయ్య, తులసిరామ్ నాయుడు, కన్నప్ప గారి కేశవరెడ్డి, రామకృష్ణ మొదలియార్ తదితరులు పాల్గొన్నారు.

ఆద్యంతం భక్తిభావంతో దత్తాత్రేయ హోమం

తిరుపతి, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: అవధూత మొగలిచెర్ల దత్తాత్రేయ ఆలయంలో శుక్రవారం చిత్రాపూర్ణిమ సందర్భంగా హోమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్, కన్వీనర్ పవని విష్ణుకౌశిక్‌ల సమక్షంలో ఆలయ అర్చకులు హోమగుండాలు వెలిగించి వేదోక్తంగా మంత్రోచ్చరణ జరిపించారు. 15 గృహస్థ కుటుంబాలు పాల్గొన్నాయి. హోమము అనంతరం భక్తులకు దత్తాత్రేయ స్వామి బృందావనం దర్శనం చేసుకొని మందిరము వద్దనే ఏర్పాటు చేసిన అన్నదానం స్వీకరించారు. పూజా వివరాలకు 99089 73699, 91828 82632, 72880 14563 నంబర్లకు సంప్రదించాలని కన్వీనర్ తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అడుగులేస్తున్నాం!

● తలసీమియా బాధితుడు చాగంటిపాటి వివేక్ రూ.10 వేల పింఛను అందించిన సిఎం చంద్రబాబు

విజయవాడ, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా తమ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని ఎపి సిఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. అతి చిన్న వయస్సులో జన్యుపరమైన లోపాలు, ఇతర కారణాలతో ప్రాణాంతక వ్యాధులు వస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. అటువంటి చిన్నారుల వైద్యానికి ఎంత ఖర్చయిన ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. తలసీమియా, క్యాన్సర్ తదితర వ్యాధులను పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కలలో పర్యటించారు. "పేదల సేవలో" కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించారు. తలసీమియాతో బాధపడుతున్న చాగంటిపాటి వివేక్ అనే 13 ఏళ్ల బాలుడుకి రూ.10 వేల పింఛను సొమ్మును అందించారు. అతని ఆరోగ్య పరిస్థితులను గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తలసీమియా వ్యాధి కారణంగా నెలకు మూడు నాలుగు సార్లు రక్త మార్పిడి చేయాల్సి వస్తోందని, ఇందుకు రూ.10,000 నుంచి రూ.15,000 వరకూ ఖర్చవుతోందని వివేక్ కుటుంబ సభ్యులు సిఎంకు దృష్టికి తీసుకొచ్చారు. చదువులోనూ వివేక్ చురుగ్గా ఉంటారని, వ్యాధి నుంచి బయటపడేందుకు సాయం అందించాలని సిఎంను కోరారు. వారి విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. వివేక్ వైద్యం, చదువు విషయాలను ప్రభుత్వమే చూసుకుంటుందని తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్యం తర్వాత మరో స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. ఒకటో తారీఖు అంటే ప్రభుత్వానికి గుర్తొచ్చేది పేదల సేవే, వారి రుణం తీర్చుకునేందుకే కష్టపడుతున్నామని స్పష్టం చేశారు. కార్మికులు, కర్షకులు, పేదల సంక్షేమం కోసమే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీలో చక్రం, నాగలి, గుడిసె పెట్టారన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బు ఉన్నా లేకున్నా ప్రతీ నెలా మొదటి తారీఖు కోసం ఫించన్ నిధులు సిద్ధం చేసి ఉంచుతున్నామన్నారు. అన్న క్యాంటీన్లైనా, ఎన్టీఆర్ భరోసా ఫించన్లైనా ఇలా ఏ పథకమైనా పేదల సేవ కోసమే చేపడుతున్నామని చంద్రబాబు అన్నారు.

అవును అమ్మ పాసయ్యింది!

● పదోతరగతిలో తల్లీ తనయుల విజయ కేతనం

● ట్విట్టర్ వేదికగా మంత్రి లోకేష్ అభినందనలు

ఏలూరు, మే 1 పశ్చిమ గోదావరి జిల్లా ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రంలో పదవతరగతి ఫలితాలు విడుదలయ్యాయి. హాల్ టికెట్ చేతిలో పట్టుకుని లాప్టాప్ ముందు వేసుకుని ఓ యువకుడు ఫలితం కోసం వెతుకుతున్నాడు. నంబర్ కనిపించగానే ఎగిరి గంతేశాడు విషయం అతని ఉత్తీర్ణత కాదు, ఆ విద్యార్థిని చక్కబెట్టి రోజూ బడికి పంపిన తన తల్లిది. అవును అమ్మ పాసయ్యింది. వెంటనే మరో నంబర్ తనది ఫస్ట్ క్లాస్‌లో కుమారుడు కూడా పాసయ్యాడు. వారి ఆనందానికి అవధుల్లేవు. కుటుంబమంతా కాసేపు ఆనందంతో నృత్యం చేశారు.. ఆనంద భాష్పాలు రాల్చారు. ఇది జరిగింది పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో. వివరాల్లోకి వెళితే విద్యకు వివాహం పిల్లలు వయసు అడ్డురావని నిరూపించింది ఓ గృహిణి. తన కొడుకుతో కలిసి పదవ తరగతి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని మరోసారి రుజువు చేసింది. పాలకొల్లు మండలం పూలపల్లికి చెందిన బండారు లక్ష్మి లహరి అలియాస్ అశ్విని నిరుపేద కుటుంబం కావడంతో ఆరవ తరగతితో విద్యను ఆపేసింది. వివిధ చిన్నచిన్న వ్యాపార సముదాయాలలో పని చేసేవారు. అనంతరం పెళ్లి అవ్వడంతో సంసార జీవితంలో పడిపోయింది. కానీ తాను చదువుకోవాలన్న కోరిక అలానే ఉండిపోయింది. చదువుకోవాలని అనుకున్నప్పటికీ పరిస్థితులు అనుకూలించక చదువు మానేయడంతో తన కుమారుడు పదవ తరగతి చదువుతుండటంతో తన కుమారుని ప్రోత్సాహంతో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో తన పెద్ద కుమారుడు విజయ్‌తో పాటు తాను ప్రైవేటుగా పదవ తరగతి పరీక్షకు కట్టి పాస్ అయింది.

డిగ్రీ చదవాలనే లక్ష్యం: రెగ్యులర్‌గా పరీక్షకు హాజరైన విజయ్‌కు 600 గాను 562 మార్కులు రాగా.. ప్రైవేటుగా పరీక్ష రాసిన తల్లి అశ్వినికి 500 గాను 360 మార్కులు సాధించారు. తల్లి కొడుకు ఒకేసారి పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడంతో పలువురు ఇరువురిని అభినందిస్తున్నారు. అంతేకాక కొడుకే మాస్టర్‌గా మారి తల్లికి విద్యను నేర్పడం హర్షించదగ్గ విషయం. డిగ్రీ సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యం అని అశ్వినీ తెలియచేశారు. అశ్వినీ పట్టుదలతో పదవ తరగతి పాస్ అవ్వడంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందిస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

మంత్రి లోకేష్ ట్వీట్: టెన్త్ క్లాస్ ఫస్ట్ క్లాసులో ఒకేసారి పాసైన తల్లీకొడుకు ఆనందానుభూతిని పంచుకుంటూ.. "పరస్పరం అభినందించుకున్న దృశ్యం ఒక అద్భుతం. మాటలలో వర్ణించలేనిది. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన బండారు లక్ష్మిలహరి గృహిణిగా ఉంటూనే చదవాలనే లక్ష్యంతో ఓపెన్ స్కూలులో చేరి టెన్త్ పరీక్షలు రాశారు. కొడుకు విజయ్ కూడా టెన్త్ ఎగ్జామ్స్ రాశాడు. ఇద్దరూ ఫలితాల కోసం ఎదురుచూసిన ఉద్విగ్న క్షణాలు..తల్లి 360 మార్కులతో, తనయుడు 562 మార్కులతో ఫస్ట్ క్లాసులో పాసయ్యారని తెలిసిన క్షణాన వారిద్దరి సంబరాలు చూసి ఎంతో ఆనందించాను. అభినందనలు తల్లీ.. ఆశీస్సులు విజయ్.. చిన్న చిన్న కారణాలతో చదువు ఆపేసిన వారు లక్ష్మి లహరి గారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నా" అని మంత్రి లోకేష్ రాసుకొచ్చారు.

గోవిందరాజస్వామికి పొన్నకాల్వ ఉత్సవం

తిరుమల, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: చిత్రాపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోవిందరాజస్వామి పొన్నకాల్వ ఉత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా వేకుజామున 3 గంటలకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామి, శ్రీకృష్ణస్వామి, ఆండాళ్ అమ్మవారు, సేనాధిపతి వారు వేర్వేరు తిరుచ్చిలపై ఊరేగింపుగా బయలుదేరి తిరుపతి రూరల్ తనపల్లి రోడ్డులోని పొన్నకాల్వ మండపానికి చేరుకున్నారు. అక్కడ ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఆ తరువాత అలంకరణ, సేవాకాలం, సాత్తుమొర చేపట్టారు. సాయంత్రం 4.30 నుండి 5.30 గంటల వరకు పొన్నకాల్వ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు అక్కడినుండి బయలుదేరి తిరుచానూరు సన్నిధి వీధిగుండా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ముందుకు చేరుకునే సమయంలో అక్కడ మహద్వారం యొక్క ఒక తలుపును మూస్తారు (పద్మావతి అమ్మవారు తన బావఅయిన గోవిందరాజస్వామివారిని మూసిన తలుపుచాటు నుంచి చూస్తుంది అని ఐతిహ్యం). తరువాత తిరుచానూరు నుంచి ఊరేగింపుగా గోవిందరాజ స్వామి ఆలయానికి చేరుకోవడంతో పొన్నకాల్వ ఉత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ వి.ఆర్.శాంతి, ఎఇఒ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్లు చిరంజీవి, శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

వేదనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు

ధ్వజారోహణంతో ఆరంభం

తిరుమల, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి అనుబంధంగా ఉన్న చిత్తూరు జిల్లాలోని నాగలాపురం వేదవల్లీ సమేత వేదనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణ మహోత్సవంతో వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి పారవశ్యంతో ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నినాదాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఈ పవిత్ర కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు పర్యవేక్షి స్తారని ఆధ్యాత్మిక విశ్వాసం.అనంతరం ఉదయం 5.30 నుండి 6.30 గంటల మధ్య మేషలగ్నంలో ధ్వజారోహణ ఘట్టం వైఖానస ఆగమ విధానంలో ఘనంగా నిర్వహించారు. గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై ఆవిష్కరించి, పూజలు చేసి ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. దీని ద్వారా 18 గణాలు, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు భావిస్తారు. తదుపరి ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం నిర్వహించి భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తారు. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి 7.30 నుండి 9 గంటల వరకు పెద్దశేష వాహనసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, చంగల్ రాయులు, అర్చకులు పాల్గొన్నారు.

స్వర్ణరథంపై సిరులతల్లి పద్మావతి

- వసంతోత్సవాల్లో వేడుకగా దివ్య దర్శనానందం

తిరుమల, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి తిరుమల ఆలయం తరహాలో తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలోనూ నిత్యకైంకర్యాలు, పూజలు పాంచరాత్ర ఆగమోక్తంగా నిర్వహిస్తున్నారు. వేసవికాలంలో వేడిమి నుండి ఉపశమనం కల్పిస్తూ పద్మావతి అమ్మవారి ఉత్సవమూర్తికి జరిపిస్తున్న వసంతోత్సవాల్లో శుక్రవారం ఉదయం స్వర్ణరథోత్సవం భక్తి వైభవంతో అద్భుతంగా జరిగింది. సిరుల తల్లి పద్మావతి అమ్మ స్వర్ణరథంపై ఆశీనురాలై భక్తులకు దివ్య కటాక్షం ప్రసాదించారు. ఆలయంలో వైదిక కార్యక్రమాల అనంతరం అర్చకులు అమ్మవారి ఉత్సవమూర్తిని శాస్త్రోక్తంగా స్వర్ణరథంపై ప్రతిష్ఠించారు. అనంతరం నాలుగు మాడ వీధుల్లో స్వర్ణరథం ఊరేగుతుండగా భక్తులు పద్మావతిదేవియై నమః, గోవింద నామస్మరణలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ప్రత్యేకంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అపార భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగడం విశేష ఆకర్షణగా నిలిచింది. కర్పూర హారతులు సమర్పిస్తూ అమ్మవారి దివ్య దర్శనంతో భక్తులు ఆధ్యాత్మికానందంలో మునిగిపోయారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఎస్ఇ నరసింహమూర్తి, ఆలయ ఎఇఒ దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ చెంగల్ రాయులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ చలపతి, భక్తులు పాల్గొన్నారు.

తుళ్లూరులో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి

నిర్మాణ పనులు ప్రారంభించిన నందమూరి బాలకృష్ణ

విజయవాడ, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి రాజధాని ప్రాంతంలోని తుళ్లూరులో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ నూతన భవన నిర్మాణ పనులు నేడు ప్రారంభమయ్యాయి. హాస్పిటల్ ఛైర్మన్, హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంప్రదాయంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పూజలు నిర్వహించిన అనంతరం నందమూరి బాలకృష్ణ స్వయంగా ప్రొక్లైన్ ను నడిపి మట్టిని తవ్వి టిప్పర్‌లోకి ఎత్తి పోయడం అందరినీ ఆకట్టుకొంది. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తన తల్లి నందమూరి బసవతారకం పేరుతో నిర్మాణమవుతున్న ఈ నూతన హాస్పిటల్‌ను రెండు దశలలో నిర్మిస్తామని తెలిపారు. మొదటి దశలో సుమారు రూ.700 కోట్ల వ్యయంతో 500 పడకల హాస్పిటల్ నిర్మించి రోగులకు అందుబాటులోనికి తీసుకువస్తామని వివరించారు. ఈ నూతన హాస్పిటల్‌లో క్యాన్సర్ చికిత్సకు అవసరమైన అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో పాటూ నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మొత్తం 21 ఎకరములలో నిర్మాణవుతున్న హాస్పిటల్ మొదటి దశను 2028 నాటికి పూర్తి చేసి రోగులకు సేవలు అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాదులో హాస్పిటల్ స్థాపించి 25 సంవత్సరములు పూర్తయిన నేపథ్యంలో హైదరాబాదులో భారీ కార్యక్రమం నిర్వహించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెయస్ఆర్ ప్రసాద్, రావి శ్రీనివాసరావు, బాల సుబ్రహ్మణ్యేశ్వరరావు., బొర్రా రాధాకృష్ణ (గాంధీ), విజయవాడతో పాటు తుళ్లూరుకు చెందిన పలువురు స్థానిక నాయకులు, మహిళలు హాజరయ్యారు.

పోలవరం పనులపై జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు సమీక్ష

విజయవాడ, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రం నుంచి సిఎస్ సాయి ప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు. పోలవరం పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయడంపైనా ఆయన సమీక్షించారు. ఎగువ రాష్ట్రాల అభ్యంతరాలు, వాటితో సమన్వయం వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. రెండో దశ భూసేకరణ, పునరావాస ప్యాకేజీ అమలుపైనా చర్చించినట్లు తెలిసింది. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో 194.6 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.. భద్రాచలం ముంపుపై వస్తున్న అభ్యంతరాలపైనా సమావేశంలో కీలకంగా చర్చించారు. ఈ సమావేశ వివరాలు పూర్తి స్థాయిలో వెల్లడి కావాల్సింది.

నలుగురు ఫుడ్ సేఫ్టీ ఉద్యోగుల సస్పెన్షన్

విజయవాడ, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: విధుల నిర్వహణలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన నలుగురు ఉద్యోగులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. మంగళగిరిలోని ఆహార భద్రత శాఖ ప్రధాన కార్యాలయంలో పనిచేసే సూపరింటెండెంట్ డి.శిరీష, సీనియర్ అసిస్టెంట్స్ జి.అఖిల్, సంగీతరావు, జె.సుజాత సస్పెండ్‌కు గురైన వారిలో ఉన్నారు. అనధికారికంగా సెలవుపై వెళ్లడం, విశ్రాంత ఉద్యోగికి ఆర్థిక ప్రయోజనాల చెల్లింపుల విషయంలో తగిన విధంగా స్పందించకపోవడం వంటి కారణాలతో సుజాతను, విధుల నిర్వహణలో ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించకపోవడం, ఇతర కారణాలతో మిగిలిన వారిని సస్పెండ్ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఫిర్యాదులపై విచారణ జరిపిన అనంతరం నలుగురిని సస్పెండ్ చేస్తూ ఇనిస్యూట్ ఆఫ్ ప్రీవెంటివ్ మెడిసిన్ ఇంచార్జి డైరెక్టర్, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఆదేశాలు జారీచేశారు. విధుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టంచేశారు.

ఎస్వీ శిల్పకళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

● మే 4 నుండి జూన్ 20 వరకు దరఖాస్తుల స్వీకరణ

తిరుమల, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మిక సంస్థ టిటిడి ఆధ్వర్యంలో ఏకైక సంప్రదాయ శిల్ప శిక్షణ సంస్థ సాంప్రదాయ ఆలయ నిర్మాణ శిల్పకళను సంరక్షి స్తూ, భవిష్యత్ తరాలకు అందించడంలో టిటిడి విశిష్ట సేవలందిస్తోంది. ఈ క్రమంలో, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర సాంప్రదాయ ఆలయ నిర్మాణ శిల్పకళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. నాలుగు సంవత్సరాల డిప్లొమా కోర్సు, రెండు సంవత్సరాల సర్టిఫికేట్ కోర్సులకు మే 4వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దరఖాస్తులను జారీ చేసి, స్వీకరించనున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు దరఖాస్తులను కళాశాలలో నేరుగా పొందవచ్చు లేదా టిటిడి వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 20వ తేదీ సాయంత్రం లోపు అందజేయాలి. ప్రవేశం పొందిన విద్యార్థుల పేరిట టిటిడి ఒక లక్ష రూపాయలను జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేసి, కోర్సు పూర్తి చేసిన తరువాత నిబంధనల ప్రకారం వడ్డీతో సహా అందజేస్తుంది. మరిన్ని వివరాలకు వేంకటేశ్వర సంప్రదాయ ఆలయ నిర్మాణ శిల్పశిక్షణ సంస్థ, తిరుమల తిరుపతి దేవస్థానములు, అలిపిరి రోడ్, తిరుపతి- 517507, వెబ్‌సైట్: డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఒఆర్‌జి.కి ఫోన్: 0877-2264637 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

విజయవాడలో అమానుషం

● రెండేళ్ళ చిన్నారిని గోడకేసి చంపేశాడు

విజయవాడ. మే 1 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడలో అమానుష ఘటన చోటు చేసుకుంది. చెంచుల కాలనీకి చెందిన ఒక మహిళకు, వంశీ అనే వ్యక్తితో ఏర్పడిన వివాహేతర సంబంధం ఉంది. ఈ బంధమే. రెండేళ్ల చిన్నారి దారుణ హత్యకు కారణమైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విజయవాడలోని సత్యనారాయణ పురంలో వంశీతో కలిసి ఓ మహిళ సహజీవనం చేస్తోంది. తన భర్తను, కుటుంబాన్ని వదిలేసి, గత రెండు నెలలుగా తన ఇద్దరు పిల్లలతో (ఐదేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తె) కూడా అక్కడే ఉంటున్నారు. ఇటీవల వంశీకి, ఆ మహిళకు మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. ఆ వాగ్వాదంలో ఆగ్రహానికి లోనైన వంశీ.. రెండేళ్ల చిన్నారిని విచక్షణారహితంగా గోడకేసి కొట్టాడు. ఆ దెబ్బలకు తాళలేక పాప ప్రాణాలు విడిచింది. చిన్నారి చనిపోయిన తర్వాత, విషయం బయటకు రాకుండా ఉండేందుకు అనారోగ్యంతో చనిపోయిందని ఆమె తన భర్తకు సమాచారం ఇచ్చింది. పాప తల్లి, ఆమె ప్రియుడు పన్నిన కుట్రను భర్త పసిగట్టగలిగారు. ఈ మొత్తం దారుణాన్ని ఆమె ఐదేళ్ల కుమారుడు కళ్లారా చూశాడు. తండ్రి అడిగినప్పుడు, వంశీనే తన చెల్లిని కొట్టి చంపినట్లు ఆ బాలుడు వివరించాడు. కొడుకు చెప్పిన మాటలు, పాప మృతిపై ఉన్న అనుమానాలతో తండ్రి పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టగా.. పోస్టుమార్టం నివేదిక, బాలుడి వాంగ్మూలం ఆధారంగా వంశీనే హత్య చేసినట్లు నిర్ధారించారు. నిందితుడు వంశీని అదుపులోకి తీసుకున్నారు. మహిళ పాత్రపై కూడా పోలీసుల విచారణ కొనసాగుతోంది.

కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను గట్టెక్కించాం : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,మే 01,ప్రభాతవార్త

రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను పరిరక్షించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శుక్రవారం గాజువాక పార్టీ కార్యాలయం వద్ద టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకున్న ఘనత కూటమి 8వ పేజీలో

మాజీ ఎమ్మెల్యే గణేష్‌ను కొట్టారనేది రాజకీయ హాట్ టాపిక్..!

టీడీపీ కార్యకర్తలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ అట!

విశాఖపట్నం-ప్రభాతవార్త

నర్సీపట్నం సృష్టి క్షేత్రం వద్ద నాలుగు రోజుల క్రితం టిడిపి కార్యకర్తలకు, మాజీ ఎమ్మెల్యే గణేష్‌కు మధ్య జరిగిన వివాదం, తోపులాటల సమయంలో మాజీ ఎమ్మెల్యే గణేష్‌ని కొట్టారనే అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ ఎమ్మెల్యే గణేష్‌పై చేయి చేసుకున్నారా... లేదా అనే విషయంలో దెబ్బలు తిన్నారు కాబట్టే కేసు పెట్టారని తెలుగుదేశం క్యాడర్ అంటున్నది. ఘటన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సీపట్నం తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గణేష్‌పై జరిగిన దాడికి సంబంధించి తెలుగుదేశం కార్యకర్తలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీన్ని బట్టి మాజీ ఎమ్మెల్యే గణేష్‌ను తెలుగుదేశం కార్యకర్తలు కొట్టారు అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవేళ కొట్టి ఉండకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హత్యాయత్నం కేసు ఎందుకు డిమాండ్ చేస్తారని రాజకీయ వర్గాల్లో కొందరు ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం క్యాడర్ చేతిలో మాజీ ఎమ్మెల్యే దెబ్బలు తిని ఉంటే అది చాలా అవమానకరమైన విషయమని, ఇలాంటి నాయకుడు కార్యకర్తలను ఏం కాపాడుకుంటాడని తెలుగుదేశం పార్టీలోని కొందరు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. సృష్టి క్షేత్రం కేంద్ర బిందువుగా చేసుకొని తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య నర్సీపట్నం నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే తనపై దాడి చేశారని, నేరుగా చెప్పకపోయినా మీడియా సమావేశంలో హత్యాయత్నం 8వ పేజీలో

విశాఖలో తొలి రోజు 91 శాతం ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త :

ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జిల్లాలో వేగవంతంగా కొనసాగింది. శుక్రవారం సాయంత్రం 5:30 గంటల వరకు జిల్లాలో మొత్తం 1,57,914 పింఛన్లలో 1,44,324 పంపిణీ చేయగా, 91.39 శాతం పంపిణీ పూర్తైంది. మొత్తం 69.46 కోట్లలో 63.21 కోట్లు లబ్ధిదారులకు అందించగా, 91 శాతం ఆర్థిక పంపిణీ నమోదైంది. ఇంకా 13,590 పెన్షన్లు (6.25 కోట్లు) పంపిణీ చేయాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ శాతం 92.31% గా ఉండి పట్టణ ప్రాంతాల కంటే మెరుగ్గా నమోదైంది. పట్టణ ప్రాంతాల్లో ఇది 91.21% గా ఉంది. మండలాల వారీగా పరిశీలిస్తే, పద్మనాభం మండలం 94.01% తో అత్యధిక పంపిణీ నమోదు చేయగా, ఆనందపురం 93.12%, పెందుర్తి 91.35% మంచి ప్రగతి చూపించాయి. భీమునిపట్నం మండలంలో 89.67% పంపిణీ నమోదైంది. పట్టణ జోన్‌లలో వెస్ట్ జోన్ 92.07% తో ముందంజలో ఉండగా, గాజువాక, ఈస్ట్ జోన్‌లు 91.65% తో కొనసాగుతున్నాయి. మధురవాడ జోన్‌లో 88.94% తో కొంత వెనుకబడి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కూడా పెన్షన్ పంపిణీ కార్యక్రమం వేగంగా సాగుతూ, 90 శాతం పైగా పూర్తయ్యింది. తొలి రోజు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, డీఆర్డీఏ పీడీ, జీవీఎంసీ ఏడీసీ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యమయ్యారు. మిగిలిన లబ్ధిదారులకు త్వరితగతిన పెన్షన్లు అందించేలా చర్యలు చేపట్టారు.

పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్టణం, మే 01, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్ల పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం పెదజాలారిపేటలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ క్రమంలో వారితో మాట్లాడి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఆయనతో పాటు డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, ఏడీసీ సత్యవేణి, మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, జెడ్.సి. ఇతర అధికారులు ఉన్నారు.

మే డే అమరవీరుల పోరాట స్ఫూర్తితో

సమరశీల పోరాటాలకు సిద్ధంకండి

సిఐటియు నేతల పిలుపు -వాడవాడలా మేడే వేడుకలు..

విశాఖపట్నం, మే 1 ప్రభాతవార్త

మే డే అమరవీరుల పోరాట స్ఫూర్తితో సాధించుకున్న ఎని మిది గంటల పని దినాల కోసం మరల సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు నేతలు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే 140వ వార్షికోత్సవ సందర్భంగా నగరంలో పలు చోట్ల పతాకావిష్కరణలు,వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి ఆశిల్ మెట్ట, లలిత జ్యువెలర్స్, ఆర్టీసీ కాంప్లెక్స్, సంఘం శరత్ మీదుగా దొండపర్తి రైల్వేడిఆర్ఎం ఆఫీస్ వరకు వర్షంలో భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. రైల్వే డిఆర్ఎం ఆఫీస్ వద్ద జరిగిన బహిరంగ సభకు జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం జగ్గు నాయుడు, ఆర్కే ఎస్ వి కుమార్, పి మణి మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అనేకమంది ప్రాణత్యాగాల ఫలితంగా ఎనిమిది గంటల పని దినం అమల్లోకి వచ్చిందన్నారు. బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్ గనక అమలు జరిగితే కార్మికులు తమ హక్కులను పూర్తిగా కోల్పోతారన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు యాజమాన్యాలకు కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధానాలను మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మోడీ కార్పొరేట్ విధానాలను బలపరుస్తూ రాష్ట్రంలో 12 గంటల పని దినాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో విశాఖ స్టీల్ ప్లాంట్ లో 6000 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధులు నుండి తొలగించారని, విఈపి జడ్ లో సెనర్జీస్ కంపెనీని మూసివేసి 700 మంది ఉపాధిని తొలగించారన్నారు. ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ కంపెనీల కట్టబెట్టడమేనా అభివృద్ధిని 8వ పేజీలో

నాతవరం మండలంలో ఘనంగా పింఛన్ల పంపిణీ

జాతీయ స్థాయిలో మెరిసిన శృంగవరం పంచాయతీ

విశాఖపట్నం, మే 1 ప్రభాతవార్త

నాతవరం మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా ఇంటింటికీ వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు చేతికే పింఛన్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం 75 రూపాయలతో మొదలైన పింఛను విధానం, నేడు వృద్ధులకు, ఒంటరి మహిళలకు 4,000 రూపాయలకు చేరిందని గుర్తుచేశారు. వికలాంగులకు 6,000 రూపాయలు, మంచానికే పరిమితమైన వారికి 15,000 రూపాయలు, డయాలసిస్ రోగులకు 10,000 రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందని వివరించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలైన తెలంగాణలో 2000, కేరళలో 1600, తమిళనాడులో 1000 రూపాయలు మాత్రమే ఇస్తుండగా, దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అర్హులకు ఈ స్థాయిలో ఆర్థిక సాయం అందుతోందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల 47 వేల 538 మందికి నెలకు 2 వేల 721 కోట్లు వెచ్చిస్తుండగా, నాతవరం మండలంలో 10 వేల 872 మందికి 4 కోట్ల 57 లక్షల రూపాయలు, అందులో శృంగవరం పంచాయతీలో 330 మందికి 13 లక్షల 70 వేల 500 రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు గణాంకాలను వెల్లడించారు. ఇదే సభలో నాతవరం మండలం శృంగవరం పంచాయతీ 8వ పేజీలో

రామచంద్రపురంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి అనిత

శ్రామికులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు -కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది.. స్టీల్ ప్లాంట్ రాకతో ప్రాంతం రూపురేఖలు మారనున్నాయి : హోం మంత్రి

8లో

మద్యం సిండికేట్ల అడ్డుగోలు దోపిడీ..!

విశాఖలో బీరు సీసాపై రూ. 20.. మద్యం క్వార్టర్ బాటిల్‌పై రూ. 10 పెంపు -కళ్ళు మూసుకున్న ఎక్సైజ్ శాఖ

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

మహా విశాఖ నగరంలో మద్యం సిండికేట్ల అడ్డుగోలు దోపిడీ అధికమైంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు భిన్నంగా, బీరు, మద్యం బాటిళ్లపై అదనపు వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికంగా అందుతున్న సమాచారం ప్రకారం, బీరు సీసాపై సుమారు రూ.20, మద్యం(1/4) బాటిల్‌పై రూ.10 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. ఈ అదనపు ధరల వల్ల ముఖ్యంగా మధ్యతరగతి, సాధారణ వినియోగదారులపై ఆర్థిక భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో బీరు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, చల్లని పానీయం కోసం వెళ్లే యువతకు ఈ అదనపు ధరలు ఇబ్బందిగా మారుతున్నాయి. సరదాగా తాగేందుకు వెళ్లిన వారు కూడా అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని పలువురు అంటున్నారు. ఈ వ్యవహారంలో మద్యం సిండికేట్లు కోట్లలో అక్రమంగా లాభాలు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ వ్యవహారం బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి తగిన చర్యలు లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడంలేదా? లేదా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది ప్రజలు మరింత ముందుకెళ్లి, సిండికేట్లు మరియు అధికారుల మధ్య కుమ్మక్కు ఉందనే ఆరోపణలు కూడా చేస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. మొత్తంగా, మద్యం ధరలపై నియంత్రణలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, వినియోగదారుల నుంచి అధికంగా వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రెవెన్యూ వ్యవహారాల్లో వేగం.. భూ సంరక్షణకు ప్రాధాన్యం..

విశాఖ, భీమిలి డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ -రెవెన్యూ అధికారులు, సిబ్బంది బృంద స్ఫూర్తితో పని చేయాలని హితవు

విశాఖపట్నం, మే 01, ప్రభాతవార్త

జిల్లాలో రెవెన్యూ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. భూ సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం నిర్వహించిన విశాఖ, భీమిలి డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కోస్టల్ కారిడార్ ప్రాజెక్టుకు సంబంధించి సాంకేతిక ప్రక్రియలను వేగవంతం చేయాలని, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేయడానికి, కొత్త ప్రాజెక్టులు తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రీ అలైన్మెంటు ప్రక్రియ పూర్తయిన వెంటనే మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ అంశాన్ని, ఇతర పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో 8వ పేజీలో

సెన్సస్-2027 గృహ గణనకు

ప్రజల సహకారం అత్యవసరం

జిల్లా కలెక్టర్, ప్రధాన సెన్సస్ అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్

8లో

విశాఖ జిల్లాలో వర్షం

ఏపీలో రెండ్రోజుల పాటు వానలు

8లో

ఆర్టీసీ బస్సు ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి

మృతుడి భార్యకు తీవ్ర గాయాలు

విశాఖపట్నం, మే 1 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనంపై వెళుతున్న సెక్యూరిటీ గార్డుని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలైన సంఘటన జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. పరదేశిపాలెంజంక్షన్ వద్ద జరిగిన ఈ ప్రమాదంలో మృతుడి భార్యకూడా తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొమ్మాది జంక్షన్, శివశక్తినగర్కు చెందిన ఎస్.బలరామ్ (58)గాయత్రి ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా కొంతకాలంగా 8వ పేజీలో

పిడుగు పాటుకు యువకుడు మృతి.. 8లో

అసలు బంగారం చెప్పి నమ్మబలికారు..

14 లక్షలు కాజేసిన చేసిన ఘనులు.. పోలీసులకు చిక్కారు.. ఇరువురు అరెస్ట్

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)

బ్యాంకులో బంగారం ఉంది.. ఆ బంగారం విడిపించి మీకే అమ్మేస్తాను అని చెప్పి.. గుర్తుతెలియని వ్యాపారినీ బురిడీ కొట్టించి.. అసలు బంగారం అని నమ్మబలికి 14 లక్షలు తీసుకుని బురిడీ కొట్టిన ఇరువురు ఇరువురు ఘనులు నక్కపల్లి పోలీసులకు చిక్కిన సంఘటన..! నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామానికి చెందిన కారే నూకరాజు, ఉపమాక గ్రామానికి చెందిన గొరస గణేష్ మణికుమార్ అనే ఇరువురు కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం దార జగన్నాథపురం గ్రామానికి చెందిన మిరియాల అంజన్ కుమార్ వ్యక్తుల అవసరాలను గుర్తించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు వడ్డీకి అప్పులు ఇవ్వడం, బ్యాంకులో ఉన్న రుణాలు విడిపించేందుకు కొంత సహకారిగా ఉండడం చేస్తుంటాడు . అంజన్ కుమార్ వివరాలు సేకరించిన కారే నూకరాజు, గొరస గణేష్ కుమార్లు రెండు నెలల నుంచి ఫోన్ ద్వారా అంజన్ కుమార్ ను అప్పు కోసం 8వ పేజీలో

ఇసుక కొండ మీద ఘనంగా వైశాఖ పౌర్ణమి

విశాఖపట్నం, మే 1, (ప్రభాతవార్త)

పూర్ణ మార్కెట్ ఇసుక కొండపై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో వైశాఖ పౌర్ణమి వేడుక శుక్రవారం నాడు వైభవంగా జరిగింది. శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఫణిహారం నరసింహాచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు క్యూ కాంప్లెక్స్ ద్వారా తరలివచ్చి ధ్వజస్తంభానికి మొక్కి అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. మూడు బ్యాచ్‌లలో 270 ప్రతములు జరిగాయి. వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామి వారి ఫోటో, నూక ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. భక్తులకు ఉచిత పులిహోర ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్నం 1000 మందికి అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ఈఓ టి రాజ గోపాల్ రెడ్డి తెలిపారు.

జీవీఎంసీ నార్త్ జోన్‌లో యాదవిధిగా మాంసం విక్రయాలు

మాధవధార, (ప్రభాతవార్త)

విశాఖలో మే 1 శుక్రవారం గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు తెరవకూడదని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఈ.ఎన్.వి.నరేష్ కుమార్ ఆదేశించారు. అయితే ఆయన ఆదేశాలకు విరుద్ధంగా యధావిధిగా మాంసం విక్రయాలు జరిపారు.ముఖ్యంగా నార్త్ జోన్ పరిధిలో గల 49,50,51 వ వార్డులో ప్రతి మాంసం దుకాణం యధావిధిగా తెరిచి జంతు వధ చేసి విక్రయాలు జరుపుతున్నారు.అయితే అధికారుల ఆదేశాలకు భిన్నంగా జీవీఎంసీ 51వ వార్డులో నార్త్ జోనల్ కార్యాలయం దగ్గరలో గల అంబేద్కర్ కాలనీలో కూడా యధావిధిగా మాంసం విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఉన్నతాధికారుల ఆదేశాలకు తూట్లు పొడుస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.గతంలో కూడా నార్త్ జోన్ పరిధిలో సెలవు ప్రకటించిన రోజులలో యధావిధిగా విక్రయాలు జరిగాయని అధికారులు మమ్మల్ని మత్తులో ఉన్నారే గాని ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 50 మందికి పరీక్షలు

ఆనందపురం, మే 1, (ప్రభాతవార్త)

ఆనందపురం మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నియో విజన్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని భీమిలి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకుడు కాకర వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కంటి సమస్యలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్ని అవయవాలు కంటే కళ్ళే ప్రధానమని చెప్పారు. ఈ సందర్భంగా 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కంటి వైద్య నిపుణులు బి.బాలకృష్ణ వైద్య సేవలు అందించగా, క్యాంప్ మేనేజర్ పవన్ కుమార్, మాజీ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఎన్ని సెల్ ఉపాధ్యక్షుడు కొమ్ము అప్పలరాజు, మాజీ వార్డ్ మెంబర్ పసి పైడిరాజు సహాయ సహకారాలు అందించారు.

మాధవధార ఉడా కాలనీలో ఈదురు గాలులకు విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు

మాధవధార, మే 01,(ప్రభాతవార్త)

విశాఖలో శుక్రవారం కురిసిన వర్షాలకు సాయంత్రం నుంచి బలంగా ఈదురు గాలులు వేగంగా వీచాయి. తీవ్రమైన ఈదురు గాలులకు మాధవధార ఉడా కాలనీలో సాయంత్రం గంటల ప్రాంతంలో చెట్టు కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. విరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ మెయిన్ లైన్ తీగలపై బలంగా పడడంతో ఒక విద్యుత్ స్తంభం విరిగిపోయింది.మరొక విద్యుత్ స్తంభం వాలిపోయి, చెట్లు నేలకొరిగి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్డుపై చెట్లు, విద్యుత్ స్తంభం పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగి, కొన్ని చోట్ల వైర్లు తెగిపడగా స్థానికులు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులకు సమాచారం అందించారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని, యుద్ధ ప్రాతిపదికన వీటినంతవరకు మరమ్మతులు చేపడుతున్నారు.

అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత

ఆరిలోవ, మే 1, (ప్రభాతవార్త)

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు పరిధిలో తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వార్డు టీడీపీ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, వార్డు మాజీ కార్పొరేటర్ కెల్ల సునీత సత్య నారా యణ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి అర్హులైన వారి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. పెన్షన్ పొందిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం మా ఇంటి పెద్ద కొడుకులా మమ్మల్ని ఆదుకుంటున్నందుకు ఆయనకు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, తెలుగు యువత అధ్యక్షులు పడిసెల శ్రీను, కనకల శ్రీను, గంట దేవి, బోర శివకుమార్, బలస రమ, పిల బాలరాజు, ఒశెట్టి పైడిరాజు, నెల్లి అప్పారావు, కర్రి మణి, గణేష్ పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల్లో విజేతలుగా నిలిచిన పాపాహోమ్ బాలికలు బాలురు

విశాఖపట్నం మే 1 (ప్రభాతవార్త)

పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్టేట్ చిల్డ్రన్ పాపాహోమ్ శరణాలయంలో ఆశ్రయం పొందుతున్న ముగ్గురు బాలికలు సుజీ, రమ్య, లత, నలుగురు బాలురు మణిమిత్ర, చరణ్ రాజ్, ప్రదీప్ వర్మ పదవ తరగతి పరీక్షలకు హాజరై అందరూ ఉత్తమశాతం ఉత్తీర్ణతను సాధించి వారి ప్రతిభను కనబరిచారు. నలుగురు బాలురలో ఒక బాలుడు ఇ.మోహిత్ జీవీఎంసీ ఎంజీఎం హై స్కూల్ నుండి పదవ తరగతి పరీక్షకు హాజరై పాఠశాల తరపున ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. పదవ తరగతి పరీక్షలకు హాజరై అత్యధిక మార్కులతో విజయం సాధించిన బాలికలకు, బాలురకు పాపాహోమ్ అధ్యక్షులు డి.సూర్య ప్రకాశరావు, కార్యదర్శి వి ఎస్ ప్రకాశరావు, కోశాధికారి రమేష్ చంద్ జైన్ మరియు కార్యవర్గ సభ్యులు అభినందించారు. భవిష్యత్తులో ఇంతకన్నా బాగా చదువుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని వారికి తెలియజేసి ఆశీస్సులను అందజేశారు. వీరి ఉన్నతికి కృషి చేసిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.

నడిచే దారి మూసేశారని చాకుతో కంఠం కోసుకున్న వ్యక్తి

దేవస్థానం అధికారులు తీరుపై మండిపడుతున్న స్థానికులు

ఆరిలోవ, మే 1, (ప్రభాతవార్త)

సింహాచలం దేవస్థానం భూముల్లో పలుకుబడి ఉంటే చాలు పదిమంది నడిచే దారులు మూసివేసిన దేవస్థానం అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా స్థానిక తొమ్మిదో వార్డ్ సంజయ్ గాంధీ ప్రశాంత్ నగర్ కొండవాలు ప్రాంతంలో నాలుగు అడుగుల నడిచే దారిని మూసేసిన అధికారులు ఎవరూ పట్టించుకోలేదని వద్దాది రాజేష్ అనే వ్యక్తి మనస్తాపం చెంది చాకుతో కంఠం కోసుకోవడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారి ఉలిక్కిపడింది. దీనికి సంబంధించి బాధితుడు వద్దాది రాజేష్ (34)తెలిపిన వివరాల ప్రకారం.. తాము దశాబ్దాల కాలంగా సంజయ్ గాంధీ కాలనీ ప్రశాంత్ నగర్‌లో నివసిస్తున్నామని, తన గృహానికి సమీపంలో సుమారు నాలుగు అడుగుల రహదారి ఉందని, ఆ రహదారిని ఆక్రమించి లక్ష్మణరావు అనే వ్యక్తి భారీ రక్షణ గోడ నిర్మిస్తుండగా రహదారిని ఎందుకు ఆక్రమిస్తున్నారని ప్రశ్నించినందుకు పలుమార్లు దాడి చేసి తనపై దాడికి ప్రయత్నించాలని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు పోర్షన్ల రేకులు షెడ్ సుమారు 200 గజాల్లో నిర్మించారని, అది సరిపోక అందరికీ ఉపయోగపడే రహదారిని ఆక్రమించి రక్షణ గోడ నిర్మిస్తుండటంతో పాటు గురువారం ఉదయం ఆక్రమించిన రహదారిపై వేస్ట్ మెటీరియల్, చెత్త పడేసి ఉండటంతో నేను ప్రశ్నించగా మరో గొడవకు పాల్పడ్డారని దీనితో మనస్తాపం చెంది చాకుతో గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. తీవ్ర రక్తస్రావం జరగడంతో సమీపంలోని విమ్స్ ఆసుపత్రికి వెళ్లగా చికిత్స అందించి ఎం ఎల్ సి చేసి వారు స్థానిక ఆరిలోవ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, అధికారులు తనకు న్యాయం చేయాలని, నడిచే దారిలో నిర్మాణం చేపట్టిన గోడను తొలగించాలని కోరుతున్నట్టు రాజేష్ తెలిపారు. కాగా ప్రస్తుతం ఈ పంచాయితీ ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు చేరింది.

ఘనంగా పారిశ్రామిక ప్రాంతంలో మే డే వేడుకలు

గాజువాక,మే 1 ,(ప్రభాతవార్త)

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమ నియోజక వర్గంలోని పారిశ్రామిక ప్రాంతాల్లో శుక్రవారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సింధియా జంక్షన్, న్యూ కాలనీ జంక్షన్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కార్మిక నేతలు ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు సత్యాంజనేయ, రాంబాబు తదితరులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. చికాగో అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, ప్రస్తుత తరుణంలో కార్మిక చట్టాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. పారిశ్రామిక ప్రాంతాల్లోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేడే నినాదాలతో హోరెత్తించారు.

మద్యానికి బానిసైన వ్యక్తి మృతి

గాజువాక,మే 1 ,(ప్రభాతవార్త)

కుటుంబ కలహాలు, అతిగా మద్యం సేవించడం ఓ వ్యక్తి ప్రాణం తీసింది. మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధి ప్రకాశ్ నగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలానికి చెందిన మాలి దుర్యోధన (46) నావల్ డాక్‌యార్డ్‌లో రిగ్గర్‌గా పనిచేస్తూ ఇక్కడే నివసిస్తున్నాడు. గత నెల 29న భార్యతో గొడవ జరగడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఇంట్లో ఒంటరిగా ఉంటున్న దుర్యోధన తీవ్రంగా మద్యపానం చేసి, ఆహారం తీసుకోకపోవడంతో డీహైడ్రేషన్‌కు గురై మృతి చెందాడు. మృతుడి కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మే డే అమరవీరుల పోరాట స్ఫూర్తితో..

7వ పేజీ తరువాయి ..

ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా, ప్రైవేట్ మిట్టల్ కంపెనీకి గనులు కేటాయించమని కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముందుగా మున్సిపల్ కార్మికులు ప్రదర్శించిన తీన్మార్, లఘు నాటిక, పాటలు అందరిని ఆకర్షించాయి. ప్రదర్శనలో ముఠా కార్మికులు, మున్సిపల్, క్లాప్, ఆటో డ్రైవర్లు, ఆశ, ఆర్ పి, తోపుడు బళ్ళు కార్మికులు పాల్గొన్నారు. ఇంకా సభలో జగదాంబ జోన్ కార్యదర్శి చంద్రశేఖర్, కంచరపాలెం జోన్ కార్యదర్శి ఓ అప్పారావు, గ్రేటర్ విశాఖ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు టి నూకరాజు, జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షకార్యదర్శులు పైడిరాజు, ఎం సుబ్బారావులు, ఆర్పీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు ప్రసంగించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి

7వ పేజీ తరువాయి ..

పనిచేస్తున్నారు. శుక్రవారంఆయన తన భార్య తులసమ్మ (45)తో కలిసి ద్విచక్ర వాహనంపై మధురవాడ నుంచి ఆనందపురం వైపు వెళ్తున్నారు. పరదేశిపాలెం జంక్షన్ వద్ద వెనుక నుంచి వేగంగావచ్చిన శ్రీకాకుళం నాన్ స్టాప్ బస్సు వీరిని వేగంగా ఢీకొట్టింది. ప్రమాదంలో బస్సువెనక చక్రం కింద బలరామ్ పడిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. భార్య తులసమ్మకు తీవ్ర గాయాలవ్వగా, సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక గాయత్రి ఆస్పత్రికి తరలించారు. కళ్ళ ముందే భర్త చనిపోవడంతో భార్య తులసమ్మ కన్నీరు మున్నీరుగా విలపించడం స్థానికులను కలిచి వేసింది. బలరామ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. తరచూ ఇక్కడ జరుగుతున్న ప్రమాదాలపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులుకేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

7వ పేజీ తరువాయి ..

ప్రభుత్వానిదేనన్నారు. గతంలో కేంద్రం ఇచ్చిన రూ.11,400 కోట్లు, రాష్ట్రం అందించిన రూ.2,400 కోట్లకు అదనంగా.. తాజాగా ముఖ్యమంత్రి చొరవతో మరో రూ.8,000 కోట్ల సహాయం అందేలా కృషి చేశామన్నారు. కార్మికుల వైద్యం కోసం షీలానగర్‌లో రూ.500 కోట్లతో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మిస్తున్నామని, నిర్వాసితుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు కరణం రెడ్డి నరసింహారావు, ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీను, పల్లా శ్రీనివాస్, నమ్మి సింహాద్రి, కోన సోమినాయుడు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ..

(నక్కపల్లి /సర్వసిద్ధి, (ప్రభాతవార్త)

పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత విస్తృతంగా పర్యటించారు. కోటఉరట్ల మండలం రామచంద్రపురం గ్రామానికి చేరుకున్న మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగునా హారతులతో ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత గ్రామంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రామచంద్రపురం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత కోటఉరట్ల మండలం సుంకపూర్ గ్రామంలో గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రామికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు, కర్షకుల దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అని పేర్కొన్నారు. తనను రెండోసారి పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఎంపిక చేసినందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని, గత ప్రభుత్వంలో అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. రామచంద్రపురం గ్రామంలో రూ.1.16 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు.2014-19 కాలంలో ప్రారంభమైన పండూర్ బ్రిడ్జి పనులను ప్రస్తుత ప్రభుత్వంలో పూర్తి చేసినట్టు చెప్పారు. దేశంలోనే అత్యధిక పింఛన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.40 కోట్లు, ఆర్ ఎ బీ ద్వారా మరో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు వెల్లడించారు. కోటఉరట్ల మండలంలో కూడా పరిశ్రమలను తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు తాతబాబు నాయుడు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ గజ్జల బుజ్జి,టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెట్ల లింగం నాయుడు ,జానకి శ్రీను, గొట్టువాడ బాబ్జి ,పిఏసిఎస్ అధ్యక్షులు జనార్దన్ ,ప్రకాష్ లతోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

రెవెన్యూ వ్యవహారాల్లో వేగం..

7వ పేజీ తరువాయి ..

ప్రభుత్వ భూముల సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా చిన్నచిన్న భూభాగాల ఆక్రమణలను అరికట్టే బాటిని రక్షించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ అభివృద్ధిలో రెవెన్యూ విభాగం కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. అసైన్మెంట్ భూముల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని, భూవివాదాలను త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపట్టాలని సూచించారు. భూ రికార్డులను సమగ్రంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రైల్వే ప్రాజెక్టుల కోసం భూసేకరణ పనులను వేగవంతం చేసి, పరిహారం చెల్లింపులకు సంబంధించిన సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. అక్రమ ఆక్రమణల నియంత్రణ, రెగ్యులరైజేషన్ అంశాలను నిబంధనల ప్రకారం చేపట్టాలని చెప్పారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఎవరైనా సరే తన సంప్రదించవచ్చని, ఎలాంటి అపాయింట్మెంట్లు అవసరం లేదని, క్షేత్రస్థాయిలో ఏ ఇబ్బంది తన దృష్టికి తీసుకురావాలని సమావేశంలో భాగంగా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిల్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు శేషశైలజ, సంగీత్ మాథుర్, పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, డీటీలు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సెన్సస్-2027 గృహ గణనకు..

విశాఖపట్నం, మే 01, (ప్రభాతవార్త)

ప్రభుత్వం నిర్వహిస్తున్న సెన్సస్-2027లో భాగంగా ఫేజ్-1 గృహ గణన కార్యక్రమం శుక్రవారం నుంచి ప్రారంభమైందని జిల్లా కలెక్టర్, ప్రధాన సెన్సస్ అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావాలంటే ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి గృహాన్ని గణకులు సందర్శించి, ప్రభుత్వం ఆమోదించిన 33 ప్రశ్నల ద్వారా గృహాల పరిస్థితులు, సౌకర్యాలపై సమాచారాన్ని సేకరిస్తారన్నారు. తాగునీరు, మురుగు పారుదల, మరుగుదొడ్లు, గృహ నిర్మాణం, కుటుంబ సభ్యుల వివరాలు వంటి ముఖ్యమైన అంశాలు నమోదు చేస్తారని వివరించారు. సేకరించిన సమాచారం ఆధారంగా రాబోయే పదేళ్ల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడతాయని, అందువల్ల ప్రతి కుటుంబం సరైన, పూర్తి సమాచారాన్ని అందించడం ద్వారా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఇది కేవలం సెన్సస్ అవసరాల కోసమే వినియోగించబడుతుందని పేర్కొన్నారు. అలాగే, ఈ సమాచారం వల్ల ప్రస్తుతం పొందుతున్న ప్రభుత్వ పథకాలపై ఎటువంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. గృహ గణనకు సంబంధించి ఎలాంటి సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే నేషనల్ టోల్ ఫ్రీ నంబర్ 1855కు లేదా కలెక్టర్ కార్యాలయ టోల్ ఫ్రీ నంబర్లు 0891-2590100, 0891-2590102లను సంప్రదించవచ్చని తెలిపారు. కాబట్టి జిల్లాలోని ప్రజలందరూ గణకులు, సూపర్వైజర్లకు పూర్తి సహకారం అందించి, నిజమైన వివరాలు అందించడం ద్వారా జిల్లా, రాష్ట్ర, దేశ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ కోరారు.

అసలు బంగారం చెప్పి నమ్మబలికారు..

7వ పేజీ తరువాయి ..

మాట్లాడుతూ వచ్చారు. వారి వద్ద కొంత బంగారం ఉందని, ఆ బంగారం అమ్ముతామని, చాలా అవసరమని ,ఈ ఇరువురు వ్యక్తులు తనతో పరిచయం లేకపోయినా తనను వేడిస్తూ వచ్చేవారు. చివరికి అప్పు ఇవ్వడానికి ముందుకు వచ్చిన అంజన్ కుమార్ ఈనెల 28వ తేదీన నక్కపల్లి ఐటిబి బ్యాంక్ వద్దకు వచ్చారు. నక్కపల్లి ఐటిబి బ్యాంకులో 14 లక్షలు చెల్లిస్తే ఆ బంగారం విడిపించడం అవుతుందని, విడిపించిన బంగారం మీకు ఇస్తానని మాయ మాటలు నమ్మిన అంజన్ కుమార్ 14 లక్షలు అందజేశారు. 14 లక్షలు తీసుకున్న గొరస గణేష్ మణికుమార్ కారే నూకరాజు లు పూత పూసిన బంగారం 180 గ్రాములు ఇచ్చి అక్కడ నుంచి 14 లక్షలు తీసుకొని వెళ్లిపోయారు. ఇచ్చిన బంగారం వస్తువులను పరిశీలించిన అంజన్ కుమార్ పూత పూసిన బంగారం గుర్తించి బలోపేతిమాయి వారి ఇరువురికి సంప్రదించడానికి ప్రయత్నించగా ఫోను స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో అశ్చర్య గురయ్యాడు.ఇరువురు చేసిన మోసాన్ని గుర్తించిన బాధితుడు మిరియాల అంజన్ కుమార్ నక్కపల్లి సీఐ జూరెడ్డి మురళి కి ఈ నెల 29వ తేదీన ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీఐ మురళి విషయం తెలిసిన వెంటనే నిందితులను పట్టుకోవడానికి సీఐ రంగ ప్రవేశం చేశారు. నిందితులు వివరాలు సేకరించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ముఠాలోని నక్కపల్లి జాతీయ రహదారి ఆనుకొని ఉన్న ఉపమాక ముఖ ద్వారం ప్రాంతంలో గురువారం సాయంత్రం సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో హుటాహుటిన సీఐ మురళి ఆధ్వర్యంలో ఎస్ఐ సన్నిబాబు, సాహిబ్ అంజుమ్ లు తన సిబ్బందితో చేరుకొని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు చేసిన సీఐ మురళి పట్టుబడిన ఇరువురు నిందితుల అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 14 లక్షలు రికవరీ చేసి రిమాండ్ కు తరలించారు. రెండు రోజుల్లోనే నిందితులను పట్టుకోవడం పట్టుకున్న వారి నుంచి రికవరీ చేయడం పట్ల సీఐ మురళీతోపాటు ఎస్సై లుసన్ని బాబు, సాహిబా అంజుమ్ లతోపాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ డీఎస్పీ లు అభినందించారు. బాధితులు కుటుంబం సంతోషం వ్యక్తం చేశారు.

విశాఖ జిల్లాలో వర్షం

విశాఖపట్నం, (ప్రభాతవార్త)

విశాఖ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం ఒక్కసారిగా వర్షం కురిసింది. కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న నగర ప్రజలు వర్షం కారణంగా వాతావరణం చల్లబడటంతో ఉపశమనం పొందారు. శని, ఆదివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని. అటు రాయలసీమలో కూడా రాబోయే రెండు రోజులు పాటు వానలు పడతాయని తెలిపింది. తెలంగాణలో రాగల మూడ్రోజుల పాటు వానలు పడతాయని వాతావరణశాఖ తెలిపింది. 13 నాటికి అండమాన్‌కు రుతుపవనాలు.. నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది గడువు కంటే ముందుగానే దేశంలో ప్రవేశిస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 13 నాటికి అండ మాన్, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతం, ఆగ్నేయ అరేబియా సముద్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ పేర్కొంది.

మాజీ ఎమ్మెల్యే గణేష్‌ను కొట్టారనేది..

7వ పేజీ తరువాయి ..

కేసు పెట్టాలని డిమాండ్ చేయడంతో, మాజీ ఎమ్మెల్యేకి కూడా దెబ్బలు తగిలాయని జరుగుతున్న ప్రచారానికి బలం చేకూరుతున్నది. నర్సీపట్నం టౌన్ పోలీసులు తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన రెండు ఫిర్యాదుల పైనా కేసులు నమోదు చేశారు. ఇరు వర్గాలపై కేసులు పెట్టామని, దర్యాప్తు చేస్తున్నామని, టౌన్ సిఐ గఫూర్ తెలియజేశారు. నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఆయన తనయుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తలపెట్టిన సృష్టి క్షేత్రం రాజకీయ రగడకు కేంద్రంగా మారింది. వాస్తవంగా ఈ ప్రాజెక్టు పూర్తయితే నర్సీపట్నం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే ఉత్తరవాహిని నదీ తీర ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారింది. దీనికి సృష్టి క్షేత్రం ఒక మణిహారంగా మారబోతున్నది. ఒక విధంగా సృష్టి క్షేత్రం కాన్సెప్ట్ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆలోచన నుంచి వచ్చిందే. ఇది ఎప్పటినుంచో స్పీకర్ అయ్యన్నపాత్రుడికి కలగా మారిపోయింది. ఈ దఫా ఎలాగైనా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి నర్సీపట్నం కి ఒక మణిహారంగా తీర్చిదిద్దాలని, తండ్రి కలను నెరవేర్చాలని విజయ్ సంకల్పించారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కోర్టు ద్వారా స్టే తీసుకువచ్చి పనులను అడ్డుకున్నారు. పెద్ద చెరువు గర్భంలో పార్వతి పరమేశ్వరుల విగ్రహాన్ని పెట్టకూడదని పనులు అడ్డుకున్నారు. వాస్తవంగా పెద్ద చెరువు సుందరీకరణ పనులు ప్రభుత్వాలు మారడంతో, పనులలో జాప్యం జరుగుతూ వస్తున్నది. ఈ జాప్యాన్ని నివారించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, తనయుడు విజయ్ పనులలో వేగం పెంచారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పట్టణంలో అయ్యన్నపాత్రుడు కుటుంబానికి రాజకీయంగా మరింతగా బలపడతారు. ఎందుకంటే సృష్టి క్షేత్రం పర్యాటక కేంద్రంగా మారుతుంది. నిత్యం వేలాది మంది ఇక్కడకు సందర్శించడానికి వస్తారు. దీనివల్ల పట్టణంలో వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. సృష్టి క్షేత్రాన్ని చూసిన ప్రతి ఒక్కరు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో పాటు, సృష్టి క్షేత్రం ప్రాజెక్టు కర్త, కర్మ,క్రియగా వ్యవహరిస్తున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ని అభినందించకుండా ఉండలేరు. ఇదంతా రాజకీయంగా తనకు ఇబ్బందిగా మారుతుందని భావించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ సృష్టి క్షేత్రాన్ని ఎలాగైనా అడ్డుకోవాలని ఆలోచనతో తనదైన శైలిలో ప్రయత్నిస్తున్నారు. అనుకోని విధంగా సృష్టి క్షేత్రం వద్దకు రాత్రి సమయంలో వచ్చిన మాజీ ఎమ్మెల్యే గణేష్ పై తెలుగుదేశం క్యాడర్ తిరగబడ్డారు. పట్టణానికి ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం ఏమిటని మాజీ ఎమ్మెల్యే గణేష్ నిలదీశారు. ఈ సమయంలో మాట మాట పెరిగి తోపులాట జరిగింది. రాత్రి సమయంలో జరిగిన ఈ తోపులాటలో మాజీ ఎమ్మెల్యే గణేష్ పైన ఆయన పిఏ బాబు పైన తెలుగుదేశం క్యాడర్ చేయిచేసుకుందని, కొట్టిందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. తనను కొట్టారనే విషయం ప్రచారం జరిగితే రాజకీయంగా నష్టం కలుగుతుందని ఉద్దేశంతో, మాజీ ఎమ్మెల్యే తనని కొట్టిన విషయాన్ని దాచిపెడుతున్నారని, కేవలం తన కారును ధ్వంసం చేసిన విషయాన్ని మాత్రమే ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం కార్యకర్తలు అంటున్నారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం అంత కలిసి, నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడంతో మాజీ ఎమ్మెల్యే గణేష్ ను కొట్టారనే అంశం ఈ వ్యవహారంలో కీలకంగా మారింది.

నాతవరం మండలంలో ఘనంగా పించన్ల పంపిణీ

7వ పేజీ తరువాయి ..

సాధించిన అరుదైన జాతీయ స్థాయి ఘనతను స్పీకర్ ప్రత్యేకంగా ప్రస్తావించి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 14 వేల పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం కేవలం ఐదు పంచాయతీలను మాత్రమే జాతీయ అవార్డులకు ఎంపిక చేయగా, అందులో ఉత్తమ గ్రామ పాలన (గుడ్ గవర్నెన్స్) విభాగంలో శృంగవరం పంచాయతీ ప్రథమ స్థానంలో నిలిచి దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. గ్రామంలో చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమం, ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి డబ్బాల్లో వేసే విధానం, పారదర్శకంగా పన్నుల వసూలు వంటి ఉత్తమ పాలనా విధానాలు ఈ అవార్డు రాకకు ఎంతగానో దోహదపడ్డాయని ఆయన కొనియాడారు. ఈ అద్భుత ప్రగతికి కృషి చేసిన కార్యదర్శులు మీనాక్షి, కవితలతో పాటు ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. మే డే (కార్మిక దినోత్సవం) వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిరంతరం శ్రమిస్తున్న శానిటరీ (పారిశుధ్య) కార్మికులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభా వేదికపైకి పిలిచి ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించి గౌరవించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో, రోగాల బారిన పడకుండా ప్రజలను కాపాడడంలో వారి పాత్ర అమూల్యమైనదని ఈ సందర్భంగా ఆయన శ్లాఘించారు. అంతేకాకుండా, నాతవరం మండలంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థిని గండికోట దివ్యశ్రీని సభాముఖంగా అభినందించి, భవిష్యత్తులో ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కర్ర సత్యనారాయణ, నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర, గ్రామ నాయకులు మండల నాయకులు అధిక సంఖ్యలో మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు యువకుడు మృతి..

పద్మనాభం , మే 1 (ప్రభాతవార్త)

వాతావరణంలో మార్పులు కారణంగా అర్ధాంతరం గా కురిసిన వర్షంతో ఉరుములు కూడిన మెరుపులు పిడుగులు కూడా పడడంతో పద్మనాభం మండలం మద్ది గ్రామంలో శుక్రవారం ఇటుక బట్టీల సమీపంలో పిడుగు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వివరా ల్లోకి వెళ్తే,రాజు భాయ్ (35) అనే యువకుడు పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు అదే ఘటనలో సురేంద్ర (18), వివేక్ (35)లకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పద్మనాభం 108 అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ప్రాథమిక చికిత్స అందించారు తదుపరి చికిత్స నిమిత్తం వారిని విజయనగరం మహారాజా గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై సమాచారం సేకరిస్తూ దర్యాప్తు ప్రారంభించారు. వాతావరణ మార్పులు నేపథ్యంలో ఇటువంటి ఘటనలు జరగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

★ I, PYDISETTI MOHAN BABU S/O PYDISETTI VENKATA RAO, previously called PYDISETTI MOHANABABU, R/O 12-3-69/A, GANDHI NAGAR, PALASA, KASIBUGGA, SRIKAKULAM, now changed my name from PYDISETTI MOHANABABU to PYDISETTI MOHAN BABU. Henceforth I will be called as PYDISETTI MOHAN BABU for all purposes.

(Ro.No.4174)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినంతగా క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పది పరీక్షల్లో గిరిజన బాలుడు అత్యుత్తమ ప్రతిభ

581 సాధించిన విద్యార్థి బొర్రా దీవిత్

అరకు లోయ, మే 1, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో గిరిజన బాలుడు బొర్రా దీవిత్ సత్తా చాటాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం నక్కల పుట్టు గ్రామానికి చెందిన బొర్రా కోటేశ్వరరావు అరకు లోయ అటవీ శాఖ రేంజ్ అధికారిగా పనిచేస్తున్నాడు. రేంజర్ కోటేశ్వరరావు కుమారుడు బొర్రా దీవిత్ గుడివాడలోని విశ్వభారతి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించాడు. 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివి 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించాడు. ఓ గిరిజన విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనపరచడంపై పలువురు గిరిజన మేధావులు విద్యావంతులు అభినందిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని దీవిత్ కు ఆశీర్వదిస్తున్నారు. దీవిత్ మంచి ప్రతిభ కనపరచడంపై తండ్రి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో మొదటి రోజు 90.4 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

జిల్లా కలెక్టర్ నిశాంతి

పాడేరు,మే1,ప్రభాతవార్త:

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శతశాతం పంపిణీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్. టి.నిశాంతి ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆమె పాడేరు మండలం లగుసుపల్లి పంచాయతీ ఉగ్గం గొయ్యి గ్రామంలో మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లను అంద జేశారు. జిల్లాలో మొత్తం 73, 700 మంది లబ్ధిదారులకు 90.61 కోట్ల రూపాయలను పంపిణీ చేయాల్సి ఉండగా, మొదటిరోజు 90.4 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. సిగ్నల్ సమస్యలను అధిగమించుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక టవర్స్ ఏర్పాట్లు చేశామని, పింఛన్ల పంపిణీలో అల్లూరి జిల్లా మొదటి స్థానంలో నిలవాలని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసి పంపిణీని వేగవంతం చేయాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు, ఏపీసీ చైర్మన్ రమణ, మాజీ సర్పంచ్, పిడి డిఆర్ఏ మురళి, ఇతర ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే దినోత్సవం

హుకుంపేట మే 10,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఘనంగా మేడే దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు సన్యాసమ్మ పాలెం, మెరక చింత కూడా ఈ కార్యక్రమాన్ని నాయకులు ద్వారా నిర్వహించారు. సభాధ్యక్షులు సిఐటియు మండల కార్యదర్శి టి.అప్పలకొండ పడాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.కిల్లో సురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బజార్ వరకు ర్యాలీ నిర్వహించి కార్మికులు చట్టాల అమలు చేయాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన జీవోలు వెంటనే రద్దు చేయాలంటూ నినాదాలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశ ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు. 12 గంటలు పని దినాలు రద్దు చేసి ఎనిమిది గంటలు పని దినాలు అమలు చేయాలి రైతులకు పనిభారం తగ్గించాలని ఆయన అన్నారు. సమాన పనికి సంబందించిన నివాళి కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 03 అమలు చేయాలని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి యువతీ యువకులకు మార్గం చూపించాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగులు ఇంటి వద్దకే పరిమితులు అయ్యారని ఉచిత పథకాలు ద్వారా ప్రభుత్వాలు ప్రజలను సోమరితనం చేస్తుందని ఆయన అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ హైమావతి, సిపిఎం మండల కార్యదర్శి వి.లక్ష్మణరావు, గిరిజన సంఘం మండల కార్యదర్శి టి.కృష్ణారావు, సిఐటి మండల కార్యదర్శి టి.అప్పలకొండ పడాల్, ఆశ అంగన్వాడి, ఎలక్ట్రికల్, తాపీ మేస్త్రి, వివిధ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలు

గూడెం కొత్తవీధి, మే 1, ప్రభాతవార్త

జి.కె.వీధిలోని పెట్రోల్ బంక్ ప్రాంగణంలో ఈరోజు ఏ.ఐ.టి.యు.సి అనుబంధ జి.కె.వీధి పెట్రోల్ బంక్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. కార్మిక హక్కుల పరిరక్షణ మరియు ఐక్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో యూనియన్ అధ్యక్షులు లేక్ రామచంద్రుడు ఏ.ఐ.టి.యు.సి యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఏ.ఐ.టి.యు.సి ఎల్లప్పుడూ ముందుంటుందని, పెట్రోల్ బంక్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.కార్యదర్శి సాగిన రాజబాబు మాట్లాడుతూ, కార్మికులందరూ ఐకమత్యంతో ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరి ప్రసాద్‌తో పాటు యూనిట్ సభ్యులు రత్నాలమ్మ, అనూష దేవి, వెంకటరమణమ్మ మరియు ఇతర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కష్టాలకు.. ఫలితం అందించిన పిల్లలు

ఒకరు తాపీ మేస్త్రీ ..మరొకరు చిన్న టీ బడ్డీ వ్యాపారి -ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన దుమ్మంతి సత్యనారాయణ

గూడెం కొత్తవీధి,మే 1ప్రభాతవార్త

సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు అసాధారణ ప్రతిభతో మెరిసి ఆదర్శంగా నిలిచారు. జీకే వీధి మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు పదో తరగతి మరియు జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. మండలంలోని పూజారిపాకల గ్రామానికి చెందిన పూజారి ధార స్మైలి పదో తరగతి పరీక్షల్లో 600కి 570 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.ఆమె తండ్రి బాలుదొర తాపీ మేస్త్రీగా, తల్లి రత్నకుమారి కూలీగా జీవనం సాగిస్తున్నారు. కష్టజీవుల కుటుంబం నుంచి వచ్చిన స్మైలి కష్టపడి చదివి ఈ విజయాన్ని సాధించడం విశేషం.జీ.కే వీధి గ్రామానికి చెందిన ఆవగెడ్డ కృష్ణ ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 1205వ ర్యాంక్ సాధించాడు. అతని తండ్రి బుజ్జి చిన్న టీ హోటల్ నిర్వహిస్తుండగా, తల్లి రత్నం కుటుంబానికి అండగా నిలుస్తోంది. సాధారణ పరిస్థితుల్లో చదువుకొని ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయం.ఈ ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు శ్రామికులే కావడం గమనార్హం. తమ కష్టానికి తగిన ఫలితాన్ని పిల్లల రూపంలో సాధించారని గూడెం కొత్త వీధి డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా మే డే వేడుకలలో భాగంగా జీకే వీధి రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ విద్యార్థులను సన్మానించారు. యువతకు,తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను వివరించారు. భద్రాచల కిషోర్,సాసం నానీ,కిరణ్, మోయిరీ రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

-ఘనంగా గాజువాకలో మేడే వేడుకలు

గాజువాక, మే 1, ప్రభాతవార్త

కార్మిక హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వైఎస్సార్‌టీయూసీ గాజువాక నియోజకవర్గ అధ్యక్షుడు పిట్టా రెడ్డి కోరారు. మేడే సందర్భంగా పెదగంట్యాడ జంక్షన్‌లో ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో కార్మిక చట్టాలను అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆర్-కార్డు ఉన్న నిర్వాసితులకు ఉద్యోగాలివ్వాలని, లేనిపక్షంలో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు పీవీ సురేష్, మర్దపూడి పరదేశీ, చిన్నతల్లి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,మే 1,ప్రభాతవార్త

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు 79 వినతులు, రెవెన్యూ క్లినిక్ 14 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ,డిఆర్వో (ఎఫ్ఏసి) ఎమ్‌వి ఎస్ లోకేశ్వరరావు, కెఆర్ ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలకంఠరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను ఎంత గడువులోగా పరిష్కరిస్తారో ఫిర్యాదుదారునికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీదారులకు తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రీవెన్స్ లో ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి కె. వెంకట రావు,ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, ఎస్ఎస్ఏపిసి సోమ నాయుడు, గురుకులం ఓఎస్డి మూర్తి, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ముఖ ఆధారిత హాజరు సమస్యపై కుసుమగడ గ్రామస్తులు విజ్ఞప్తి

అరకులోయ, మే 1, ప్రభాతవార్త

2026-27 సంవత్సరానికి సంబంధించిన ఎం.జి. ఎన్.ఆర్.ఇ.జి.ఏ ఉపాధి హామీ పథకం పనుల్లో ముఖ ఆధారిత హాజరుపై ఎదుర్కొంటున్న సమస్యను తక్షణమే పరిష్కరించాలని మండలంలోని కుసుమగుడ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. శుక్రవారం విలేకరులతో కుసుమగుడ గ్రామస్తులు మాట్లాడుతూ ప్రత్యేకంగా ముఖ ఆధారిత హాజరు వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం వలన ప్రతి రోజు పనికి హాజరైనప్పటికీ, హాజరు నమోదు కావడం లేదని వాపోయారు. సాంకేతిక సమస్య కారణంగా మా కూలి డబ్బులు ఆలస్యంగా రావడం, కొన్ని సందర్భాల్లో పూర్తిగా రాకపోవడం జరుగుతోందని చెప్పారు. దీని వలన పేద ప్రజలమైన మా జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను పరిగణలోకి తీసుకుని, పేస్ యాప్‌కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, లేని యెడల సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కుసుమగడ గ్రామస్థులు కోరుతున్నారు.

పాడేరులో భారీ వర్షం

పాడేరు,మే1,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి వడగళ్ళతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎండలు తీవ్రంగా ఉండటంతో వేడెక్కి ఉన్న వాతావరణం ఒక్కసారి గా చల్లబడింది. భారీ వర్షంతో రహదారులు, డ్రైనేజీలు వర్షపు నీటితో పొంగిప్రవహిస్తున్నాయి. రాత్రి పూట భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడ్యంతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.

రహదారి భద్రత పాటించని వారిపై, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

పాడేరు,మే1, ప్రభాతవార్త

జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణే ధ్యేయంగా రవాణా, పోలీసు శాఖలు సంయుక్తంగా నూతన భద్రతా మార్గదర్శకాలను విడుదల చేశాయి. ప్రతి వాహనదారుడు రహదారి నిబంధనలను విధిగా పాటించేల అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం కలిసి సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ సూపరిండెంటెంట్ అమిత్ బర్దర్, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వాహన చోదకుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలని, తప్పనిసరిగా వాహన దారుడు సరైన శిక్షణ పొందిన తర్వాతే లైసెన్సులను జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహనం నడిపే వ్యక్తి వద్ద ఆ వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, అతివేగం అండ్ ఓవర్ లోడింగ్, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా జీపులు, ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడంపై నిషేధం విధించడమైనదని, అలా నడిపిన వాహన యజమానులను కేసులు బుక్ చేసి చర్య తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహిస్తామని,మద్యం సేవించి వాహనం నడిపితే కఠినమైన జరిమానాలు మరియు జైలు శిక్ష తప్పవని తెలిపారు. హైవేలపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే 'బ్లాక్ స్పాట్స్'ను గుర్తించి, అక్కడ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మలుపుల వద్ద వాహనదారులను అలర్ట్ చేసేలా స్పష్టమైన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. "రహదారి భద్రత - అందరి బాధ్యత" అనే నినాదంతో ప్రజలు సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. హైవే రోడ్లో పశువులను లేకుండా చూడాలని, పశువులు ప్రమాదాలకు గురవుతున్నాయని వాటిపై నిఘా ఉంచాలని సంబంధిత అధికారులను తెలిపారు. యాక్సిడెంట్ చేసి తప్పించుకొని వెళ్లిన వ్యక్తులపై, నంబర్ బోర్డు లేకుండా వాహనాన్ని నడిపిన వారిపై, క్రిమినల్ కేసులు పెట్టి లైసెన్సులను క్యాన్సల్ చేయాలన్నారు. ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారి కెవి ప్రకాష్, ఆర్టీసీ డిఎం పి శ్రీనివాసరావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి ప్రతాప్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డి యర్రయ్య, ఎన్‌హెచ్ 516ఈ సైట్ ఇంజనీర్ సందీప్ సింగ్, ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాసరావు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

గుంతకల్ వరకు తిరుమల ఎక్స్‌ప్రెస్ పొడిగింపు

గుంతకల్ నుంచి ఈ నెల 12 నుంచి..-విశాఖపట్నం నుంచి ఈ నెల 13 నుంచి అమలు

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

రైల్వే శాఖ ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం విశాఖపట్నం--కడప మధ్య నడుస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ 18521/18522 రైలును ఇకపై గుంతకల్ వరకు విస్తరించనున్నారు. ఈ సేవలు ప్రతిరోజూ అమల్లోకి రానున్నాయి. రైల్వే బోర్డు నిర్ణయం ప్రకారం, 18522 గుంతకల్--విశాఖపట్నం తిరుమల ఎక్స్‌ప్రెస్ మే 12 నుంచి గుంటకల్ నుంచి మధ్యాహ్నం 1:30 గంటలకు బయలుదేరుతుంది. ఈ రైలు గూటి, తాడిపత్రి, కొండాపురం, యెర్రగుంట్ల, కడప స్టేషన్లలో ఆగుతూ తదుపరి రోజు ఉదయం 11:30 గంటలకు విశాఖపట్నం చేరుతుంది. అదే విధంగా, 18521 విశాఖపట్నం-గుంతకల్ తిరుమల ఎక్స్‌ప్రెస్ మే 13 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి, దువ్వాడ, కడప, యెర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గూటి స్టేషన్లలో ఆగుతూ తదుపరి రోజు ఉదయం 11:30 గంటలకు గుంతకల్ చేరుతుంది. ఈ విస్తరణతో రాయలసీమ ప్రాంతానికి విశాఖపట్నంతో నేరుగా రైలు సౌకర్యం లభించనుంది. ముఖ్యంగా గుంతకల్, గూటి, తాడిపత్రి ప్రాంతాల ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తమ ప్రయాణాలను అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

సంక్షేమం...అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

-గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,మే 01,ప్రభాతవార్త

సంక్షేమం, అభివృద్ధియే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం 72వ వార్డు మెహర్ నగర్‌లో వికలాంగుల నూతన పింఛన్ల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతి నెల 1వ తేదీనే ఎన్టీఆర్ ఆసరా పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, జోనల్ కమిషనర్ శేషాద్రి, బీజేపీ నేత కరణం రెడ్డి నరసింహారావు, కార్పొరేటర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వేసవి వినోదానికి వేదిక.. 'సూర్య పవన్' ఎగ్జిబిషన్

-ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మే1,ప్రభాతవార్త

పిల్లలు, పెద్దలకు వేసవి వినోదాన్ని పంచేందుకు ఎగ్జిబిషన్లు ఎంతో దోహద పడతాయని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీనగర్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన 'సూర్య పవన్ ట్రేడ్ ఫెయిర్'ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. సెలవుల్లో పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా ఇలాంటి ప్రదర్శనలకు రావడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'చంద్రముఖి' హర్రర్ థీమ్ పిల్లలను ఆకట్టుకుంటుందని, నిర్వాహకులు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజాన రామారావు, రఫీ, డాక్టర్ విజయ్ కుమార్, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

శ్రమ నీరంతర సమాజ అభివృద్ధికి పునాది -జనసేన నేత కరణం కనకారావు

గాజువాక,మే 01,ప్రభాతవార్త

శ్రమ నీరంతర సమాజ అభివృద్ధికి పునాది అని, కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రగతికి మూలమని జనసేన నాయకులు కరణం కనకారావు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా 71వ వార్డు దుర్గానగర్‌లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు కరణం కనకారావు కార్మిక పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన, పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తూ లక్షలాది మందికి ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్మికుల స్వేదమే రాష్ట్ర సౌభాగ్యానికి మార్గమని, ప్రతి కార్మికుడికి గౌరవం, భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కూటమి నాయకులు సహదేవ్, అప్పారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.15 వేల పింఛను పంపిణీ

గాజువాక,మే 01,ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పంపిణీ చేశారు. శుక్రవారం గాజువాకలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు రూ. 15 వేల చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో, ప్రధాని మోదీ సహకారంతో సంక్షేమ హామీలను అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేత కరణంరెడ్డి నరసింహారావు, టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, జోనల్ కమిషనర్ శేషాద్రి పాల్గొన్నారు.

ధర్మ మార్గంలో నడవడమే బుద్ధుడికి ఇచ్చే నిజమైన నివాళి

-టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

గాజువాక,మే 01 ప్రభాతవార్త

ప్రపంచానికి అహింస, కరుణ, శాంతి సందేశాలను అందించిన మహనీయుడు గౌతమ బుద్ధుడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుద్ధ జయంతిని పురస్కరించుకుని గాజువాక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన భగవాన్ బుద్ధుని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. బుద్ధుడు బోధించిన విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. ద్వేషం, హింసను వీడి ప్రేమ, సహనంతో మెలిగితేనే శాంతియుత సమాజం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ధర్మ మార్గంలో నడుస్తూ, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మన్యుసూక్త హోమం

విశాఖపట్నం,మే 01 ప్రభాతవార్త

మే 1న జరిగిన మన్యుసూక్త హోమం స్థానిక మెయిన్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో పౌర్ణమినాడు ఉదయం 9గంటలకు మాన్యుసూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. కార్యనిర్వహణాధికారి సిరికి నానాజీ బాబు తెలిపారు. రుసుము 516. ప్రతి నెల పౌర్ణమి తిది నాడు మన్యు సుక్త హోమం జరుగును. సదరు హోమం ఫలితం.. నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగును.

కార్మికుల హక్కులను కాపాడాలి

ఆనందపురం, మే 1, ప్రభాతవార్త

కార్మికుల హక్కులను కాపాడడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని భీమిలి సిఐటియు జోన్ కార్యదర్శి ఎస్. అప్పల నాయుడు డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా ఆనందపురం జంక్షన్‌లో జెండాను ఆవిష్కరించారు. అప్పలనాయుడు మాట్లాడుతూ సామ్రాజ్య వాదులు పెట్టుబడిదాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న రోజునే మేడేగా ప్రపంచం కార్మికులందరూ ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. పని గంటలు, కార్మిక హక్కులు ఎన్నో ప్రాణాలు పణంగా పెట్టి సాధించుకున్నామని ఈనాటి ప్రభుత్వాలు కార్మిక చట్టాలు హక్కులు రద్దుచేసి పెట్టుబడిదారులకి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేయాలని చూస్తున్నాయని కార్మిక వర్గం సంఘటితంగా తిప్పి కొట్టాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. మార్కెట్ ఆశీలు కాంట్రాక్టర్ పతివాడ గోపి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. కార్మికులకు తన వంతు సాయం చేస్తానని ఈ సందేటబంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వివోఏ నాయకులు అపర్ణ, సంతోష్, భవాని, పంపాను సూర్యనారాయణ, ముఠా సంఘాల ప్రతినిధులు పైడినాయుడు, అప్పల నాయుడు, అప్పలరాము సత్తిబాబు, శివ శంకర్ బంగారు నాయుడు, కార్మికులు పాల్గొన్నారు.

29వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాఖపట్నం, మే 1ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది స్థానిక తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ వురికిటి నారాయణరావు మరియు వార్డ్ టీడీపీ నాయకులు.. ఉదయం 6 గంటల నుండి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో మొదలుపెట్టారు. పెన్షన్ తీసుకున్న వృద్దులు, వితంతువులు, వికలాంగులు, ఎవరిపై ఆధారపడకుండా నెలవారీ తమ అవసరాలు తెలుసుకొని 1 వ తేదీనే పెన్షన్ అందజేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ జనరల్ సెక్రెటరీ చొల్లంగి శేఖర్, సీనియర్ నాయకులు కండిపల్లి సతీష్ కుమార్, రాయని బంగార్రాజు, సెక్రెటరీ కొన బాబురావు, యూనిట్ సభ్యులు మధు పాడ చల్లారావు, సింగంపల్లి అప్పలకొండ, నియోజకవర్గ నాయకులు లింగాల జగదీష్, మహిళా నాయకులు నరశియమ్మ, పల్లా రాధా లక్ష్మి, శిరీష, కిలాని కుమారి, కోరాడ మాధవి, కన్వీనర్లు తెడ్లాపు రమేష్, కోన గౌతం, పసుపులేటి అప్పలరాజు, పాసి అప్పారావు, దుంగ వినయ్, పిల్ల గోవిందరాజు, శ్రీకాంత్, పడాల శ్రీను, సింగంపల్లి గోవర్ధన్, షణ్ముఖ, ఆకుల సుమతి, పురికిటి రమా జానకి, పుక్కెళ్ళ కళ్యాణి, కోండ్రి లక్ష్మి, కొల్లి సౌజన్య, దుర్గ, నీలిమ, మరియు వార్డ్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పెన్షన్ల లబ్దిదారులు పాల్గొన్నారు

vsp10:vsp10.qxd 01-05-2026 22:03 Page 1

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ : కలెక్టర్

అనకాపల్లి, మే 1 (ప్రభాత వార్త): ప్రతి లబ్దిదారునికి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు సక్రమంగా అందేలా పంపిణీ పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి, 24వ వార్డ్, చాకలిపేటలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని లబ్దిదారుల ఇంటికి వెళ్లి పించన్లు అందించారు. పింఛన్లు పంపిణీ విధానంపై ఆరా తీసి సక్రమంగా సకాలంలో అందుతున్నది, లేనిది లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న పింఛన్లు పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 2,52,843 మంది లబ్ధిదారులకు రూ.107.38 కోట్లు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధి 24వ వార్డ్ చాకలిపేట , 24 గ్రామీణ మండలాల్లో ఉదయం 5 గంటల నుంచే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. శతశాతం పెన్షన్లు పంపిణీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రోజెక్టు డైరెక్టరు కె.శచీదేవి, మున్సిపల్ కమిషనర్, వార్డ్ మెంబర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లలితాంబిక అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

అనకాపల్లి , మే 1 (ప్రభాత వార్త): అనకాపల్లి పట్టణంలో 81వ వార్డులో శ్రీ పరమేశ్వరి పార్కుని ఆనుకొని ఉన్న శ్రీ లలితాంబికా అమ్మవారు 15వ ఆలయ వార్షికో త్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని మాజీ ఎమ్మెల్సీ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అనంతరం అన్న సమారాధనను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా 6000 మంది భక్తులకు అన్న సమాధాన దేవస్థాన కమిటీ ధర్మకర్త నిర్వహిస్తున్నారని తెలియజేశారు. చిల్లర సంతల సంక్షేమ సంఘం వారు భక్తులు సహకారంతో అన్న సమారాధన నిర్వహించడం గొప్ప విషయమని, కమిటీ సభ్యులు ఆర్థిక సహాయంతో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, యలమంచిలి బంగారు రాజు, సదరం శ్రీనివాసరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతల వెల్లువ .. రామన్నపాలెంలో పింఛన్ల పండగ

(అచ్చుతాపురం, మే 1, ప్రభాత వార్త): మండలం రామన్నపాలెం గ్రామంలో శుక్రవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెల్లవారుజామునే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఉదయం ఆరు గంటలకే ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆయన ప్రతి ఇంటి గడపకూ స్వయంగా వెళ్లి వృద్ధులు, దివ్యాంగులను ఆప్యాయంగా పలకరిస్తూ పింఛను నగదును అందజేశారు. కేవలం పంపిణీతోనే ఆగిపోకుండా, లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితులు, గ్రామంలో ఉన్న సమస్యలు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎలమంచిలి నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి కోసం కృషి కొనసాగుతున్నదని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇంటి వద్దకే పింఛన్లు అందించడం ద్వారా ప్రజలకు సౌలభ్యం కల్పిస్తున్నామని, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఫలితాల కోసం ఎదురుచూసిన రోజుల నుంచి..
ఒక్కక్లిక్‌తో రిజల్ట్ యుగం వరకు


పదో తరగతి పరీక్షా ఫలితాలు

(అచ్చుతాపురం, మే 1, ప్రభాతవార్త) : అచ్చుతాపురం ఒకప్పుడు పదవ తరగతి ఫలితాలు అంటే విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూసే రోజులు. నేటి డిజిటల్ యుగంలో ఒక క్లిక్‌తో ఫలితాలు తెలుసుకునే సౌలభ్యం అందుబాటులోకి రావడంతో ఆ కాలం జ్ఞాపకాలు ఇప్పుడు ఆశ్చర్యంగా అనిపిస్తున్నాయి. సరిగ్గా మూడు దశాబ్దాల క్రితం, ఫోన్లు, కంప్యూటర్లు దాదాపుగా లేని సమయంలో ఫలితాల ప్రకటన ఒక పెద్ద సంఘటనగా మారేది. ఉదయం నుంచే విద్యార్థులు వార్తాపత్రిక కోసం ఎదురుచూస్తూ ఉండేవారు. పత్రికల్లో రోల్ నంబర్ల ఆధారంగా ఫలితాలు ప్రచురించబడేవి. వాటిని ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి అంటూ మూడు విభాగాలుగా విభజించి ఇచ్చేవారు. ఇక పాఠశాలల ద్వారా ఫలితాలు అందే విధానం కూడా ప్రత్యేకం. ప్రతి స్కూల్‌కు ఫలితాల జాబితా పోస్టు ద్వారా చేరేది. ఆ తర్వాత ఆ జాబితాను స్కూల్ నోటీస్ బోర్డ్‌పై ఉంచి విద్యార్థులు అక్కడికే వెళ్లి తమ నంబర్‌ను చూసుకునేవారు. ఒక నంబర్ కనబడితే ఆనందంతో ఊగిపోతూ, కనబడకపోతే ఆందోళన చెందే పరిస్థితి. ఆ రోజుల్లో మార్కులపై పోటీ కంటే"పాస్ అయ్యామా లేదా?" అనే ప్రశ్నకే ఎక్కువ ప్రాధాన్యం ఉండేది. 360 మార్కులు దాటితే ఫస్ట్ క్లాస్‌గా భావించి కుటుంబంలో సంబరాలు చేసుకునేవారు. 300 నుంచి 359 మార్కులు సెకండ్ క్లాస్, 210 నుంచి 299 మార్కులు థర్డ్ క్లాస్‌గా గుర్తించబడేవి. శాతాల కన్నా శ్రేణులే ముఖ్యమైనవి. ఇప్పటి పరిస్థితి పూర్తిగా భిన్నం. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ల సౌకర్యంతో విద్యార్థులు తమ ఫలితాలను కేవలం కొన్ని సెకన్లలోనే తెలుసుకుంటున్నారు. మార్కుల వివరాలు, గ్రేడ్‌లు, ర్యాంకులు అన్నీ ఒకే స్క్రీన్‌పై కనిపిస్తున్నాయి. ఫలితాల కోసం ఎవరూ బయటకు వెళ్లాల్సిన అవసరం లేదు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చేసింది. ఒకప్పుడు వార్తాపత్రికలు, పోస్టల్ వ్యవస్థలపై ఆధారపడిన ఫలితాల ప్రకటన, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా వేగంగా, సులభంగా అందుబాటులోకి వచ్చింది. అయితే, ఆ కాలంలో ఉన్న ఆత్రుత, సమూహంగా ఫలితాలు చూసుకునే ఆనందం, చిన్న విజయాలకే పెద్ద సంబరాలు చేసుకునే ఆనాటి సంస్కృతి.. ఇవన్నీ ఇప్పుడు మధుర జ్ఞాపకాలుగానే మిగిలిపోయాయి.

ఘనంగా మే డే వేడుకలు

(అచ్చుతాపురం, మే1 ప్రభాతవార్త): అచ్చుతాపురం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చోడిపల్లి అప్పారావు, అనకాపల్లి నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మారిశెట్టి శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యురాలు బీవీ సత్యవతి, జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ సమన్వయకర్త మసాల భరత్ కుమార్, ట్రేడ్ యూనియన్ రీజినల్ కోఆర్డినేటర్ పీవీ సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ఆరంభంలో ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఆధ్యాత్మిక ఆవరణగా భావించే శ్రీ నూకాంబికా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తరువాత కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజ నిర్మాణానికి పునాది కార్మిక వర్గమేనని, వారి శ్రమతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమం వైఎస్సార్ కుటుంబం ప్రాధాన్యతగా తీసుకుందని, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. వేడుకల సందర్భంగా కార్మికులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, కార్మికులకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు, పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మే డే వేడుకలు కార్మిక గౌరవానికి ప్రతీకగా నిలిచాయి.

అచ్చుతాపురంలో ఘనంగా మే డే వేడుకలు

(అచ్చుతాపురం మే 1 ప్రభాస్ వార్త) : అచ్చుతాపురం 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చుతాపురం మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మరాజుపేట, హరిపాలెం, అచ్చుతాపురం, ఎదురువాడ, దోసూరు, కొండకర్ల, జగన్నాధపురం, కుమారపురం, దుప్పుతూరు, అభిజిత్, మైతాన్, స్మైల్, పూడి, పైల వాణిపురం, దిబ్బపాలెం, గురజాపాలెం, కొత్తకోడూరు, దొర్లైపాలెం, పూడిమడక ప్రాంతాల్లో పతాకావిష్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, మే డే అనేది ఎనిమిది గంటల పని దినం సాధించిన చారిత్రాత్మక రోజు అని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిగంటలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నాయని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి, కార్మికుల హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇక యువశక్తి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ సిహెచ్ కొండయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. రాము, మండల కన్వీనర్ కె. సోమునాయుడు, రైతు సంఘం నాయకులు కరీ అప్పారావు, కె. రామ సదాశివరావు, బి. రామ్ కుమార్, యుటిఎఫ్ నాయకులు ఎం. వెంకట అప్పారావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాజన్న, సత్తిబాబు, కాకి రాజు దుర్గా అప్పారావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. మే డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు కార్మికుల ఐక్యతను ప్రతిబింబించాయి.

ఎన్టీఆర్ భరోసాతో పేద ప్రజలకు ఆర్థిక భరోసా : బుద్ధ

అనకాపల్లి, మే 1, (ప్రభాత వార్త) : బడుగు, బలహీన వర్గాల ప్రజలకు దివాంగత ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం ఆర్థిక భరోసాగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వర్ రావు అన్నారు. స్థానిక 81 వ వార్డు చదరం నూకయ్య వీధిలో నెలనెలా ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ పథకాన్ని శుక్రవారం ఆయన లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆకలి కేకను గుర్తించిన కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి 25 రూపాయల నుండి 75 నుండి 125 నుండి చంద్రబాబు నాయుడు 1000 రూపాయలు చేశారని, నాటి నుండి తెలుగుదేశం ప్రభుత్వంలో దశలవారీగా 2000 నుండి 4000 చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, మల్ల గణేష్, మల్ల రామకృష్ణ, ఎలమంచిలి బంగారు రాజు, సచివాలయ సిబ్బంది కాండ్రేగుల దేవిక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

(ఎస్. రాయవరం, మే 1 ప్రభాతవార్త) : మండలంలో అడ్డరోడ్ ప్రధాన కూడలిలో శుక్రవారం సీఐటీయ ఏపీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే డే అనేది ఎనిమిది గంటల పని దినములను సాధించిన చారిత్రాత్మిక రోజని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం నలభై నాలుగు కార్మిక చట్టాలు, రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం వల్ల,కార్మికులకు కనీస వేతనాలు, పనిచేసే హక్కు జీతం అడిగి హక్కు,లేకుంటే నాలుగు లేబర్ కోడ్ తీసుకు రావడం జరిగిందని,దాన్ని వ్యతిరేకిస్తే ఈరోజు వాడవాడలా మేడే జెండాలు ఎగరవేస్తూ కార్మిక చట్టాలు ప్రతిష్టంగా అమలుచేయాలని, నాలుగు లేబర్కోడ్ రద్దు చేయాలని యాజమాన్యాలు అవసరాల కోసం ఈ నాలుగు లేబర్ కోడ్ తీసుకురావడానికి జరిగిందని,ఎప్పుడైతే కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న కూటమి నాయకులు గతంలో అధికారం లేనప్పుడు ఈ మేడే జెండా ఎగరవేస్తూ కార్మికుల అంతా ఏకం కావాలని చెప్పిన నాయకులు, ఈరోజు ఎనిమిది గంటలకు కాదు 12 గంటల పని చేయండి, అనేసి వాళ్ళు నిర్ణయం చేస్తున్నారని, అలాగే ఆదివారం మీకు సెలవు ఎందుకు ఆదివారం కూడా పని చేయండి అనే రీతిలో ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టంకట్టుకుని పోరాడి సాధించుకున్న కార్మికులు రక్త దర్పణంతో పోరాడి తెచ్చుకున్న చట్టాలను ఈరోజు నీరుగారుస్తున్నారు. దానికి వ్యతిరేకంగా కార్మికులందరూ పోరాటంలో ముందుండాలని అన్నారు. ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో ముఠా కార్మికులు రిక్షా కార్మికులు నరాల సెట్ నాగేశ్వరరావు పోసిషన త్రిమూర్తులు, అబద్ధం, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ట్రాన్సిట్ ఫెసిలిటీ భవనం ప్రారంభం

అనకాపల్లి, మే 1 (ప్రభాత వార్త): అనకాపల్లి జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారుల సౌకర్యార్థం అత్యాధునిక వసతులతో నిర్మించిన పోలీస్ ట్రాన్సిట్ ఫెసిలిటీ భవనాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ తమ సామాజిక బాధ్యత నిధులతో నిర్మించిన ఈ భవనాన్ని విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టర్ విజయకృష్ణ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి మాట్లాడు తూ కొత్తగా ఏర్పడిన జిల్లాలో మౌలిక వసతుల కల్పన దిశగా ఇది ఒక మంచి పరిణామమని పేర్కొన్నారు. విధుల్లో భాగంగా జిల్లాకు వచ్చే అధికారులకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఇందుకు సహకరించిన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విజయ కృష్ణన్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం ప్రశంసనీయమని, పోలీస్ యంత్రాంగానికి మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారి సేవల సామర్థ్యం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లా పోలీసుల సంక్షేమం , పనితీరు మెరుగుపరచడానికి ఇలాంటి వసతులు దోహదపడతాయని తెలిపారు. పోలీస్ శాఖకు నిరంతరం సహకారం అందిస్తున్న అధికారులకు సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ చీఫ్ ప్రాజెక్ట్స్ కె.ఏ.చౌదరి వారి సహధర్మ చారిణితో పాల్గొని, సామాజిక బాధ్యతలో భాగంగా జిల్లా అభివృద్ధికి తమ సంస్థ ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని తెలిపారు. వీరితో పాటు అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) ఎల్.మోహన్ రావు, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ కె.శ్రావణి, ఇన్స్పెక్టర్లు బాల సూర్యారా వు, జి.ప్రేమ్ కుమార్, జి.అశోక్ కుమార్, ఎం.వెంకటనారాయణ, ఐటీ కోర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ గ్రూప్ 2 రాష్ట్రస్థాయి మెగా మాక్ టెస్టు విజయవంతం

ఎలమంచిలి, మే 1, ప్రభాతవార్త: పట్టణంలోని స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో కన్వీనర్ అర్జున అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 రాష్ట్రస్థాయి మెగా మాక్ టెస్ట్ 2026 శుక్రవారం విజయవంతంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి చంద్రశేఖర్ తెలిపారు. ఈ మెగా టెస్ట్ కు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని ఆఫ్ లైన్ లో 250 మంది విద్యార్థులు, ఆన్ లైన్ లో 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పోటీ పరీక్షలు నిపుణులు, ఎమ్మెల్సీ డాక్టర్ చిరంజీవి ఆన్లైన్ ద్వారా పాల్గొని విద్యార్థులకు పోటీ పరీక్షలు సంబంధించిన ముఖ్యమైన మెలుకువలను తెలియజేశారు. లక్ష్య నిర్ధారణ, క్రమబద్ధమైన ప్రణాళిక, ప్రాక్టీస్ టెస్టులకు ప్రాముఖ్యత, సహాయ నిర్వహణ వంటి అంశాలపై చిరంజీవి విలువైన సూచనలు అందించారు. ఈ మార్గదర్శకాలు విద్యార్థులకు ఎంతో ప్రార్ధన ఇచ్చాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి మెగా టెస్టులు విద్యార్థులకు తమ ప్రిపరేషన్ స్థాయిని అంచనా వేసుకుని మంచి వేదికగా ఉంటాయని, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే నిరంతరం అభ్యాసం, క్రమశిక్షణ, సమయ నిర్వహణ చాలా ముఖ్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల కోసం ఎలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ పరీక్ష పూర్తిగా ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ప్రీమినరి సిలబస్ అనుగుణంగా రూపొందించబడిందని ప్రతి ప్రశ్నకు ఇచ్చిన వివరణాత్మక సమాధానాలు విద్యార్థులు ప్రిపరేషన్ కి ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని అన్నారు. ఈ మెగా టెస్ట్ ద్వారా విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్థాయి అంచనా వేసుకుని తమ బలహీన అంశాలను గుర్తించుకునే అవకాశం పొందారు. రాష్ట్ర స్థాయి పోటీ వాతావరణ అనుభవించారు. కెరీర్ గైడ్ అండ్ సెల్ తరుపున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు అధ్యాపకులు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీపీ శేషు

ఎలమంచిలి, మే 1. ప్రభాతవార్త: మండలంలోని రేగుపాలెం గ్రామానికి చెందిన దాల్య చిలకమ్మాకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్పోజ్ నూతన పెన్షన్ ఎంపీపీ రాజాన శేషు అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన ఐదు స్పౌస్ పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కేఎస్ కొండలరావు సచివాలయ సిబ్బంది జనసేన నాయకులు పాల్గొన్నారు.

జనగణన నమోదు సమగ్రంగా నిర్వహించాలి: కమిషనర్

అనకాపల్లి, మే 1 :(ప్రభాత వార్త) : జనగణన స్వయం నమోదు కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహించాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె చక్రవర్తి సూచించారు. ఈనెల 1 తేదీ నుండి 31 తేదీ వరకు చేపట్టే సెన్సెస్ కార్యక్రమం లో భాగంగా సచివాలయం 13 లో శుక్రవారం ఆయన ఎనుమారేటర్స్, సూపర్వైజర్స్ చేస్తున్న మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి జనగణన స్వయం నమోదు కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ వారి పూర్తి సమాచారాన్ని సమగ్రంగా సేకరించి నమోదు చేయాలని తెలిపారు.

ఆస్తి పన్ను చెల్లింపుపై శుభవార్త

(ఎస్ రాయవరం,మే 1 ప్రభాత వార్త) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో గల ప్రజలకు ఆస్తి పన్నులు చెల్లింపుపై శుభవార్త. 2026 2027 ఆర్థిక సంవత్సరం లో పన్ను చెల్లించే వారికి 5 శాతం రిబేట్ (రాయితీ) ని ఇస్తూ..మే నెల 1వ తేది నుంచి మే నెల 31 వ తేదీ వరకు ఈ అవకాశం కల్పించడం జరిగిందని, శుక్రవారం డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పేర్కొన్నారు. మే నెలలో పన్ను చెల్లించే అన్ని వర్గాల వారికి ఇది వర్తిస్తుందని, గ్రామ ప్రజలు సద్వినిగించుకోవాలని ఆయన అన్నారు . గుడి వాడ గ్రామ పంచాయతీలో గల రొయ్యల పరిశ్రమల యజమానులకు వీటికి సంబంధించిన సమాచారాన్ని అయన తెలియజేసారు . ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శిలు గ్రామ ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రొయ్యల పరిశ్రమల యజమానులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

దుంబ్రిగుడ, మే 01 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కార్మిక దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జెండాను విఏవోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ రావు ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎస్‌బి పోతురాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రస్తుతం పోరాటం చేసే కాలం వచ్చిందని కార్మికులంతా ఐక్యంగా సిద్ధమై తమ హక్కుల కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు కే.కొండమ్మ, కార్యదర్శి, జి.పవిత్ర, ఉపాధ్యక్షురాలు రాధా, సిఐటియు నాయకులు టి.సూర్యనారాయణ, వి.ఏవోల సంఘం నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వేసవి క్రికెట్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

పాడేరు,మే1, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో, సార్ధ మెటల్స్ అండ్ అలాయ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, కొత్తవలస సహకారం తో గిరిజన యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడం, వారికి క్రీడలపై ఆసక్తి పెంపొందించడం, చెడు మార్గాల నుండి దూరంగా ఉంచడం అనే లక్ష్యంతో వేసవి క్రికెట్ శిక్షణా శిబిరాన్ని ఎస్పీ అమిత్ బర్దర్ ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమం పాడేరు మండలం, తలారసింగి సిఏ హెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రారంభమై 25 రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో నైపుణ్యం కలిగిన ముగ్గురు కోచ్ల ఆధ్వర్యంలో సుమారు 50 మంది గిరిజన యువకులకు క్రికెట్ క్రీడలో ప్రాథమిక, ఉన్నత స్థాయి శిక్షణా అందించను న్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ వంటి అంశాలలో ప్రత్యేక శిక్షణాతో పాటు క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావన వంటి విలువలను కూడా వారికి బోధించబడుతుంది. శిక్షణా పూర్తయిన అనంతరం పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు, క్రికెట్ కిట్లు ఈ క్రికెట్ క్రీడా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఈ వేసవి క్రికెట్ శిక్షణా కార్యక్రమంలో గిరిజన యువత పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆయన పిలుపు నిచ్చారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. యువత తమ భవిష్యత్తును నిర్మించుకునే దిశగా క్రీడలను ఒక మంచి అవకాశంగా వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీకర్ భరత్, మాజీ భారత క్రికెట్ క్రీడాకారుడు నాగేశ్వర రావు,హెచ్ఎం సయ్యద్ ఎలియాస్ మహమ్మద్, స్పెషల్ బ్రాంచ్ సిఐ కె.అప్పల నాయుడు,పాడేరు సిఐ దీనబంధు, ఎస్ఐ కే.పాపినాయుడుకి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పాడేరు ఐటిడిఏ 11 మండలాలను జోన్-1లోనే కొనసాగించాలి

అఖిల పక్షం ప్రతినిధులు డామన్

పాడేరు,మే1,ప్రభాతవార్త

పాడేరు స్థానిక గిరిజన ఉద్యోగుల భవనంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ ఆదివాసీ ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి నిరుద్యోగ సంఘాలతో పాటు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మాసాడా ఈశ్వరరావు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో రాజ్యాంగబద్ధమైన హక్కుల రక్షణ కోసం అందరం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశామన్నారు. జీవో నెం. 03 స్థానంలో చట్టం, సుప్రీం కోర్టు తీర్పుతో రద్దైన జీవో నెం. 03 స్థానంలో, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీలో చర్చించాలని షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టంతీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.జోనల్ వ్యవస్థ సవరణ చేసి పాడేరు ఐటీడీఏ పరిధిలోని 11 మండలాలను తిరిగి జోన్-1 లోనే కొనసాగించాలని, దీనివల్ల గిరిజన ఉద్యోగులకు జరిగే అన్యాయాన్ని అడ్డుకోవాలని తీర్మానించామణి ఈశ్వరరావు తెలిపారు. హైడ్రో ప్రాజెక్టుల నిలిపివేత:లిలి గిరిజన గ్రామాల్లో గ్రామసభల అనుమతి లేకుండా, అక్రమంగా నిర్వహిస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు సర్వేలను వెంటనే నిలిపివేయాలని ఆయన కోరారు. గిరిజన జాతి ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని నాయకులు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనూజ రాణి, జేఏసీ కన్వీనర్ రామారావు దొర, డివిఓ నేషనల్ సెక్రెటరీ సమరెడ్డి మాణిక్యం, మాజీ గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కుడుముల కాంతారావు, ఎస్టీఓ సంఘం అధ్యక్షులు లకే రవీంద్ర పాత్రుడు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతక బుల్లిబాబు, బీసీసీ పార్టీ అధ్యక్షులు కిలో రాజన్, బిజెపి నాయకులు లకే భాస్కరరావు,గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బాబుజి, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కార్యదర్శి ముకి శేషాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ మినుముల ప్రసాద్ రావు, కోశాధికారి వలసనాయని కొండలరావు, జాయింట్ సెక్రెటరీ సి హెచ్ యువరాజు, సెక్రెటరీ కూడా ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బోయపల్లి నాగేశ్వరరావు, సహాధ్యక్షులు కిల్లు రామ్మూర్తి నాయుడు, సహాధ్యక్షులు లకే వెంకటరమణారావు,ప్రెసిడెంట్ సాగెని కోటి బాబు, అరకు ఉపాధ్యక్షులు వాంగినందో, మండల అధ్యక్షులు పేటెలి ఆనంద్, పాడేరు మండల అధ్యక్షులు మత్రిపల్లెల మలం నాయడు, చీరాల అధ్యక్షులు బోయపల్లి సింహాచలం,, అధ్యక్షులు లోవరాజు ,మెంబర్ తెల్లబాబు, ఆపస్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి రాంబాబు, నాయకులు చిన్నారావు,సత్య రావు,సెక్రెటరీ వంతల సన్యాసిరావు,ప్రధాన కార్యదర్శి సంజీవ్ తదితర సంఘాల నాయకులు మరియు ప్రజా ప్రతినిధులుప్రతినిధులు పాల్గొన్నారు.

మెగా మెడికల్ క్యాంపు

విశాఖపట్నం, మే1,ప్రభాతవార్త

తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో విశాఖ నగరంలోని పోలీస్ బ్యారెక్స్ సమీపం లోని మసీదు-ఇ-హజరత్ ఉమర్ ఫరూక్ వద్ద, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షు లుగా పదవి స్వీకరించిన మొహమ్మద్ నజీర్ సన్మాన కార్యక్రమం సందర్భంగా, మాజీ కార్పొరేటర్ సాధిక్ పలు ఉచిత వైద్య శిబిరాలను ఘనంగా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాలలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ విశాఖ యూనిట్ తరఫున డా. ఎ. లక్ష్మీనారాయణ, డా. జి. రాజేంద్ర ప్రసాద్, డా. పి. రఘువేంద్ర రావు తదితర హోమియో వైద్యులు ఉచిత హోమియో వైద్య సేవలు అందించారు. ఆదేవిధంగా లక్ష్మి గాయత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో డా. కె.వి. రామ్ కుమార్, డా.రమేష్ జనరల్ మెడికల్ సేవలు అందించగా, క్రోమా కంటి హాస్పిటల్ తరఫున డా. విష్ణు దీప్తి నారాయణ నేతృత్వంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడింది.లక్మణ్ డెంటల్ హాస్పిటల్ నుండి డా. ప్రశాంత్ కుమార్, డా. దివ్య తేజ, డా. మౌనిక ఆధ్వర్యంలో దంత వైద్య సేవలు అందించగా, ఫిజియోథెరపీ విభాగం తరఫున డా. వెంకీ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ సేవలు కూడా అందించబడ్డాయి. ఈ శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, శిబిర ప్రత్యేక నిర్వాహకులు, జనసేన వైద్య విభాగ రాష్ట్ర కార్యదర్శి డా.సునీత వాకా తెలిపారు.

సింహాద్రినాధునికి రెండో విడత చందన సమర్పణ

వైభవంగా వైశాఖ పౌర్ణమి వేడుకలు

సింహాచలం, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో వైశాఖ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చందనోత్సవం తర్వాత స్వామివారికి జరిగే చందన సమర్పణ క్రతువులో భాగంగా, నేడు రెండో విడత చందనాన్ని అర్చక స్వాములు స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అక్షయ తృతీయ నాడు నిజరూప దర్శనం తర్వాత, స్వామివారికి విడతల వారీగా చందనం పూయడం ఆనవాయితీ. ఈ క్రమంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా రెండో విడత చందనాన్ని స్వామివారికి అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ గోవిందరాజ స్వామి వారు మరియు అమ్మవార్లకు (దేవేరులకు) శాస్త్రోక్తంగా అభిషేక సేవలు జరిపారు. పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో మారుమోగాయి. దివ్య ప్రబంధ అధ్యాపకులు స్వామివారి కీర్తనలను అత్యంత మధురంగా గానం చేస్తూ భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. ఈ కార్యక్రమం ఆలయ స్థానాచార్యులు మరియు ప్రధాన అర్చకుల పర్యవేక్షణలో అత్యంత శాస్త్రోక్తంగా, కనుల పండువగా జరిగింది. ఆలయ అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందనలు

పాడేరు,మే1, ప్రభాతవార్త

పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, అల్లూరి జిల్లా ప్రభుత్వ పాఠశాల, ఏపీటీడబ్ల్యూఆర్ఎస్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల, కెజిబివి స్కూల్‌లో చదువుకొని, ఆయా స్కూలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ప్రత్యేకం గా అభినందించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల కృషికితో పాటుపట్టుదలకు నిదర్శనంగా విద్యార్థుల కఠోర శ్రమ, క్రమశిక్షణ వల్లే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని కలెక్టర్ కొనియాడారు. ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థులను తీర్చి దిద్దడంలో నిరం తరం శ్రమించిన ఉపాధ్యాయులను, ప్రోత్స హించిన తల్లిదండ్రులను ఆమె అభినందిం చారు. వీరి ఉజ్వల భవిష్యత్తుకు పదవ తరగతి అనేది కెరీర్‌లో మొదటి మెట్టుగాను, ఇది ఒక కీలక దశ మాత్రమేనని, ఇదే ఉత్సా హంతో ఉన్నత చదువుల్లో కూడా రాణించి

సమాజానికి సేవ చేయాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వ, కేజీబీవీ, ఏపీ రెసిడెన్షియల్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలల ప్రగతి ఈ ఏడాది ప్రభుత్వ, కేజీబీవీ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. చదువు అనేది కేవలం మార్కుల కోసం మాత్రమే కాదు, జ్ఞాన సముపార్జన కోసం ఉండాలి. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె కొని యాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడి ప్రాజెక్టర్ ఆదిత్య వర్మ, డిఆర్ఓ (ఎఫ్ఎసి) ఎంవీఎస్ లోకేశ్వరరావు, కె.ఆర్.ఆర్ సి స్పెషల్ డిప్యూటీ బి నీలకంఠరావు, ఏపీసి సమగ్ర శిక్ష స్వామి నాయుడు, గురుకులం ప్రిన్సిపల్, ఓఎస్ డి బిఎస్ఎన్ మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బిబికె పరిమిల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసారు.

అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బి.విశ్వశ్రీ

పాడేరు,మే1,ప్రభాతవార్త

పాడేరులోని శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఐఎఎస్ ఆఫీసర్ బి.విశ్వశ్రీ శుక్రవారం దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆమె పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు.అనంతరం అమ్మవారి దర్శనానికి తొలిసారిగా వచ్చిన ఐఎఎస్ ఆఫీసర్ బి.విశ్వశ్రీ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

పేదల సేవలో సురేష్ కుమార్ చీడిమెట్ట, దేవరాపల్లిలో పింఛన్లు పంపిణీ

పాడేరు,మే1,ప్రభాతవార్త:

ఎన్టీఆర్ పింఛను భరోసాలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పాడేరు మండలం గుత్తులపుట్టు పంచాయతీ చీడిమెట్ట, గబ్బంగి పంచాయతీ దేవరపల్లి గ్రామాల్లో శుక్రవారం తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతి నెల ఒకటవ తారీఖున పేదలకు పింఛన్లు అందించేది కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. అలాగే ఒకటవ ఒకటవ తారీఖు ఆదివారం అయితే శనివారానికే నేరుగా హృద్దుల ఇంటివద్దకే పింఛను తీసుకెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. 3000 నుండి ఒకేసారి 4000 పింఛను పెంచిన ఘనత కూడా కూటమిదేనని ఆయన తెలిపారు. యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తిబాబు, కొంతెలి వెంకట ప్రసాద్, ఉరుగొండ ప్రసాద్, రమేష్, సచివాలయ సిబ్బంది శిరోమని, రోజరమణి, తదితరులు పాల్గొన్నారు.

భక్తుల అన్న ప్రసాదంలో పాల్గొన్న ఐఏఎస్ అధికారి బి.విశ్వశ్రీ

పాడేరు,మే1,ప్రభాతవార్త:

పాడేరు గిరిజన అరాధ్య దైవం శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి సన్నిధిలో శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు అమ్మవారి సన్నిధిలో తిరుమన గ్రామస్తులు పరవాడ మహేష్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఏఎస్ అధికారిని బి విశ్వశ్రీ చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. అంతకుముందు అమ్మవారి సాంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, తమర్బ ప్రసాద్ రావు నాయుడు, లకే రత్నబయి, పలాసి రమణమ్మ జంపరంగి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాడేరులో ఘనంగా మేడే వాడవాడ నా ఎఐటియుసి జెండా రెపరెపలు

పాడేరు,మే1,ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో 140వ మేడే పండుగ సందర్భంగా పలు మండలాల్లో ఎఐటియుసి పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. ఇందులో భాగంగా పాడేరు జిల్లా కేంద్రంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, భవన నిర్మాణ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, వీధివిక్రయ దారులు, ఆటో, మోటర్ కార్మికులతో పలుచోట్ల మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు అమర్,జల్లి రాజబాబులు పాల్గొని మాట్లాడుతూ 1886లో అమెరికా దేశంలో చికాగో నగరంలో అప్పటికి ఉన్నటువంటి పారిశ్రామిక రంగంలో కార్మికులు 16 గంటలు పైబడి పని చేస్తున్న తరుణంలో 8 గంటల పని దినం కావాలని హేమార్కెట్‌లో సమావేశం నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు కాల్పులలో చిందించిన కార్మికుల రక్తంలో తడిచి ముద్దై ఎరుపెక్కిన ఆ ఎర్ర జెండా ప్రపంచంలో విస్తరించిందని అన్నారు.కార్ల్ మార్క్స్ చెప్పిన ప్రపంచ కార్మికులారా ఏకంకండి ప్రపంచంలో ఏమూలాన ఉన్న కార్మికుడు దోపిడీకి గురవుతున్నాడని కనుక పీడిత తాడిత ప్రజల ఒకటవ్వాలనే పిలుపు నేటికి ప్రపంచం నలుమూలల మారుమోగుతూనే ఉందని అన్నారు. 8 గంటలు పని దినం ఎనిమిది గంటలు విశ్రాంతి ఎనిమిది గంటలు వినోదం అనే కోణంలో 24 గంటల సమయాన్ని మూడు విభాగాలు చేసి కార్మికుడికి పని విభజన జరిగిందని అన్నారు..రాష్ట్రంలో ఆర్టీసీ ఉద్యోగులకు మరియు ఆర్టీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని వారు మండిపడ్డారు. అంబేద్కర్ కూడలి వద్ద పతాకావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమం లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో పథకాన్ని తౌటయ్య, రామారావు ఎగరవేశారని అలానే ఆ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కే.వల్లి, చందు, డిపో కార్యదర్శి ఎస్.పి.రావు, ప్రెసిడెంట్ హిమా, ఉపాధ్యక్షులు చిన్నారావు, కోశాధికారి ఉషశ్రీలు భావన నిర్మాణ కార్మిక సంఘం సంబంధించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాంబాబు, ఉపాధ్యక్షులు మల్లికార్జున రావు, సెంట్రింగ్ యూనియన్ నాయకులు రాజారావు, బాబీలు పాల్గొన్నారు.

చామగెడ్డలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

గూడెం కొత్తవీధి మే 1, ప్రభాతవార్త



వంచుల పంచాయితీ పరిధిలోని చామగెడ్డ గ్రామంలో ఈరోజు 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమం లో మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు వంచుల పంచాయితీ ప్రధాన కార్యదర్శి ముర్ల లక్ష్మణ రావు ఈ పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పింఛన్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, చేతివృత్తుల వారు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. నేరుగా లబ్ధిదారుల వద్దకే వెళ్లి పింఛన్ అందజేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పంచాయితీ సిబ్బంది మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

అల్లూరి జిల్లాలో ఘనంగా మేడే..

కార్మికవాడల్లో ఎర్రజెండా రెపరెపలు -కార్మిక శ్రేణుల ఐక్య నినాదాల హోరు

పాడేరు,మే1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా మన్యంలో మే డేను కార్మికులు శుక్రవారం ఘనంగా జరుపు కున్నారు. జిల్లా వ్యాప్తంగా కార్మిక వాడల్లో ఎర్రజెండా రెపరెపలా డింది. మేడే వర్ధిల్లాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక హక్కులను పరిరక్షించాలని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని మేడే సందర్భంగా వాడవాడల కార్మికుల ఐక్య నినాదాలు హోరెత్తాయి. మే డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలో అంగన్వాడీలు, పంచాయితీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు మెయిన్ రోడ్‌లో ముఠా కార్మికులు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కళాసీలు, మెడికల్ కాలేజీ వద్ద కాంట్రాక్ట్ కార్మికులు మినుములూరులో కాఫీ కార్మికులు ఎలక్ట్రిసిటీ కార్యాలయం ప్రాంగణంలో ఆ శాఖ కార్మికులు ఎర్ర జెడా ఆవిష్కరించి మేడేను ఘనంగా జరుపుకున్నారు.

మేడే ఉద్యమ స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధంకండి : సిఐటియు పిలుపు

మే డే స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మే డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాడేరు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వద్ద కార్మిక జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సంపద సృష్టించే కార్మికులను విస్మరించి కార్మికుల శ్రమను దోచే కార్పొరేట్లకు కొమ్ముకాసే కేంద్రంలో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై కార్మికులంతా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఒకపక్క న్యాయస్థానాలు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మిట్ చేయాలని చెబుతున్న పాలకులు పట్టించుకోవడంలేదని న్యాయస్థానాలను సైతం పాలకుల ధిక్కరిస్తున్నారని అన్నారు. కేవలం కార్పొరేట్లకు లాభాలు వచ్చే విధంగా కార్మిక హక్కులు చట్టాన్ని కాలరాస్తున్నారు అన్నారు మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 12 గంటలు పనిచేయాలని చట్టం మార్పులు చేశారని అన్నారు మహిళలను పాలకులు రాత్రి వేళల్లో మహిళలు పనిచేయాలని చట్టం తీసుకొచ్చారని ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే నైట్ షిఫ్ట్ లు రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ స్కీం వర్కర్లకు వేతనాలు పెంచుతామని భద్రత కల్పిస్తామని అధికారులకు వచ్చిన ఓటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల కావస్తున్న వేతనాల పెంచలేదని స్కీం వర్కర్లను ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు పరిరక్షణకై భవిష్యత్తులో కార్మికులు ఐక్యంగా పోరాడి యధావిధిగా కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలు సాధించుకునేందుకు సమరంల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా నాయకుడు ఎల్.సుందర్రావు పలు కార్మిక సంఘాల నాయకులు శెట్టి నాగరాజు, కుమారి, భాగ్యలక్ష్మి రేణుక, చిన్నారి, ముత్యాలమ్మ, ఘాటీలు రత్నాలమ్మ, కాంతమ్మ, వసంత, అర్జున్, వసంత్ సూరిబాబు, చిట్టిబాబు, బొజ్జన్న, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

పాడేరు సిఐ దీనబంధు ఆధ్వర్యంలో హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ

పాడేరు, మే1ప్రభాతవార్త:

పాడేరు పట్టణంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో పాడేరు పోలీస్ స్టేషన్ సిఐ డి.దీనబందు ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడంపై అవగాహన ర్యాలీని శు క్రవారం నిర్వహించారు. అనంతరం పట్టణం లో హెల్మెట్‌లు ధరించకుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులకు నాణ్యమైన హెల్మెట్స్‌లు ధరించి మోటార్ సైకిల్‌పై ప్రయాణించి తమ ప్రాణాలు కాపాడు కోవాలని సిఐ అవగాహన కల్పిశిచారు. వారితో హెల్మెట్ ధరించి ప్రయాణిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాడేరు కే.పాపినాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లతోనే భరోసా

దుంబ్రిగుడ, మే 01, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో గిరిజనుల నోముల్లో ఆనందం వెల్లువిరుస్తుందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. మండలంలోని గుంటసీమ పంచాయతీ సరియవలస, గంగవలస గ్రామాల్లో ఇంటింటికెళ్లి ఆ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పింఛన్లను పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ గిరిజన ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ఘనత కూటమికే దక్కుతోందన్నారు. కించుమండ పంచాయతీ శుక్రపుట్టు గ్రామంలో జిల్లా ఎస్టీసెల్ ప్రధాన కార్యదరి నాగేశ్వరరావు, దుంబ్రిగుడలో అరకు పార్లమెంట్ టీఎస్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి పింఛన్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ దన్నెరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు భాస్కరరావు, జక్కయ్య, కార్తిక్ పాల్గొన్నారు.

కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఏ.ఐ.టీ.యూ.సీ డిమాండ్

గూడెం కొత్తవీధి మే 1, ప్రభాతవార్త

జి.కె. వీధి మండలంలోని కాఫీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఏ.ఐ.టీ.యూ.సీ అల్లూరి జిల్లా కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాఫీ కార్మికులకు నెలకు కనీసం 26 రోజుల పని దినాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీపావళి, మే డే వంటి పండుగలకు 'ఫ్రీ మాస్టర్స్' (పండుగ అడ్వాన్సులు) ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పర్మినెంట్ కార్మికులకు అందాల్సిన ఈ.పీ.ఎఫ్ సకాలంలో అందడం లేదని మండిపడ్డారు. అలాగే, కాఫీ తోటల్లో పనిచేసే దినసరి కూలీలకు నెలకు ఒకసారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామన్న (ఏపీఎఫ్‌డిసి) యాజమాన్యం నిర్ణయం సరైంది కాదని, వారికి వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపీఎఫ్డీసీ ఆధ్వర్యంలో కార్మికులు నివసిస్తున్న భవనాలు పూర్తిగా శిథిలమైపోయాయని, యాజమాన్యం వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కాఫీ యూనియన్ ప్రెసిడెంట్ వంతల టిష్ బాబు, నాగరాజు, నానిబాబు, లోవ, సుమిత్ర, గొల్లోరి దేవి తదితరులు పాల్గొన్నారు.

నెలల తరబడి పెండింగ్‌లో వేతనాలు.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉపాధి హామీ కూలీలు

గూడెం కొత్తవీధి, మే 1, ప్రభాతవార్త

గూడెం కొత్తవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద పని చేసిన శ్రామికులకు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని గూడెం కొత్తవీధి ప్రాంత శ్రామికులు డిమాండ్ చేస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) కింద గడిచిన డిసెంబర్ నెల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1805.24 కోట్లు మంజూరు చేసింది. కేంద్రం నుండి నిధులు అందినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని శ్రామికుల ఖాతాలకు బదిలీ చేయడంలో జాప్యం చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసిన తమకు సకాలంలో వేతనాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని శ్రామికులు నిరాశ చెందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కిముడు మూర్తి, కోడ బొంజిబాబు, కోడ బాబురావు, పూర్వ ఏబీవీపీ ప్రతినిధులు పి. సూర్యరావు (జిల్లా కన్వీనర్), కర్రి నారాయణ (జిల్లా కార్యవర్గ సభ్యులు), మెట్లు శంకర్, దాందోర్ గున్నమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ జర్రెల చంద్రబాబు వీరితో పాటు గుమ్మిరేవుల పంచాయతీకి చెందిన ఉపాధి హామీ శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

vsp12:vsp12.qxd 01-05-2026 22:04 Page 1

హాకీ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

ఎలమంచిలి, మే 1, (ప్రభాతవార్త): పట్టణంలోని రాజీవ్ క్రీడా ప్రాంగణంలో హాకీ అనకాపల్లి జిల్లా అసోసియేషన్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ , ఎస్ కే ఎమ్ ఎల్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో హాకీ వేసవి శిక్షణ శిబిరాన్ని సిఐ ధనుంజయరావు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోడ్డపు శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ ధనుంజయరావు మాట్లాడుతూ ఎలమంచిలి హాకీ కి ఎంతో చరిత్ర ఉన్నదని ఈ క్రీడ ద్వారా ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని రాష్ట్ర అంతర్జాతీయ ఆడిన చరిత్ర వారు సొంతం చేసుకున్నారని అభినందించారు. హాకీ అంటే రాష్ట్రంలో ఎలమంచిలి ప్రతి ఒక్కరికి గుర్తుకు వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సబ్ జూనియర్ గర్ల్స్ ఇండియా టీం కి సెలెక్ట్ అయిన శైలజను ఘనంగా సత్కరించారు. వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు భవిష్యత్తులో ఉన్న శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కోటారు నరేష్, జీవి రెడ్డి, నేవీ రాంబాబు, ఎలమంచిలి అప్పారావు, హర్ష, డిగ్రీ కళాశాల పిడి దుర్గారావు, జిల్లా పరిషత్ స్కూల్ పిడి రాజు, స్థానిక కోచులు లోకేష్, ఎన్ వి ఎన్ రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన ఆడారి శ్రీధర్

ఎలమంచిలి, మే 1, (ప్రభాతవార్త): పట్టణంలోని పాత జాతీయ రహదారి అర్జున పేట రామాలయం వద్ద శ్రీశ్రేషులు ఆడారి తులసీరావు జ్ఞాపకార్థం, బిజెపి జాతీయ సభ్యులు మాజీ చైర్పర్సన్ పిల్ల రామకుమారి సహాయ సహకారాలతో మజ్జిగ చలివేంద్రాన్ని మాజీ జడ్పీటీసీ బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ ఆడారి శ్రీధర్ ప్రారంభించారు. వేసవి దృష్ట్యా బాటసారులకు ఎంతో ఉపశమనం పొందే విధంగా ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్ల కొండబాబు, చెక్క శ్యామ్, బోడ్డపు శివ, నక్క శివ, ఆత్తిలి నూకరాజు, బొడ్డేటి సురేష్, షేక్ జేబీ, ఆడారి రాంప్రసాద్, ఆతికిన శెట్టి పైడికొండ, అట్టిలి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు

ఎలమంచిలి, మే 1, (ప్రభాతవార్త) : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను తిరిగి పోరాటాల ద్వారానే నిలబెట్టుకోవాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ అన్నారు. శుక్రవారం మే డే సందర్భంగా మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ జండాను ఏసుదాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ పాత కార్మిక చట్టాలు హక్కులను ఎనిమిది గంటల పని విధానాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను సాధించుకోవాలన్న కార్మిక సంఘాలన్నీ సమైక్యంగా పోరాడితే తప్ప నిలబెట్టుకోలేమని పోరాటాలే శరణ్యమని అన్నారు. మండలంలోని ఎలమంచిలి పులి ఆటో స్టాండ్ వద్ద ఆటో యూనియన్ అధ్యక్షులు అల్లిమెల్లి నాగేశ్వరరావు (నాగు) బంగారు అప్పలనాయుడు తాపీ పనివార్ల సంఘం వద్ద అధ్యక్షులు ఏ శంకరరావు, రైస్ మిల్ ముఠా కార్మికుల సంఘం వద్ద అధ్యక్షులు వి వెంకటరమణ జెండాలు ఎగరవేసి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ యూనియన్ నాయకులు వై నూకరాజు, సిహెచ్ వెంకటరమణ, డి మహేష్, ఎం నాగరాజు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భారీ స్థాయిలో కార్మికుల పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లకు సామగ్రి పంపిణి

బుచ్చయ్యపేట, మే 1, (ప్రభాతవార్త) : జనగణన2027 ప్రక్రియను ఖచ్చితత్వంతో, సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మార్వో లక్ష్మీ సూచించారు. శుక్రవారం నుంచి అధికారికంగా ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమానికి సంబంధించి గురువారం ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా సెన్సస్ పనుల్లో పాల్గొనే ఎన్యుమరేటర్లకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, ప్రతి గణాంకం ప్రభుత్వ ప్రణాళికలకు కీలకమని, కాబట్టి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా డేటా సేకరించాలని సూచించారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ మొబైల్ అప్లికేషన్ ద్వారా సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఎన్యుమరేటర్ మొబైల్ యాప్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని దిశానిర్దేశం చేశారు. జనగణన ప్రక్రియలో ప్రజల సహకారం అత్యంత అవసరమని, అధికారులు ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించి సరైన సమాచారం సేకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శిష్టప్రసాద్ నారాయణ, డీటీ వై శివరామమూర్తి, తదితర అధికారులు పాల్గొన్నారు.

జలధార పనులు పరిశీలించిన పీడీ నిర్మలాదేవి

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త): మండలంలోని ఉపమాక ప్రాంతంలో జరుగుతున్న జలధార ,జల హారతి పనులను పిడి నిర్మలా దేవి పీడీ శుక్రవారం ఉదయం నేరుగా పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఉపమాక చెరువు వద్ద మండలంలోని పెద్ద తీనార్ల గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను ఎంపీడీవో కే. చలపతిరావు ఆధ్వర్యంలో పరిశీలించి తగు సూచనలు చేశారు. పిడి నిర్మలాదేవితో పాటుఎంపిడిఓ కే. చలపతిరావు లు ఏ బి ఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధి సిబ్బంది కి,వేతనదారులకు ఎండాకాలంలో పనులు చేసినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.

విద్యావ్యవస్థలో లోకేష్ సరికొత్త విప్లవం సృష్టించారు : అనిత

(నక్కపల్లి/ అడ్డు రోడ్డు, ప్రభాత వార్త) : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అద్భుత విజయాన్ని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ పాఠశాల విద్యాశాఖ ప్రత్యేకంగా వివిధ దినపత్రికల్లో ప్రచురణ ద్వారా ప్రోత్సహించడం శుభపరిణామని హోం మంత్రి అనిత అన్నారు. ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఖి100 రోజుల ప్రణాళికఖి సత్ఫలితాలనిస్తూ, పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ సంస్థలకు ధీటుగా నిలవడం గర్వకారణమని హోం మంత్రి అనిత అన్నారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన విద్యా రంగాన్ని ప్రక్షాళన చేసి, విద్యార్థులకు అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ కల్పిస్తూ వారి బంగారు భవితకు లోకేష్ వేసిన బాటలు నేడు విజయకేత నాలుగా మారాయన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులను మరింత ప్రోత్సహించేలా నూతన వరవడికి శ్రీకారం చుట్టిన నారా లోకేష్‌కు, విద్యార్థులు, తల్లిదండ్రుల తరఫున ధన్యవాదాలు చెప్పారు.ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించండి.. వారి ఉజ్వల భవిష్యత్తుకు భరోసా పొందండి అని మంత్రి అనిత పిలుపునిచ్చారు. శుక్రవారం కోటవురట్ల మండలంలోని సుంగపూరు, రామచంద్రపురం గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పెట్ల లింగ నాయుడు , మాజీ ఎంపీటీసీ భాస్కర్ రావు, పలువురు పార్టీ నాయకులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎదురుగా వచ్చిన చిన్నారులతో కలిసి మంత్రి అనిత ఫోటో దిగి ఆశీర్వదించారు.

విద్యార్థిని షణ్మితను అభినందించిన ఎంవీఆర్

అనకాపల్లి, మే 1 (ప్రభాత వార్త): పదవ తరగతి ఫలితాల్లో అనకాపల్లికి చెందిన విద్యార్థిని కె. షణ్మిత అద్భుత ప్రతిభ కనబరిచి పట్టణానికే గర్వకారణంగా నిలిచింది. స్థానిక నారాయణ స్కూల్‌లో చదువుతున్న షణ్మిత, ఇటీవల విడుదలైన ఫలితాల్లో 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి ఘన విజయం నమోదు చేయ్యాడ పై ఎం వి ఆర్ ట్రస్ట్ అధినేత, బీజేపీ ముఖ్య నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన షణ్మితను, ఆమె తల్లిదండ్రులు రవికుమార్ , విజయలక్ష్మిలకు స్థానిక కార్యాలయంలో అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి, క్రమశిక్షణతో చదివి 593 మార్కులు సాధించడం సామాన్యమైన విషయం కాదన్నారు. షణ్మిత కష్టం, తల్లిదండ్రుల ప్రోత్సాహం నేడు స్కూల్ కు, అనకాపల్లికి మంచి పేరు తెచ్చిపెట్టాయని తెలియజేసారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. విద్యా రంగంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఎం.వి.ఆర్ పేర్కొన్నారు. ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. విద్యార్థిని తల్లిదండ్రులు తమ కుమార్తె సాధించిన విజయానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

గొలుగొండ, మే 1, ప్రభాతవార్త : ఎరువులు దుకాణాల్లో నిలువలపై టాస్క్ ఫోర్స్ బృందం తనికెళ్ల నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో భాగంగా మండలంలో ఎరువులు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో తహసిల్దార్ కాకర నూకరాజు, ఏవో సుధారాణి పోలీస్ సిబ్బందితో కలిసి కృష్ణా దేవి పేటలో ఉన్న ఎరువులు దుకాణాలను శుక్రవారం తనిఖీలు చేశారు. ఎరువులు షాపులతోపాటు, గోడాములులో కూడా తనిఖీలు జరిపి నిలువలపై స్టాక్ రిపోర్టు ఆధారంగా ఉన్న నిల్వలను సరిచూశారు. రైతులకు ఎరువులు సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. స్టాక్ వివరాలు నమోదు చేయడం, సరైన ధరలకు అమ్మకాలు జరగడం, యూరియా సకాలంలో అందేలా చూడటం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించారు. మార్కెట్ యార్డులు, గిడ్డంగుల్లో నిల్వలు పరిశీలించి సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రశీదులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అక్రమాలు గమనించినా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నాదెండ్లకు నివాళి అర్పించిన జనసేన నాయకులు

అగనంపూడి, ప్రభాత వార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ , ఉమ్మడి విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ శ్రీ కోన తాతారావు , జీవీఎంసీ 85వ వార్డు అధ్యక్షులు గవర సోమశేఖర్‌రావు, జనసేన నాయకులు కోన వెంకటేష్, పప్పనబోయిన హరీష్ కలిసి వారి నివాసానికి వెళ్లి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని కోరుతూ తమ సానుభూతిని తెలియజేశారు. ప్రజాసేవలో విశిష్టమైన సేవలు అందించిన మహా నేతగా నిలిచిన నాదెండ్లని స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

గొలుగొండలో ఘనంగా మే డే వేడుకలు

గొలుగొండ, మే 1, ప్రభాతవార్త : మే డే వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. జోగంపేట, చోద్యం జంక్షన్, పాతకృష్ణదేవి పేట ల్లో కార్మికులంతా ఐక్యంగా మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. దుర్గా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘాలు బలోపేతంగా పనిచేయాలని కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించాలని ఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులు అన్నారు. కార్మికుల కష్టమే వెన్నెముకగా నిలుస్తుందని అన్నారు. కార్మికుల ఐక్యత, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి అలుపెరగని పోరాటం అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి జీవనోపాధి మెరుగుదలకు సంఘం ప్రతినిత్యం వెన్నంటే ఉంటుందని తెలిపారు. మే డే ఉత్సవాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు సంఘం సభ్యులు, సిఐటియు, సిపిఐ నాయకులు రాధాకృష్ణ, బుంగ మాణిక్యం, దండు గంగరాజు, బట్ట గంగాధర, చెట్టి నాగు, ఇసంపెల్లి గణేషు, బుంగ రామకృష్ణ, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విస్తృత ప్రచారం

(నక్కపల్లి, ప్రభాతవార్త): ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ వల్ల పిల్లల భవిష్యత్తును నాశనం అవుతుందని , మొబైల్ ఫోన్లలో వచ్చే అనవసరమైన లింకులను ఓపెన్ చేస్తే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పోతున్నాయని ప్రధానంగా సైబర్ నేరాలకు పిల్లల దూరంగా ఉంచాలని నక్కపల్లి సీఐ జె. మురళీ పిలుపునిచ్చారు.ఎస్ఐ సాహిబా అంజుమ్, ఎస్సై సన్నీ బాబు ల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని విస్తృతంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా గొడిచెర్లగ్రామంలోసైబర్ నేరాలు, డ్రగ్స్ పైన ఆయన అవగాహన కల్పించారు. 18 ఏళ్ల లోపు వయస్సున్న బాలికల పట్ల తల్లిదండ్రులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. బాలికలకు వివాహ వయస్సు రాకుండా బాల్య వివాహాలు చేయకూడదని, ఇది నేరమని

దాని వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. బెట్టింగులు,ఇతర చెడు వ్యసనాలకు యువత బానిసలైతే జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అనంతరం సైబర్ నేరాలపై గ్రామాల్లో మంచి వాతావరణం కల్పించే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని సిఐ మురళి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ మాజీ సర్పంచ్ నల్లల ఈశ్వరరావు, నల్ల దొరబాబు , నల్లల సుబ్బయ్య తాత, మహిళా పోలీసులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా కశింకోటలో మే డే వేడుకలు

కసింకోట, మే 1, ప్రభాతవార్త : మండలంలో మే డే సందర్భంగా సి.ఐ.టి. యు. ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్మికు లు అందరూ పలుచోట్ల పతాకావిష్కరణ జరిపి తోరణాలు కట్టి సంబరాలు జరుపుకున్నారు. కసింకోట మండలంలో కసింకోట గ్రామం తాళ్లపాలెం, నర్సింగపల్లి, పల్లపు సోమవారం, తేగాడ, తదితర గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులు, మోటార్ అండ్ ఆటో కార్మికులు, ముఠా కార్మికులు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్మికులు, ఐ.కె.పి. వి.వో.ఏ.లు, క్రెబ్స్ కార్మికులు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, తదితర సి.ఐ.టి.యు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పతాకావిష్కరణ జరిపి తోరణాలు కట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు. జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, జి. కొండబాబు, దేవుడు, నాగరాజు, ఎం. సత్తిబాబు, నూకరాజు, నాగరాజు, ఎం.రమణ, నాగేశ్వరరావు, ఆటో శంకర్, రాజు, తర్రా అప్పారావు, చిరంజీవి, శివ మహేష్, రాంబాబు, తనుజ, కొండమ్మ, అమ్మాజీ, రమా, తీడ భవాని, జయ, బాబురావు, కన్నబాబు, అప్పారావు, మరిపరెడ్డి అప్పారావు, తదితర కార్మికులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 8 గంటల పని విధానం మాత్రమే అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేయవద్దని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

పాయకరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ

పాయకరా వుపేట మే 01 ప్రభాత వార్త: పాయకరా వుపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్లో పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, ఫోక్సో కేసులు, పోలీస్ స్టేషన్లో పలు రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్లో సిబ్బంది అందరితో వారి యొక్క సమస్యలు గురించి మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటి పదార్థాల నిర్మూలించడానికి తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శంకర్రావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ఎస్ రాయవరం,మే 1 (ప్రభాత వార్త) : మండల కేంద్రమైన ఎస్. రాయవరం గ్రామంలో నెలనెలా ప్రభుత్వం అందజేస్తున్న, పెన్షన్ పథకాన్ని శుక్రవారం ఎంపీడీవో మీనా కుమారి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఎన్టీఆర్ భరోసా పథకం ఆర్థిక భరోసాగా, నెలనెలా ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ పథకాన్ని ఆయా గ్రామాల్లో అధికారులు లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పద్మ, నాగ,వర, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను ఆదుకోవాలి

(ఎస్. రాయవరం,మే 1, ప్రభాత వార్త) : మండలంలో అడ్డరోడ్డు శ్రీవిజయలక్ష్మి గణపతి మోటర్ మెకానిక్ యూనియన్ శుక్రవారం మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పులి సత్తిబాబు మాట్లాడుతూ... సుమారుగా 60 మంది కుటుంబాలు చేతివృత్తుల మీద పనిచేసుకుంటూ బతుకుతున్నారని,మెకానిక్‌లు అందరూ అద్దె షాపుల్లో ఉంటూ అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని, వీరందరికీ ప్రభుత్వం తరపున ఆటోనగర్ ఏర్పాటు చేసి ప్రభుత్వం అండగా నిలబడాలని హోం మంత్రి అనిత ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లమని అన్నారు. కార్యక్రమంలో ఎం. శివ రాజు, సిహెచ్ ఈశ్వరరావు,సతీష్,నాని, ఎన్ శివ,అప్పలరాజు మాధవ, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నేత కాశీవిశ్వనాథ్‌పై చర్యలు తీసుకోవాలి

పాయకరావుపేట రూరల్, మే 1, ప్రభాతవార్త : మండలంలోని రాజవరంలో సర్వే నెంబరు 82 లో గల ప్రభుత్వ గ్రామ కంఠం భూమి (మాదిగ దిబ్బ) ను అన్యాయంగా ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేపట్టిన తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట మండల ప్రధాన కార్యదర్శి బొందు కాశీ విశ్వనాథ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాజవరం పంచాయతీ, గజపతినగరం గ్రామానికి చెందిన మాదిగలు డిమాండ్ చేశారు. కాశీ విశ్వనాథ్ ఇంటి నిర్మాణం ప్రారంభించిన గ్రామ కంఠం భూమిలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నిరుపేదలైన మాదిగలు మాట్లాడుతూ... రాజవరం సర్వే నెంబరు 82 లో య. 2.08 సెంట్లు ప్రభుత్వ గ్రామ కంఠం భూమి ఉందని, ఈ భూమిని గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని అమ్మకాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అందువలన రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఈ భూమిని పేదలమైన మాకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయమై ఆర్ఐ త్రినాథ్ ను వివరణ కోరగా... రాజవరంలో సర్వే నెంబరు 82 లో ఉన్న భూమి గ్రామ కంఠం అన్నారు. ప్రస్తుతం గ్రామంలో ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేపడితే తప్పనిసరిగా పంచాయతీ స్పెషల్ ఆఫీసరు, రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ యజ్జల సత్యనారాయణ (అన్నవరం), కాకాడ కృష్ణ, రాయి తాతారావు, రాయి రమణ, ఏడిద సింహాచలం, రాయి చిన్న, ఏడిద కృష్ణ, కాకాడ గంగరాజు, గంపల గోవిందు, ఏడిద తాతారావు, కాపారపు అప్పలనర్స, ఏడిద లక్ష్మీ, వేమగిరి ఎల్లయమ్మ, ఏడిద నాగమణి, కాకాడ తులసి, కాకాడ మార్తమ్మ, సర్వేపల్లి భారతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు



నక్కపల్లి , మే 1, ప్రభాతవార్త : మండలంలో ఈరోజు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే)ను సిఐటియు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి ఆటో స్టాండ్, సిఐటియు కార్యాలయం, ఉపమాక, రాజయ్యపేట, వేంపాడు గ్రామాలలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మనబాల రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. దుర్గారాణి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకొస్తున్న లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేసి, ఎనిమిది గంటల పని విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు పిక్కి శ్రీను, కొర్ర ప్రసాద్,గిరి, నాగు, బుజ్జి, కనకరాజు, పెద్ద ఎత్తున్న కార్మికులు పాల్గొన్నారు.

2skl13:2skl13.qxd 01-05-2026 22:42 Page 1

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : కూన

ఆమదాలవలస, మే 1 ప్రభాతవార్త : పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా కూటమి ప్రభుత్వం ఉంటుం దని ఎమ్మెల్యే, పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పొందూరు మండలం లోని బురిడీ కంచరాం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, అర్హులందరికీ న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు, విడో మహిళలకి అనేక వర్గాలకు ప్రభుత్వం చేయూత నిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని, ఎవరు నిరాశ చెందవద్దని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుసటి రోజు నుండే వృద్ధులుకి నాలుగు వేలు, వికలాంగులకు రూ.6 వేలు, శాశ్వత వికలాంగులకు రూ.15 వేలు రూపాయలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో వి.మురళి, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతర సాధనే లక్ష్యంగా..

కంచిలి, మే 1 ప్రభాతవార్త : బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హాసిని 589 మార్కులు సాధించింది. ఉపాధ్యా యులు, విద్యాశాఖ అందించిన మోడల్ పేపర్లు క్వశ్చన్ బ్యాంకులతో నిరంతర సాధనే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదింటి కుసుమం 589 మార్కులతో మెరిసింది. ఈ సందర్భంగా విద్యార్థిని హాసిని మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులతో క్రమపద్ధతి లో చేయించిన సాధన నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచినట్టు ఆమె పేర్కొంది. దీనికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు రూపొందించిన వందరోజుల ప్రణాళిక ఉపయోగపడినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, గ్రామ పెద్దలు, యువత సింహాద్రి హాసిని (589), అలాగే బద్రి మధులత (574) ను నియోజకవర్గ శాసనసభ్యులు బెందాళం అశోక్ చేతులు మీదుగా తన కార్యాలయంలో ఘన సన్మానం చేశారు. ఎమ్మెల్యే అశోక్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు హాసిని మధుమతితో ముచ్చటిస్తూ తల్లిదండ్రులకు గ్రామానికి ముఖ్యంగా నాకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన మీరు ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఈ సందర్భంగా కోరారు. సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, గ్రామ పెద్దలు బద్రి సుబ్బారావు, జానకిరామ్, బద్రీనాథ్ బద్రి ఢిల్లీరావు, లోకనాథం, మాధవరావు, విజయ కుమారి, ఉపాధ్యాయులు కాంతారావు, నిరంజన్ ఖడంగా, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళింగ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కూన శంకుస్థాపన

ఆమదాలవలస, మే 1 ప్రభాతవార్త : కళింగవాడి గా కాలింగ భవనానికి శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం విజ యనగరంలో కళింగ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి సామాజిక భవనాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కళింగ సంఘం సభ్యులు ఐక్యంగా ముందుకు వచ్చి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి భవనాలు సామాజిక, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలకు ఈ భవనాలు కేంద్ర బిందువుగా నిలుస్తాయని అన్నారు. ప్రజల ఐక్యత, సేవా భావం మరియు సమాజ పురోగతికి కాలింగ భవనం ఒక ప్రతీకగా నిలవాలని ఎమ్మెల్యే రవికుమార్ ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తుందని, సామాజిక వర్గాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం కళింగ సంక్షేమ సేవా సంఘం ప్రజలు ఎమ్మెల్యే రవికుమార్ ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ భవన నిర్మాణ స్థల దాత అయిన హనుమంతు కృష్ణారావుకు ఎమ్మెల్యే రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా టిడిపి అధ్యక్షులు మొదలవలస రమేష్, విజయనగరం అధ్యక్షులు పేడాడ జనార్ధనరావు, హైదరాబాద్ బీసీ అధ్యక్షులు బొడ్డేపల్లి శ్రీరామచంద్రమూర్తి, దుప్పల వెంకట్రావు, యువకులు, మహిళలు, కాలింగ పెద్దలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కవిటి, మే 1 ప్రభాతవార్త : పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ కార్యక్రమం శుక్రవారం కవిటి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఇచ్ఛా పురం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ఇద్దివానిపాలెం గ్రామానికి చెందిన గుడియా హేమలత (దామోదర్ గారి భార్య), గోవింద ఎల్లమ్మ (ధనరాజు గారి భార్య)లకు సామాజిక పింఛన్లు అందజేశారు. అలాగే కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కొరియా రుద్రయ్యకు ఎమ్మెల్యే డా. అశోక్ బాబు చేతుల మీదుగా సీకేడీ పింఛన్ మంజూరు చేసి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు రమేష్, పొందల కృష్ణారావు, పురుషోత్తం, ఏవో శ్రీనివాసరెడ్డి, నాలుగు మండలాల లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కవిటి, మే 1 ప్రభాతవార్త : కేంద్ర పౌర విమా నయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ శుక్రవారం కవిటి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకా రం చుట్టారు. ముందుగా ఆర్.కరాపాడులో రైల్వే ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జాడుపూడి ఆర్ఎస్ సమీపంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ పనులు పూర్తయితే రాకపోకలకు సౌలభ్యం కలిగి, ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని తెలిపారు. తదుపరి బసవకొత్తూరులో నిర్వహించిన ప్రజా సమావేశంలో పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధే తమ లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు నాయకులకు ఘన స్వాగతం పలికారు.

కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్న కేంద్రం

కోటబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త : దశాబ్దాలు కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు వేస్తుందని సిఐటియు టెక్కలి డివిజన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం 140 మేడే సందర్భంగా పెద్ద చెరువు అవరణలో సిఐటియు జెండాని ఆవిష్కరించి ఎగురవేశారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగ ఫలమే ఈ మేడే అన్నారు. దేశంలో కేంద్రంలో పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం ఈ రోజు కార్మిక చట్టాలను లేబర్ కోర్టుగా మార్చి కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ విధానాన్ని కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్నా మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న పార్టీలను చరమ గీతం పడతారని హెచ్చరించారు. కోర్టు అవరణ నుంచి సిఐటీయు మరియు యుటీఎఫ్ నాయకులు ర్యాలీ నిర్వహించి పలు నినాదాలు చేశారు. యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు, సిఐటియు నాయకులు సామ సంజీవరావు, బోడేల ఆనందరావు, రొక్కం నీలకంఠేశ్వరరావు, మన్మధరావు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు సన్మానం

ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త : జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ధర్మపురంలో ఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 500 పైబడి మార్కుల సాధించిన 25 మంది విద్యార్థులకు సన్మానించారు. కా ర్యక్రమంలో ఎంఈవో 2, ప్రధానోపాధ్యాయులు ఎస్. విశ్వనాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉమిలాడలో వితంతు పింఛన్లు పునరుద్ధరణ

సంతబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త: మండలం ఉమిలాడ గ్రామ పంచాయతీలో లండ వెంకటమ్మ మెట్ట ఆదిలక్ష్మికి వితంతు పింఛన్లు హైకోర్టు ఆదేశాలు మేరకు పునరుద్దరణ జరిగింది. ఈ పంచాయతీలో ఉన్న వితంతు పింఛన్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిలిపి వేశారు. ఈ మేరకు శుక్రవారం పునరుద్దరణ పింఛన్లును వైయస్సార్సీపి స్టేట్ జాయింట్ సెక్రటరీ కెళ్ళి జగన్నాయకులు (గోవింద్), సంతబొమ్మాళి మండలం ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు హనుమంత అప్పలనాయుడు, ముగి చిరంజీవి, మేరుగు కాంతారావు, మైలపల్లి ఓంకార్, కారి గణపతిరావు, మేరుగు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలోనే సామాన్యుడికి నిజమైన స్వాతంత్ర్యం

కోటబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త : కూటమి పాలనలోనే సామాన్యుడికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల సింహాచలం అన్నారు. శుక్రవారం పాకివలస గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎంతో పారదర్శకంగా చేపట్టారు. ప్రతినెల సకాలంలో పింఛను ఇంటి వద్దకు తీసుకెళ్లి అందించడం ద్వారా సామాన్యుడికి జీవం పోస్తున్నట్లు అనిపిస్తుందని, అందుకే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుల నాయకత్వంలో టెక్కలి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు నిజంగా హర్షించదగ్గ విషయమన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం విధానం పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. ఇలాంటి నేతలు మనకు ఉండడం మన పూర్వజన్మ సుకృతం అని సింహాచలం కొనియాడారు. అటువంటి నేతలకు మనం జీవితాంతం మరవకూడదని వారి రుణం ఎన్నటికీ మనం తీర్చుకోలేమని అన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

లలితకుమారి సేవలు అమోఘం

వీరఘట్టం, మే 1 ప్రభాతవార్త : వైద్య ఆరోగ్య రంగంలో లలిత కుమారి సేవలు అమోఘమని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పాజి గౌతం కొనియాడారు. ఇక్కడ హెచ్.వి.గా పని చేస్తూ నత్తల లలిత కుమారి పదవీ విరమణ గావించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లలిత కుమారి చేసిన సేవలు ప్రసంశనీయమని, ఉద్యోగులు బాధ్యతతో పని చేసిన నాడే మంచి గుర్తింపు నిస్తుందన్నారు. డివిజనల్ పౌర సంబంధాల అధికారి నత్తల రాజు మాట్లాడుతూ ఉద్యోగులు చేసిన సేవలే అటు ప్రజల్లోను, ఇటు అధికారుల్లోనూ గుర్తింపుతో పాటు, గౌరవాన్ని కూడా ఇస్తాయని ఆయన కొనియాడారు. ప్రభుత్వం ఉద్యోగుల ఎంత బాగా పనిచేసినా పదవీ విరమణ సహజమని, ఇది ప్రతి ఒక్కరికి ఉంటుందని అన్నారు. లలిత కుమారి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఉదంపూర్‌లో పనిచేయుచున్న కల్నల్ పెంకి కిషోర్ కుమార్ మాట్లాడుతూ అధికారులు నిర్ణయించిన లక్ష్యాలు ఉద్యోగులు సాధిస్తే అవే ఉద్యోగికి గుర్తింపు నిస్తుందన్నారు. డాక్టర్ తేజ్ రత్నరాజ్, డాక్టర్ సుధీర్ జాకబ్, డాక్టర్ స్వాతి, ఉపాధ్యాయులు కురమాన కృపారావు, జ్యోతి, రాజమణి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి. నత్తల లలిత కుమారిని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. సన్మాన గ్రహీత హెచ్.వి. నత్తల లలిత కుమారి మాట్లాడుతూ కార్యక్రమంలో విధి నిర్వహణలో తమ వంతు సహాయ సహకారాలు అందించిన వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

కార్మికుల హక్కుల రక్షణకు ఐక్యంగా పోరుదుదాం

కొత్తూరు, మే 1 ప్రభాతవార్త : మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సిఐటియు కన్వీనర్ పనస రమేష్, జిల్లా నేత దండు ప్రకాశరావు పిలుపునిచ్చారు. 140వ మేడే వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం కొత్తూరు మండల కేంద్రంలో సిఐటియు పతాకాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం తమ ఐక్యతను చాటుకునే దీక్షా దినం మేడే అని, ఈ రోజున ప్రపంచంలోని అన్ని ఖండాల్లో ఎర్రజెండా సగర్వంగా ఎగురుతుందని కొనియాడారు. ఎన్నో పోరాటాలు, ఉరికొయ్యలు, ఆత్మబలిదానాల త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పనిదినం సహా 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం దేశంలో ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, వేతనాలు మాత్రం పాతాళంలో ఉన్నాయని, కనీస వేతనాలు ఇవ్వకుండా కుటుంబాలను ఏ విధంగా పోషిస్తారని పాలకులను ప్రశ్నించారు. తక్షణమే కనీస వేతనం 30 వేల రూపాయలు అమలు చేయాలని, ఎన్నికల హామీ మేరకు స్కీమ్ వర్కర్ల వేతనాలు పెంచి, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పి.కృష్ణ, సూర్యనారాయణ, రాము, శ్రీను, జమ్మయ్య, ఆనంద్, అప్పన్న, వసంతరావు, గోవిందమ్మ, సుశీల, కళావతి, వెంకటరావు , తదితరులు పాల్గొని మేడే నినాదాలతో హోరెత్తించారు.

ఇచ్ఛాపురం చేరుకున్న గోరక్ష రథయాత్ర

ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త : గోమాతను రక్షించే యోచనతో చేపడుతున్న గోరక్షా రథయాత్ర శుక్రవారం ఇచ్ఛాపురం చేరుకుంది. ఇచ్ఛాపురం చేరుకున్న ఈ బృందానికి జి.సాయికామేష్ ఆశ్రయం కల్పించి ఆహారాన్ని అందించారు. ధన సహాయం చేశారు. కరపత్రాన్ని ఆవిష్కరించారు. శ్రీశైలం ఉపాశకులు అభినవ కళ్యాణ బాబ్జిని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజల్ని ఉద్దేశిస్తూ గోమాతను శాస్త్రోక్తంగా పూజించమని తెలిపారు. గోమాత పాలు సర్వమానవాళికి ఆరోగ్య ప్రదాయినిగా ఉండడం వల్ల, కామధేనువు అంశగా పూజ చేయడం మానవాళి బాధ్యత. కొందరు వ్యక్తులు గోవధకు పాల్పడుతున్నారు. అటువంటి వ్యక్తుల నుంచి ఆవులను రక్షించి గోశాలకు పంచాలని అన్నారు. గోమాతను రక్షించండి, పూజించండి. ఇది ప్రతి వ్యక్తి బాధ్యత. కార్యక్రమంలో ప్రజలు, బిజెపి నాయకులు, బృందంలోని వ్యక్తులు పాల్గొన్నారు.

రసాయనాలు వీడుదాం.. భూసారాన్ని కాపాడుదాం

కొత్తూరు, మే 1 ప్రభాతవార్త : బ. ా సా ంా ని ్న పెంపొందించి, రైతులకు అదనపు ఆదాయాన్ని అందించే లక్ష్యంతో మండల పరిధిలోని పారాపురం గ్రామంలో ముందస్తు రుతుపవన పొడి విత్తన సాగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ అధికారులు హేమసుందర్, ప్రకాష్, మండల అభివృద్ధి అధికారిణి స్వర్ణలత, గ్రామ మాజీ సర్పంచ్ రత్నాలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు సాగు పద్ధతులపై కీలక సూచనలు చేశారు. ఒక ఎకరానికి పది జాతులకు చెందిన ముప్పై రకాల విత్తనాలను, సుమారు పదిహేను కిలోల మోతాదులో విత్తుకోవాలని అధికారులు రైతులకు వివరించారు. నవధాన్యాల సాగు వల్ల భూమికి సహజసిద్ధమైన సారం లభిస్తుందని, రసాయన ఎరువుల వాడకం గణనీయంగా తగ్గుతుందని వారు పేర్కొన్నారు. రకరకాల పంటలు వేయడం ద్వారా భూమిలో మేలు చేసే సూక్ష్మజీవులు వృద్ధి చెంది, చీడపీడల నివారణకు దోహదపడతాయని, తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారులు ముసలయ్య, సూర్యనారాయణ, కార్యకర్తలు భూదేవి, కృష్ణవేణి, గీత, రూప, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

రణస్థలం, మే 1 ప్రభాతవార్త : దేశంలో 18 రాష్ట్రాల్లో, 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజక కులస్తులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ఒకే దేశం ఒకే జీఎస్టీ విధానం అమలు మాదిరిగా మన రాష్ట్రంలో కూడా రజక కులస్తులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా రణస్థలం విచ్చేసిన డెడికేటెడ్ కమీషన్ రాజీవ్ రంజాన్ మిశ్రాకు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము రజక సంఘ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే రజక కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా చాలా వెనుకబడి ఉన్నారని అటువంటి రజక కులస్తులను ఎన్డీఏ ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహించాలని వారు కోరారు. రజక కులస్థులకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించడంతో పాటు గ్రామ స్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కూడా సీట్లు కేటాయించాలని కోరారు. రజక కులస్థులను ఎస్సీ రిజర్వేషన్ కల్పిస్తామని, అలాగే రాజకీయంగా ప్రోత్సహిస్తామని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన జయహో బీసీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన హామీని అమలు చేసి రజక కులస్తులకు అండగా నిలవాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రజక సంఘం నాయకులు సోపేటి రామారావు, ధమరసింగి మహాలక్ష్మి, నౌపడ రామారావు, భాస్కర్, తదితరులు ఉన్నారు.

వెనుకబడిన బీసీల రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి

రణస్థలం, మే 1 ప్రభాతవార్త : వెనుకబడిన బీసీలకు కల్పించిన రిజర్వేషన్‌ను 44 శాతానికి పెంచాలని శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా రణస్థలం విచ్చేసిన డెడికేటెడ్ కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రాకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎచ్చెర్ల అధ్యక్షులు ముద్దాడ రాజశేఖర్ వినతిపత్రం అందజేశారు. వెనుకబడిన బీసీ కులాలకు రుణాలు మంజూరు చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారికి చట్ట సభల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు.

శ్రీకాకుళం వార్త

పది పరీక్షల్లో కేజీబీవీ విజయదుందుభి

జలుమూరు, మే 1 ప్రభాతవార్త : మండలం లోని పది ఫలితాలలో అత్యధిక మార్కులు జడ్పీ హెచ్ఎస్ యలమంచిలి విద్యార్థిని సిహెచ్ యశ్వంత్ 589/100, అదేవిధంగా కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 2025-26 విద్యా సంవ త్సరములో ఎస్ఎస్‌సి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఏ.యశోద ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాలకు చెందిన కే.మమత 566/600 ప్రథమ స్థానం సాధించగా, ఎం.నవీన్ 563 ద్వితీయ, ఎల్.నిత్యశ్రీ 561, తృతీయ, వి.భార్గవి 556 మార్కులతో విజయదుందబి మోగించారు. వీరితోపాటు మరో నలుగురు విద్యార్థినిలు 550కి పైగా మార్కులు సాధించగా, ఎనిమిది మంది విద్యార్థులు 500-550 మార్కులు సాధించి కీర్తి ప్రతిష్టను ఇనుముడింప చేశారు. తమ పిల్లలను మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దిన ప్రిన్సిపాల్ ఏ.యశోదకు, మంచిగా బోధించిన ఉపాధ్యాయ బృందమునకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పది ఫలితాలలో కార్పొరేట్ విద్యకు దీటుగా మండలంలో మంచి ఫలితాలను ఇచ్చినందుకు ప్రత్యేకంగా మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

విద్యతోపాటు క్రీడలు అవసరం

బూర్జ, మే 1 ప్రభాతవార్త : విద్యార్థులకు చదువు సంస్కారంతో పాటు క్రీడాలు కూడా చాలా అవసరమని మండల విద్యా శాఖ అధికారులు శ్యామసుందర్, ధనుంజయరావు, మాజీ సర్పంచ్ కోరికాన వెంకట శివ సాయి, సీతారామ రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని కే.కే.రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ప్రభుత్వ పోలీస్, ఆర్మీ, నేవీ వంటి ప్రభుత్వ ఉద్యోగాలకు ఈ శిక్షణ ఎంతో దోహద పడుతుందన్నారు. టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకొని ఉన్నత స్థానంలో నిలవాలని వారు కోరారు. టీడీపీ నాయకుడు కత్తెర అశోక్ కుమార్ హెచ్. ఎం. వై.మాలశ్రీ, గోపి, పి.ఈ.టి ఈది అప్పన్న, సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిత్తువలసలో విద్యుత్ షాక్‌కు గురై ఒకరి మృతి

సంతకవిటి, మే 1 ప్రభాతవార్త : తమ్ముడు పెళ్లి గురించి వచ్చి పనులు ప్రారంభించేందుకు ఒక్కొక్కరుగా నిద్ర నుంచి మేల్కొని స్నానాలు చేస్తున్నారు. ఇంతలో పెళ్లికొడుకు అన్న సతీష్ కూడా స్నానం చేసేందుకు వెళ్ళాడు. స్నానం చేసి తడిపిన లుంగీని ఆరబెట్టే ప్రయత్నంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడ పడిపోయాడు. పెళ్లికి లాగించిన లైటింగ్ సెట్ సీరియల్ బల్బులు ఆ కుటుంబాల పాలిట యమపాశంగా మారాయి. ఎస్ఐ ఆర్.గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారం మిత్తువలస గ్రామానికి చెందిన పొన్నాడ వెంకటరమణారావు తృతీయ కుమారుడు దీపక్ కుమార్‌కు నెల్లూరు పట్టణానికి చెందిన తేజతో వివాహం జరగాల్సి ఉంది. ఇంతలో రమణారావు రెండవ కుమారుడు సతీష్‌కు విద్యుత్ షాక్ తగలడంతో శ్రీకాకుళం ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రి రామారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిర్తివలస గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు

సీతంపేట, మే 1 ప్రభాతవార్త : మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఐదు రోజులు జైలు శిక్ష మరో ఐదు దగ్గరికి ఒక్కొక్కరికి 2500 రూపాయలు జరిమానా విధిస్తూ పాలకొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు సీతంపేట ఎస్సై వై.అమ్మన్నరావు తెలిపారు. ఇటీవల సీతంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ ఆరుగురు వ్యక్తులు పట్టుబడగా సదరుఆరుగురు వ్యక్తులను పాలకొండ ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ వారి ముందు హాజరుపరచగా అందులో ఒక వ్యక్తికి ఐదు రోజులు జైలు శిక్ష , మిగతా ఐదుగురు వ్యక్తులకు కూడా ఒక్కొక్కరికి 2500 రూపాయలు జరిమానా విధించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపినా మద్యం సేవించి వాహనం నడిపినా సదరు వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనం నడిపిన ప్రతి ఒక్కరు మద్యం సేవించకుండా, హెల్మెట్ ధరించి వాహనం నడపవల్సిందిగా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పాతపట్నం, మే 1 ప్రభాతవార్త : పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని కాపువీధి, శివ శంకర్ కాలనీ మరియు దువ్వారి వీధుల్లో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పైల బాబ్జి,పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నీలమణి దుర్గా ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, పంచాయతీ ఈఓ వి రామచంద్రరావు పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, వృద్ధులు, వికలాంగులు మరియు వితంతువులకు ఆసరాగా నిలిచేందుకు పెన్షన్లను ఇంటి వద్దకే అందిస్తున్నట్లు వారు తెలిపారు. పెన్షన్ తీసుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులకు కనీస మద్దతు ధర అందించాలి : రెడ్డిశాంతి

పాతపట్నం, మే 1 ప్రభాతవార్త : వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం పాతపట్నం మండలంలోని కొరసవాడ, కాగువాడ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మొక్కజొన్న రైతులతో సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పంట చేతికొచ్చిన తరుణంలో ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని వారు వాపోయారు. పర్యటనలో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మత్స్యకార గ్రామాల అభ్యున్నతే ధ్యేయం : ఎంపీ

శ్రీకాకుళం, మే 1 ప్రభాతవార్త : మత్స్య సాగర మాల పథకం, సోలార్ లైట్ల ఏర్పాటు, మత్స్యకార గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కింజరాపు పేర్కొన్నారు. శుక్రవారం మత్స్యకార గ్రామాల పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరు గుపరచడం, తీర ప్రాంత గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన సంకల్పమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, గ్రామాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

సీతంపేట మే 1 ప్రభాత వార్త : మండలంలో గురు వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం జంపర్ కోటలో నిర్వ హించే అంత్యక్రియలకు ఆయన పాల్గొన్నారు. మృతుల కుటుంబాలకు ఓదార్చారు. దహన సంస్కారల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేశారు.

CHANGE OF NAME

I, under signed NAIDU SOUDAR RAJAN (Old Name) S/o Naidu Venkata Someswara rao R/o Bank Colony, Bobbili-535558, Vizianagaram Dist, Andhra Pradesh. Changing my name from NAIDU SOUDAR RAJAN (Old Name) to NAIDU SOUNDAR RAJAN (New Name) shall hence forth I am being called as NAIDU SOUNDAR RAJAN (New Name) S/o Naidu Venkata Somesw ara rao for all purpose.

2-5Pg9th cheli.qxd:2-5Pg9th cheli.qxd 1/1/02 6:26 AM Page 1

వేసవిలో సౌకర్యంగా ..

ఫ్యాషన్ ఫ్యాషన్

అసలే ఎండలు పెరుగుతున్నాయి. అందుకు మనం ఎంచుకునేది ఇంట్లో సాధారణంగా నైటీయే అవుతుంది కదా! సాధారణ నైటీలతో వచ్చే చిక్కేంటంటే పైనుంచి కిందకి ఒకేలా ఉండి చూడడానికి కొంచెం ఎబ్బెట్టుగా ఉంటాయి. ఇలాంటి ఇబ్బందులేమీ లేకుండా త్రీ ఫోర్త్, అంతకంటే తక్కువ లెంత్‌లో కూడా చూడడానికి గౌనులా ఉండే నైట్‌వేర్‌లు ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చేశాయి. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఓ లెగ్గింగ్ వేసుకోవచ్చు. క్రేప్, కాటన్, శాటిన్, సిల్క్, రేయాన్. లాంటి ఎన్నో రకాల్లో అందుబాటులో ఉంటుంన్నాయి. తక్కువ బరువుతో,అచ్చం డ్రెస్సుల్లానే ఉండే ఈ నైట్‌వేర్‌లు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి.

చిట్కా: మురికిగావున్న నీరు కలుషితమయిన బలంకాకుండా వాటర్‌ఫిల్టర్‌లోని నీటిని త్రాగటం ఆరోగ్యకరం. కొత్తక్యాండిల్ బిగించబోయేముందు ఆ క్యాండిల్స్ నీళ్ళలో మునిగేటట్లుగా ఒకటి రెండురోజులు నీళ్లలో నానపెట్టి ఆ తర్వాతానే ఉపయోగించాలి. కొత్త క్యాండిట్ బిగించిన తర్వాత ఫిల్టరయిన నీళ్ల మట్టివాసన వస్తాయి. వారానికి రెండు మూడుసార్లు వాటర్‌ఫిల్టర్ క్యాండిల్స్‌ను శుభ్రం చేయాలి. లేకపోతే క్యాండిల్స్ మురికి అవటమే కాకుండా క్యాండిల్స్ అమర్చిన డబ్బాలో అడుగున మట్టిచారలు పేరుకొని ఫిల్టర్ మురికి అవుతుంది. క్యాండిల్స్‌ను శుభ్రపరచటానికి దానికోసం చేయబడిన ప్రత్యేకమైన బ్రష్‌నే ఉపయోగించడం మంచిది.

కుండ నీళ్లే శ్రేష్ఠం !

ఎండలు మండుతున్నాయి. ఈ వేడి నుంచి సేద తీరాలి. డీహైడ్రేషన్ బారిన పడకూడదంటే కుండీనళ్లు తాగాలి! ఎందుకంటారా.. కుండ నీళ్లలో సహజసిద్ధంగా పొటాసియం, కాల్షియం, మెగ్నీషియం, మొదలైనవి విడుదలై శరీరానికి మేలు చేస్తాయి. వేసవిలో వడదెబ్బ సాధారణ సమస్య. మట్టి కుండలోని ఖనిజాలు వడ దెబ్బను నిరోధిస్తాయి. మనం తినే ఆహారం ఆమ్లంగా మారి శరీరంలో విషాన్ని సృష్టిస్తుంటుంది. ఆల్కలిన్ స్వభావం కలిగిన కుండ నీళ్ల దాన్ని నివారిస్తాయి. ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉప శమనం కలిగిస్తాయి. ప్లాస్టిక్ బాటిళ్లలోని ఫ్రిజ్ నీళ్ల హాని చేస్తాయి. రసాయనాల్లేని కుండనీరే శ్రేష్ఠం. ఈ నీటితో నాలుక తడారిపోవడం, కడుపులో మంట, అజీర్ణం లాంటి సమస్యలు తలెత్తవు. య కుండ నీరు శరీరంలో సమతుల్యతకు దోహదం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. కుండలో నీళ్ల కొద్దికొద్దిగా ఆవిరవడం వల్ల చుట్టూ వాతావరణం కొంత చల్లబడుతుంది. కరెంట్ సాయంతో గాక.. సహజంగా చల్లబడే కుండనీరు దాహం తీర్చి, ఉపశమనం కలిగిస్తుంది. తాజాగా ఉండే ఈ నీటికి ప్రత్యేక రుచి, వాసన తోడవుతాయి కదా. ◻

సత్యమే భగవంతుడు

అదాక్ మహా అరణ్యం. ఆ అరణ్యంలో ఒక ఋషి తపస్సు చేసుకుంటూ ఉండేవాడు. ఒక రోజున ఆయన ఆ శ్రమంలోకి ఒక వేటగాడు మృగాన్ని తరముతూలోనికి రావడం చూశాడు. అతను వెంటపడుతున్న మృగం ముందే వచ్చి ఆశ్రమంలో ఒక మూలకు చేరడం ఆ ఋషి గమనించాడు. వేటగాడువచ్చి ఒక మృగం ఇటువైపుగా పరుగెత్తుకుంటూ వచ్చింది. మీరు చూశారా అని అడిగాడు. చూడలేదు అంటే అసత్య మాడినట్లే అవుతుంది. చూశాను అంటే ఆ మృగాన్ని పట్టి వేటగాడు చంపేస్తాడు. ఋషి కొంచెం ఆలోచించి ఈ విధంగా సమాధానం చెప్పాడు. నాయనా ఏది చూసిందో అది మాట్లాడలేదు. ఏది మాట్లాడగలదో అది చూడలేదు, అని చెప్పి కనులు మూసుకుని ధ్యానం ప్రారంభించాడు. ఆ విధంగానే కొన్ని సంకట పరిస్థితుల్లో, సత్యంగానీ అసత్యంగానీ, ఏదీ చెప్ప కూడదు. దీనినే ఆపద్ధర్మం అంటారు. సత్యంను చెప్పి మరొకరికి కీడు కలిగే టట్లుగా చేయరాదు. సమాజంలో వ్యవహారించ ేవారు. 'నొప్పింపక తానొవ్వక' అన్నట్లుగా వ్యవహారించాలి. ఈ ప్రపంచం సత్యం నుండే పుట్టింది. సత్యం చేతనే పోషింపబడుతున్నది. సత్యమునందే ఐక్యం అయిపోతున్నది. 'త్రికాలా బాధ్యం సత్యం' ఎప్పటికీ మారనిది సత్యం. ఎప్పటికీ ఉండేదే సత్యం. సర్వమూ పోయినా, సత్యం ఒక్కటి మాత్రమే శాశ్వతంగా నిలిచి వుంటుంది. అట్టి సత్యమే భగవంతుడు.

\- డా॥పులివర్తి కృష్ణమూర్తి

ఆరోగ్య భాగ్యం 'కాలీఫ్లవర్' బలవర్ధకమైన ఆహారం

డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

గోబీ 65, గోబీ మంచూరియా, గోబీరైస్‌తో రకరకాల వంటకాలు తయారు చేయడం వల్ల వాటిని తినడం నేటి తరం ఫ్యాషన్ అయిందనే చెప్పాలి. ఏ రోగాన్ని ఆరికడుతుందో ఆ రోగాన్నే తెచ్చిపెట్టేదానిలాగా మార్చుకొని కాలీఫవర్‌ని తినలనుకోవటం కొన్ని ఆరోగ్యానికి చేటు తెచ్చుకోవడమే అని చెప్పవచ్చు. ఎందుకంటే దీన్ని అధిక ఉష్ణోగ్రతలో వండడం వల్ల ఎక్రిలమైడ్ అనే విషరసాయనం పుట్టి అది కేన్సర్‌కి కారణం అవుతుందే కాని దానిలో ఉండే సహజంగా ఉండే కేన్సర్‌ని నిరోధించే గుణాలు నశించిపోవడమే దీనికి కారణం. మన ఆధునిక అలవాట్ల వల్ల కాలీఫవర్‌లోని అతి తక్కువ కేలరీలతో అతి తక్కువ క్రొవ్వు పదార్థాలతో కూడిన అధిక బలవర్ధకమైన ఆహారాన్ని ఏ విధంగా వాడుకుంటున్నామో తెలుసుకుందాం. దీన్ని వండడానికి తక్కువ నూనె తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ మసాలాలు అవసరం వీటిని ఉప్పునీళ్ళలో 10-20 నిమిషాలుంచి మరిగే నీళ్ళలో వేసి రెండు లేక మూడు నిమిషాల సేపు ఉడకనిస్తే సరిపోతుంది లేదా సలాడ్ రూపంలో పచ్చిగా తినగలిగితే ఇంకా మంచిదనే చెప్పాలి. కూరగాయల్లో అధిక విటమిన్ సి ఎక్కువగా ఉండేది కాలీఫ్లవంలోనే. 30-40 సె. డిగ్రీలలో దీన్ని వండితే దీనిలోని విటమిన్స్ ఆవిరైపోయి అనేక వ్యాధుల నివారణకి ముఖ్యంగా కేన్సర్ చికిత్సలో నిరూపయోగమైపోతుంది. కాలీఫ్లవర్ అనేది కొసవువ్వు, మట్టకొసు, ఫూల్‌గోబీ, గోబీ పువ్వు, కేతి అని వివిధ పేర్లతో వివిధ ప్రాంతాల్లో వ్యహరిస్తుంటారు. 12-13వ శతాబ్దంలో అంటే 2,000 సంవత్సరాల క్రితం అరబ్ వృక్షశాస్త్రజ్ఞులు మధ్యధరా ప్రాంతంలోని సైప్రస్ దీవిలో మొదట కనుగొన్నట్లు ఆధారాలున్నాయి. 14వ శతాబ్దంలో ఇది యూరోప్, ఇటలీకి డా.మూర్ ద్వారా వ్యాపించి అభివృద్ధి చెందింది. దీన్ని ఇటాలియన్లు 'కాలీషియోరీ'గా పిలుస్తారు. బాక్సర్ చెవి, ఆకారాన్ని కాలీఫ్లవర్‌తో పోలి ఉండడం వల్ల 'కాలీఫ్లవర్ చెవి' అనే పదం వచ్చింది. 1822 డా.జెన్సన్ బ్రిటిష్ వారి ద్వారా ఇండియాకా దీన్ని తీసుకొని రావడం విశేషం. ఇది భారత్‌లో దాదాపు 150 సంవత్సరాలుగా సాగులో ఉంది. ఇది భారత్‌లో యు.పి. కర్ణాటక పశ్చిమబెంగాల్, పంజాబ్ బీహార్.. ఉత్తర హిమాలయాలు, దక్షిణాన నీలగిరి కొండల్లో కూడా పెరుగుతాయి. ప్రపంచ వ్యాప్తంగా సాగు చేయబడుతున్న ఒక ముఖ్యమైన ఆహార పంటల్లో ఇది ఒకటి. కాలీఫ్లవర్ ఉత్పత్తిలో చైనా, భారత్, యుఎస్, మెక్సికో, స్పెయిన్ ముందంజలో ఉంది. ఇది కావోల్ఫియోర్ అనే ఇటాలియన్ పదం నుండి వచ్చింది. అంటే క్యాబేజీ పువ్వు అని అర్థం అలాగే ఇది లాటిన్ పదాలైన కౌలిస్ (క్యాబేజి), ఫ్లోస్ (పువ్వు) నుండి వచ్చింది. అంటే క్యాబేజీ అని అర్థం. అంటే గుండని శీర్ష భాగం కలిగిందని దీన్నే తల అని అంటారు. ఇది శీతాకాలంలో చల్లని వాతావర ణంలో పెరిగే ఒక కూరగాయ ఇది ఆగస్టు నుండి మార్చి వరకు పెరుగుతుంది. అయినప్పటికి సంవత్సరం పొడవుగా దొరికే కాలిఫ్లవర్‌ని వివిధ వంటకాల్లో వాడడం వల్ల దీన్ని సలాడ్‌బేల్ ఆఫ్ ది వరల్డ్ అని పిలుస్తారు. ఇది రుచికే కాకుండా అనేక పోషకాలున్న కూరగాయ. ఇది 1 1/2 అడుగులు మాత్రమే పెరుగుతుంది. దీని కాండం చాలా చిన్నదిగా ఉండి క్యాబేజీ మాదిరిగా మందంగా ఉం టుంది. దీని ఆకులు పెద్దవిగా, దీర్ఘచతుం ్రాకారంలో ఉంటాయి. పుష్పకాండాలు పొడవుగా మారక మందంగా, కండ కలిగినవిగా మారడం వల్ల గోళాకార చివరి కాంపాక్ట్ తల ఏర్పడుతుంది. ఇది 5 సెం.మీ కంటే ఎక్కువ వ్యాసం కల్గి ఉంటుంది. కొంతకాలం తర్వాత పూలకాండాలు పొడవుగా ఉండి వాటి అగ్రభాగాలు సాధా రణ పువ్వులుగా అభివృద్ధి చెందుతాయి. దీని పుష్పగుచ్ఛం 1-2 మీ. పొడవుంటాయి. దీని పండ్లు 4-5 మి.మీ వెడల్పు మరియు 10 సెం.మీ కంటే ఎక్కువ పొడవు గల మెత్తటి సిలిక్యూ లుగా మారతాయి. ఒక నిలిక్‌లో 10-30 విత్తనాలుంటాయి. ◻

ఇంట్లోనే పాప్‌కార్న్

సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషంపాటు ఉంచితే సరి. వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ◻

హిందీ వెండితెరకు సాయి పల్లవి

సౌత్ ఇండస్ట్రీలో సాయి పల్లవి ఎలాంటి ఇమేజ్ సంపాదించుకుందో చెప్పాల్సిన పనిలేదు. తెలుగు, తమిళ చిత్రాల్లో సాయి పల్లవి అంటే ఓ బ్రాండ్‌గా గుర్తింపు ఉంది. తాను రిజెక్ట్ చేసిన సినిమాలున్నాయి గానీ తనని రిజెక్ట్ చేసిన కథలు లేవు. అంతటి బలమైన ముద్రను రెండు భాషల్లోనూ వేయగలిగిన నేటి తరం ఏకైక నటి పల్లవి. తాజాగా ఈ బ్యూటీ బాలీవుడ్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. మిస్టర్ పర్ఫెక్ట్ నిస్ట్ అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా పరిచయమవుతున్న ఏక్ దిన్ సినిమాతో సాయి పల్లవి హిందీ వెండితెరకు పరిచయం అవుతుంది. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న నేడే రిలీజ్ అయింది. ఇక ఈ సినిమా షూటింగ్ సమయంలోనే సాయి పల్లవి అభినయం చూసి చిత్రబృందం మంత్ర ముగ్ధులైంది. ప్రివ్యూ చూసిన తర్వాత అమీర్ ఖాన్ అయితే ఏకంగా అభిమానిగానే మారిపోయారు. సాయి పల్లవి నటనకు ఫిదా అవ్వడమే కాక, ఆమెపై ప్రశంసల వర్షం కురిపించడం బిటౌన్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సాయి పల్లవిని ఏకంగా భారతీయ ఉత్తమ నటిగా ఆయన కీర్తించిన సంగతి తెలిసిందే. అమ్మడి నటనకు ఎంతో భావోద్వేగానికి సైతం గురయ్యారు. ఈనేపథ్యంలో అమీర్ ఖాన్ ఓ సంచ లన నిర్ణయం తీసుకున్నట్లు బీటౌన్ లో ప్రచారం మొదలైంది. సాయి పల్లవి ప్రతిభపై నమ్మకంతో అమీర్ ఖాన్ ఆమెకు మరో బంపర్ ఆఫర్ ఇచ్చారుట. అమీర్ ఖాన్ హీరోగా నటించే తదుపరి భారీ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన పాత్రను సాయి పల్లవికి ఆఫర్ చేసినట్లు సమాచారం. సాధారణంగా అమీర్ సినిమాల్లో పాత్రలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. అలాంటిది ఆయనే స్వయంగా ఒక నటిని ఎంచుకున్నారంటే ఆ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందో అర్థం చెప్పొచ్చు. సాయి పల్లవి కూడా అమీర్ వంటి లెజెండ్ కల్పిస్తున్న అవకాశాన్ని వెంటనే అంగీకరించినట్లు తెలుస్తోంది. దీంతో సాయి పల్లవి పేరు ఉత్తరాదిన మరోసారి మారు మ్రుగుతోంది.

'పెద్ది' సినిమా జూన్ 4న విడుదల

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా`పెద్ది విడుదలపై ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. ఈ చిత్రాన్ని 2026 జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. వేసవి సెలవుల కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా, జూన్ మొదటి వారంలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రామ్ చరణ్ ఒక పవర్‌ఫుల్ రెజ్లర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఈ సినిమాలో చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు, తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సహకారంతో వృద్ధి సినిమాస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. జూన్ 4న థియేటర్లలో`పెద్ది బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

తెర

సెల్ఫీ ఫోజులతో ఆకట్టుకుంటున్న బుట్ట బొమ్మ

అందులో భాగంగానే తాజాగా బ్లూ అవుట్ ఫిట్‌లో సెల్ఫీ ఫోజులతో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బుట్ట బొమ్మగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న పూజా హెగ్డే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకొని ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ గత కొంతకాలంగా సరైన అవకాశాలు లేక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ఒక్క హిట్ కోసం ఎదురుచూస్తోంది. ప్రస్తుతం హిందీలో, తమిళ్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టు కుంటున్న ఈమె ఇటు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కూడా అందాలు ఆరబోస్తూ మరింత ఫాలోయింగ్ పెంచుకునే పనిలో పడింది. అందులో భాగంగానే తాజాగా బ్లూ అవుట్ ఫిట్‌లో సెల్ఫీ ఫోజులతో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటు న్నాయి. మిడ్ నైట్ బ్లూ ఎంబ్రాయిడరీ లెహంగా ధరించిన ఈమె.. స్ట్రా ప్లేస్ బ్లౌజ్ ధరించి, డైమండ్ చౌకర్‌తో.. సహజ సిద్ధమైన స్ట్రెయిట్ హెయిర్‌తో తన అద్భుతమైన మేకోవర్ ను పూర్తి చేసింది. వ్యానిటీ మిర్రర్లో సెల్ఫీ ఫోజులతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి .ఇదిలా ఉండగా ఈమె హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది.

సిల్క్ చీరలో క్లాసిక్ లుక్ బ్యూటీ శ్రద్ధాదాస్

తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అభిమానులకు కునుకు లేకుండా చేస్తున్నాయి. అందం అభినయంతో ఆకట్టుకుంటూ అవకాశాలు అందుకుంటూ.. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దూసుకుపోతు న్నారు హీరోయిన్లు. సినిమాల ద్వారానే కాకుండా ఇటు సోషల్ మీడియా ద్వారా కూడా అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్‌ను పెంచుకుంటున్నారు.. ఈ క్రమంలోనే తన అందాలతో మెస్మరైజ్ చేస్తూ నడుము అందాలతో గిలిగింతలు పెట్టేస్తోంది బన్నీ బ్యూటీ శ్రద్ధాదాస్. అల్లు అర్జున్ హీరోగా వచ్చిన ఆర్య 2 సినిమాలో అల్లు అర్జున్ ని ప్రేమించే అమ్మాయి పాత్రలో చాలా చక్కగా ఒదిగి పోయింది ఈ ముద్దుగుమ్మ. అందులో ఈమె పెర్ఫార్మెన్స్ కి మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ అయి పోయిన శ్రద్ధాదాస్ తాజాగా లేటెస్ట్ ఫోటోషూట్ ను అభిమానులతో పంచుకుంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా క్రీం కలర్ సిల్క్ చీర కట్టుకొని అందాలతో హుయలు పోయింది. క్రీం కలర్ శారీ, బ్లౌజ్ ధరించి జుట్టును ఫ్రీగా వదిలేసి.. తన అందాలతో మెస్మరైజ్ చేసింది. పరదా చాటున అందాలు అధరహో అనే రేంజ్ లో శ్రద్ధాదాస్ షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇకపోతే తన నెక్‌ను ముత్యాలతో పొదిగిన చౌకర్తో ఫుల్ ఫిల్ చేయగా.. అదే ముత్యాలతో డిజైన్ చేసిన చేతి ఉంగరాలను ధరించి సింపుల్ లుక్ లో అందరి దృష్టిని ఆకట్టుకుంది శ్రద్ధదాస్ . తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అభిమానులకు కునుకు లేకుండా చేస్తున్నాయి.

తిరుమలలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య వివాహం

ఆధ్యాత్మి కతతో కూడిన పవిత్ర తిరుమలలో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య వివాహ బంధంలో అడుగు`ఎట్టారు. కర్ణాటక భవన్‌లో జరిగిన ఈ వేడుక సంప్రదాయం, ప్రేమ, కుటుంబ అనుబంధాలతో ఓ అద్భుతమైన వేడుకగా నిలిచింది. బెల్లంకొండ శ్రీనివాస్ - కావ్య వివాహ కార్యక్రమాలు సనాతన ధర్మాన్ని అను సరించి, అన్ని సంప్రదాయ క్రతువులతో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఇరువురు కుటుంబ సభ్యులు ప్రతి ఆచారంలో పాల్గొంటూ ఈ వేడుకకు ప్రత్యేకతను తీసుకు వచ్చారు. ఇది సంప్రదాయాల గౌరవం, ఆధునికత కలిసిన ఓ అందమైన వేడుకగా నిలిచింది. వేదికను ఆలయ వాతావర ణాన్ని ప్రతిబింబించేలా అద్భుతంగా అలంకరించారు. పూల అలంకరణలు, స్వర్ణ వర్ణ అలంకారాలు, సంప్రదాయ అలంకరణ కలిసి ఒక పవిత్రమైన దృశంగా నిలిచాయి. ఈ వేడుకలో సంప్రదాయాలకు ఇచ్చిన గౌరవం స్పష్టంగా కనిపించింది. సన్నిహిత కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జరిగిన ఈ వివాహం ఎంతో ఆత్మీయంగా సాగింది. ఆశీర్వాదాలు, సంప్రదాయాలు, వైభవం అన్నీ కలిసి ఈ వేడుకని మరింత ప్రత్యేకంగా నిలిపాయి. హైదరాబాద్‌లో గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించను న్నారు. సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, స్నేహితులు, ఆత్మీయులు పాల్గొనే ఈ కార్యక్రమం మరింత వైభవంగా జరగనుంది. ఈ ఆనంద క్షణాలకు మరో అందమైన అధ్యాయంగా రిసెప్షన్ నిలవనుంది.

జూన్ 5న 'అనకాపల్లి' గ్రాండ్ రిలీజ్



డిఫరెంట్ కంటెంట్‌తో, రా అండ్ రస్టిక్‌గా భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కంద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న చిత్రం`అనకాపల్లి. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కంద్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ట జంటగా నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కిన కూడా ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. ఈ మూవీని జూన్ 5న విడుదల చేయనున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేయగా అది అందరిలోనూ బజ్‌ను క్రియేట్ చేసింది. ఇక తాజాగా`అనకాపల్లి నుంచి జాతర సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటలో సంగీత స్టెప్పులు, గ్రాండియర్‌గా పాటను తెరకెక్కించిన తీరు, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ, మంగ్లీ గాత్రం ఇలా అన్నీ హైలెట్‌గా నిలుస్తున్నాయి. నిజంగానే ఓ జాతర చూస్తున్నామా? అన్న రేంజ్‌లో విజువల్స్ కనిపిస్తున్నాయి. ఇక ఈ పాటకు గణేష్ సలాది లిరిక్స్, దేవజండ్ బాణీ మరింత స్పెషల్ అట్రాక్షన్‌తా నిలిచాయి.

2vzm15:2vzm15.qxd 02-05-2026 00:33 Page 1

బొబ్బిలి ఘనంగా మే డే వేడుకలు

బొబ్బిలి, మే 1 ప్రభాతవార్త. బొబ్బిలి పట్టణంలో పట్టణ కళాసి సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు జరిగాయి. ముందుగా కళాసి సంఘం ఆఫీసులో మేడే జెండాను పట్టణ కళాసి సంఘం అధ్యక్షులు బోగాది అప్పలస్వామి ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీ ప్రారంభించి మార్కెట్ సెంటర్, బొమ్మ సెంటర్, వేణు గోపాల స్వామి కోవెల మీదుగా తాండ్ర పాపారాయ సెంటర్ బహిరంగ సభ వరకు జరిగింది. కళాసి సంఘం కార్యదర్శి దంతులూరి వర్మ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటల పని దినం కావాలని 1886లో కార్మికులు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి పోరాటం చేశారని అన్నారు. పోరాడుతున్న వీరిపై ప్రభుత్వం తుపాకులతో దాడి చేసిందని కార్మిక నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఉరిశిక్షలు అమలు జరిపిందని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ప్రతి సంవత్సరం మేడేను ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో ప్రపంచ ప్రజలందరిని ఆర్థిక సంక్షోభంలోకి నేడుతున్న అమెరికన్ సామ్రాజ్యవాద యుద్దోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుడాలని, కార్మిక వర్గ హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం సమైక్యంగా ఉద్యమించాలని, అసంఘటిత రంగ కార్మికుల కోసం సమగ్ర రక్షణ చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. ముఖ్య వక్తగా హాజరైన కార్మిక నగారా పత్రిక సంపాదకులు అడారి అప్పారావు గారు మాట్లాడుతూ మనదేశంలో ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను కరోనా సమయంలో ఎవరికి సంబంధం లేకుండా, కార్మిక సంఘాలతో కనీసం చర్చించకుండా తీసుకువచ్చారని ఈ లేబర్ కోడ్లను ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటో తారీకు నుండి అమలు చేస్తున్నారని, దీని ఫలితంగా చట్టబద్ధ పని దినం ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెరిగిందని ఇది కార్మికుల శ్రమశక్తిని దోపిడీ చేయడానికి తీసుకువచ్చిందేనని అన్నారు. మహిళలను నైట్ షిఫ్టుల్లో పని చేయించే విధానం ప్రవేశపెట్టారని దీనివలన మహిళలకు భద్రత లేకుండా పోతుందని అన్నారు. ఈమధ్య వెలుగులోకి వచ్చిన మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో చెరుకు తోటల్లో పనిచేస్తున్న వేలాదిమంది మహిళలకు గర్భాశయాన్ని తొలగించిన ఘటన అత్యంత హేయమైనదని అన్నారు. ఆ మహిళలతో 365 రోజులు పని చేయించుకోవడానికి నెలవారి పీరియడ్స్ అడ్డువస్తున్నాయని అవి రాకుండా పూర్తిగా గర్భాశయాన్ని తొలగించుకోవాలని వారిపై ఒత్తిడి చేసి వాటిని తీసి వేసారన్నారు. ఈ పెట్టుబడిదారులు తమ లాభాల కోసం ఎంతటి నీచనికైనా దిగజారుతారు అనడానికి ఇది ఒక ఉదాహరణ అని ఇలాంటి ఘటనలు జరుగుతుంటే ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుందని అన్నారు. ప్రభుత్వాల దోపిడీ విధానాలకు, పెట్టుబడిదారుల ఇటువంటి క్రూరమైన చర్యలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే మనం హక్కులను సాధించుకోగలమని అన్నారు. భోగాది అప్పలస్వామి గారు కళాసి సంఘం ఏర్పాటు నుంచి అది నిర్వహించిన రాజకీయ పాత్రను చేసిన కృషి ని, సాధించిన విజయాలను వివరించారు. కార్యక్రమంలో బొబ్బిలి లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కర్రోతు శంకర్రావు, కళాసి సంఘం ఉపాధ్యక్షులు పిరిడి అప్పారావు, సహాయ కార్యదర్శి ఎర్రబాల అప్పారావు, కోశాధికారి రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రజా కళాకారులు నృత్యరూపకాలు ప్రదర్శించారు.

లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడుదాం : సీఐటీయూ

బలిజిపేట, మే 1 ప్రభాతవార్త : ప్రపంచ కార్మికల దినోత్సవం "మేడే" సందర్భంగా బలిజిపేట మండల ప్రజా సంఘాల కార్యాలయం దగ్గర, వంతరం, పలగరా, చెల్లింపేట, పెద్దింపేట, బలిజిపేట ఆటో స్టాండ్ దగ్గర, సిఐటియు జెండాలు ఆవిష్కరించారు... ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గేదెల సత్యనారాయణ మేడే సందర్భంగా జండా ఎగరవేశారు అనంతరం కే దాలమ్మా అధ్యక్షతన జరిగిన సభలలో . ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు యు లక్ష్మి రైస్ మిల్లు అధ్యక్షులు పాలీల అప్పారావు ఆటో యూనియన్ నాయకులు మోహన్ రావు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులకు సుబ్బయ్య చక్రి స్లీపర్ యూనియన్ నాయకులు వెంకటరమణ రిక్షా కార్మికులు ఆశ వర్కర్లు, అంగనవాడి, మధ్యాహ్న భోజనం, రైతు సంఘం నాయకులు బద్దాన భానుమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొద్దాన భానుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు తిన్నాదా, బలరామ నాయుడు వెంకటస్వామి వేణు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సూపరింటెండెంట్‌గా కుమారస్వామి

గరివిడి, మే1, ప్రభాతవార్త : గరివిడి ఓ ఈ యు లయన్స్ కంటి ఆసుపత్రి మెడికల్ సూపర్ ఇంటెండెంట్ గా డాక్టర్ మంచు కుమార్ స్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నేత్ర వైద్యం లో అపార అనుభవం తో ఇక్కడ ఆసుపత్రిలో నేత్ర శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు. కాగా ఆసుపత్రి గత వైభవాన్ని సంతరించే విధంగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. లాభాపేక్ష కాకుండా సేవా దృక్పథంతోనే సేవలందిస్తామన్నారు. నిరుపేదల కు నామమాత్రపు రుసుముతో చికిత్సలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అలాగే ఆరోగ్య శ్రీ కూడా వర్తింప జేస్తామని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

చదువుతోపాటు క్రీడలపై దృష్టిసారించాలి : ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, మే1, ప్రభాతవార్త.. చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఎస్.కోట కేంబ్రిడ్జ్ నారాయణ స్కూల్లో వేసవి బాడ్మింటన్ శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉత్తేజానికి బాగా ఉపయోగపడతా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మూడు శాతం క్రీడా కోటా కల్పిస్తుందని క్రీడా సర్టిఫికేట్లు ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వెంకటరావు, ఎం.సుబ్బా రావు, ఎ.రమేష్, ఫ్రెండ్స్ రిక్రియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సత్య శేఖర్, సూర్యనారాయణ, విజయరామరాజు పలువురు క్రీడాకారులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

మే డే వర్ధిల్లాలి : సీఐటీయూ

రామభద్రపురం, మే 1 ప్రభాతవార్త : రామభద్రపురం మండలం హెడక్వార్టర్ నాలుగు రోడ్డు ళ జంక్షన్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నర్వహించారు వీరందరు నినాదాలు చేస్తూ ఉద్యోగ, కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలి శ్రామికవర్గ రాజ్యాధికారం కోసం పోరాడుదాం మేడే స్పూర్తితో లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడుదాం 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం కార్మికులందరికీ కనీస వేతనాలు, చట్ట ప్రకారం పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, బోనస్, శెలవులు అమలకై మే డే స్పూర్తితో ఐక్య పోరాటాలకి కార్మిక వర్గం సిద్ధం కావాలని రామభద్రపురం లో జరిగిన మేడే ర్యాలీలో కార్మిక నేత బలస. శ్రీనివాసరావు పిలుపు భవాని, వెంకట్, కారింగి.శ్రీను, ఆశ వర్కర్ యూనియన్ లీడర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత

మెరకముడిదాం, మే 1 ప్రభాతవార్త : ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించటం జరిగింది. పాఠశాల శత శాతం ఉత్తీర్ణత సాధించటం పట్ల గ్రామ పెద్దలు నోడల్ ఆఫీసర్ మరియు మండల విద్యాశాఖా ధికారులు ఎం. చంద్రశేఖర్, టి.ధర్మ శ్రీను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు. అత్యధిక మార్కులను సాధించిన ఆవాల హృదయ, ఆవాల కార్తీక్, ఆవాల రాహుల్ లను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వారి ఇంటి వద్దకు వెళ్లి అభినందించారు.

సింగపూర్ పర్యటనకు ఎంఈవో త్రినాథరావు ఎంపిక

నెల్లిమర్ల, మే 1, ప్రభాతవార్త: పారసాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇంచార్జ్ ఎంఈఓ 2 సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యం పెంపుదలను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ పర్యటనకు రాష్ట్రంలోని 37 మంది ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎంపిక చేసింది. వీరిలో త్రినాధరావు కూడా ఉన్నట్లు ఎంఈఓ 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి తెలిపారు. త్రినాధరావు గత ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా అందుకున్నారు. సింగపూర్ లోని జాతీయ విద్యా శిక్షణ సంస్థలో మే 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఐదు రోజుల పాటు "ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల"పెంపు పై శిక్షణ కార్యక్రమం సింగపూర్ లో జరుగనున్నది. అంతర్జాతీయంగా వేగంగా మారుతున్న విద్యాభ్యాస అంశాలను పరిశీలించడానికి వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి ఈ శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని సూర్యనారాయణమూర్తి తెలిపారు. సింగపూర్ పర్యటనకు ఎంపికైన త్రినాధరావు ను ఎంఈఓ 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ప్రధానోపాధ్యాయుల సంఘం మండల కమిటీ అధ్యక్షుడు ఎం. నగేష్ కుమార్, పి ఆర్ టి యు నాయకులు తాలాడ మహేష్, మద్దిల సన్యాసిరావు, కడలి సత్య సాయి గణేష్, యుటిఎఫ్ నాయకులు పతివాడ త్రినాథ్, మద్దిల సత్యనారాయణ, ఏపీటీఎఫ్ (1938) నాయకులు ఉండ్రు శ్రీనివాసరావు, బాలకృష్ణ, ఏపీటీఎఫ్ (257) నాయకుడు తిరుమలరెడ్డి శ్రీనివాసరావు, ఆప్టా నాయకులు వంకర రమణ, భాస్కరరావు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ఊర్లకు వెళ్తేవారు జర జాగ్రత్త : సీఐ

శృంగవరపుకోట, మే1, ప్రభాతవార్త.. వేసవి సెలవుల్లో సొంత గ్రామాలకు అలాగే తీర్థ యాత్రలకు పయనమెళ్ళేవారు ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ వీఎన్ మూర్తి తెలిపారు. ఇంట్లో బంగారం, వెండి, నగదు వంటి విలువైన వస్తువులు ఉంచరాదన్నారు. అలాగే రోజులు తరబడి క్యాంపులకు వెళితే ముందుగా సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. చిన్న పిల్లలను బయటకు తీసుకెళ్లినపుడు చెరువులు నదులు వైపు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఎండలు తీవ్రత దృష్ట్యా అవసరమైతేనే బయటకు రావాలని సీఐ మూర్తి స్థానిక ప్రజలకు సూచించారు.

నిరుపేదలకు వరం.. ఎన్టీఆర్ భరోసా పథకం

పాచిపెంట, మే 1 ప్రభాతవార్త : నిరుపేదలకు వికలాంగులకు వృద్ధులకు వితంతువులకుఎన్టీఆర్ భరోసా ఒక వరమని సాలూరు ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో మాతుమూరు లో సచివాలయం సిబ్బంది తో కలిసి ఇంటింటికి వెళ్లి పేదల ఎన్టీఆర్ భరోసా ప్రతినెలపింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం , సచివాలయం కార్యదర్శి నిమ్మక సురేష్, టీడీపి నాయకులు పోలీనాయుడు, రాధాకృష్ణ, శ్రీనివాసరావు, శ్రీరాములు తదితరులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ లో అత్యధికముగా పింఛన్లు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ఎన్టీఆర్ పింఛన్ల ముఖ్యమంత్రి పేద ప్రజల్లో చిరస్థాయి గా నిలిచిపోతారు అని కొనియాడారు. అలాగే మండలంలో పాచిపెంటలో ఏఎంసీ డైరెక్టర్ నరసింగరావు టిడిపి నాయకులు మెహర్ బాబా కేసలి కోటికి పెంట గురువు నాయుడుపేట మోసూరు టిడిపి తదితర గ్రామాల్లో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు టిడిపి నాయకులు కోరుపల్లి సురేషు చల్ల కానక ఆకులు శ్రీనివాసు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

గరివిడి మే,1 ప్రభాతవార్త : గరివిడి ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సౌజన్యంతో నిర్వహించే వేసవి క్రీడా శిక్షణా తరగతులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు లాంఛనంగా శిభిరాన్ని ప్రారంభించారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగ పరచు కోవాలని ఆయన కోరారు. కబడ్డీ, అథ్లెటిక్స్, రెజ్లింగ్, షటిల్ బాడ్మింటన్, వాలీబాల్, తదితర ఆటల్లో శిక్షణ నిర్వాహకులు అందించనున్నారు. శిబిరంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్, శ్రీకాంత్, విజయ లక్ష్మీ, లక్ష్మణ్ ,చిరంజీవి, సూర్యం కోచ్ లు గా వ్యవహరించనుండగా కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి 2 డి.అప్పన్న, వైకాపా నాయకులు పి.కుమార్, బమ్మిడి కార్తీక్, హెచ్ ఎం. ఎం.నిర్మల, ఏ.ఎస్.శ్రీనివాస్, బంగార్రాజు తదితర ఉపాధ్యాయులు తోపాటు 45 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తే సహించం : ఏఐటీయూసీ

సాలూరు, మే1, ప్రభాతవార్త : ప్రపంచ కార్మికదినం మేడే సందర్భంగా శుక్రవారం గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఏఐటియుసి జిల్లాకార్యదర్శి బలగ.రాధ ఇంకా కార్మికులు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతు ఏఐటియుసి చారిత్రాత్మక పోరాట ఫలితంగా సాధించిన ఎనిమిది గంటల పనివిధానం కేవలం పని సమయ పరిమితి కాదని మానవజాతి గౌరవానికి మానవత్వానికి ప్రతీకని తెలిపారు. అలాగే నేడు అదే హక్కు మళ్ళీ సవాలు ఎదుర్కొంటుందని 10 నుండి 12 గంటలకు పెంచే విధానాలు కార్మిక చట్టాల్లో సడలింపులు ఇవన్నీ కలిపి కార్మిక వర్గాన్ని తిరిగి శ్రమదోపిడికి నెట్టే ప్రమాదాన్ని సూచిస్తున్నాయన్నారు. అంతేకాకుండా ప్రభుత్వాలు ఆర్థిక అభివృద్ధి పెట్టుబడుల ఆకర్షణ గ్లోబల్ పోటీ వంటి పదాలను వినిపిస్తూ కార్మిక చట్టాలను మారుస్తున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు విశ్వేశ్వరరావు, కిరణ్, శివ, నాయుడు, స్క్రాప్ వర్కర్స్, హాస్పిటల్ వర్కర్స్, ఆర్టీసీ వర్కర్స్, సివిల్ సప్లై హమాలీలు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలి

దత్తిరాజేరు మే 1ప్రభాత వార్త : కార్మికులందరూ హక్కుల కోసం పోరాటం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.వి లక్ష్మి తెలిపారు 140 మే డే దీక్ష దినం సందర్భంగా కోమటపల్లి ఆటో స్టాండ్ వద్ద ఆటో యూనియన్ కార్యదర్శి బి అప్పలనాయుడు శుక్రవారం జెండా ఆవిష్కరించారు సిఐటియు నాయకురాలు లక్ష్మీ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు సాధించుకున్న పనిగంటలు కనీస వేతనాలు పెన్షన్ ఇతర సదుపాయాలు లేకుండా కార్మికులు జీవించాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్లు తెచ్చి కార్మికులకు అనీచి వేయడానికి సిద్ధపడుతుందని రవాణా రంగ కార్మికులకు నష్టదారితమైన చట్టాలు తెచ్చారు కేసులు అపరాదాలు కార్మికులకు పునుగు లేకుండా చేస్తున్నాయి రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దారిలో నడవడం మనకు నష్టదాయకంగా మారింది రవాణా రంగ కార్మికులు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే విధానాలు తెచ్చి అమలు చేస్తున్నారు అంతేకాకుండా కార్మిక సంఘాలను పట్టించుకోకుండా బానిసత్వంతో ఉంచడానికి కార్మిక కోడ్లు తెచ్చిస్తున్నారు కార్మికులు సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నారు కావున కార్మికులు పోరాటాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు కార్మికులతో పాటు కర్షకులు పీడితుల ఐక్యమై హక్కుల సాధనకు ఉపాధికి ఉద్యోగాలకు బ్రతుకుతెరువుకు సాధించుకోవలసిన అవసరం ఉందని మే డేస్పూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌరీస్ సాయి కుమార్ రాము బంగారయ్య నాగరాజు సింహాచలం శ్రీను పాల్గొన్నారు .

రామతీర్థంలో ఘనంగా వేణుగోపాలస్వామి చక్రస్నానం

నెల్లిమర్ల, మే 1, ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవాలయంలోని ఉపాలయంలో వేణుగోపాలస్వామి వారి కల్యాణమహోత్సవంలో భాగంగా గత నెల 27న సోమవారం ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని అర్చకులు ద్వజా రోహణం . కళ్యాణం నిర్వహించారు. ఐదవ రోజు శుక్రవారం యాగశాలలో పూర్ణహుతి కార్యక్రమం నిర్వహించారు. అలాగే పుష్కరిని వద్ద చక్ర స్నానం జరిపించారు. శుక్రవారం రాత్రి కి ద్వజఅవరోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం శ్రీపుష్పఅర్చన, పవలింపు సేవ జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు తెలిపారు . ఈ కార్యక్రమాలు దేవస్థానం ఈవో వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చక స్వాములు ఖండవిల్లి సాయి రామాచార్యులు ఖండవిల్లి కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహచార్యులు, పానంగిపల్లి ప్రసాద్, సుదర్శనం పవన్ కుమార్ రాంగోపాల్ తదితరులు నిర్వహించారు.

కిషోరి వికాసం వేసవి ప్రత్యేక కార్యక్రమాలు : ఎంపీడీవో

బలిజిపేట మే 1 ప్రభాత వార్త : మండల మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ వారి ద్వారా "కిశోరి వికాసం"(భేటీ బచావోబేటి పడావో) కౌమార బాల బాలికల సాధికారిత వైపు పయనం బాల్య వివాహాలు అరికట్ట ఫోక్స్ చట్టం గురించి వివరించును విద్య ప్రామాణ్యత వివరించడం టీనేజ్ లో వచ్చే ప్రెగ్నెన్సీ గురించి వివరించడం మాదకద్రవ్యాలు వినియోగించడంపై చట్టపరమైన చర్యలు గురించి వివరించడం మత్తు పదార్థాలు వినియోగంపై వివరించడం ఆర్థిక లావాదేవీలు సైబర్ క్రైమ్ లో మోసపోకుండా ఎలా ఉండాలో తెలియపరచడం మొదలుకు విషయాలు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తున్నారు.

విజయనగరం 25
పార్వతీపురం మన్యం
వార్త

బాల్య వివాహాలు అరికట్టాలి : ఎంపీడీవో

పాచిపెంట మే 1 ప్రభాత వార్త: మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ ద్వారా కౌమార బాల బాలికల సాధికారిత వైపు పయనం బాల్య వివాహాలు అరికట్టవచ్చానీ ఎంపీడీవో బీవిజె పాత్రో తెలిపారు. మండల కేంద్రమైన పార్టీ సచివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోక్స్ చట్టం గురించి , విద్య ప్రామాణ్యతను వివరించారు. టీనేజ్‌లో వచ్చే ప్రెగ్నెన్సీ గురించి వివరించడం మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు వినియోగంపై వాటి ప్రభావంపై వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు ఐసిడిఎస్ అంగన్వాడి కార్యకర్తలు సచివాలయం సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

శ్రమజీవులను సత్కరించిన కిమిడి

గరివిడి, మే1, ప్రభాత వార్త: కొండపాలెం పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మే డే సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు సత్కరించి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. కార్మికులు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మేడే ప్రాధాన్యత, ప్రాముఖ్యత ను ఈ సందర్భంగా ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంవిబి సుబ్రహ్మణ్యం, పంచాయతీ అధికారులు, సిబ్బంది తోపాటు టిడిపి నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామ చంద్రుడు, ఎస్.సురేష్, శీరపు శ్రీను, మహంతి రమణ మూర్తి,దొర, గొట్టిముక్కల సత్తిరాజు, దుక్క రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నివారణకు సహకరించాలి

వేపాడ, మే 1 , ప్రభాతవార్త: డెంగ్యూ వ్యాధి నివారణకు గిరిజనులంతా సహకరించాలని జిల్లా మలేరియా అధికారి ఎం సింహాచలం కోరారు. వేపాడ మండలం కొండగంగుపూడి పంచాయితీ కోటయ్య గరువు బడ్డీ చింతల గ్రామాలలో బొద్దాం పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ రమాదేవి అద్వర్యంలో శుక్రవారం ఐఆర్ఎస్ మొదటి విడత స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు వల్ల వచ్చే వ్యాధులు జ్వరాలు పై అవగాహన కల్పించారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచి నీటిపై మూతలు ఉంచాలని కోరారు. టైర్లు, ఖాళీ కొబ్బరి బొండాలు, సీసాలు ఇంటి అవరణలో ఉంచకూడదని, డెంగి దోమ లార్వ పెరిగి దోమలా తయారు అయి కుట్టడం వల్ల డెంగ్యూ జ్వరము వస్తుందని సూచించారు. గ్రామస్తులు ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే బొద్దాం పీహెచ్సీలో రక్త పరీక్షలు చేయించుకోవాలని తద్వారా ఏ రకం జ్వరం వచ్చినా గుర్తించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి ఏ సురేష్, సబ్ యూనిట్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు , హెచ్ ఎస్ మూర్తి , పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు... పేదలకు వరం

కురుపాం, మే1 ప్రభాతవార్త : కురుపాం నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి వైరు చర్ల వీరేష్ చంద్ర దేవ్ హాజరయ్యారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడి ఇంటికి స్వయంగా వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురువునాయుడుపేటలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం

పాచిపెంట, మే 1, ప్రభాతవార్త : మండలంలో గురువు నాయుడుపేట గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా వీధి కాలువల్లో పారిశుద్ధ్య కార్మికులు పూడిక తీతలు మరియు కాలువలు పరిశుభ్రత చేస్తున్న వీధులను తహసిల్దార్ డి రవి మరియు మండల టిడిపి ఉపాధ్యక్షులు కోరిపిల్లి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాల్లో ప్రజలు తమ ఇంటి ముందు పరిశుభ్రంగా ఉంచుకొని ఇంట్లో వినియోగించిన చెత్తను చెత్త డబ్బాలో వేసి చెత్త బండి వచ్చినప్పుడు చెత్తను పారవేయాలని సూచించారు. వాతావరణం మార్పు వలన వైరల్ ఫీవర్ మలేరియా తదితరరోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. మన పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ కాల్చిన వేడి నీరును తీసుకోవాలని కోరారు. వీధిలో ఎక్కడ పెడితే అక్కడ చెత్త వేయకుండా పర్యవేక్షించాలని సిబ్బందినీ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది కార్యదర్శి పాల్గొన్నారు.

మే డే సందర్భంగా కార్మికులతో సమావేశం

భోగాపురం, మే 1 ప్రభాతవార్త : మేడే సందర్భంగా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో మీటింగ్ మాట్లాడి కూటమి ప్రభుత్వం వచ్చాక కార్మికులకు అందిస్తున్న సంక్షేమం గురించి వివరించిన ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 269 అన్న క్యాంటీన్ల ద్వారా డ్రైవర్లు, కూలీలు, శ్రమజీవులకు కడుపునిండా భోజనం అందుతోంది. దీనివల్ల వారి ఆకలి తీరడమే కాకుండా... రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బులో కొంత ఆదా చేసుకునే అద్భుతమైన వెసులుబాటు కలుగుతోంది. ప్రకృతి విపత్తులను, ప్రమాదాలను సైతం చిరునవ్వుతో ఎదుర్కొంటూ మన కోసం చెమటోడ్చుతున్న కర్షక, కార్మిక లోకానికి సెల్యూట్. రాష్ట్రంలో ఉన్న 88 లక్షల మందికి పైగా అసంఘటిత రంగ కార్మికుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం. అందుకోసమే. గత ఏడాది సెస్ రూపంలో వచ్చిన రూ.615 కోట్ల నిధులను పూర్తిగా వారి సంక్షేమానికే వినియోగిస్తూ ఆ కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాం. మన రాష్ట్ర కార్మికుల నైపుణ్యాలను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందుకోసమే, ఈ ఏడాది ఏకంగా 25 వేల మంది కార్మికులకు అండగా నిలుస్తూ నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందిస్తున్నాం. కేవలం కార్మికులకే పరిమితం కాకుండా, వారిపై ఆధారపడిన వారికి, వారి కుటుంబ సభ్యులకు కలుపుకుని అదనంగా మరో 80 వేల మందికి శిక్షణ ఇవ్వబోతున్నాం. అంటే మొత్తంగా ఈ ఏడాది 1 లక్ష మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తాం"అని అన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామి రెడ్డి గారు, క్లస్టర్ ఇంచార్జి దాసరి అప్పలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛంధ సంస్థ వార్షికోత్సవం

గరుగుబిల్లి, మే 1 ప్రభాతవార్త : జట్టు ట్రస్టు ఏర్పాటు చేసి 28 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు జట్టు ట్రస్టు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జట్టు ట్రస్టు సిబ్బంది. తోటపల్లి కేంద్రంగా పని చేస్తున్న జట్టు ట్రస్టు 1998 మే 1 న స్థాపించబడింది. విద్యా, ఆరోగ్యం, సామాజిక స్పృహ, వ్యవసాయం, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు, నీటి వనరుల గుర్తింపు, అభివృద్ధి మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పది వేల కుటుంబాలకు లబ్ది చేకూర్చింది. ఈరోజు డాక్టర్ డి. పారి నాయుడు గారి అధ్యక్షతన నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ పారి నాయుడు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడంలోనే ఆనందం కలుగుతుందని, సమాజం యొక్క అవసరాలను గుర్తించగలిగి నప్పుడే వాటిని అందించడానికి తగిన ప్రణాళికలు వేయగలమని తెలిపారు. ఈ సందర్భంగా జట్టు ట్రస్టు చేపడుతున్న అనేక కార్యక్రమాలలో చేయూతనిస్తూ అండగా నిలుస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యులు, రైతులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

02-05pg10.qxd:02-05pg10.qxd 1/1/02 6:31 AM Page 1

రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్

రన్స్ ఛేదనలో ఢిల్లీ కింగ్

జైపూర్: పరుగుల చేధనలో ఢిల్లీ క్యాపిటల్స్ కింగ్‌గా నిలిచింది. రాజస్థాన్ రాయల్స్ ఉంచిన 226 రన్స్ లక్ష్యాన్ని మరో 5బంతులు ఉండగానే 3వికెట్లు కోల్పోయి అందుకుంది. మూడు వరుస పరాజయాలకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఢిల్లీ గెలుపుపై నిలిచింది. ఈ సీజన్‌లో నాలుగో విజయంతో ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. రాజస్థాన్‌కు సొంతగడ్డపై ఓటమే దక్కింది.

భారీ టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి ఓపెనర్లు నిస్సాంక(33 బంతుల్లో 62), కేఎల్ రాహుల్(40 బంతుల్లో 75) ఫ్లయింగ్ స్టార్ట్స్ ఇచ్చారు. సిక్స్‌లు, ఫోర్లతో విరుచుకుపడుతూ తొలి వికెట్‌కు 110 రన్స్ జోడించారు. ఆ తర వాత నితీష్ రాణా(17 బంతుల్లో 33)తో కలిసి రాహుల్ రెండో వికెట్‌కు 61 రన్స్ అందించాడు.రాహుల్‌ను ఆర్చర్ అవుట్ చేయడంతో మ్యాచ్ ఉత్కంఠకు చేరింది.ఈ దశలో రాయల్స్ బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ట్రిస్టన్ స్టబ్స్(18), అశుతోష్(25) ధాటిగా ఆడి ఢిల్లీ విజయాన్ని ఖాయం చేశారు.

సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్(50 బంతుల్లో 90) దుమ్మురేపాడు. చక్కని శుభారంభాలు అందిస్తున్న ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(6), వైభవ్ సూర్యవంశీ (4) ఈసారి విఫలమయ్యారు. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్స్‌తో రాజస్థాన్ పరుగుల ఖాతాను తెరిచిన జైస్వాల్... మూడో బంతికి స్టార్క్‌కే క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరారు. స్టార్క్ ఈ సీజన్‌లో బరిలోకి దిగిన తొలి మ్యాచ్ తొలి ఓవర్‌లోనే వికెట్ పడగొట్టాడు.రెండో ఓవర్‌లో బౌండరీతో ఖాతా తెరిచిన వైభవ్‌ను యార్కర్‌తో జెమీసన్ బోల్తా కొట్టించాడు. దీంతో 12 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ రియాన్ పరాగ్.. ధృవ్ జురెల్(30 బంతుల్లో 42)తో కలిసి ఆదుకున్నాడు. ఆరో ఓవర్లో జెమీసన్ బంతులను 6, 4, 6 బాది 20 రన్స్ పిండుకున్నాడు. రియాన్ ఆ తర్వాత వేసిన అక్షర్ పటేల్ బౌలింగ్‌లో బ్యాక్ టు బ్యాక్ సిక్స్‌లు, నటరాజన్ బౌలింగ్‌లో 4,6 బాదాడు. మరోఎండ్‌లో ధృవ్ కూడా ధాటిగా ఆడాడు. అక్షర్ బంతికి సిక్స్ బాదిన జురెల్.. ఆ తర్వాతి బంతిని కూడా భారీ షాట్ ఆడబోయి అవుటయ్యాడు. ఇద్దరూ మూడో వికెట్‌కు 102 రన్స్ జోడించారు. జురెల్ అవుటైన తర్వాత రియాన్ మరింత జోరు పెంచాడు.ఈ క్రమంలో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. జెమీసన్ 16వ ఓవర్లో 3 వరుస బౌండరీలతో సెంచరీకి చేరువయ్యాడు. ఈ దశలో స్టార్క్ ఒకే ఓవర్లో జడేజా(20), పరాగ్‌ను అవుట్ చేశాడు.

ఆఖర్లో డొనొవన్ ఫెరియెరా(14 బంతుల్లో 47నాటౌట్) గత మ్యాచ్ తరహా లో చెలరేగాడు. 18వ ఓవర్లో కుల్‌దీప్ బంతులకు మూడు సిక్స్‌లతో 20 రన్స్, స్టార్క్ ఓవర్లో 4, 6తో 14 రన్స్, నటరాజన్ ఓవర్లో 4, 6, 6తో 18 రన్స్ దంచేయడంతో చివరి మూడు ఓవర్లలో 52 రన్స్ వచ్చాయి. దీంతో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లోలో 6 వికెట్లకు 225 రన్స్ సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో స్టార్క్ మూడు వికెట్లు.. జెమీసన్, అక్షర్, నటరాజన్ తలా ఓ వికెట్ పడగొట్టారు.

లక్కీ లూజర్‌పై మార్టా కోస్టియుక్ విజయం



మాడ్రిడ్: ఉక్రెయిన్ సంచలన తార మార్టా కోస్టియుక్... మాడ్రిడ్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీఫైనల్లో లక్కీ లూజర్ అనస్తాసియా పొటపోవాపై గెలుపొందింది. గంటా 36 నిమిషాల పాటు జరిగిన సెమీస్ పోరులో కోస్టియుక్ 6-2, 1-6, 6-1 తో పొటపోవాను కంగుతినిపించింది. డబ్ల్యుఏ 1000 టోర్నీ ఫైనల్‌కు చేరడం కోస్టియుక్‌కు ఇదే తొలిసారి. టైటిల్ కోసం 9వ సీడ్ మిర్రా ఆండ్రీవాతో తలపడనుంది. కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శనతో సాగుతున్న మార్టా కోస్టియుక్.. సెమీఫైనల్లోనూ అదే జోరు చూపింది. లక్కీ లూజర్‌గా మెయిన్ డ్రాలో ఎంట్రీ ఇచ్చిన అనస్తాసియా పొటపోవా ఒక్కో విజయంతో సెమీఫైనల్ వరకు వచ్చింది. తొలి సెట్‌ను 6-2తో కోస్టియుక్ నెగ్గి ఆధిక్యం చాటింది. అయితే పుంజుకున్న పొటపోవా... రెండో సెట్‌లో కోస్టియుక్ సర్వీసులను పలుసార్లు బ్రేక్ చేసి 6-1తో నెగ్గి సమవుజ్జీగా నిలిచింది. ఫలితం తేల్చే మూడో సెట్‌లో కోస్టియుక్ ఏస్‌ల ముందు పొటపోవా నిలువలేకపోయింది. పలుమార్లు డబుల్ ఫాల్ట్‌లతో సర్వీసులను చేజార్చుకుంది.

థామస్ కప్ సెమీస్‌లో భారత్

క్వార్టర్‌లో చైనీస్‌తైఫీపై 3-0తో క్లీన్‌స్వీప్

హార్సెన్స్: డెన్మార్క్ వేదికగా జరుగుతున్న థామస్ కప్ బ్యాడ్మింటన్‌లో భారత పురుషుల జట్టు అద్భుత ప్రదర్శన కొనసాగుతోంది. లీగ్ స్టేజ్‌లో రెండు విజయాలతో క్వార్టర్‌ఫైనల్‌కు వచ్చిన లక్ష్యసేన్ నేతృత్వంలోని భారత జట్టు అదే జోరు కొనసాగించింది. చైనీస్ తైఫీపై 3-0 తో క్లీన్‌స్వీప్ చేసి సెమీఫైనల్లో ప్రవేశించింది. సింగిల్స్‌లో లక్ష్యసేన్, ఆయుష్ షెట్టి.. డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి జోడీ విజయాలు అందించారు.

తొలి సింగిల్స్‌లో లక్ష్యసేన్ శుభారంభం అందించాడు. చైనీస్ తైఫీ ఆటగాడు చో తిన్ చెన్‌పై మూడు సెట్లపోరులో చెమటోడ్చి నెగ్గాడు. తొలి సెట్‌ను 18-21తో చేజార్చుకున్న లక్ష్యసేన్.. ఆ తర్వాత చక్కగా పుంజుకున్నాడు. పోటాపోటీగా జరిగిన రెండు సెట్లను 22-20, 21-17తో గంటా 28 నిమిషాల్లో ముగించాడు. భారత్‌కు 1-0 ఆధిక్యం అందించాడు. రెండో సింగిల్స్‌లోనూ ఆయుష్ షెట్టి జోరు చూపాడు. ఇటీవలి విజయాలతో చక్కని ఆత్మవిశ్వాసంతో ఉన్న ఆయుష్ షెట్టి... వరుస సెట్లలో ఆల్‌ఇంగ్లాండ్ ఛాంపియన్ లిచ్ చున్‌యిపై గెలుపొందాడు. తొలి సెట్‌ను 21-16లో అలవోకగా ముగించిన ఆయుష్‌కు రెండో సెట్‌లోనూ పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. ఈసెట్‌ను కూడా 21-17తో ముగించి భారత్ ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. ఇక డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి మరో విజయం అందించింది. ఈ జోడీ మూడు సెట్ల పోరులో 23-21, 19-21, 21-12తో చైనీస్ తైపీ జోడీ వాంగ్ చిన్ లిన్-చ్యు హిసాంగ్ చే జోడీపై విజయం సాధించారు. ఇండోనేషియాపై భారత్‌కు 3-0తో క్లీన్ స్వీప్ అందించారు. భారత్ సెమీఫైనల్లో.. ఫ్రాన్స్,జపాన్ మ్యాచ్ విజేతతో తలపడనుంది. బ్యాడ్మింటన్ టీమ్‌లో ప్రతిష్టాత్మకమైన థామస్ కప్‌ను ఒకేఒకసారి అందుకుంది.2022లోఛాంపియన్‌గా నిలిచింది.కాగా ఉబెర్ కప్‌లో భారత మహిళల టీమ్ లీగ్ దశలోనే నిష్క్రమించింది.

టెస్ట్‌ల్లో టీమిండియాకు మూడో ర్యాంకు

దుబాయి: ఐసీసీ వార్షిక టెస్ట్ ర్యాంకుల్లో టీమిండియా మెరుగుపడింది. టాప్-3లో చోటు సంపాదించింది. తాజాగా టెస్ట్ ర్యాంకులను ఐసీసీ వెల్లడించింది. వార్షిక టెస్టు ర్యాంకుల్లో ఆస్ట్రేలియా (131 పాయింట్లు) అగ్రస్థానంలో నిలిచింది. రెండో ర్యాంకు దక్షి ణాఫ్రికా (119) సొంతమైంది. ఇక భారత్ (104) కూడా ఒక ప్లేస్‌ను మెరుగుపర్చుకుని మూడో ర్యాంకును అందుకుంది. బజ్‌బాల్ క్రికెట్ అంటూ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తోన్న ఇంగ్లాండ్ (102) ర్యాంకు నాలుగుకు పడిపోయింది. న్యూజి లాండ్ (101) ఐదో స్థానంలో ఉండగా, ఆ తర్వాత పాకిస్థాన్ (89), శ్రీలంక (86), వెస్టిండీస్ (68), బంగ్లాదేశ్ (67), ఐర్లాండ్ (25), జింబాబ్వే (10) జట్లు కొనసాగుతున్నాయి.

వన్డే, టీట్వంటీ క్రికెట్‌లో చక్కని విజయాలు సాధించిన టీమిండియా.. గతేడాది టెస్టుల్లో ఇబ్బంది పడింది. స్వదేశంలోనూ పరాజయాలను చవిచూసింది. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్ నాలుగో సీజన్ నడుస్తోంది. ఈ ఏడాది ఆస్ట్రేలియా, శ్రీలంక, న్యూజిలాండ్‌తో టీమిండియా టెస్టులు ఆడబోతోంది. ప్రస్తుతం ఆరో స్థానంలో ఉన్న టీమిండియా... అన్నింట్లోనూ విజయాలు సాధించడంతో పాటు మిగతా జట్లు వెనకబడితేనే డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశం ఉంటుంది.

సన్‌రైజర్స్ జట్టులోకి అండర్-19 హీరో

హైదరాబాద్, మే2(వార్త క్రీడా ప్రతినిధి

గాయపడిన ఆల్‌రౌండర్ శివమ్ మావి స్థానాన్ని అండర్19 ప్రపంచకప్ 2026 హీరో, యువ పేస్ బౌలింగ్‌ఆల్‌రౌండర్ ఆర్‌ఎస్ అంబ్రిష్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ భర్తీ చేసింది. ఈ మేరకు కీలక ప్రకటన చేసింది. 18 ఏళ్ల అంబ్రిష్ ఈ ఏడాది అండర్-19 ప్రపంచకప్ భారత్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు.టోర్నీలో 11 వికెట్లు తీసి భారత తరఫున సంయుక్తంగా అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. కుడిచేతి మీడియం పేసర్ అయిన అంబ్రిష్.. ఎడమచేతితో బ్యాటింగ్ చేస్తాడు. లోయర్ ఆర్డర్‌లో ఉపయోగకర బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఈ ఆల్‌రౌండ్ నైపుణ్యం ఎస్‌ఆర్‌హెచ్‌కు అదనపు బలంగా మారనుంది. ఇప్పటికే ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ వంటి దేశీయ యువ పేసర్లతో కలకలలాడుతున్న ఎస్‌ఆర్‌హెచ్‌కు అంబ్రిష్ మరో అస్త్రంగా మారే అవకాశం ఉంది. ఈ సీజన్ వేలంలో మావిని రూ.75 లక్షల బేస్ ధరకు ఎస్‌ఆర్‌హెచ్ కొనుగోలు చేసింది. అయితే అతను గజ్జలో గాయం కారణంగా సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో అంబ్రిష్(రూ. 30 లక్షలకు)ను సన్‌రైజర్స్ ఎంపిక చేసుకుంది.

అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ

యేడాదిలోనే 2లక్షల కోట్ల ఆస్తులు జోడింపు

ముంబయి, మే 1: అదానీ గ్రూప్ తమ వ్యాపారాల్లో వేగవంతమైన వృద్ధిని కొనసాగిస్తూ ఈ ఒక్క ఏడాదిలోనే కొత్తగా రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తులను సమకూర్చుకోనున్నట్లు గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రకటించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రూప్‌లోని 4 లక్షల మంది ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిచిన 35 ఏళ్లలో తాము సుమారు రూ.2లక్షల కోట్ల ఆస్తులను నిర్మించామని, ఇప్పుడున్న తమ సామర్థ్యంతో ఈ ఒక్క ఏడాదిలోనే మరో రూ.2 లక్షల కోట్ల ఆస్తులను జోడించబోతున్నామని చెప్పారు.

ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో తమ వంతు పాత్ర పోషిస్తామని గౌతమ్ అదానీ స్పష్టం చేశారు. తాము చేపట్టే ప్రాజెక్టులు కేవలం పనులు పూర్తి చేయడం కాదని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడమేనని ఆయన అన్నారు. ముంద్రా పోర్టు, గంగా ఎక్స్‌ప్రెస్‌వే వంటి ప్రాజెక్టులను ఉదాహరణగా చూపుతూ, ఇవి దేశ నిర్మాణంలో కీలకమైనవని పేర్కొన్నారు. పలు కీలక ప్రాజెక్టుల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఒకప్పుడు బీడుభూమిగా ఉండి, ఇప్పుడు దేశంలోనే అతిపెద్దదైన ముంద్రా పోర్టు, కేరళలోని విజింజం పోర్టులు దేశ వాణిజ్యాన్ని, అంతర్జాతీయ సముద్ర వాణిజ్య పటంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. కచ్‌లోని ఖవ్డాలో నిర్మిస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఇంధనాన్ని అందిస్తుందన్నారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని, ఇటీవల ప్రారంభమైన గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఉత్తరప్రదేశ్‌లో 8 కోట్ల మంది ప్రజల జీవితాలను మార్చబోతోందని వివరించారు. మీరట్,ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం 10-11 గంటల నుంచి 56 గంటలకు తగ్గుతుందని తెలిపారు. ముంబైలోని ధారవి మురికివాడల పునరాభివృద్ధి ప్రాజెక్టును కేవలం ఒక ప్రాజెక్టుగా కాకుండా, మానవ పరివర్తనలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత సవాలుతో కూడిన ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. దేశ నిర్మాణంలో భాగంగా తాము చేపడుతున్న ఈ ప్రాజెక్టులన్నీ తమ వంతు వినయపూర్వకమైన సేవలని గౌతమ్ అదానీ పేర్కొన్నారు.

టెస్లా ఎలాన్‌మస్క్ వేతన ప్యాకేజి

15 లక్షలకోట్లు

న్యూయార్క్, మే 1: టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 2025 ఆర్థిక సంవత్సరానికి గాను 158 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీని పొందారు. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఆయన ప్యాకేజీని కంపెనీ పేర్కొంది. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.15 లక్షల కోట్లు. ఎలాన్ మస్క్ నెలవారీ వేతనంగా ఎలాంటి మొత్తాన్ని పొందడం లేదు. స్టాక్ అవార్డులు, ఇతరత్రా రూపంలో పారితోషిక ప్యాకేజీని అందుకుంటారు. ఈ క్రమంలో గత సంవత్సరానికి గాను ఆయన ప్యాకేజీని టెస్లా ప్రకటించింది. ఈ మొత్తంతో పోలిస్తే ఆయన పొందే విలువలై చాలా వ్యత్యాసం ఉంటుందని కూడా టెస్లా తన ఫైలింగ్‌లో తెలిపింది. కంపెనీ పనితీరు ఆధారిత పారితోషికం విలువ 132 బిలియన్ డాలర్లుగా ఉంది. పనితీరు విషయంలో కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరితేనే ఈ మొత్తం మస్క్‌కు అందుతుంది.ప్యాకేజీలో మిగతా 26 బిలియన్ డాలర్లు కూడా టెస్లా బోర్డు ఆమోదిస్తేనే అందుతుంది. ఈ క్రమంలో 2025 సంవత్సరానికిగాను ఆయన ప్యాకేజీని టెస్లా ప్రకటించింది. ప్రకటించిన మొత్తంతో పోలిస్తే ఆయన పొందే విలువకు చాలా వ్యత్యాసం ఉంటుందని కూడా టెస్లా తన ఫైలింగ్‌లో తెలిపింది. కంపెనీ పనితీరు ఆధారిత పారితోషికం విలువ 132 బిలియన్ డాలర్లుగా ఉన్నది.

ఎటిఎఫ్ ధరల పెరుగుదలతో విమాన సర్వీసులు కుదింపు

ముంబయి,మే 1: ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు భారీగా పెరిగిన క్రమంలో ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా ఆర్థిక భారంగా మారిన పలు మార్గాలలో విమాన సర్వీసులను నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రోజువారీగా 100 సర్వీసులను తగ్గించుకోనుంది. ఏటీఎఫ్‌గా పిలుచుకునే ఈ ఇంధన ధరలు పెరిగినందున కొన్ని మార్గాలకు విమానాలను నడపడం ఆర్థిక భారంగా ఎయిరిండియా భావిస్తోంది. ఎయిరిండియా రోజుకు సగటున 1,100 సర్వీసులను నడుపుతోంది. ఇంధన వినియోగం అధికంగా ఉండి, మార్జిన్లు అంతగా లేని యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి సుదూర అంతర్జాతీయ మార్గాలలోని సర్వీసులకు ప్రధానంగా కోత పెట్టనుంది. అలాగే, ఢిల్లీ, ముంబై నగరాలకు లండన్, ప్యారిస్, న్యూయార్క్, టొరంటో, శాన్‌ఫ్రాన్సిస్కో, సిడ్నీ, మెల్‌బోర్న్ నుంచి రాకపోకలు సాగించే విమానాల సంఖ్య కూడా తగ్గనుంది. అమెరికా, ఇజ్రాయెల్‌ఇరాన్ యుద్ధం నేపథ్యంలో వరుసగా రెండో నెల ఏటీఎఫ్ ధరలు పెరిగాయి. అంతర్జాతీయ విమాన సంస్థలకు ఏటీఎఫ్ ధరను 5 శాతం పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. తాజా ప్రకటనతో ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధర ఐదు శాతం పెరిగి, 1,511.86 డాలర్లకు చేరుకుంది. ఇంధన ధరలు పెరగడంతో నిర్వహణ వ్యయాలు భారంగా మారుతాయని విమానయాన సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాగే అయితే తాము సర్వీసులు నడపలేమని ఎయిర్‌లైన్స్ ఫెడరేషన్ ఇండియా ఎఫ్ఐఎ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖకు లేఖలు కూడా రాసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కొన్ని సంస్థలు సర్వీసులు తగ్గించుకోగా మరికొన్ని అదే బాటలో ముందుకు వస్తున్నాయి.ఇపుడు ఎయిర్‌ఇండియా కూడా సర్వీసులు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.

దేశంలో యుపిఐ లావాదేవీలు

రూ.29.03 లక్షలకోట్లు

న్యూఢిల్లీ, మే 1: భారత్‌లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యుపిఐ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. గత ఏప్రిల్ నెలలో లావాదేవీల సంఖ్య, విలువల పరంగా రికార్డుస్థాయి వృద్ధి నమోదైంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఏప్రిల్‌లో దేశవ్యాప్తంగా 22.35 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరిగాయి. వీటి మొత్తం విలువ రూ.29.03 లక్షల కోట్లుగా ఉంది. పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 25 , విలువలో 21 శాతం వృద్ధి కనిపించింది. మార్చిలో రోజుకు సగటున 730 మిలియన్ల లావాదేవీలు జరగగా, ఏప్రిల్‌లో ఈ సంఖ్య 745 మిలియన్లకు పెరిగింది. అలాగే, రోజువారీ లావాదేవీల సగటు విలువ రూ.95,243 కోట్ల నుంచి రూ.96,766 కోట్లకు చేరింది. ఐఎంపీఎస్ ద్వారా 362 మిలియన్ల లావాదేవీలు జరగ్గా, వాటి విలువ రూ.7.01 లక్షల కోట్లుగా నమోదైంది. యూపీఐ సేవలు కేవలం దేశానికే పరిమితం కాలేదు. ఇప్పటికే యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్ సహా 8కి పైగా దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ అంతర్జాతీయ విస్తరణ ద్వారా విదేశాల నుంచి డబ్బు పంపడం సులభతరం అవ్వడమే కాకుండా, ప్రపంచ ఫిన్‌టెక్ రంగంలో భారత్ స్థానం మరింత పటిష్ఠమవుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం గత దశాబ్ద కాలంలో యూపీఐ లావాదేవీల సంఖ్యలో దాదాపు 12వేల రెట్ల వృద్ధి నమోదైంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కేవలం 2 కోట్ల లావాదేవీలు జరగ్గా, 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు చేరింది.లావాదేవీల విలువ 0.07లక్షల కోట్ల నుంచి రూ.314 లక్షల కోట్లకు పెరిగి, నాలుగువేల రెట్ల వృద్ధిని నమోదు చేసింది. యూపీఐ పనితీరు,విశ్వసనీయత కారణంగా భారత్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచింది.లావాదేవీల సంఖ్య పరంగా యూపీఐ ప్రపంచంలోనే అతిపెద్ద రియల్‌టైమ్ పేమెంట్ సిస్టమని ఐఎంఎఫ్ గుర్తించింది.

జిఎస్టీ వసూళ్లు రూ2.43 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, మే 1: భారత జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్‌ణెలలో రికార్డుస్థాయికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళ్లు 8.7శాతంపెరిగి ఏప్రిల్‌లో రూ.2.43 లక్షలకోట్లువరకూ వచ్చాయి.శుక్రవారం కేంద్రం విడుదల చేసిన గణాంకాలనున చూస్తే గత ఏడాది ఏప్రిల్‌లో కూడా ఆల్‌టైమ్ గరిష్టానికి వసూళ్లు నమోదయ్యాయి.ఆనాడు వసూళ్లు రూ.2.23లక్షలకోట్లుగా ఉన్న సంగతి తెలిసిందే. దేశీయ లావాదేవీలు కూడా 4.3శాతం పెరిగి రూ.1.85 లక్షలకోట్లు వసూలయ్యాయి. వినియోగ లావాదేవీలు పెరిగినట్లు తెలుస్తోంది. దిగుమతుల రెవెన్యూ కూడా 25.8శాతంపెరిగి రూ.57,580 కోట్లకు చేరాయి. ఈ వసూళ్లు జిఎస్టీ రాబడులకు మరింత ఊతం ఇచ్చాయి. ఇక జీఎస్టీ రీఫండ్‌లు కూడా 19.3శాతంపెరిగి రూ.31,793 కోట్లకు చేరాయి. నికరంగా రీఫండ్‌ల సర్దుబాటు తర్వాత నికర వసూళ్లు రూ.2.11 లక్షలకోట్లకు చేరాయి. 2025 ఏప్రిల్ నెలతో పోలిస్తే రూ.2.11 లక్షలకోట్లకు చేరాయి. దిగుమతులకు సంబంధించి రీఫండ్‌లు 14శాతం తగ్గాయి. 2027 ఆర్థికసంవత్సరానికి కేంద్రం జీఎస్టీ రాబడుల లక్ష్యం రూ.10 2 లక్షలకోట్లుగా నిర్ణయించింది. 2026 సంవత్సర టార్గెట్ 10.46 లక్షలకోట్లకంటే స్వల్పంగా తక్కువ విధించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలకారణంగానే ఈ లక్ష్యం తగ్గించిందని తెలుస్తోంది. అయితే రానున్న నెలల్లో జీఎస్టీ రాబడులు మరింతగా ఉంటాయని కూడా చెపుతున్నారు.

ఒక్కనెలలో రూ.60,847 కోట్లు విత్‌డ్రా

ముంబయి, మే 1: విదేశీ ఇన్వెస్టర్లు స్థానిక ఈక్విటీ మార్కెట్లనుంచి ఏప్రిల్‌నెలలో 60,847 కోట్ల రూపాయలు విత్‌డ్రాచేసారు. భౌగోళిక ఉద్రిక్తతలు ఎక్కడా సర్దుబాటు కాకపోవడం, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో విదేశీ ఇన్వెస్టర్లలో అనిశ్చితి ఏర్పడింది. దీనితో స్టాక్ విత్‌డ్రా ఎక్కువయింది. విదేశ ఈపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు గడచిన నాలుగు నెలల్లో 1.92 లక్షలకోట్లు విత్‌డ్రా చేసారు. గత ఏడాది మొత్తం కేలండర్‌సంవత్సరంలో రూ.1.66 లక్షలకోట్లు విత్‌డ్రా చేసిన మొత్తం కంటే ఈఏడాది నాలుగునెలల్లోనే అత్యధిక పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఫిబ్రవరి మినహా ఇతర అన్నినెలల్లోను ఎఫ్‌పిఐలు విత్‌డ్రాచేసారు. జనవరిలో రూ.35,962కోట్లు, ఫిబ్రవరిలో అయితే 22,165 కోట్లు పెట్టుబడులుపెట్టారు. మళ్లీ మార్చినెలలో రూ.1.17 లక్షలకోట్లు ఏప్రిల్‌లోరూ.60,847 కోట్లు విత్‌డ్రాచేసుకున్నారు. గ్లోబల్ స్థూల ఆర్థిక పరిస్థితులు సంక్లిష్టంగా మారడంతో ఉద్రిక్తతలు కూడా ఎక్కడా చల్లారకపోవడంతో పెట్టుబడులకు ఈక్విటీలు సురక్షితంకాదని ఎఫ్‌పిఐలు విత్‌డ్రాచేసారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ముడిచమురుధరలు గరిష్టంగాపెరిగాయి. ఫలితంగా డాలరుతోరూపాయి చెలామణి కూడా క్షీణించింది. ముడిచమురుధరలు 114 డాలర్లకు పెరగడం, రూపాయి మారకం విలువలు 95.35కు చేరుకోవడం వంటివి పెట్టుబడులు విత్‌డ్రాకు ఎక్కువ ఊతం ఇచ్చాయి. ఎంపికచేసిన ఎఫ్‌పిఐలు పెట్టుబడులు ఉన్నప్పటికీ మెజార్టీశాతం విత్‌డ్రా అయ్యాయి. దేశీయ ఇన్వెస్టర్లు కొంతమేర పెట్టుబడులు పెంచడంతో మార్కెట్లలో కొంతమేర స్థిరత్వం వచ్చింది. దీనికితోడు బాండ్ల రాబడులు 4.5శాతం పెరగడం అమెరికా బాండ్లపై అమ్మకాల వత్తిడి కూడా పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.